
# భయపడకుడి

## మరణ భయమును అధిగమించుట



జోహాన్ క్రిస్టోఫ్ ఆర్నాల్డ్

# భయపడకుడి

మరణ భయమును అధిగమించుట

జోహాన్ క్రిస్టోఫ్ ఆర్నాల్డ్

క్రిష్టియన్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా
సమన్వయ్ : దీప్తి చాంబర్స్
విజయ్‌పురి, హైదరాబాద్ - 500 017.

*BE NOT AFRAID*

**First Telugu Edition - 2011**

Author :
**Johann Christoph Arnold**

*Published by*
**Christian Education Council of India**
Samanvay, Deepti Chambers,
Vijayapuri, Hyderabad - 500 017.

Printed at :
**Gamaliel Printers & Publishers**
# 36, HUDA Complex,
Tarnaka, Hyderabad - 500 007.
Ph : 040-27018467

మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై దాని నమ్ముకొని యున్నాము. దేవుడు ప్రేమ స్వరూపియై యున్నాడు. ప్రేమ యందు నిలిచి యుండువాడు దేవుని యందు నిలిచి యున్నాడు, దేవుడు వాని యందు నిలిచి యున్నాడు. తీర్పు దినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీని వలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడి యున్నది. ఏలయనగా ఆయన ఎట్టివాడై యున్నాడో మనమును ఈ లోకములో అట్టివారమై యున్నాము. ప్రేమలో భయముండదు. అంతేకాదు పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును. భయము దండనతో కూడినది. భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాదు.

**– 1 యోహాను 4:16–18**



# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | |
| | ఉపోద్ఘాతము ... ... ... | 11 |
| 1. | పునాదులు ... ... ... | 15 |
| 2. | భయము ... ... ... | 24 |
| 3. | నిరాశ ... ... ... | 32 |
| 4. | బిడ్డను కోల్పోవుట ... ... ... | 40 |
| 5. | గౌరవం ... ... ... | 48 |
| 6. | పిల్లల వంటి మనసు ... ... ... | 55 |
| 7. | ముందుగానే ఊహించడం ... ... ... | 65 |
| 8. | సిద్ధపాటు ... ... ... | 71 |
| 9. | ప్రమాదములు ... ... ... | 79 |
| 10. | ఔషధాలకు అందనిది ... ... ... | 88 |
| 11. | దేవుని హస్తములలో ... ... ... | 94 |
| 12. | శ్రమ పడుట ... ... ... | 103 |
| 13. | విశ్వాసము ... ... ... | 114 |
| 14. | ధైర్యము ... ... ... | 122 |
| 15. | స్వస్థత ... ... ... | 133 |
| 16. | శ్రద్ధ వహించుట ... ... ... | 141 |
| 17. | మరణించుట ... ... ... | 149 |
| 18. | దుఃఖము / విచారము ... ... ... | 159 |
| 19. | పునరుత్థానము ... ... ... | 172 |

**గ్రంథ ఉపసంహారం / ముగింపు**

**ఆకారాది సూచిక.**

# అధ్యక్షుల వారి మాట

సహోదరుడు జోహన్ క్రిస్టోఫ్ ఆర్నాల్డ్ కలం నుండి వెలువడ్డ మరొక పుస్తక సంపద "భయపడకుడి" అనే రచన. దేశ విదేశ పాఠకులకు ముఖ్యంగ క్రైస్తవ విశ్వాసులకు సహో. క్రిస్టోఫ్ సుపరిచితులు. సహోదరుల సమాజము (Bruderof Community) యొక్క ముఖ్య నాయకుడుగ, క్రైస్తవ జీవితంలో గొప్ప అనుభవగ్నుడుగ, రచనలలో ఒక ప్రత్యేకతను సంపాదించుకున్న రచయితగ, దేశదేశాలలో గొప్ప అభిమానాన్ని పొందిన మహనీయులు బ్రదర్ క్రిస్టోఫ్ క్రైస్తవ జీవితంలో తాను అనుభవించిన, ఇతరుల బాధల నుండి గ్రహించిన పరిస్థితులెన్నింటినో దృష్టించి రచనల ద్వారా ఒక నూతన జీవన సరళిని ప్రసాదించిన మహనీయుడు. "భయపడకుడి" అనే ఈ గ్రంథం జీవిత ఘట్టాల నెన్నింటినో ప్రస్తావిస్తు క్లిష్ట పరిస్థితులను, నిస్పృహలను, నిరాశలను అధిగమించగల స్ఫూర్తిని ప్రసాదించు రీతిలో వ్రాయబడినది. భయము ప్రతి మనిషిని వెంటాడుతుంది; మరి ముఖ్యంగ తప్పు చేసేవారు, పాపం చేసినవారు, ఒంటరియైనవారు, రక్తసంబంధులను పోగొట్టుకొన్న వారు, అభిమానం నోచుకోనివారు, ప్రేమకు దూరమైన వారు ఇలాంటి పరిస్థితులకు గురైనవారు లోకంలో ఎందరో. దేవుని నుండి పొందగలుగు ఆదరణ ఎలాంటిదో దైవవాక్కు ద్వార నిబ్బరత గల సామర్థ్యం మానవునికి ఎలాగుందో, ఎలా పొందవచ్చో, శ్రమానుభవమును సహించి, వహించి, ప్రేమింపగల క్రీస్తు నాధుని ఆశ్రయించడం, తద్వార పొందగల అనుభూతిని గూర్చి విశ్వాసుల అనుభవాలెన్నింటినో సమన్వయపరచి జోడించిన విధానం శ్లాఘనీయం. అందుకు సహో. క్రిస్టోఫ్ ధన్యులు.

ఆంగ్లంలో రచింపబడ్డ ఈ పుస్తకాన్ని అనువదించి తెలుగు పాఠకులకు అందించబడుతున్నందుకు మేము సంతోషించుచున్నాము.



ఈ సంకల్పము క్రిష్టియన్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారిది. సహో॥ క్రిస్టోఫ్ గారికి, క్రిష్టియన్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారికి దీని కొరకై అభినందనలు. సులువైన భాషలో తీర్చిదిద్దబడ్డ ఈ పుస్తకం భయమును ఛేదించుటకు, దేవుడు మానవునికి ప్రసాదించిన జీవితాన్ని సమృద్ధిగా జీవించుటకు, అనేకులను ఆదరించుటకు, ఆదర్శ ప్రాయంగ బ్రతుకుటకు దోహదపడుతుందని భయాందోళనల నుండి స్వతంత్రులవ గలగాలని ఆశిస్తు,

స్వాతంత్ర దినోత్సవం 2011
సమన్వయ్, విజయపురి,
హైదరాబాదు - 500 017

భవదీయుడు
**డా॥ జెట్టి ఆలివర్**
క్రిష్టియన్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

# మ్యాడిలీన్ ఎల్ ఎంగిల్ యొక్క ముందుమాట

ఒక సాయంకాలం మా పిల్లలు ఇంటిపని చేసు కుంటున్నారు. నేను నా బల్ల దగ్గర వ్రాసుకుంటూ కూర్చున్నాను. ఆ సమయంలో ఉన్నత పాఠశాలలోని మా పొరుగు వ్యక్తి "మ్యాడిలోన్, మరణం అంటే నీకు భయమా?" అని అడుగుతూ వచ్చాడు.

కొద్దిగా తిరుగుతూ "అవును, బాబ్" అని నేను జవాబిచ్చాను. అతను అక్కడే ఒక కుర్చీలో కూర్చున్నాడు. "దేవునికి కృతజ్ఞతలు. వేరెవరూ దానిని ఒప్పుకొనుటకు సాహసించరు".

మరణము అనునది ఒక మార్పు, మరియు మార్పు అనునది ఎల్లప్పుడు భయం గొల్పునది అదే సమయంలో సవాలు చేసేదిగా వుంటుంది, కానీ భయమును మనం ఒప్పుకునే వరకు, సవాలును మనం అంగీకరించలేము. భయముగా మనం ఒప్పుకొనే వరకు, భయపడకుడి, అని మన హృదయం తరంగంలో వున్న నిశ్చయతను మనం తెలుసుకోలేము.

భయపడకుడి అనే ఈ అద్భుతమైన పుస్తకం మనకున్న సాధారణ భయాల నుండి మరణం అంటే భయం లేకుండుట గురించి, మన విశ్వాసం ఎంత లోతుగా వున్నా దానికి సంబంధం లేకుండా తెలుపుతుంది. వాస్తవానికి, లోతైన విశ్వాసమే భయమును ఒప్పుకొని, మన సంతోషములలో మరియు కష్టాలలో దేవుడు పని చేయగలడు అని మనం అర్థం చేసుకునే విధంగా మనలను నడిపించగలదు. మరియు ఇంకా ప్రమాదములు మరియు అనారోగ్యములు మనలను క్రిందికి నడిపించినా, దేవుడు ఎప్పుడూ మనలను క్రిందకు త్రోసివేయడు.





స్వచిత్తము అను గొప్ప వరము దుర్వినియోగ పరచబడు తుందనే మన విరోధి భావమునకు మరియు విశ్వం పట్ల ప్రేమపూర్వక ప్రణాళికతో దేవుడు పని జరిగిస్తాడని **భయపడకుడి** అనే ఈ పుస్తకం చెబుతుందని నేను చెప్పడం నాకు కలిగిన ఆధిక్యత. లేదు, బిడ్డ మరణం దేవుని క్రియ లేక చిత్తంకాదు, కానీ ఎంత దారుణమైన విషయమైనప్పటికీ, దేవుడు అన్ని విషయములలోనికి రాగలడు. వాటిని భరించుటకు దేవుడు మనకు సహాయం చేయగలడు, మరియు దానిలో భాగంగా కూడా వుండగలడు.

మరణం అంటే భయపడే సమాజంలో – బాబ్ వ్యక్త పరిచింది. సాధారణ భయం కాదు, కానీ దేవుని కేంద్రంగా మనం లేనపుడు మనలను చుట్టుకునే దారుణమైన భయం – మరణమును ప్రత్యేకించుటకు మనం ఇష్టపడతాము, మరణం అనునది అంటువ్యాధి వంటిదని సూచిస్తుంటాము. అవును, మనమందరం మరణిస్తాము, ఏ మినహాయింపులు లేవు, కానీ మనం ఒంటరిగ మరణించుటకు లేము.

నా భర్త మరణ సమయంలో ఆయనతో వుండి ఆయనను పట్టుకునే అవకాశం నాకు కలిగింది. ఇతరుల మరణ సమయంలో కూడా వారితో వుండి వారి కొరకు విజ్ఞాపన చేసే కృప నాకు వుండింది. బాబ్ యొక్క ప్రశ్నకు నేను అవును అని చెప్పినప్పటికీ నాలో భయం, ఆందోళనకంటే ఆశ్చర్యం కలిగింది. దానిని ఎదుర్కొనలేనంత ఆశ్చర్యం కలిగింది.

నా భర్త మరణించినపుడు ఈ అందమైన పుస్తకాన్ని నా స్నేహితులు నా చేతిలో వుంచితే బాగుండేది. ఇది జీవితాన్ని గౌరవిస్తుంది. జీవితాన్ని గౌరవించుట ద్వారా మరణమును గౌరవిస్తుంది. మనలను తన ప్రేమతో చేసిన దేవున్ని కూడా గౌరవిస్తుంది. దేవుడు యేసు రూపంలో మనతో నివసించుటకు మనమెలా జీవించాలో చూపుటకు, ఎలా మరణించాలో తెలియజేయుటకు వచ్చాడు. అది మనకు పునరుత్థాన నిశ్చయతను నిత్య జీవమును అనగా మరణం అనంతరం నిత్యము దేవుని ప్రేమతో వుండే యధార్థత సత్యమును తెలియజేస్తుంది.

**గోషన్, కనెక్టికట్**

# ఉపోద్ఘాతం

మరణించాలంటే భయమా? ఈ విధంగా భయపడేవారు మీకు ఎవరైనా తెలుసా? నీవు ప్రేమించే వారిని నీవు కోల్పోయిన తరువాత నీవు ఏ విధంగా జీవించాలో ఎప్పుడైనా ఆలోచించావా? స్పృహలో కానీ నిస్పృహలో (తెలిసి / తెలియక) గానీ ప్రతి జీవి త్వరలో గానీ ఆలస్యంగా గానీ మరణానికి లోనవుతాడు. కాబట్టి ప్రతి వ్యక్తి ఈ ప్రశ్నల చేత ఒకసారి కాకపోతే మరొకసారి సంధించబడవలసి వుంది. అందుకే నేను ఈ పుస్తకం వ్రాశాను.

మనము మరణాన్ని తప్పించుకోలేము. మన జీవితాలను అది కమ్ముకుంటుంది. మనము మన అవ్వ తాతల కంటే ఎక్కువ కాలం జీవిస్తాము. మనము వారి కంటే మంచి ఆహారము తీసు కుంటున్నాము. వారికంటే తక్కువ శిశువులను కోల్పోతున్నాము. ఒకప్పుడు భయోత్పాతం కల్పించిన వ్యాధులకు నిరోధ టీకాలు కనుగొనబడ్డాయి. అవి రక్షిస్తున్నాయి. హైటెక్ ఆసుపత్రులు మూత్ర పిండాలు, గుండె మొ॥ వాటిని వ్యాధిగ్రస్తులకు అమర్చుట ద్వారా వారిని రక్షిస్తున్నాయి. అయినప్పటికి మనము ఇంకా క్షయమైన వారమే. మన ముందు తరాలను అలరింపజేసిన భయంకర వ్యాధుల నుండి మనలను మనము విజయవంతంగా కాపాడుకుంటున్నా మన తరానికి సంబంధించిన ఆత్మహత్యలు, భ్రూణ హత్యలు, విడాకులు, మత్తు పదార్ధములకు బానిసలవ్వడం, కుల వివక్ష, పేదరికం, హింస, యుద్ధాల నుండి కాపాడుకోలేక పోతున్నాము. పోప్ జాన్ పాల్–II చెప్పినట్టు మనం మరణ సంస్కృతిలో జీవిస్తున్నాము.





ఇది భయముతో కూడిన సంస్కృతి కూడా వృద్ధాప్యమును గూర్చిన భయము. మన వృద్ధులను వృద్ధాశ్రమాల్లో దాస్తున్నాము. నేరాలను గూర్చిన భయం మనలను మనం తుపాకులు ఉపయోగించుట ద్వారా ద్వారాలకు తాళం వేసుకుని రక్షించుకొను చున్నాము. మన స్థాయి కంటే తక్కువ స్థాయి గలవారి భయం వారు మనకంటె ఎక్కువ సంపాదించరు, మనలాగా వుండరు అవి సమస్థాయి గల మనకనుకూలమైన ప్రాంతానికి తరలిపోతాము. ఇతర దేశాలను గురించిన భయం. బాంబు దాడులను, బాంబు తయారీలను కూర్చుకుంటున్నాము. చివరకు మన వారసుల నుండి భయము. మన పాఠశాలలను కారాగారాలుగా వారికి మార్చేస్తున్నాము. వాటిని తిరిగి కలం పట్టు వారిగా అహంకార వర్ధనం కలవారిగా మారుస్తున్నాము. వాటితో పాటు ఒత్తిడులు వేలకొలది ప్రజలను నాశనం చేస్తున్నాయి. దీనిని వ్రాయునపుడు కూడా ఉగ్రవాదం, అణు యుద్ధాలు, ఆకాశంలో విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఎనిమిది మంది పిల్లలతో రెండు డజనుల మనుమలు మనమరాండ్రతో భవిష్యత్తును ఊహించిన దాని గూర్చిన భయం కలుగుతుంది. మరణించుచున్న స్నేహితుల ప్రక్కన వుండి, మరణించుచున్న బంధువుల మధ్య వుంది. వారితో పోరాడి మరణమును ఎదుర్కొవడమంటే ఏమిటో గ్రహించాడు. నాకు కూడా మరణం అంటే భయమే. ప్రాముఖ్యమైనది ఏమిటంటే భయంతో పోరాడిన వారిని కాదు వాటిని జయించడానికి శక్తి పొంది వారి ముఖాలలో శాంతి ప్రకాశించడం నేను చూశాను. ఆ శాంతి నాకు ధైర్యాన్నిచ్చింది, నిరీక్షణ నిచ్చింది. ఆ సంఘటనలను మీకు తెలుపుతున్నపుడు మీరు కూడా అటువంటి శాంతిని పొందుతారని ఆశిస్తున్నారు.

ఈ పుస్తకంలో వ్రాయబడిన వారు సామాన్యమైన స్త్రీ పురుషులు వారు. వారి దుర్దినాలను పోరాటాలను అడ్డంకులను దౌర్బల్య పరిస్థితులను మనతో పంచుకుంటున్నారు. వారు ఏడ్చారు, భయపడ్డారు. వారికి పునః నిశ్చయత అవసరమై వుంది. చాలామంది మద్దతు లేక కృంగి పోయారు. నా మట్టుకైతే వారు ఏ విధంగా మరణించారు అన్నది ముఖ్యం కాదు గానీ వారు మరణానికి ఏ విధంగా సిద్ధపడ్డారు అన్నది ముఖ్యం, వారు తమ పూర్తి కాలం జీవించి వారికోసం కాక ఇతరుల కోసం జీవించారు. వారిలో ఎవరూ కూడా పరిపూర్ణులు కారు. కానీ ఇతరులకు సేవ చేయుటలో వారు కనిపించే వారికంటే గొప్ప కార్యాలు చేశారు. వారి అవసరాలు కంటే ఎక్కువ

వాటిని చూసే దృష్టి వారికి వుంది. శ్రమ చేత జయింపబడుటకంటే దానిని సహించే ధైర్యము వారికి వుంది.

నాకు తెలిసిన ఒక వ్యక్తి ఈ మధ్యనే అకస్మాత్తుగా మరణించాడు. నేను అది మరువలేక పోతున్నాను. ఫ్రాన్స్‌కు చెందిన ఒక దైవజనుడు అగ్నిమాపక విభాగంలో ఛాప్లిన్. ఫా. మైకెల్ జడ్జ్. దినచర్య ప్రకారం న్యూయార్క్ సిటిలోని సెయింట్ ఫ్రాన్సిస్ సంఘానికి వెళ్ళుచుండెను. ఆ సమయంలో సహ ప్రయాణీకుడు ఒకరు ఆయన దగ్గరకు వెళ్ళి అక్కడ కనబడుచున్న అగ్ని ప్రమాదమును తిలకించమన్నాడు. అది సెప్టెంబరు 11, 2001. **వరల్డ్ ట్రేడ్ సెంటర్** అగ్ని ప్రమాదం. అయితే వారి విమానం కూడా రెండు విమానముల చేత హైజాక్ చేయబడి అగ్ని మాటల్లో ఇరుక్కుంది.

ఆయన దుస్తులు సర్దుకుంటూ క్రిందకు వెళ్ళాడు. ఫా. మైకేల్ రెండు శిఖరాలకు దగ్గరలో వున్నాడు. అక్కడ చాలా మంది వున్నారు. బహుశ సహాయ దళాలు కావచ్చు. తరువాత జరిగిన విషయాలు స్పష్టంగా లేవు. కొందరంటారు చనిపోతున్న అగ్నిమాపక దళ సభ్యునికి అంతిమ సంస్కారం చేశాడంటారు. మరికొందరు అయిన ఒంటరిగా మౌన ప్రార్థనలో వున్నాడంటారు. ఆ విషాదంలో ఏమి జరిగినా ఒకటి మాత్రం యథార్థం. ఏమిటంటే అది ఆయనకు చివరి సమయం ఒక శిఖరము కూలిపోయిన తరువాత ఆయన మృతదేహము ఆ శకలాల్లో దొరికింది. దగ్గరలోని చర్చిలో ఆయనకు అంతిమ సంస్కారాలు జరిగాయి.

ఫా. మైకేల్ అగ్ని మాపక విభాగం న్యూయార్క్‌లో ఛాప్లిన్‌గా వుండటమే కాక ఎయిడ్స్ వ్యాధితో మరణించే వారికి ఆదరణకర్తగా ప్రఖ్యాతి చెందాడు. నగరమంతటిలో అణగారిన ప్రజలకు ప్రేమ చూపించాడు. అయిన జేబులలో కొన్ని డాలర్లు వారి స్నేహితుల ద్వారా తీసుకొనినవి వుంచుకొని వీధులలో అవసరతలో వున్న వారికి ఇచ్చేవాడు.

1999లో నేను ఫా. మైకేల్‌తో కలిసి మరియు NYPD డిటెక్టివ్ స్టీవెన్ మెక్ డొనాల్డ్‌తో కలిసి ఉత్తర ఐర్లాండ్ ప్రయాణం చేశాను. ఆ సమయంలో ఆయనతో సంభాషించడం, సమాధానంగా వుండటం జరిగింది. మరియొకసారి 2000 సం॥లో ఐర్లాండ్‌లో ప్రయానించాం. అయిన మరణ సమయంలో ఇశ్రాయేలు దేశమునకు వెస్ట్ బాంక్ దేశమునకు ప్రయాణించడానికి చివరి ప్రయత్నం చేశాము.





ఫా. మైకేల్ తన చివరి సమయమును భూలోకములో ఇతరులను ప్రోత్సహించడంలో ప్రభువు వైపు వారిని మళ్ళించడంలో గడిపాడు. అందుకోసమే నేను కూడా ఈ పుస్తకాన్ని ప్రాముఖ్యంగా వ్రాస్తున్నాను. మిమ్మల్ని ప్రోత్సహిస్తూ దేవుని వైపుకు మళ్ళించడానికి ఆయనలో ఆందోళన చెందే ప్రతి ఆత్మకు ఆదరణ బలము వుంది అని ఈ సంఘటనలు తెలియజేస్తాయి.

**రిఫ్టన్, న్యూయార్క్**

# 1. పునాదులు

నాకు 6 సం॥ వయస్సు ఉన్నపుడు, ఒక్కరోజు వయసున్న నా సహోదరి మరియాన్నె మరణించింది. ఆమె జీవించి వున్నపుడు నేను చూడలేదు గానీ ఆమె మిగిలిన వారి వలె నా బాల్య దినాలను ప్రభావితం చేసింది. ఆమె జననం, మరణం నా పైన, నా సహోదరీల పైననే గాక కొన్ని సంవత్సరాల తరువాత నాకు కలిగిన నా స్వంత పిల్లలపై కూడా ప్రభావం చూపింది.

విఅది 1947 మా కుటుంబం పెరుగ్వేలో వెనుక వున్న అడవుల్లో జీవించేవారు. అక్కడ ఒక చిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్రైస్తవులచే నడుపబడుచుండెను. మరియాన్నె పుట్టుటకు ముందు రెండు దినములు మా అమ్మ పురిటి నొప్పులతో బాధ పడుచుండెను. చాలా కష్టమైన కాన్పు జరుగబోవుతున్నందున మా అమ్మ గుండె ఆగిపోయేంత పని అయింది. అయితే అక్కడ వున్న సిబ్బంది అప్రమత్తత వలన మా అమ్మకు ఎలాంటి ప్రాణాపాయం కలుగలేదు కానీ ఆమె అపస్మారక స్థితిలో వుండి పోయింది. మా నాన్నగారు డాక్టర్లను సిజేరియన్ ఆపరేషన్ చేయమని ప్రాధేయపడ్డాడు. కానీ వారు "మేము నా భార్యకు ఆపరేషన్ చేసినట్లయితే ఆమె చనిపోతుంది. ఆమె బ్రతకాలంటే భ్రూణహత్య కావించాల్సిందే. లేకపోతే తల్లీ, బిడ్డ ఇద్దరినీ కోల్పోవలసి వుంటుంది" అని భయపెట్టారు.

అది తప్పించుకోలేని కష్టతరమైన పరిస్థితి. మా తల్లిదండ్రులిద్దరూ అన్ని జీవితాలు పరిశుద్ధమైనవని నమ్మకం గలవారు. మా నాన్న ప్రార్థించడానికి అడవుల్లోకి వెళ్ళాడు.





అయిన తిరిగి వచ్చే సమయానికి మా అమ్మ స్పృహలోకి వచ్చారు గానీ కష్ట పరిస్థితులోనే వుంది. కానీ అనుకోని రీతిగా మామూలు ప్రసవంతో బిడ్డను ప్రసవించింది. ప్రసవ సమయంలో ఉపయోగించిన పరికరముల వలన చిన్న బిడ్డ తలపై గాయం ఏర్పడింది. కానీ మిగతా అంతా ఆరోగ్యవంతంగా వుంది. మా తల్లిదండ్రులు దేవుడు ఈ విషయంలో కలుగజేసుకున్నాడని దృఢంగా నమ్మారు.

అయితే మా అమ్మగారు ఈ చిన్నబిడ్డ అంత సవ్యంగా లేదని గ్రహించింది. ఎందుకంటే మరియాన్నే పుట్టిన వెంటనే ఏడవలేదు. కళ్ళు తెరవలేదు. మరుసటి రోజే ఆ బిడ్డ మరణించింది. కొన్ని వారముల తరువాత మా అమ్మగారు జర్మనీలోని తన సహోదరునికి ఈ విధంగా వ్రాసింది:–

> మేము ఎంతో కోరుకున్న కుమార్తె చాలా కష్టంగా జన్మించింది. ఆమె ఎటువంటి వ్యక్తి అవుతుందో మేము గ్రహించకముందే మమ్మును వదిలి వెళ్ళింది. ఆ విషయాన్ని జ్ఞాపకం చేసుకోవడం చాలా కష్టంగా వుంది. కొన్నిసార్లు కరిగిపోతున్న కలలాగా వాస్తవం కాదేమో అనిపిస్తుంది. కానీ నేను ఆలోచించే కొద్ది మరియాన్నే జీవంతో పుట్టడమే ఒక గొప్ప కార్యము అనిపిస్తుంది. ఆమె జననం కొద్ది గంటలైనా మాలో గొప్ప ఆనందం కలిగించింది. ఒకరంటే ఒకరికి గాఢమైన ప్రేమను కలుగజేసింది. ఆమె జీవంతో ఉండకపోయినా ఆమె తన కార్యము భూమి మీద నెరవేర్చి వెళ్ళిందని భావిస్తాను.

మా నాన్నగారు మా చిన్ని భ్రూణహత్య గావించ బడినందుకు తన శేష జీవితమంతా దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించాడు. ఈ అనుభవము ఆయన విశ్వాసమును ధృడపరిచింది. భూమి మీద ఎంత తక్కువ కాలం ఎంత ఎక్కువ కాలం జీవించినా అది దేవుని ఉద్దేశాన్ని కలిగి వుంటుంది. ఈ విశ్వాసాన్ని ఆయన నాకు కూడా ఆపాదించాడు. ఎలాగనగా పుట్టుక యొక్క రహస్యమే కానీ మరణం కూడా ప్రతిమానవ జీవితం యొక్క పరిశుద్ధత కూడా ఆయన ఆయుష్కాలంతో వినూత్నం లేకుండా మరణమై యున్నది.

నేను యవ్వన ప్రాయంలో వుండగా ఎప్పుడూ అల్లరి పనులు చేస్తూ కష్టాలలో వుంటిని. ఇతర బాలురతో పాటు నేను కూడా అరక్షితమైన వాహన స్వారీ చేయడమంటే నాకు ఇష్టం. రహస్యంగా వేటాడుటకు వెళ్ళేవాడను. గౌకోస్ తెగ వారిని గమనించడం వారి పశువుల మందలను గమనించడం వారి గుర్రాలను స్వారీ చేయడం నాకు చాలా ఇష్టం. నా ఊహ ఎంత వరకు వెళ్ళిందంటే నేను కూడా ఒక గౌకో జాతి వాడనని కలలు కనేవాడిని. అయినా మరియాన్నే సంఘటన నాలో ఎప్పుడూ పని చేసేది. అది మెల్ల మెల్లగా మొలకెత్తి నా హృదయంలో వేరు పారింది. అది ఇంకా వుంది.

మా ఉప ఉష్ణఖండ ప్రాంతంలో జీవితం సౌకర్యవంతంగా వుండింది. కానీ రోగము మరణము కూడా మా చుట్టూ వుండింది. నేను మా నాన్న ఆహార పదార్థాలను ప్రతిరోజు ఇవ్వడానికి వెళ్ళే మిషను హాస్పిటల్ వద్ద మానవులు దీన స్థితిని ప్రతిదినం చూపేవాడిని. చాలామంది రోగులు సమతౌల్య ఆహారం లేనందున బాధపడే వారు. కుష్ఠు వ్యాధి, క్షయ వ్యాధి ఎక్కువగా ప్రబలి యుండెను. కష్టతరమైన ప్రసవాలు జరుగుతుండేవి. శ్వాస సంబంధమైన వ్యాధుల చేత చిన్న పిల్లలు మరణించేవారు. పురుషులైతే వృక్షాలు మీద పడుట వలన, తాగిన మైకంలో అయ్యే కత్తి గాయాలతో బాధపడేవారు.

మా తండ్రి గారు పిల్లలమైన మాకు యేసును గూర్చి ఆయన బీదవారి కోసం ఏ విధంగా వచ్చాడు అనే విషయాలను ఎప్పుడూ చెప్పేవాడు. అదే విధంగా శతాబ్దాల నుండి స్త్రీ పురుషులు యేసు ప్రభువుకు ఏ విధంగా తన సర్వస్వం ఇచ్చాడో చెప్పేవాడు. వాటిలో మాకు ఇష్టమైన కథ వస్సిలి ఒప్పిపోవన్ రబాఫ్. అతడు ఒక యౌవనస్థుడైన రష్యా ప్రభుత్వాధికారి, అతడు తన కుటుంబాన్ని ధనాన్ని వదిలి పెట్టి శ్రమపడే వారికి, చనిపోయే వారికి సహాయం చేయడానికి ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్ళే వాడు. నేడు ఈ రబాఫ్‌ను గురించి ఎప్పుడూ ఎక్కువ సమయం ఆలోచించే వాడిని. ఒక యౌవనస్తుడిని చాలా మాసాలు నేను నా కుటుంబానికి దూరంగా వుండి పెరుగ్వే రాజధానియైన అసెంషియన్ లోని మిషన్ హౌస్‌లో పని చేసేవాడిని. ఈ హౌస్‌కు చుట్టు వున్న ప్రదేశాలలో వినియోగమును గురించి ఆరా తీయుటకు దీనికి వ్యతిరేకంగా చేస్తున్న వారిని గుర్తించుటకు ప్రయాణించాడు నా ఉద్యోగము.





చాలాసార్లు ఆదివారం ఉదయారాధనలకు గైర్హాజరై దళిత వాడలకు వెళ్ళేవాడివి. అక్కడ నా స్నేహితులు ఎక్కువ మంది వుండేవారు. వారి జీవన పరిస్థితులు విడ్డూరంగా వుండేవి. గుబురుగా వుండే వెదురు చెట్ల నడుమ చిన్న కాలిబాట వుండేది. ఈగలు, దోమలు విపరీతంగా వుండేవి. వందలకొద్ది పిల్లలు వీధులలో తిరుగుతూ వుండేవారు. వారిలో చాలామంది అనాథలు, నైపుణ్యం గల దొంగలు. కొంతమంది బూట్ పాలిష్ చేసేవారు. ఒక జతకు అయిదు సెంట్లు తీసుకునే వారు. ఆ పని నాకెంతో ఆకర్షణీయమనిపించింది. అందుకే నేను కూడా పరికరాలు కొని అప్పుడప్పుడు వారితో కలిసి పని చేసేవాడిని. ఈ పిల్లలు ఈ విధంగా వారి జీవితాలను గురించి చెప్పేవారు. వారి తల్లితండ్రులు గొడవల్లో హత్య గావింపబడిన వారని లేదా ఘోరమైన వ్యాధుల చేత చనిపోయారని చెప్పేవారు. వారి తోబుట్టువులు కూడా రోగముల చేత లేదా సమతుల్య ఆహార లోపం మరణించారని వారు మాత్రం కష్టాలలో, భయంలలో అపాయములలో జీవించడానికి బ్రదికి వున్నారని చెప్పేవారు.

నగరంలో ఏదైనా విప్లవం వస్తే ఎక్కువ గొడవలు మా వీధిలోనే జరిగేవి. మాకు దగ్గరలోనే యుద్దనౌక, తుపాకుల శబ్దాలు రాత్రంతా వినిపిస్తాయి. బుల్లెట్లు మా ఇళ్ళపై పడేవి. సైనికులు మా కిటికీల నుండి చూసేవారు. ఇది యుద్ధం. అప్పుడు నా వయసు 13 సం॥లు. నేను నా కుటుంబం నుండి వేరై పోయాను. నేను చంపబడియుంటే ఏమయ్యేదని భయపడ్డాను.

మా పెద్దమ్మ మోనిక మాతో పాటు మా ఇంట్లో వుండేది. నేను భయపడుతున్నానని గ్రహించి ఆదరణ చూపించేది. మోనిక మొదటి ప్రపంచ యుద్ధంలో సేవ చేసింది. చనిపోతున్న సైనికులు ఆమె ఒళ్ళో తమ తలలుంచి చిన్న పిల్లల్లాగ బాధతో మరణభయంతో ఎలా ఏడ్చేవారో చెప్పేది. వారు వారి పాపములను బట్టి గట్టిగా ఏడ్చేవారని వారు వారి ప్రియులను ఇక ఎన్నటికీ చూడలేరని వేదన పడేవారు. మోనిక తన గాఢమైన విశ్వాసంతో వారిని ముట్టుకునేది, ఆదరించేది. వారు చనిపోకముందే యేసువైపు వారు తిరిగేటట్లు చేసేదని చెప్పేది.

అయినా ఒక ప్రశ్న నన్ను తినేసేది. మనుష్యులు ఎందుకు చనిపోవాలి ? లోకంలో ఎందుకు ఇంత కీడు దుర్మార్గం వుంది? మోనికి రోమా 8 అధ్యాయంలోని

కొంత భాగం చదివింది. అందులో సృష్టి యావత్తు. విడుదల కోసం మూలుగుచున్నదని వ్రాయబడింది. ఆమె నా భయాలన్నిటిని తొలగించింది. ముఖ్యంగా మరణభయం. నాన్న లాగ విశ్వాంలో ఎక్కడో ఒకచోట క్రీస్తు మనకొరకు స్థలం సిద్ధపరచుచున్నాడని చెప్పింది. అది నిజమైన స్థలమని నేను గ్రహించాను. అది మిథ్య కాదు. చాలాసార్లు ఈ విశ్వాసము నాకొక నిశ్చయత నిచ్చింది. మత్తయి సువార్తలో యేసు ప్రభువిచ్చిన అద్భుతమైన వాగ్దానము "ఇదిగో నేను సదాకాలము యుగసమాప్తి వరకు మీతో కూడా వున్నాను" ద్వారా నేను ఆదరణ పొంది యున్నాను.

10సం॥ తరువాత చాలా వ్యక్తిగతంగా నాకు మరణం తటస్థించింది. (ఆ సమయంలో మా కుటుంబం అమెరికా సంయుక్త రాష్ట్రంలో వుండింది. అక్కడ ఒక క్రొత్త రిష్టన్, న్యూయార్క్, సహవాస శాఖను స్థాపించడానికి దక్షిణ అమెరికా నుండి అక్కడికి వెళ్ళారు). పౌర హక్కుల విప్లవం పూర్తి స్థాయిలో జరుగుచున్నది. అది తెలియని వారు ఎవరూ లేరు. మార్టిన్ లూథర్ కింగ్ నాకు ఆ చిత్రాన్ని వివరించి ప్రేరేపిస్తున్నాడు. న్యాయం కోసం అచంచలమైన విశ్వాసం కలవాడు. ఆయన నిర్భయంగా కనిపించేవాడు. అనేకుల చేత దూషించబడ్డాడు. చాలా తరచుగా భయపెట్టబడ్డాడు, ఎప్పుడో ఒకసారి మరణం వుందని ఆయన చెవులలో మారుమ్రోగుతుంది. ఆయన హత్యగావించబడటానికి కొన్ని రోజుల ముందు ఆయన ఎందుకు భయపడడు అనే విషయాన్ని ఇలా చెప్పాడు:–

> ఇతరుల మాదిరి గానే నేను కూడా ఎక్కువ కాలం జీవించాలని వుంది. దీర్ఘకాలం జీవించగలనేమో. కానీ దానిని గురించి ఇప్పుడు ఆలోచించను. నేను దేవుని చిత్తం జరిగించాలని కోరుకుంటాను. ఆయన నన్ను ఉన్నత స్థానానికి ఎక్కించాడు. అందరూ నన్ను ఉన్నతంగా చూస్తారు. నేను వాగ్దాన దేశాన్ని చూశాను. నేను మీతో పాటు అక్కడికి రాలేనేమో. అయితే ఈ రాత్రి ఒకటి తెలుసుకోవాలి. ప్రజలుగా మనము వాగ్దాన దేశం చేరతాం ! కాబట్టి ఈ రాత్రి నేను సంతోషంగా వున్నాను. దేని గురించి నేను చింతించను. ఏ మనుష్యుని గూర్చి నేను భయపడను. నా కన్నులు రానైయున్న ప్రభువు యొక్క మహిమను చూచినవి!

రాజు యొక్క జీవితం నాకు ఒక ప్రాముఖ్యమైన సందేశాన్ని ఇచ్చింది. 1965





వసంతకాలంలో నేను, నా స్నేహితులు అలబామకు వెళ్ళాము. అక్కడ రాజు యొక్క గాఢమైన ప్రేమ, నమ్రత అనుభవించాను. మేము టస్కగీ సంస్థను దర్శించినపుడు జిమ్మ లీ జాక్సన్ మరణ వార్తను విన్నాము. అతడు మేరియాన్ దగ్గర జరుగుతున్న శాంతియాత్రలో 8 రోజుల క్రితం తీవ్రంగా గాయపడిన యౌవనస్థుడు. ఈయన పోలీసుల చేత కొట్టబడ్డాడు.

నిలబడి చూచేవారు తరువాత భయంకరమైన దృశ్యాన్ని ఇలా వర్ణించారు. తెల్ల దుస్తులు ధరించి చూచేవారు కెమెరాలను ధ్వంసం చేసి వీధి దీపాలను పగులగొట్టారు. అయితే పోలీసు అధికారులు నల్లని విప్లవకారులను భయంకరంగా నిరోధించారు. వారిలో చాలామంది చర్చి మెట్లపైన ప్రార్థించేవారున్నారు. జిమ్మ, ఒక బృంద నాయకుడు తన తల్లిని ఎంత దారుణంగా హింసించాడో ఇలా చెప్పాడు. అతడు ఆమెను ముట్టడించి కడుపులో తన్నాడు. తరువాత తల పట్టుకొని చచ్చేంతవరకు కొట్టాడు. జిమ్మని కూడా హాస్పిటల్‌లో చేర్పించడానికి ఎవరూ అనుమతించలేదు. సెల్మా, అను ప్రాంతానికి తీసుకుని వెళ్ళినప్పుడు అతడు తన సంగతిని విలేకరులకు చెప్పాడు. తరువాత చాలా దినములకు అతడు కూడా మరణించాడు.

జిమ్మ మరణవార్త విని సెల్మాకు వెంటనే మేము బయలుదేరాము. బ్రౌన్ ఛాపెల్‌లో దృశ్యమంతా బాహాటంగా కనిపించింది. అంత్యక్రియలకు సిద్దపరచిన వారు అతని గాయాలను మూసిపెట్టడానికి ఎంత ప్రయత్నించినా వారికి చేతకాకపోయింది. అంతగా అతను గాయపడ్డాడు. మూడు నరికిన గాయాలు ప్రతి ఒక గాయము ఒక అంగుళం వెడల్పు వుంది అంగుళాల పొడవుంది.

ఆ దృశ్యంతో మేము వణికిపోయి జిమ్మ జ్ఞాపకార్థ కూటమునకు వుండిపోయాము. గది అంతా కూడా జనులతో క్రిక్కిరిసిపోయింది. బయటి స్థలము బయలు ప్రాంతపు జనుల చేత నిండిపోయింది. మాకు వెనుక వైపు చివర ఒక కిటికి దొరికింది.

ఆశ్చర్యమేమంటే ఒక్కరు కూడా ఆ కూటములో కోపం గానీ ప్రతీకారం గానీ వ్యక్తం చేయలేదు. దానికి బదులుగా ఆ వాతావరణమంతా ప్రజలకు ధైర్యాన్ని, సమాధానాన్ని కలుగుజేసింది. పాత బానిస పాట పాడటానికి అందరూ నిలిచినపుడు జయశాలి ఆత్మ శక్తివంతంగా పనిచేసింది. "నేను వెళ్ళవలసి యున్నది. నన్ను ఎవరూ

వెనుకకు రానియ్యవద్దు." అను మాట వినినపుడు ఒక వ్యక్తి అక్కడ ఎందుకు చేరినాడో ఊహించలేకపోయాడు.

రెండవ కూటం నేను మారియా అను ప్రదేశంలో హాజరయ్యాను. అక్కడి వాతావరణం చాలా క్రమశిక్షణతో వుంది. ఆ వీధి గుండా ఇంటి వరాండా వరకు రాష్ట్ర సైనిక బృందాలు వరుసగా నిలబడి యున్నారు. వారి లాఠీ కర్రలపై చేతులుంచుకుని సూటిగా మావైపు చూస్తున్నారు. వీరెవరో కాదు కొన్ని రోజులక్రితం మారియన్‌లో నున్న నల్ల జాతి వారిని ముట్టడించినవారు. మేము అంత్యక్రియలకోసం వెళ్ళినపుడు మొదట వారిని దాటాము. తరువాత సిటిహాల్‌లో వున్న దౌర్జన్యకారులను దాటాము. బైనాక్యులర్స్, కెమెరాలు, తుపాకులు, ఆయుధాలు పట్టుకున్న పోలీసు వారు మాలో ప్రతి ఒక్కరినీ ఫోటో తీసి క్షుణ్ణంగా పరీక్షించారు. దౌర్జన్యకారులు ఆయుధాలు లేకపోయినా అవమానంతో పరిహసిస్తూ వెంబడించారు. స్మశాన వాటికలో కింగ్ క్షమాపణను గూర్చి, ప్రేమను గూర్చి మాట్లాడాడు. అక్కడ చేరిన ప్రతి ఒక్కరు జిమ్మని హత్య చేసిన పోలీసు వారిని క్షమించాలని వారి కోసం ప్రార్థించాలని అలాగే వారిని హింసించే వారిని క్షమించాలని మనవి చేశారు. తరువాత మేమందరము చేతులు పట్టుకొని "వుయ్ షల్ ఓవర్ కం" అనే పాట పాడుకున్నాము.

మార్టిన్ లూథర్ కింగ్‌ను కలవడము ఒక సామాన్య అనుభవము. అని నన్నేమీ ప్రభావితం చేయలేదు. కానీ నా తల్లిదండ్రులు మరణం గురించి, మరణించే వారి గురించి చెప్పిన విషయాలు నన్ను ప్రభావితం చేశాయి. మా నాన్న గారు ఆయన జీవితకాలంలో చాలా శ్రమలు అనుభవించాడు. చాలా పర్యాయాలు మరణానికి చేరినంతగా రోగ గ్రస్థుడయ్యాడు. కానీ అద్భుత రీతిగా వాటి నుండి బయట పడ్డాడు. మా అమ్మగారు మా నాన్న కంటే 4 సం॥లు పెద్దదైనా ఎంతో శక్తివంతంగా చురుకుగా వుండి చాలా అరుదుగా రోగి అయ్యేది, మేము పిల్లలముగా అమ్మకంటే చాలా ముందే నాన్న చనిపోతానని ఊహించేవారము. కానీ దేవుని ఊహ వేరే. 1979 సెప్టెంబరు మాసంలో అమ్మగారికి లాలాజల గ్రంథంలో కాన్సర్ వుందని తెలిసింది. శీఘ్రంగా ఆమె ఆరోగ్యం క్షీణించింది. ఆమె జీవితమంతా ఇతరులకు సేవ చేసిన ఆమె ఇప్పుడు ఇతరుల చేత సేవచేయించుకోవాలి అనే సత్యాన్ని అంగీకరించలేక పోయింది. అయినప్పటికీ అంత బాధలో కూడా ఆమె దేవుని నమ్మి ఆమె ఆ విధంగా శ్రమ





పడటం దేవుని చిత్తమని దానిని అంగీకరించింది. ఆమె మానసికంగా నెమ్మదిగా వుండి తన అంత్యదినాలను నిర్భయంగా ఎదుర్కొన్నది.

వైద్యులు మా అమ్మగారి రోగం గురించి చెప్పినపుడు మా తల్లిదండ్రులు విలపించారు. మేము కూడా వారితో విలపించాము. వారు ఒకరినొకరు చూసుకున్నారు. ఆ చూపులలో ప్రేమ నేనెప్పటికీ మరువలేను. తరువాత పిల్లలమైన మా వైపు చూచి ఇలా అన్నారు. "ఇప్పటి నుండి ప్రతి రోజు ప్రతి నిమిషం గుర్తించబడుతుంది. మన సహోదరులకు, సహోదరీలకు, పిల్లలకు, అతిథులకు చూపవలసిన ప్రేమ నుండి తప్పించుకోకూడదు". మా తల్లిగారు దేవుని యొక్క జ్ఞానము, నడిపింపునకు సంపూర్ణంగా లోబడాలని చెప్పింది. అది చాలా హృదయ విదారక సమయం. కానీ తప్పనిసరిగా సంభవించే సమయం.

కొన్ని నెలల తరువాత 1980 లో రెండు వారాల సమయంలో ముగ్గురు సంఘపెద్దలు మరణించారు. వారు మా తల్లిదండ్రులకు చాలా సమీపస్థులు. కనుక వారి మరణం మా అమ్మగారి హృదయమును కలచివేసింది. ఒక్కొక్కరి మరణంతో ఆమె కృంగిపోవడాన్ని గమనించాము. మొట్టమొదట మా నాన్నగారి తల్లి మా నాయనమ్మ 95 సం॥ల ప్రాయంలో మరణించింది. అది అమ్మను చాలా బాధ పెట్టింది. ఎందుకంటే ఆమె లేచి నాయనమ్మ భౌతిక కాయాన్ని భూస్థాపన నిమిత్తం సిద్ధం చేయలేని స్థితిలో వుంది. అంతేకాక ఆమె వున్న గదిని కూడా సర్దలేని స్థితిలో వుంది. ఈ "చివరి ప్రేమ పరిచర్య" చేయడం ఆమె ఒక సదవకాశంగా భావిస్తుంది. మా సమంజసమంతటికీ ఆమె ఈ పరిచర్య చేసింది. కానీ నాయనమ్మకు చేయలేకపోయింది.

కొన్ని రోజుల అనంతరం దోర అను ఒక స్త్రీ 50 సం॥ నుండి తెలిసిన వ్యక్తి మరణించింది. మా తల్లి దండ్రులను ఆమె యొక్క చివరి చూపు చూడటానికి నేనే తీసుకుని వెళ్ళాను. మా అమ్మ గారు మరపురాని వేదనతో కుమిలిపోయారు. ఆమె అంత్యక్రియలకు హాజరు కాలేని స్థితిలో వున్నా దోరా భౌతిక కాయము మా ఇంటి మీదుగా ఊరేగింపుగా వెళ్ళినప్పుడు తన పరుపు పై నుంచి వణకుతూ లేచి ఎంతో గౌరవంతో వాకిలి దగ్గర నిలువబడింది.

మా తండ్రి గారి సహ అధ్యయిని రూతు మరుసటి వారం మరణించింది. ఆమె అంత్యక్రియలకు మా అమ్మ గారు మంచంపై నుండి లేచి సిద్ధపడింది. అది ఆమెకు

శక్తికి మించినది. అయితే రూతు పైన వున్న ప్రేమను, గౌరవమును కనబరచడానికి అలా చేసింది.

మా సంఘములోని పిల్లలు తరచుగా వచ్చి దర్శించేవారు. వారికున్న నమ్మకం మా అమ్మ మరలా ఆరోగ్యంగా వుంటుంది. అది వెంటనే క్రియా రూపమయింది. వారు ఆ విధంగా వచ్చినపుడు ఆమెలో ఎంతో సమాధానము, ఆనందము ప్రస్ఫుటమయ్యేవి. ప్రతిసారి ఆమె "పిల్లలారా పిల్లలారా" అని పిలిచేది. అయితే ఆ పిల్లలు చాలా సార్లు వచ్చి ఆమెకోసం రహస్యంగా ప్రార్థిస్తున్నారని ఆమెకు తెలియదు.

మా అమ్మగారు 1980 మార్చిలో మరణించారు. అప్పటికి ఆమె రోగమును గుర్తించి అయిదు నెలలు అయింది. ఆమె మరణం మా నాన్నపై కోలుకోలేనంత ప్రభావము చూపించింది. మా అమ్మనాన్నల వివాహమై అప్పటికి 40 సం॥లు అయింది. అప్పటి నుండి వారు ఒకరి మీద ఒకరు ఆధారపడి కలిసి పనిచేశారు. ఇప్పుడైతే నాన్నగారు ఒంటరిగా వున్నారు.

2 సం॥లోనే ఆయన ఆరోగ్యం చాలా క్షీణించింది. ప్రతి రోజు బైబిలు చదువుచున్నారు గానీ అయినకు చేతనైనప్పుడు మాత్రమే ఆరాధనలు జరుపుచున్నారు. ఆయన దేవుని సృష్టి పట్ల వున్న ప్రణాళిక గురించి ఎప్పుడూ చెప్పేవారు. ఆయన ఇలా అనేవారు. "దేవుని రాజ్యమే ప్రాముఖ్యమయినది. మనలో ప్రతి ఒక్కరము చాలా చిన్న వారము చాలా బలహీనులము. అయినప్పటికీ ఈ లోకములోనికి మనలో ప్రతి ఒక్కరి ద్వారానే దేవుని ప్రేమ ఈ లోకంలోనికి వస్తుంది. అందుకోసమే నేను జీవించాలనుకుంటున్నాను. అందుకోసమే మరణించాలను కుంటున్నాను." ఈ మనసు ఆయన చనిపోయే వరకు కూడా వుండింది.

మా నాన్నగారు చివరి వారాల్లో చాలా అరుదుగా మాటలాడేవారు. అయితే అంతరంగికంగా ఆయనను బలపరచడానికి ఆయనతో కూర్చుండే వాడిని. దేవుని సన్నిధి గ్రహించగలిగే వాడని. అది ఆయనకు ఎంతో నెమ్మది నిచ్చేది. ఆయన ఒక వేసవిలో ఉదయకాలముననే మరణించాడు. ఆయన ఒక్కగానొక్క కుమారుడినైన నాకు ఆయన కన్నులు ఎన్నటెన్నటికి మూసివేసే ధన్యత లభించింది.



# 2. భయము

1940 లో ఇంగ్లాండులో నేను జన్మించాను. అవి భయంకరమైన దినములు. కాట్స్‌వోల్డ్ ప్రాంతంలో మా ఇంటి పైన రాత్రులలో జర్మనీ వారు బాంబులు వేయడానికి వెళ్ళేవారు. వారు బర్మింగ్‌హోమ్ వైపు వెళ్ళేవారు. వారు వెనుక వచ్చేటప్పుడు వారి దగ్గర మిగిలిన వాటిని ఉన్నది ఉన్నట్టుగా పడవేసే వారు. చాలా సార్లు మా ఇంటికి సమీపంలోనే పడేసేవారు. తరువాత మా అమ్మగారు వాటి వలన కలిగే అపాయం గురించి చెప్పి పిల్లలమైన మా క్షేమం కోసం భయపడేవారు.

1955 లో మా కుటుంబము యునైటెడ్ స్టేట్స్‌కు వచ్చింది. బ్లిట్జ్ అనే ప్రాంతము చాలా జ్ఞాపకం వుంచుకోవలసిన ప్రాంతము. ఎందుకనగా అక్కడ మరియొక పరోక్ష యుద్ధం తీవ్రంగా జరుగుతుంది. ఉన్నతాధికారులు చాలా శక్తివంతమైన ఆయుధాలను తయారుచేస్తున్నారు. హిరోషియా నాగసాలలోని ఆక్రందనలు ఇంకా మరచిపోలేదు. అప్పటి నుండి ఏర్పడిన న్యూక్లియర్ హిస్టీరియా అంతకంతకూ ఎక్కువై తీవ్రస్థాయిలో వుంది. పాఠశాలల్లో గాలిలోకి ఎగిరే వ్యాయామాలు నేర్పిస్తున్నారు. ఇళ్ళల్లో వుండేవారు బాంబులు వస్తే దాచుకునే ఇళ్ళను నిర్మించుకున్నారు. వెదురు సామాన్లను సిద్ధంగా ఉంచుకున్నారు. స్వోయిట్ వారు అమెరికా నగరాలపైన దాడులు జరిగిస్తారని వార్తాపత్రికలు ఘోషిస్తున్నాయి.

నాకైతే యునైటెడ్ స్టేట్స్‌లో జీవించడం ఒక సాహస కృత్యంగా వుండింది. అదే సమయంలో మా క్రొత్త ఇల్లు రిఫ్టన్‌లో న్యూయార్క్ సిటికి 90 మైళ్ళ దూరంలో వున్నందున అణుబాంబు వేసినపుడు నాశనమవుతుందనే భయం కూడా వుండింది.

నేను ఏ వ్యాయామాలకు వెళ్ళలేదు. అయినప్పటికీ బాంబుల గూర్చిన ఆందోళనకు, యుద్ధాలకు తట్టుకున్నాను. చాలామంది నా సహపాఠకులలో కూడా అటువంటి ఆందోళననే చూశాను. వాటిని గూర్చి పరిహాసాలు చేసేవారము. నా తరం వారిలో మిగతా వారికి కూడా ఇటువంటి జ్ఞాపకాలే ఉంటాయనుటలో సందేహం లేదు.

భయం అనునది ఒక ప్రాంతానికి, కాలానికి పరిమితమైనది కాదు. అది సార్వత్రికమైన భావోద్రేకం. అది ప్రాథమిక ప్రవృత్తి కాదు. మాలో ప్రతి ఒక్కరం దానిని అనుభవించాము. అది ఎలాగంటే అకస్మాత్తుగా మంటలు రావడం లేదా కుక్కలు అరవడం లేదా తీగలగుండా నిట్టూర్పులు రావడం లేదా ఏదో ఒకటి అకస్మాత్తుగా పై నుండి పడటం వంటివి మమ్మును భయకంపితులను చేసేవి. ఇది కాక అనారోగ్యం మరణ భయాలు మమ్మల్ని ఆవరించి వుండినవి. సొంత పరిరక్షణ కంటే ఈ భయాలే ఎక్కువగా వుండేవి. భవిష్యత్తును గురించి అనిశ్చయత మార్పును గూర్చి భయము ముఖ్యంగా ఒక్కొక్కరి జీవితాలు శూన్యమైపోతాయేమో అనే భయాలు కూడా మమ్ములను ఆవరించి వుండేవి.

22 సం॥ల మథ్యూ మాలిగ్నంట్ లింఫోమా తో బాధ పడినపుడు మాకు కూడా వస్తుందేమో అని ఎప్పుడూ దాని గురించే సంభాషించి బాధపడేవారము. చాలా మంది వ్యాధిగ్రస్థులు వైద్యులను ప్రశ్నించినట్లే మథ్యూ కూడా తన శరీర పరిస్థితిని గురించి ఇలా ప్రశ్నించాడు. లింఫోమాకు కారణం ఏమిటి ? ఇచ్చే చికిత్స ఎంతవరకు అవసరం ? ఎంతవరకు అతడు బ్రతుకుతాడు ? ఈ పదానికి అర్థం ఏమి ? కొన్ని రోజులకే ఆయనలోని ఈ శ్రద్ధ ఆధ్యాత్మిక స్థితికి మారింది. తన జీవితం ఎంత తిరుగులేని జబ్బుతో వున్నా ఏది ఏమైనా తన ఆధ్యాత్మిక జీవితం కూడా సిద్ధం చేసుకోవలసిన అవసరత వుంది అని అనుకున్నాడు. ఆయన యొక్క కుటుంబ వైద్యుడు ఈ విధంగా గుర్తు చేసుకున్నాడు.

మథ్యూస్‌ను డిశ్చార్జ్ చేసిన రెండు రోజులకు ఆయన గదిలోకి వెళ్ళాను. ఆయన ఎప్పటినుండో ఏడుస్తున్నాడని గ్రహించాను. ఏమయింది అని నేను అడిగినపుడు ఆయన సూక్ష్మంగా నేను మా నాన్నతో చాలా సేపు మాట్లాడాను. అప్పుడు ఆయన నా జీవితాన్ని సరిచేసుకోమన్నాడు. నేను





ఇతరులకు చెప్పవలసిన విషయాలు కొన్ని వున్నాయని నా మనస్సాక్షి చెబుతుంది. అంతే కాక "భయము ఒంటరితనము" నన్ను పీడిస్తున్నాయి. ఒకవేళ అతని పరిస్థితి ఇంకా దిగజారిపోయినా కొన్ని రోజుల తరువాత ఆ ఇంటిలో నుండి బయటకు వెళ్ళడానికి ప్రయత్నించమని సలహా ఇచ్చాను. అలాగైతేనే సరిపోతుంది. అయితే అతను నా వైపు తీక్షణంగా చూసి "దేవునితో నా సంబంధము ఉండవలసినంతగా లేదు" యన్నాడు.

ఆయన ఒక్కడే కాదు ప్రతి ఒక్కరము మన జీవితాలను సరిచేసుకోవలసిన అవసరత వున్నది. అతనికైతే అతని వ్యాధి దేవుని అవసరము మరింత జ్ఞాపకం చేస్తుంది. మథ్యూ అశ్రునయనాలతో తన యొక్క పరిస్థితిని జ్ఞాపకం చేసుకుంటూ సూటిగా చూస్తున్నాడు. అతని వైపు చూస్తూ మన అందరికి కూడా అటువంటి సమయం అవసరమని గుర్తించాను.

అదే సమయంలో మథ్యూ నాకు ఈ-మెయిల్ పంపించాడు. అది ఇలా వుంది.

యాకోబు పత్రికలోని ఒక భాగము చాలా ప్రాముఖ్యమని మాకు ఇప్పుడే తెలిసింది. అది ఏమనగా నీ ప్రార్థనలు వినబడి జవాబు పొందాలంటే నీ పాపములు ఒకరితో ఒకరు ఒప్పుకొనుడి. నా పాపములు నేను ఒప్పుకొని క్షమాపణ పొందాను. అయితే శారీరకంగా స్వస్థపడటం కంటే నేను ఎవరినైతే బాధపెట్టానో వారిని క్షమాపణ అడగటం చాలా ప్రాముఖ్యము. ప్రజల మధ్యలో పాపరహితునిగా కనిపించడం. కంటే దేవుని యొక్క అవసరత ఎంతో ముఖ్యమైనది. మారు మనసు అనునది నీకు అవసరం కానీ భయంకరమైనది కాదు. హాస్పిటల్ నుండి వచ్చిన తరువాత దీనిని వ్యక్తిగతంగా అనుభవించాను. నేను నా వ్యాధి నుండి బయటపడాలంటే నా దేవునితో సంబంధమును సరిచేసుకోవాలి. ఇది జీవన్మరణముల సమస్య.

అటువంటి ఈ-మెయిల్స్ మథ్యూ చాలా పంపించాడు. నేను వాటికి జవాబిచ్చాను. ఒక్క సంగతి నేను అతనికి చెప్పాను. ఏమిటంటే ఎవరికైనా కాన్సర్ వ్యాధి సోకిందంటే అది అతని ప్రార్థనా జీవితమును చెరిపి వేయడానికే, దాని ద్వారా

దేవుడు అతనితో మాటలాడతాడు. అతనికి అప్పటివరకు అన్ని సజావుగా జరుగుతున్నాయని గుర్తు చేశాను. ఆయన బలంగా యౌవన ప్రాయంలో వున్నాడు, తలాంతులు కలిగిన సౌందర్యవంతుడిగా వున్నాడు. ఆయన జీవితంలో లోకానికి చివరి స్థానం వుంది. ఒకవేళ దేవుడు ఆయన యొక్క అన్ని తలాంతులను వినియోగించుకోక పోయివుండవచ్చు. “మాథ్యూ దేవుడు నిన్ను ఇంకా తగ్గించాలనుకున్నాడేమో. నీ బలహీనత ద్వారానే ఆయన కార్యాలు చేయాలనుకున్నాడేమో. ఇప్పుడైతే నీవే ఆయన చిత్తాన్ని అంగీకరించడానికి కావలసిన శక్తి అనుగ్రహించమని అడగాలి”. ఆశ్చర్యంగా మాథ్యూ ఇలా జవాబిచ్చాడు. “మీ మాటలు నేను వింటున్నాను. అది అంగీకరించడం చాలా కష్టం. కానీ నేను అంగీకరించాల్సిందే”.

మిగిలిన మాసాలలో అతనిలో గొప్ప మార్పు వచ్చింది. ఆయనకు రోగ నిర్ధారణ జరిగినపుడు ఆయన గట్టిగా మాటలాడి పరిహాసం చేసే వ్యక్తి. మొండివాడు. సుఖజీవి. ఎంతో సంతోషంగా బయటకు కనిపించినా లోపల పిరికివాడు. ఆరు మాసాల తరువాత ఆయన మార్పు చెందిన వ్యక్తి. క్రమశిక్షణలో లేకున్నా అప్పుడప్పుడు భయపడేవాడు. నెలల తరబడి రాత్రింబగళ్ళు శరీరంలోని బాధ ఒక క్రొత్త కోణాన్ని ప్రారంభించింది. దాన్నుండి తప్పించుకోవాలనే ఆలోచన గానీ తాను మరణించబోతున్నాడనే ఆలోచన గానీ అతనికి రాలేదు. కానీ దానిని ఎలాగైనా జయించాలనే ఆలోచన వచ్చింది. అందువలన మరణంలో వున్న బాధలను నెమ్మదిగా అనుభవించడానికి బలమును పొందాడు.

ప్రతి ఒక్కరు నెమ్మదిగా సమాధానంతో మరణించరు. అదేదో భావోద్రేకమైన వ్యక్తిత్వం కాదు. సమాధానం అనునది “కార్యాలు చేయడం” ద్వారా కనబడదు. కార్యాలు చేయుట వలన మన భయాలు పోయాయి అని చెప్పుటకు సహాయపడుతుంది. గాయపరచబడటం వ్యాధితో బాధపడ్డం మన భయాలను అణచివేయలేదు. మాథ్యూలాగా మనము ఎవరినైతే నమ్ముచున్నామో, ప్రేమిస్తున్నామో వారి వైపు మళ్ళిస్తుంది. భయం అనునది భావోద్రేకాల చేత నిస్పృహల చేత ఆత్మ స్థైర్యం చేత జయింపబడదు. కఠినుడైన సైనికుడు సైతం తన మరణ సమయంలో తల్లికోసం ఏడుస్తాడు.

భయానికి ఆత్మ ‘కఠినత్వానికి’ అవినాభావన సంబంధం వుందని అనుభవ





పూర్వకంగా తెలుసుకున్నాము. బలహీనతలో వున్నవాడు తన యొక్క హద్దులను సామర్థ్యమును తెలుసుకుని సహాయం కోసం అర్థించుట వలన ఉపశమనం పొందును. స్వతంత్రుడైన వాడు గాయపడిన స్థితిని ఓటమిగా భావిస్తాడు. అది అతనిని భయకంపితుణ్ణి చేస్తుంది. చాలా కాలం నుండి మరణం అతనిని “దొంగిలించుకొని” వెళుతుందని భావిస్తాడు. అతనిమీద అతడే ఆధారపడి ఊహా లోకంలో జీవిస్తాడు. ఈ మర్త్య జీవితము ఎంత  బలవంతునికైనా నిస్సహాయ స్థితే అని గుర్తిస్తాడు.

సుసెన్నా అన్నొన్నెటా, బాదే టాక్సిక్ అనే పుస్తకంలో తన జ్ఞాపకాలను విస్తారంగా వివరిస్తుంది. అన్నొన్నెట్టా యొక్క బామ్మగారు అన్నింటిని ఎంతో నిపుణతతో నియంత్రించేవారు. ఆమె ఇంటివారినందరిని అన్ని విషయాలలో భోజనం, వస్త్రములు, ప్రణాళికలు, ఉద్యోగాలు, పిల్లల వివాహాలు, చిన్న బిడ్డల పేర్లు మొదలుకొని అన్ని విషయాలలో అందరూ ఆమె సలహానే పాటించేవారు. (ఆమె ఒప్పుకోక పోతే తాత్కాలికంగా వాయిదా వేసేవారు). అయితే ఆమెకు మరణం సంభవించినపుడు నియంత్రించుకోలేనంత భయంతో నిండిపోయింది.

> అంత భయస్థులను ఎవరైనా చూస్తే వారు కూడా భయపడిపోతారు. ఆమె జీవించిన జీవితానికి ఆరోగ్యకరమైన కుటుంబ వాతావరణం ఎన్నటికీ జ్ఞాపకం చేసుకునే ప్రేమ ఈ మరణాన్ని సాధారణంగా చూడలేకపోయింది. ఆమె యొక్క భయము అసాధారణంగా వుండింది. ఆమె దగ్గర మనం వుండటం ఆమెకు ఏమీ కలుగజేయలేదు. ఆమె కోరుకున్నవన్నీ ఉండాలని ఆశించాను. ఆమె భయం చేత ఆవరించబడింది. ఆమె ఎముకలు, ఎదలు, భయముతో ఎగబోస్తున్నాయి. ఆమె కన్నులు భయంకరముగా మారి అదుపు తప్పినవి. ఆమె అందం కోల్పోయింది. ఒంటరితనంలో వుండే స్త్రీ నిర్లక్ష్యం చేయబడినట్లు వుండేది.
>
> మా బామ్మ మరణం ఎప్పటికీ జ్ఞాపకం వస్తుంది. ఆమె మరణం ఒకటే కాదు, ఆమె ప్రతిరాత్రి దయ్యాలు, భూతాలు తన మంచం చుట్టూ వున్నాయని తన గదిలో దాక్కున్నాయని కిటికీల గుండా తిరుగుతున్నాయని చెప్పేది. అవి ఆమెను భయపెడుతున్నాయని చెప్పేది.

ఆమె అపవిత్రాత్మల మధ్య నివసించింది. ఆమె వాటిని గురించి చెప్పేటప్పుడు నేను చాలా దూరం వెళ్ళిపోయేదాన్ని. మా అమ్మ "ఓహో నీకే తెలుసు చాలా మంచిది కాదు". అను పదాలతో జవాబు ఇచ్చేది.

అన్ఫోన్నెటా మరణించు వారిని గూర్చిన వర్ణన అంత బాగా లేదు. అయితే అది వ్యక్తిగతంగా ప్రాపంచికమైన వాటితో సంబంధం పెట్టుకున్న వాటిని గురించి అంతర్గతంగా వున్న స్థితిని తెలియజేస్తుంది. ఎలాగైనా మనము ఎప్పుడూ ఒంటరిగా వుండము. ప్రతి సమయము చెడు లేదా మంచి శక్తులతో ఆవరించబడి వుంటాము. వాటి మధ్య పోరాటము అన్ని రంగాలలో వున్న మరణిస్తున్న ఆత్మ దగ్గర ఎక్కువ ప్రభావం కలిగి వుంటుందని విశ్వసిస్తాను.

మా అమ్మగారి స్నేహితురాలు డోరి ఈ అనుభవాన్ని ఈ పోరాటాన్ని తన అవసాన దశలో పొందలేదు గానీ కొన్ని దశాబ్దాలు ఆ స్థితిని అనుభవించింది. ఆమె మా ఇంటి ప్రక్కనే చాలా కాలంగా వుంటూ మా తల్లిదండ్రులతో పాటు కలిసి వుండేది. వారి మరణానంతరం ఆమె నాతో కలిసి జీవిస్తుండేది.

డోరి ఎల్లప్పుడు సంతోషంగా వుండే వ్యక్తిగా పేరు గాంచింది. ఆమె ఇతరులకు సహాయం చేయడంలో గొప్ప ఆనందం పొందింది. ఎవరికైనా ఒక శిశువు జన్మిస్తే అక్కడికి ఆమె అందరికంటే ముందుగా పళ్ళు, పూలు, కానుక తీసుకొని వచ్చి ఇల్లంతా శుభ్రం చేసేది. అలాగే ఎవరైనా అతిధులు వస్తున్నారంటే మరియొక గది శుభ్రపరచి క్రొత్త పరుపు వేస్తేనే ఆమెకు తృప్తి వుండేది. ఆమె ఎల్లప్పుడు సంతోషంగా వుండి ఇంటి పనులు చేయడానికి ఇష్టపడేది. ఆమె ఎప్పుడు వందనాలను బహుమానాలను ఆశించేది కాదు.

డోరి నరాల బలహీనత కలిగి ఆందోళనతో వుండేది. రాత్రిళ్ళు నిద్రలేమితో బాధపడి ఎవరో ఒకరు తనదగ్గర వుండాలనుకునేది. ఆమె ఎప్పుడూ వయసైపోతుందేమో అని విచారించేది. శారీరక బలహీనతలు ఏర్పడి వైకల్యం వస్తుందేమో అని భయపడేది. 50 సం॥లకే చనిపోతానేమో అని భయపడేది. అయితే ఆమె ఇతరులకు సహాయపడవలెనన్న నిశ్చయత ఆమెను వికసింపజేసింది. ఆమె కృంగిపోకుండా భయాందోళనల్ని అధిగమించింది.





అప్పుడు ఆమె కాన్సర్ బారిన పడింది. 6 సం॥లు ధైర్యంగా దానితో పోరాడింది. మొదట చాలాసార్లు కీమోథెరపి తీసుకుంది. దానివలన మానసిక స్థితి కోల్పోయి ఎప్పుడూ ఎవరో ఒకరు భావోద్రేకాలను నియంత్రిస్తూ వుండాల్సి వచ్చింది. అంతేకాక పాస్టర్ల హితబోధ అవసరమయింది. అయితే అదృష్టవశాత్తు ఆమె చాలా సంవత్సరాలు కాన్సర్ లేకుండా జీవించగలిగింది.

తరువాత జబ్బు మరలా వచ్చింది. ఈ సారి జబ్బు విస్తృతంగా వచ్చింది. డోరీ చాలాకాలం బ్రదకదని మాకు తెలిసిపోయింది. చాలా బాధతో వుండేది. చికిత్స (రేడియేషన్) కొంతమాత్రం ఉపశమనం కలిగించేది. ఆమెతో కూర్చుని మాట్లాడటమే ఎక్కువ సహాయకరంగా వుండేది. ఆమెతో నా భార్య, నేను డోరి అడిగే ప్రశ్నలకు జవాబు ఇచ్చేవాళ్ళం. మరణం అంటే ఏమి ? మనమెందుకు మరణించాలి ? మరణం తరువాత జీవితం వుందా ? లాంటి ప్రశ్నలకు జవాబు ఇచ్చేవాళ్ళు. మరణము పునరుద్ధానం మొ॥అంశాలను గూర్చిన భాగాలను, ఆమెను బలపరిచే భాగాలను చదివి వినిపించే వాళ్ళం. ఆమె దేవుని కోసం చేసిన పరిచర్యను తన చుట్టు వున్నవారికి దశాబ్దాలుగా చేసిన సేవను జ్ఞాపకం చేసి దేవుడు తప్పక ఆమెకు ప్రతిఫలమిస్తాడని చెప్పేవాడిని.

అదే విధంగా ఆమె చివరి వారాలు శారీరకంగా, ఆత్మీయంగా విపరీతమైన పోరాటం పోరాడింది. ఒకరన్నారు అది ఆమెలో వుండే సామాన్యమైన ఆందోళన కాదు గానీ ప్రాణము ఆత్మకు మధ్య యుద్ధం జరిగిందని చెప్పేవాడు. చీకటి శక్తుల చేత పీడింపబడింది. నా భార్య, కుమార్తెలు ఆమెకు పరిచర్య చేశారు. చివరి గంటలో కూడా ఆమె పోరాటంలో పాలుపంపులు పొందారు. ఏదో చీకటి శక్తి ఆమె గదిలో ప్రవేశించిందని కేకలు వేసింది. ఆమెకు వున్న కొద్ది శక్తితో దిండును విసిరివేసి "చీకటి శక్తి వెళ్ళిపో వెళ్ళిపో" అని అరిచింది. అటువంటి సమయంలో మేమందరం ఆమె చుట్టూ చేరి పాటలో గానీ ప్రార్థనలో గానీ గడిపేవారము. డోరి ప్రభువు నేర్పిన ప్రార్థనను ఎక్కువగా ఇష్టపడేది. ఆ ప్రార్థన ఆమెను ఉద్రేకపరిచేది.

ఒక అవిశ్రాంతి రాత్రి డోరిలో వున్న భయం అంతా పోయింది. ఆమె "దేవుని మీద మాత్రమే ఆధారపడాలను కున్నాను." అని చెప్పింది. ఆమెలో చాలా సంతోషం,

ఆనందం కనిపించింది. త్వరలోనే దేవుడు తనను తీసుకువెళతాడని సంతోషించేది. ఆ రోజు ఇలా చెప్పింది. "ఈ రోజు ఒక ఆశ్చర్యం జరగనైయున్నది. దేవుని రాజ్యం వస్తుంది. అది వచ్చినపుడు నేను వెంటనే మెట్లు దిగి బయటకు పోయి స్వాగతం చెబుతాను." అదే రోజు మధ్యాహ్నం ఇలా చెప్పింది. "నా బాధంతా పోయింది. ఇంతకు ముందుకంటే చాలా బాగున్నది. దేవునికి వందనాలు మీకందరికీ వందనాలు". కొంత సమయానికి నవ్వుతూ ఈ విధంగా అన్నది. "దేవుడు ఈ రాత్రి పిలుస్తాడు".

సాయంకాలం ఆమె మా కుటుంబాన్నంతా పిలిచి ఆమె స్వీకరించిన కుటుంబమైన మమ్మల్నందర్ని కౌగిలించుకుని వీడ్కోలు చెప్పింది. మేము పాటలు పాడి ఆమె మంచం ప్రక్కన ప్రార్థిం చాము. రాత్రంతా ఎంతో సమాధానంతో వుండింది. తెల్లవారు తున్నప్పుడు ఆమె మేలు చేయుటకు మా నుండి జారిపోయింది.

ఆమెలాగా చాలా కష్టమైన సుదీర్ఘమైన కాలం పోరాటము పోరాడిన తరువాత డోరి యొక్క నిష్క్రమణ ఒక విజయంగా తోచింది. ఆమెకు భయంతో వుండటం అంటే ఏమిటో తెలుసు. అయినప్పటికీ దేవుని యందు విశ్వాసం వదలక గట్టిగా పట్టుకుంది. ఆమె ఆందోళన కంటే గొప్పవాడని తెలుసుకుంది. భయాందోళనలు ఆమెను ఏమో చేయలేవని తెలుసుకుంది. ఆమె సంతోషంగా, నెమ్మదిగా, మౌనంగా తుది శ్వాస విడిచింది. మొదటి క్రైస్తవులు చెప్పినట్టుగా ఈ లోకము భూమికి, నిత్యజీవానికి ఒక వారధి "దాని పైన సిలువ వున్నది అయితే నీ ఇంటిని దానిపైన కట్టుకొనలేదు".



# 3. నిరాశ

కొంతమంది జీవిత తీరాన్ని సునాయాసంగా దాటిపోతే మరికొందరు ఒకదాని నుండి మరొక దానిని పోరాడి విసిగి జీవితాన్ని సాగదీస్తారు. ఇలా ఎందుకు జరుగుతుందో మనకు ఎప్పటికీ తెలియదు. ఆ విధంగా జరుగకూడదు అనుటకు కారణం లేదు.

పోరాటంలో వున్న వ్యక్తితో యదార్థంగా మాటలాడుటకు అనేకసార్లు సిగ్గుపడతాము. ఎందుకంటే అతని గూర్చిన ఆసక్తి అతని జీవితంలో జోక్యం చేసుకోవడం అవుతుందేమోనని లేదా అతనిని / ఆమెను ఇంకా ఇరకాటంలో పడేస్తుందేమోనని. కానీ ఆత్మహత్యా ప్రయత్నంలో కృంగిపోయిన వారితో నేను సంధించినపుడు దాని వ్యతిరేకమే వాస్తవమయింది. ఆ విధంగా బాధలో నున్నవారు నిస్పృహలో నుండి వారి భావనలను చెప్పుకోవాలనుకుంటారు. కానీ విచారమేమంటే వారు అలా చేయరు. ఎందుకనగా "సంతోషంగా వుండు. నీవు త్వరలోనే కోలుకుంటావు." అనే మాటలే వినబడతాయని వారి భయం.

ప్రతి పరిస్థితి ప్రత్యేకమయినది. నిస్పృహలో వున్న వ్యక్తిని స్పందింపజేయడం అసాధ్యం. చివరకు ఒక వ్యక్తిని మాటలు రక్షించవు. ఆ మాటలు ప్రేమతో కూడిన బాంధవ్యంలో వుండవలెను. అపో.పౌలు ఇలా అంటాడు. "ఒకరి భారము ఒకరు మోసుకొని క్రీస్తు యొక్క ఆజ్ఞను నెరవేర్చుము."

1970 సం॥ మా నాన్నగారు మా ఇంటికి టెర్రి అనే ఒక త్రాగుబోతును తీసుకొని వచ్చాడు. ఆయన వయసు 32 సం॥లు. ఆయనకు ఇల్లు లేదు. అతనొక

మాజీ సైనికుడు. ఆయన బాల్యంలో లైంగికంగా శోధింపబడ్డాడు. చిన్ననాటి ఆ భయంకరమైన అనుభూతులు ఆయనను కృంగదీస్తున్నాయి. నాన్నగారు అతడు చెప్పే మాటలు వింటూ ఆయనకు సలహాలిస్తూ ఎక్కువ సమయం గడిపేవాడు. అతనికి ఒక స్నేహితునిగా మెలిగేవాడు. అతనికి మానసిక సహాయం ఔషధాలు ఏర్పాటు చేశాడు. ప్రతి ఒక్కరు టెర్రిని ప్రేమించేవారు. అతడు మాతో కూడా సం॥ కంటే ఎక్కువ కాలం వుండినాడు.

తరువాత ఒకరోజు టెర్రి మమ్మును వదిలిపెట్టి వెళ్ళాడు. పాత దయ్యాలు అతనిని వెంబడించాయి. కొన్ని రోజుల తర్వాత అతడు తన్నుతాను చంపుకున్నాడని విన్నాము. ఈ వార్త మమ్ములను భయంకరమైన షాక్‌కు గురిచేసింది. ముఖ్యంగా మా నాన్నగారు టెర్రీని ఎక్కువగా ప్రేమించినవాడు, దిగ్భ్రాంతికి గురయ్యాడు. మా కుటుంబంలోనే ఒకరు మరణించినట్లు వుండింది. మా నాన్నగారు టెర్రీ కోసం విలపించాడు. లోకం గురించి, లోకంలో జరుగుతున్న వాటి గురించి ఏడ్చాడు.

టెర్రీ లాంటి వాడికి సహాయం చేయడం వ్యర్థమని ఎవరైనా అనవచ్చు. టెర్రీకి దేవుడు మరియొక అవకాశం ఇవ్వలేదు. కానీ చాలా మంది గాయాలను మాన్పవచ్చని ఆత్మహత్య దృక్పథం వున్నవారిని మార్చవచ్చని అనుభవం ద్వారా చాలాసార్లు తెలుసుకున్నాము.

చాలా దశాబ్దాల నుండి నిస్పృహలో వున్నవారు పాస్టర్ గారి సహాయం కొరకు నా యొద్దకు వచ్చారు. చాలా మంది వ్యక్తిగత జీవితాలు శ్రమల్లో సంబంధ బాంధవ్యాలతో విసిగిపోయి నిరుద్యోగంతో లేదా ఆర్థిక విషయాలలో విసిగిపోయి వారి భావోద్రేకాలకు భంగం కలిగించింది.

చాలా సం॥లు ఆత్మహత్యలను గురించి రహస్యంగా చెప్పుకునేవారు. మన సంస్కృతిలో సహనం వున్నప్పటికీ ఒకని గూర్చి మాట్లాడే భావం పోలేదు. సంభాషణకు కేంద్రంగా కొన్నిసార్లు ఆత్మహత్యలే వుంటాయి. అదంతా నిషేధించవలసి వుంది. ప్రజలు మరణం గురించి మాటలాడతారు గానీ దాని కారణమును పట్టించుకోరు. ఆత్మహత్యలను గురించి వారేమైనా చెప్పడానికి నిరాకరిస్తారు. సంస్మరణ సభలో ఆత్మహత్యను గురించి ఎవరైనా ఎప్పుడైనా ప్రస్తావించారా ?





అదే సమయంలో ప్రస్తుత అంచనాల ప్రకారం ప్రతి 15 ని॥లకు ఒకరు యునైటెడ్ స్టేట్స్ లో ఆత్మహత్య చేసుకుంటున్నారు. 10 సం॥ల క్రితం కంటే చిన్న పిల్లలు 10-14 సం॥ వయస్సున్నవారు ఆత్మహత్య చేసుకునే వారి సంఖ్య రెట్టింపు అయింది.

ఆత్మహత్య అనునది నాశనం చేసే సమస్యగా ఎక్కువగా ప్రబలిపోయింది. చాలా మందికి మన మనసులో కూడా ఒకవేళ ఈ సమస్య దాటి పోయి వుండవచ్చు. అలాగైతే దాని గురించి ప్రస్తావించడానికి ఎందుకు జంకుతున్నాము ? ఒకవేళ అలా ప్రస్తావించినట్లయిన మనము నిస్పృహకు ఎంత దగ్గరగా వున్నామో తెలియకూడదని కావచ్చు.

జిమ్ అనే వ్యక్తిని చిన్నతనం నుండే నేనెరుగుదును. అతడు షీల అను ఒక స్త్రీ ప్రేమలో పడ్డాడు. వారి సంబంధం ముదిరిన తరువాత వారికి పాస్టర్‌గా నడిపింపు ఇచ్చే సదవకాశం నాకు కలిగింది. తరువాత వారి వివాహాన్ని జరిగించే ఆనందం కూడా నాకు కలిగింది.

వారి యొక్క దాంపత్య జీవితం సంతోషంగా గడిచింది. ఒక సం॥ లోపే ఆరోగ్యవంతమైన కుమారుడు వారికి కలిగాడు. ఆ బాలుడు పుట్టిన కొద్ది నెలలకే ఒకరోజు జిమ్ తాను పనిచేస్తున్న చోట అసహజంగా వున్నాడు. ఆయన అంతరాత్మ ఏదో సంకుచిస్తుంది. లోపలి నుండి ఒక స్వరం "షీలా సమస్యలో వుంది" అని చెబుతున్నది. ఆమె పనిచేస్తున్న చోటికి ఫోన్ చేశాడు కానీ ఆమె అక్కడ లేదు. తరువాత వారి ఇంటికి ఫోన్ చేశాడు కానీ ఎవరూ జవాబివ్వలేదు. కాబట్టి ఆందోళనతో ఆయన పనిచేసే ప్రదేశాన్ని వదిలి 1/4 మైలు దూరంలోని తన ఇంటికి పరుగెత్తాడు. మంచంపైన ఒక ఉత్తరాన్ని కనుగొని దానిని ఆతురతతో తెరిచి చూచాడు. తరువాత స్నానపు గదిలో వెదికాడు. అక్కడ ఆమె చల్లని నేలపైన పడి వున్నది. ఆమె చేతిలో కత్తి వుంది. ఎక్కువ శక్తినిచ్చే మార్టిన్ అనే ఖాళీ సీస ఆమె ప్రక్కన పడివుంది.

ఆ తరువాత ఆయన వెనుక తట్టు చుట్టూ చూపి భయాన్ని కలిగించే గుర్తులను గమనించాడు. ఆ గుర్తులు ఆయన పొందలేనివి, నిర్లక్ష్యం చేసినవి. షీలా అతనితో చెప్పుచున్న దురాలోచనలు దురాత్మలు జ్ఞాపకం చేసుకున్నాడు. ఆమె వాటిని గురించి చెప్పినపుడు విషయాన్ని మార్చి మనసు మరలించేవాడు. ఇప్పుడు ఆ నిర్లక్ష్యమే షీలాలో

క్రియారూపమయింది. ఆ రోజు ఉదయం ఆయన స్నానపు గదికి వెళ్ళునపుడు ఆమె భుజములు పట్టుకుని ఆమె చెవులలో ఆమె పేరును గట్టిగా చెప్పాడు. ఆయన ఆలోచించిందంతా ఒకటే. ఎందుకు ఇలా జరుగుచున్నది ?

నిరాసక్తత కలిగించే దురాత్మలు ప్రతి మానవుని హృదయం చుట్టూ తిరుగుతూ వుంటాయి. మనం యదార్థ వంతులమైతే ఆ అనుభవాన్ని తప్పకుండా ఒప్పుకోవలసిందే. నిస్పృహ మన బద్ధ శత్రువులలో ఒకటి. నిస్పృహ అంటే సంతోషాన్ని, నిరీక్షణను, ఆత్మ విశ్వాసాన్ని కోల్పోవడమే. కొన్ని సార్లు జీవించాలనే ఆశ కూడా లేక పోవడం. మిగతా వ్యాధుల లాగా దీని నివారణకు సాధ్యమైన ఉపాయాలను సామాన్యంగా ఆలోచిస్తాము. చాలా సార్లు ఆత్మనింద అనునది నిరాశ వలననే కలుగుతుంది. చాలా మంది అంధకారంలో జీవిస్తూ అపరాధ భావం కలిగి వుంటారు. అలాంటి వారు త్వరలోనే స్వనాశనానికి గురి అవుతారు. కొన్నిసార్లు వారి అపరాధములు నిజమైనవి కావచ్చు. మరికొన్ని సార్లు వారి ఊహ కావచ్చు. చాలా వరకు పట్టించుకోవలసిన అవసరం లేని బలహీనతలను అపరాధములను పెద్దవిగా ఊహించుకుని అసాధ్యమైనవిగా మార్చుకుంటారు.

ఆత్మహత్య చేసుకోవడానికి మరొక కారణం అయోగ్యునిగా ఎంచుకోవడం అసంపూర్ణుడిగా ఎంచుకోవడం. అటువంటి మానసిక రుగ్మాత సామాన్యమైనది. మనలను ఎవరూ ప్రేమించలేదని మనకెవరూ స్నేహితులు లేరని కొన్నిసార్లు అనుకుంటాం. అయితే కఫ్క అనే క్రిమి కొన్ని ఇతర క్రిములు నాశనం కావడానికే వుంటాయి. చాలా మంది పెద్దలు వారి యొక్క అనేక సమస్యలకు (యుతనేషియా, మెర్సికిల్లింగ్) చట్టబద్ధమైన హత్య పరిష్కారం అనుకుంటారు. భాగస్వామి లేదా స్నేహితుల మరణం వలన ఏర్పడే ఒంటరితనం, నిగ్రహ శక్తి లోపించడం, స్వతంత్రం లేకపోవడం, ఎవరూ ప్రేమించడం లేదు అనే భావనలు ఆత్మహత్యకు ప్రేరేపిస్తాయి. వారి కుటుంబానికి భారంగా వున్నాయని భావిస్తారు. తరచు భావోద్రేకాలకు గురి అవుతూ శారీరకంగా బాధ పడుతూ వుంటారు. ఒకవేళ చనిపోవాలంటే చాలాకాలం పడుతుందని భావిస్తారు.

చివరిగా కీడు అనునది ఒక నిజమైన శక్తి అని ప్రతి వ్యక్తి నమ్మకంతో గానీ అపనమ్మకంతో గానీ భావిస్తాడు. అది దురాత్మ యొక్క పని. అందుకే వానిని 'నేరారోపణ





చేయువాడు" మొదటి నుండి హంతకుడు అని బైబిల్ పిలుస్తుంది. సాతాను మన యొక్క అతి బలహీనతలను తెలుసుకుని మన ఆత్మలను ప్రత్యక్షంగా ఢీకొంటాడు. మనలను పడగొట్టడానికి మానసికంగా, శారీరకంగా అన్ని కోణాలనుండి ఎదుర్కొంటాడు. మనుష్యులను సం॥లకు తరబడి లేవలేనంత నిరాశ నిస్పృహలలోకి త్రోసివేస్తాడు. ఈ విధంగా ఆత్మహత్యను పరిశీలిస్తే ఇది ఆత్మీయ శక్తుల మధ్య యుద్ధంగా భావించవచ్చు. ఇది మనలను నిరాశలోనికి పడగొట్టి దేవుని యొక్క అనంతమైన అవగాహన నుండి ప్రక్కకు దొరలడానికి ప్రేరేపిస్తుంది.

ఆత్మహత్యకు పాల్పడే వారు చాలా వరకు చనిపోవాలని అనుకోరు. వారి తపనంతా అందరి దృష్టిని ఆకర్షించడం, సహాయం కోసం నిరాశతో కేకలు వేయడం. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా తీవ్రంగా ఆలోచించాలి. విజయవంతం కాని ఒక ప్రయత్నం మరొక ప్రయత్నం చేయడానికి దోహద పడుతుంది. సహాయం చేయకుండా ఎవరూ కలుగజేసుకోకుండా వుంటే కాలమే జయిస్తుంది.

అటువంటి వారికి మనం ఏ విధంగా సహాయ పడగలం? చాలా నివారణ కార్యక్రమాలు వున్నాయి. అటువంటి కార్యక్రమాల ద్వారా వాటిని నివారించవచ్చు. నిపుణుల మీద ఎక్కువగా ఆధారపడక పోవడం మంచిదేమో అనుకుంటాను. ఒక వ్యక్తి నిరాశలో వుంటే "నిపుణుడు" కలవడం అనునది ఆయన ఆఖరి ఉపాయం కావచ్చు. అతడు ఎవరి దగ్గరికి వెళ్ళలేనంత నిరాశలో వుంటే వారి యొక్క విశ్లేషణలను సలహాలకు ఎవరు వెళతారు ? మందులతో చాలా వరకు బాగుకాకపోవచ్చు. కానీ ఒకటి మనము మరచిపోరాదు. ఏమనగా ఓపికతో ఆలకించడం, ఆ విధంగా చేయడం నిరాశలో వున్న స్నేహితునికి గానీ కుటుంబంలోని వ్యక్తికి గాని పాస్టర్ లేక మతపెద్దకు గానీ ఎంతో సహాయకరంగా వుంటుంది.

రోగంతో నున్న ఆత్మలో నుండి ప్రేమను అపేక్షించే ఆత్మలో నుండి ఆత్మహత్య రూపుదిద్దుకుంటుంది. బాల్యం నుండి జీవితానికి ఒక గురి వుంది. జీవితాన్ని ఆనందంతో గడపాలి అని దేవుని వైపు మళ్ళించడం కంటే మరొక సహాయము ఆత్మహత్యలను ఆపగలదా ? మన సమాజంలో ఆత్మహత్యలు పెరగడానికి ముఖ్యకారణం మనము క్రీస్తు యొక్క రెండు గొప్ప ఆజ్ఞలను మరచిపోవడమే : "నీ దేవునిని నీ పూర్ణ

హృదయంతోనూ పూర్ణ ఆత్మతోనూ పూర్ణ మనసుతోనూ ప్రేమింపవలెను మరియు నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను." ఎన్నో సం॥ క్రితం చెప్పబడిన ఈ మాటలు ఇప్పటికీ సమాధానమిస్తాయని అతి నిరాశావాదులను సైతం జయింపజేస్తుందని నేను తీక్షణంగా ఆలోచించి తెలుసుకున్నాను.

మరియొక విరుగడు ఏమంటే ప్రార్ధనను తక్కువగా అంచనా వేయరాదు. మన ప్రార్ధన ఎంత దీనమైనదైనా ఎంత అసంపూర్ణమైనదైనా నిరాశకు అదియే శ్రేష్ఠమైన నివారణోపాయం. ఒకవేళ మనకు ఎలా ప్రార్ధించాలో తెలియకపోయినా దేవుని వైపు తిరుగుతాము. కీర్తనలతో ప్రార్ధించడము ఎంతో సహాయకరంగా వుంటుంది. ఎందుకనగా కీర్తనాకారుడు ఆంతర్యంగా దేవుని కోసం ఆశించడం గూర్చి ఇలా చెప్పాడు.

"నా ప్రభువా నా మొరలకు చెవి మొగ్గుము. నా నిట్టూర్పులను గుర్తించుము...." లేదా "నా వేదనలో నేను ప్రభువుకు మొఱ్ఱపెట్టితిని. ఆయన నా మొఱ్ఱ విని నాకు విడుదల దయచేసెను" మనము అంధకార శక్తుల చేత ముట్టడింపబడినా, దేవుడు దూరంగా వున్నాడని భావించినా ప్రార్ధనయే ఆశ్రయించదగినది.

మనం ప్రార్ధిస్తున్నప్పుడు దేవుడు విసిరిన తాడు పైన ఆధారపడినట్లుగా వుంటుంది. ఈ త్రాడును గట్టిగా పట్టుకుంటే మన హృదయపు చేతులు స్పర్శ లేకుండా వున్నా దేవుడు మనలను పైకి లాగి క్షేమానికి విడుదలకు సహాయం చేయును. మత్తయి సువార్తలో యేసుక్రీస్తు ఈ విధంగా చెబుతాడు. "ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును. మీ మీద నా కాడి ఎత్తుకుని నా యొద్ద నేర్చుకొనుడి. ఎందుకనగా నేను దీన మనసు కలవాడను, సాత్వీకుడను గనుక మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. "ప్రార్ధించడానికి అయోగ్యులమని భావించేవారికి రోమా 8: ఈ విధంగా ప్రోత్సహిస్తుంది." ఆత్మ తానే మన బలహీనతలను ఎరిగి సహాయం చేస్తుంది... ఉచ్చరింప శక్యము కాని మాటలతో మూలుగులతో విజ్ఞాపన చేస్తుంది."

ఆత్మహత్య చేసుకునే వ్యక్తిని అటువంటి వాక్యాలు ఆదరించకపోతే ఆయన సమీపంలో వున్నవారు ఆయన పక్షంగా విశ్వాసంతో నిరీక్షణతో పట్టుదలతో మరియొక సారి ప్రార్ధన చేయవలెను. అతడు సహాయం చేసినా లాభంలేని పరిస్థితిలో వున్నప్పటికీ





ఇతరులు ఆయన పక్షంగా విజ్ఞాపన చేస్తూ కొనసాగుతున్నారన్న జ్ఞానమును ఆయనకు కలిగించి సహాయపడవచ్చు. దీనిలో ఎంతో రక్షణ వున్నది. డోస్టోవ్‌స్కీ అనునతడు ఇలా చెబుతాడు: "తృణీకరించబడిన వారికోసం చేయు ప్రార్ధన దేవుని చేరుతుంది. ఇది సత్యము."

ఒకవేళ మనం ప్రయత్నించే నివారణోపాయాలన్ని పనిచేయక ఒకడు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తే ఎలా? హెబ్రీ ప్రవక్తయైన యిర్మియా ఇలా చెబుతాడు. "ఒకని ప్రాణము తనది కాదు. మానవుడు తన అడుగులను తాను నిర్ణయించుకోరాదు." మనము అతనిని రక్షించడానికి చేయగలిగినంత చేయవలెను. దీనిని దురుసు మాటల చేత తీర్పు తీర్చే మాటల చేత చేయడానికి ప్రయత్నించరాదు. గాయపడిన ఆత్మకు జాలి అవసరం. కానీ విమర్శ కాదు. అయితే యిర్మియా కూడా ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. ఆయన మాటలతో "నా జన్మదినము శపింపబడును గాక. నా తల్లి గర్భములోనే నేను చనిపోయి వుండిన మేలు. ఆమె గర్భమే నాకు సమాధి కావలసి వుండినది. నా జీవితం అంతా సమస్యలతో వేదనతో సిగ్గుతో నిండివున్నది."

లేఖనాలలో చాలా భాగాలు జీవితంలోని శ్రమలు అంధకార సమయంలో జీవితం మీద నిరీక్షణ కోల్పోయిన సంధర్భాలు కూడా వ్రాయబడ్డాయి. లూకా సువార్త, ప్రకటన గ్రంథంలోని వచనాలను థామస్ మెర్టన్ ఈ విధంగా తెలియజేస్తాడు. "అంత్యకాలంలో జీవించాలన్న కోరిక ఎవరికీ వుండదు. మనుష్యులు పర్వతములు తమపై పడవలెనని ఆశిస్తారు. ఎందుకంటె బ్రదకాలనే ఆశ వారికి లేదు. వారు మరణం కోసం వేచి వుంటారు. కానీ మరణం వారిని సమీపించదు."

ఈ వాక్యాలు ఆత్మహత్యను మంచిదని గానీ ఎక్కువ నిరాశలో వున్న వారు దీనిని అనుసరించాలని గానీ తెలుపదు. అనేక మంది విశ్వాసులు తలంచినట్లు నేను కూడా తమను తాము పొడుచుకొనువాడు దేవునికి విరోధంగా తిరుగుబాటు చేస్తున్నారని తలుస్తారు. ఇది తప్పు. ఈ విధంగా చెప్పుటలో నా ఉద్దేశ్యం ఏమంటే ఆత్మహత్యను క్షమించరాని పాపంగా మనము తలంచరాదు. ఒకసారి కాకపోతే మరోసారి ప్రతి ఒక్కరు ఆత్మహత్య ఆలోచనతో పోరాడి వుంటారు. అయితే ఆత్మహత్య ప్రయత్నం చేసి ఆ ఆలోచన కలిగిన వారిని అర్థం చేసుకోవాలే కానీ తీర్పు తీర్చరాదు.

మొదటి అధ్యాయంలో షీలా ఆత్మహత్యా ప్రయత్నం గూర్చి నేను తెలిపి వున్నాను. సరియైన మందులు ఉపయోగించుట ద్వారా ఆమె మరణం నుండి తప్పించబడింది. రెండు వారముల తరువాత అక్కడ వారు మానసిక వార్డు నుండి ఆత్మహత్య చేసుకునే భావన నుండి జీవించాలనే భావనకు మరల్చారు. ఆమె జిమ్‌తో పాటు తిరిగి ఇంటిలో జీవించింది. అది చాలా వరకు ఆమె చివరి కథ. చాలా కాలం క్రితము పాత దురాత్మలు తిరిగి వచ్చాయి. ప్రతిరోజు ఆత్మహత్య ప్రయత్నం చేస్తూ వాటితో పోరాడేది.

తరువాత చాలా సం॥ షీలా జీవితం భావోద్రేకాలను అధిగమించింది. ఆశా జీవితం ఆత్మ విశ్వాసం ఆమె అంతరంగంలో బలపడింది. ఆమెను కృంగదీసే విషయాలు మందుల ద్వారా మానసిక వైద్యుల, పాస్టర్ల హితబోధ ద్వారా, ఎక్కువ ప్రార్థనల వలన జయించబడ్డాయి.

ఆమె జీవితము నరకానికి ప్రయాణిస్తున్నట్లు కనిపించింది. ఎందుకంటే ఆమెలో అపరాధ భావము ఎక్కువగా వుండింది. యౌవనంలో వున్నపుడు క్రమశిక్షణ లేని జీవితం అపరాధ భావమును కలిగించి నిరాశలోకి వెళ్ళిపోయేది. రానురాను ఆమె దానికి విరుగుడు దానిని ఎదుర్కోవడమే అని గ్రహించింది.

షీలా, జిమ్ ఇరువురు సలహా కోసం తరచుగా నాయొద్దకు వచ్చేవారు. కొన్ని పర్యాయాలు సలహా ఇవ్వగలిగే వాడిని. మరికొన్ని సార్లు ఇవ్వలేక పోయేవాడిని. సలహా ఇవ్వలేని సమయంలో ఏమీ చేయలేక మౌనంగా కూర్చుని దేవుడు కలుగజేసుకుని సహాయం చేయమని విజ్ఞాపన చేసేవాడిని.

ఇప్పుడు, అనగా 7 సం॥ తరువాత ఆమె ఆత్మహత్య భావనలు తీసివేసుకుని ఎదుగుచున్న ముగ్గురు అబ్బాయిలకు ఒక అమ్మాయికి తల్లిగా వుంది. ఇది "సుఖాంతం"గా ఆమె భావించుట లేదు. ఎందుకనగా అప్పుడప్పుడు ఆమె భయంతో అనిశ్చయతతో పోరాడుతుంది. అయినప్పటికీ ఆమె బ్రదికినన్ని రోజులు దేవుడు తనను నిరాకరించడని తెలుసుకొన్నది. ఆమె విచారంతో వున్నా, ఒంటరిగా వున్నా దేవుడు విడిచిపెట్టడని అర్థం చేసుకుంది. ఆమె ధైర్యంగా ఈ విధంగా చెప్పగలుగుతుంది. "కొన్నిసార్లు నేను ఆయన చేతుల్లో వున్నానని నమ్మవలసిన పరిస్థితులు వున్నాయి". నేను ఆ విధంగా భావించకపోయినా ఆ పరిస్థితులే తెలుపుతాయి."



# 4. బిడ్డను కోల్పోవుట

ఒక శిశువు జన్మము సృష్టిలోని గొప్ప అద్భుతము. చాలా నెలలు వేచియున్న తరువాత కొన్ని గంటలు ప్రసవ వేదన పడిన తరువాత ఒక నూతన వ్యక్తి ఈ లోకంలోనికి వస్తాడు. చాలా కాలం క్రిందట నుండి బహుమానమైన క్రొత్త జీవాన్ని గొప్ప సంతోషంతో ఉత్సవంగా జరుపుకుంటాము. యోహాను సువార్తలో "ప్రసవ వేదన పడుచున్న స్త్రీ ఎంతో దుఃఖంతో వేదనతో వుంటుంది. ఎందుకంటే ఆమె ప్రసవ సమయం ఆసన్నమైనది. అయితే ఆమె ప్రసవమైన తరువాత శిశువును చూసుకుంటూ తన బాధను ఏమాత్రం జ్ఞాపకం చేసుకోదు. ఎందుకనగా ఒక శిశువు ప్రపంచంలోకి రావడం ఎంతో సంతోషకరమైన విషయం" అని వ్రాయబడింది. ప్రసవ వేదన పడుచున్న స్త్రీ యొక్క ఒక కాలు సమాధిలో వున్నది అను లోకోక్తిలో ఎంతో జ్ఞానమున్నది. ఈ దినములలో కూడా ప్రతి శిశువు జన్మను తల్లి బిడ్డల క్షేమంకోసం ఆందోళన చెందుతుంది. ఏదో ఒకటి జరుగకూడనిది జరుగుతుందని, మృత్యువేదో ఆవరిస్తుందని వారు ఎప్పుడూ ఆందోళన చెందుతారు.

మా సహోదరి కుమారుని భార్యయైన డోర్లీ తన జ్యేష్ఠ కుమారుడు జన్మించినపుడు తాను పడిన భావోద్వేగ పోరాటమును గురించి ఇలా వ్రాసింది.

> ఒక యూనివర్సిటి ఆస్పత్రిలో స్టీఫెన్ ఏడువారాలే తక్కువైన నెలలు నిండని శిశువుగా జన్మించాడు. అతని పిల్లికూత లాంటి చిన్న ఏడుపు ఎల్లప్పుడు నాకు జ్ఞాపకం వస్తుంది. అప్పుడు మాత్రమే అతని స్వరం

వినబడింది. నేను ఒకసారి అతన్ని చూశాను. ఆ తరువాత ఆయాసపడుతూ వుంటే అతనిని పరీక్ష గదిలోకి తీసుకుని వెళ్ళారు.

శిశువు జన్మించిన రెండు గంటల తరువాత అప్పుడే పుట్టిన శిశువుల అత్యవసర చికిత్స వార్డులోకి నన్ను తీసుకుని వెళ్ళారు. ఆ బిడ్డ చాలా చిన్నగా వున్నాడు. మూడు పౌండ్ల కంటే తక్కువ బరువున్నాడు. నల్లని దట్టమైన వెంట్రుకలతో వున్నాడు. ప్రతి యొక్క పరికరములతో అతనిని కట్టివేసి వున్నారు. వెంటిలేటరు ద్వారా శ్వాసనిస్తున్నారు. నేను ఆ శిశువును చూచి చాలా సంతోషించాను. శిశువు తప్పక అద్భుత రీతిగా బ్రదుకుతాడని దేవునికి కృతజ్ఞత చెల్లించాను. అయితే నా భర్తయైన ఎడ్డికి స్టీఫెన్‌ను గూర్చిన నిశ్చయతలో నా అంత విశ్వాసము లేదని చెప్పాడు. 1988 సం॥లో ఆర్మేనియాలో జరిగిన భూకంపంలో ఆయన ఒక స్వచ్ఛంద సేవకునిగా అనేక మరణములు చూశాడు. అందుకే ఆయనకు జీవితం యొక్క ప్రయాస అశాశ్వతత్వము బాగా తెలుసు.

స్టీఫెన్ సరిగ్గా 26 గంటల రెండు నిమిషాలు బ్రదికాడు. అతడు నెలలు నిండకుండా పుట్టడం వలన వైద్యులు చికిత్స చేయలేనన్ని రుగ్మతలు అతనిలో వుండినవి. అతని మరణానికి ఆరు గంటల ముందే మమ్మల్ని డాక్టర్ల బృందము చికిత్స గదిలో వుంచి గర్భస్థ దశలోనే కొన్ని లోపము లుండుట వలన త్వరగా చనిపోతాడని చెప్పుచున్నప్పుడు నా కళ్ళవెంట వీరు ఆగలేదు. నేను ఎద్దేని ఆధారం చేసుకుని వారు మాకు చెప్పినదానిని అర్థం చేసుకొనుటకు నెమ్మదిగా ప్రయత్నించాను.

ఆ సమయంలో మా కుటుంబ వైద్యుడు ఆ క్లిష్ట సమయమును దాటేందుకు సహాయం చేశాడు. స్టీఫెన్ చనిపోవుచున్నాడని మాకందరికీ తెలుసు. ఆ సమయానికి మాకు సరియైన మాటలు రాలేదు. ఒకవేళ ఆ బిడ్డ భవిష్యత్తులో మేము ఇవ్వలేని శ్రేష్ఠమైన ప్రదేశానికి వెళ్ళుచున్నాడని నేను భావించాను. ఆయన దేవుని చేత కొనిపోబడు నప్పుడు ఆ పిల్లవానిని నా చేతులలోనే పట్టుకున్నాను.





సజీవంగా వున్న ఒక శిశువు మరణం తల్లిదండ్రుల పైన ఎంతో ప్రభావం చూపుతుంది. సరియైన గర్భధారణ లేని దంపతులకు హితబోధ చేయడానికి ఈ గాయము సహాయపడుచున్నది. ముఖ్యంగా తల్లిని సముదాయించడానికి కుమారుని కోల్పోయిన మా పొరుగింటామె ఆలీస్ ఇలా చెప్పుచున్నది.

> మాకు ఏడుమంది కుమారులుండినారు. ఐదో కుమారుడైన గాబ్రియేలు జననంతో మిగిలిన వారి జననం ఆనందంగా క్షేమంగా వుంటుందని ఊహించలేదు. నేను గర్భముతో వున్న కొన్ని నెలల అనంతరం గర్భంలో వున్న శిశువు బ్రదికే అవకాశం చాలా తక్కువని తెలుసుకున్నాము. ఈ శిశువు జన్మించాలని చాలా కోరుకున్నాము. కానీ అదే సమయంలో ఆ శిశువు మరణించడమే మేలని తెలుసుకున్నాము. అయితే ఆ శిశువును పోగొట్టుకొనుటకు నేను సిద్ధంగా లేను. ఈ పరిస్థితి వేరే వారికి జరగవలసి వున్నది. ఇది మాకెందుకు జరుగుచున్నది ? మేము చాలా సార్లు అల్ట్రా సౌండ్‌లో శిశువు జీవంతో వున్నట్లు చూశాము. అది వాస్తవము. మాకు శిశువు తప్పక జన్మిస్తుందని తలంచాము. అలాంటప్పుడు ఆ శిశువు ఏ విధంగా మా నుండి తీసివేయబడుతుంది? ఒకరోజు ఆ గర్భస్థ శిశువు హృదయము ఏ మాత్రం పనిచేయడం లేదు. మరొక పరీక్ష చేయించాను. కానీ లాభం లేదు. ఆ శిశువు మరణించింది. ఇక ఈ లోకంలో లేదు.

ఆ మృత శిశువు జన్మించిన తరువాత ఆలీస్, ఆమె భర్త ఆ శిశువుకు తుది వీడ్కోలు ఇచ్చారు. అది మరచిపోలేని దృశ్యము. ఆలీస్ అందంగా వున్న గాబ్రియేలును తన చేతులతో పట్టుకొని ఎంతో సున్నితంగా బట్టలు చుట్టి శవపేటికలో పెట్టింది. ఆ శవపేటిక వారి స్నేహితుడు వారికి ప్రేమతో తయారుచేసిచ్చాడు. మేము ఆ దంపతులను సమాధి వరకు వెంబడించి ఎంతో విచారంతో ఆ శిశువును భూస్థాపితం చేశాము. తరువాత ఆ ఘటనకు స్పందిస్తూ ఆలీస్ ఇలా వ్రాసింది :

> తల్లిదండ్రులు వారి యొక్క దుఃఖాన్ని పోవుటకు వారిని ప్రోత్సహించడము ఎంతో అవసరం, ఎంతో ప్రాముఖ్యం అని నేను

తలంచెదను. ఇది జరుగక పోయి వుంటే ఆ శిశువు సుదీర్ఘ కాలం చికిత్స పొందవలసి వుండేది. ఒకవేళ స్వస్థత పొందక పోవచ్చు. అయితే శాంతి పొందడానికి సమయం పడుతుంది. కనగానే ఆశ్చర్యపడవద్దు, గాయపరచబడటానికి కూడా సిద్ధంగా వుండాలి. విచారము ఎల్లప్పుడు మనతో వుంటుంది కానీ నీవే శాంతింపబడవలసి వుంటుంది.

ఒక శిశువు మరణము బాధాకరమైన సంఘటననే కాక విశ్వాసమునకు కఠిన పరీక్షయై యున్నది. "కొంతకాలమే జీవించడానికి దేవుడు ఎందుకు ఆ శిశువును చేయాలని మనం విసుక్కుంటాము. ఇద్దరు బిడ్డలను కోల్పోయిన మా అమ్మగారు ఆ ప్రశ్నకు జవాబు లేదని చెప్పారు. అయితే ఆమె విశ్వాసంలో ఆదరణ పొందింది. దేవుడు తప్పులు చేయడని విశ్వసించింది. ప్రతి సృష్టి కూడా దేవుని ముద్రను కలిగి జీవిస్తుందని నమ్మింది. తక్కువ కాలం జీవించే వారు కూడా దూరంలో నున్న పరలోకం నుండి ఏదో ఒక సత్యాన్ని తెలియజేస్తారు.

నిజానికి మరణం అనునది తృప్తికరముగా వివరించలేని ఒక మర్మము. అంతేకాని మరణము మనలను విడిచిపోదు. మన సమాజము మరణము వలన అస్తవ్యస్తమవుతుంది. ముఖ్యంగా ఏదైనా ప్రమాదంలో మరణించినపుడు, ఆత్మహత్య చేసుకున్నపుడు దిగ్ర్భాంతికి గురి అవుతాము. అందుకే వైద్య రీతిగా మతపరంగా కుటుంబమంతా సుఖ్యతతో వుండాలని సలహాలిస్తాము. అలాంటప్పుడు క్రూరమైన మరణం ఎవరికైనా సంభవించినపుడు తట్టుకోగలరు. కానీ ఈ సలహాను ఎవరూ పాటించరు. ఎందుకంటే మరణము అనునది తుది దశ. ఆ తరువాత ఎటువంటి బాధలు వుండవు. కనుక మరణమును గురించి విచారించి మనము మారవలసిన అవసరం లేదంటారు. జైన్ అనే ఒక స్త్రీ ఆలీస్ లాగా కాక చనిపోయిన తన శిశువును చూడనే లేదు. ఆమె ఇలా చెప్పుచున్నది.

నా ఏకైక శిశువు నెలలు నిండక ముందే జన్మించింది. నేను ఆ శిశువును మరుసటి రోజు ఆమె తండ్రి జన్మదినం రోజు భూస్థాపితం చేశాము. విచారకరమైన సంగతి ఏమిటంటే మేము అమ్మాయిని చూచే అవకాశము లేదు. చేతులలో ఎత్తుకునే అవకాశం అసలే లేదు. ఆమె చాలా ప్రయాస,





కష్టము అనుభవించిన తరువాత రూపము లేకండా జన్మించినది. నేను చాలా బలహీనంగా వుంటిని. నా భర్త ఒక్కడే వున్నాడు. డాక్టరు గారు అమ్మాయి చనిపోవడమే మంచిదని వేరొక ఆసుపత్రికి వెళ్ళమన్నప్పుడు నా భర్త దానికి అంగీకరించాడు. నేను సాధారణ స్థితి లోనే గర్భం ధరించాను. కానీ అమ్మాయి ఎందుకు పుట్టకముందే చనిపోయిందని తెలుసుకోవాలను కున్నాను. అయినా వారు ఆమె మరణానికి కారణం నిర్ధారించలేకపోయారు. ఆమెను తీసుకుని వచ్చిన తరువాత మేము ఆమెను తీసుకుని వచ్చిన తరువాత మేము ఆమెను చూడలేక పోయాము. డాక్టరు గారు కూడా మమ్మల్ని చూడవద్దని సలహా ఇచ్చారు. ఎందుకంటే ఆ శిశువు ఖండించబడి అవయవములు గుర్తించలేని విధంగా వున్నాయి. నేను కూడా క్లిష్ట పరిస్థితుల్లో వుండి అత్యవసర చికిత్స వార్డులో వుండినాను. అందువలన ఆ శిశువును చూచుటకు గానీ, చేతులతో ఎత్తకొనుటకు గానీ అవకాశం లేకపోయింది.

ఇప్పటికి ఇరవై రెండు సంవత్సరాలైనా నేను నా భర్త ఆ నష్టాన్ని గూర్చి మాట్లాడుకోలేదు. దానిని తలుచుకున్నప్పుడు మా ఇద్దరి హృదయాలు ఎంతో బాధ పడతాయి. ఇలా చేయడానికి మేము ఎందుకు అంగీకరించామా అని తలలు పట్టుకుంటాము. ఏదో జరుగుతుందన్న ఆశతో ఇలా చేశామని గమనిస్తున్నాము.

ఇలాంటి అనుభవాల ద్వారా నెలలు నిండకుండా జన్మించే శిశువులను కూడా బ్రదికి వుండే శిశువుల్లారా క్షేమంగా ప్రసవించిన శిష్యుల్లాగా చూసుకోవాలని తెలుసుకోవాలి. ఈ రెండు విషయాల్లో ఈ చిన్నిప్రాణులను కూడా ఏదో ఒక ఉద్దేశ్యంతో దేవుడు సృజించాడని నమ్మాలి. బ్రతకరన్న శిశువుల జననం వలన కూడా తల్లిదండ్రులు ఏదో ఒక పాఠాన్ని నేర్చుకుంటారు. ఇంకా జన్మించని శిశువులకు పేరు పెట్టడం కూడా ఒక ప్రాముఖ్యమైన స్వస్థత చికిత్స. ఆ శిశువును గూర్చి ఇతర పిల్లలతో మాట్లాడటం, ఫోటోలు తీయడం, ఎత్తు, బరువు తూకం వేయడం, కాలి ముద్రలు తీసుకోవడం రాబోవు సంత్సరాలలో కూడా శిశువును జ్ఞాపకం చేసుకోవడం. జీవితం కలకాదని జ్ఞాపకం చేస్తుంది.

లియో టాల్‌స్టాయ్ అనే గొప్ప రష్యా నవలా రచయిత తన స్వంత పిల్లలలో ఒకరి మరణం అనంతరం ఇలా వ్రాశాడు.

> చాలామంది అడుగుచున్నట్లే నేను కూడా "పిల్లలెందుకు చనిపోతారు?" అని అనేకసార్లు నన్నునేను ప్రశ్నించుకున్నాను. కానీ దానికి సమాధానం లభించలేదు. కానీ ఈ మధ్యనే పిల్లలను గూర్చి అసలు ఆలోచించిన సమయంలో మాకు కనువిప్పు కలిగింది. అదేమంటే జీవితంలో వ్యక్తిగతంగా ప్రేమించడం, ప్రేమలో అభివృద్ధి చెందడం ముఖ్యమైనది. ఆ విధంగా చేస్తూ ఇతరులలో కూడా ప్రేమను అభివృద్ధి చేయడం.

మామూలుగా తన చుట్టూ వున్న మేమందరం కూడా ఒకే ప్రేమ చేత ప్రేమించబడుచున్నామని తెలుసుకొనిరి. ఆ బిడ్డ దేవుని చేరు సమయంలో ప్రేమ అయిన దేవుని దగ్గరికే వెళ్ళుచున్నామని తెలుసుకొన్నప్పుడు మేమందరము ఆ బిడ్డ దగ్గరకు సమీపంగా చేరాము. అంతకు ముందు నేను, నా భార్య ఇంత అవగాహన కలిగి వుండలేదు. ప్రేమలో ఇంత బలం వుందని తెలుసుకోలేదు. అది లేకపోవడం వలన సంబంధాలు తెగిపోతాయని, కీడు సంభవిస్తుందని తెలుసుకోలేదు.

బిడ్డను కోల్పోయిన బాధ తల్లిదండ్రులు దగ్గరవ్వడానికి కారణం అవుతుందని చెప్పలేము. వాస్తవానికి వారి సంబంధాన్ని తీవ్రంగా పరీక్షిస్తుంది. డోర్లీ ఈ విధంగా జ్ఞాపకం చేసుకుంటుంది.

> చాలా భయంకరమైన సమయం ఏది అంటే భూస్థాపితం తరువాత వుండే సమయం. నేను తరచుగా స్టీఫెన్ సమాధి దగ్గరకు వెళ్ళి, ఒంటరిగా ఏడ్చేదానను.

> ప్రజలంతా త్వరగా మామూలుగా మారతారు. ఒక విశ్వాసం ఏమిటంటే శ్రమ, వేదన దంపతులను మరింత దగ్గర చేస్తుంది. ఇది ఎప్పుడూ ఊహించరాదు. ఒక్కొక్కసారి ఇది జరుగవచ్చును. కానీ బిడ్డ మరణము వారి వైవాహిక జీవితంపై ఒత్తిడి తీసుకుని రావచ్చు. మాకు ఆ విధంగానే జరిగింది.





> నిస్తబ్ధతతో ఎడ్డీ ఏ విధంగా తిరిగి తన ఉద్యోగానికి వెళ్ళాడో నేను చెప్పలేను. ఆయన కన్నీరు కార్చలేదు. గాయపడిన నేను మాత్రం చాలా నెలల వరకు ఏడుస్తూ చాలా కన్నీరు కార్చాను. అయితే సంఘము, సమాజము మా చుట్టే వుండి ప్రార్థిస్తూ అన్ని విషయములలో ఆదరిస్తూ ఎడ్డీ కూడా తనదైన శైలిలో విలపిస్తున్నాడని చెప్పేవారు. సమయభావం వలన నీవు చూడలేక పోతున్నావు అనేవారు.

> మృదువైన హితబోధ మాకు లేకపోయి వుంటే మా వివాహ బంధము ఏమయ్యేదో నేను చెప్పలేను. ఈ కార్యము ఇంకా జరుగుచునే వున్నది. ఎడ్డీ అనూహ్యంగా ఏడవడము నన్ను ఇంకా ఆశ్చర్యపరచుచున్నది.

> బిడ్డ మరణమును మనము నిశ్చయించలేదు. విచారమనునది నాలో ఒక భాగం అని తలంచే స్థితికి నేను వచ్చాను. స్టీఫెన్ తరువాత జన్మించిన పిల్లలతో ఎంతో సమీపంగా వుండాలని అనుకుంటాను కానీ ఈ బాధ నన్ను అలా చేయనియ్యదు. మేము తిరిగి కలుసుకునే వరకు అదే విధముగా వుంటుందేమో.

ప్రతిసారి ఒక చిన్న బిడ్డ చనిపోయినపుడు భూలోకము మనకు సరియైన ఇల్లు కాదని, ఇక్కడ మన జీవితము ఒక పుష్పమువలె, గడ్డి వలె, సీతాకోక చిలుక వలె అల్పమైనదని గుర్తు చేసుకుంటాము. పిల్లలు ఎంత పెద్దవారైనా, ఎన్ని గంటల, దినాల, నెలల వారైనా వారిని మనము ప్రేమించవలసిందే. వేదనలు ఎప్పుడూ వుంటాయి. గాయాలు మానిపోవు. అయితే యేసు వీటన్నింటినీ నిర్మూలము చేయగలడు అనే విశ్వాసము తప్ప వేదనలో వున్న తల్లిదండ్రులను ఏదీ ఆదరించలేదు. ఒకవేళ నిదానంగా లేదా సూక్ష్మంగా ఆదరింపబడవచ్చును.

క్రొత్తగా జన్మించిన శిశువులలో అమాయకత్వము, పరిపూర్ణత చూడగలము. ప్రపంచమంతా తుడిచివేయబడే క్రొత్త దినం కోసం మనము ఎదురు చూస్తున్నాము. సృష్టి అంతా మరలా పరిపూర్ణము చేయబడుచున్నది. ఆ రోజు మరణము ఏమాత్రం వుండదు. బైబిలు దానిని గురించి స్థిరమైన నిశ్చయతను ఇస్తుందని మనము విశ్వసిస్తున్నాము. ఇది అంతా క్రీస్తు మరలా వచ్చినపుడు జరుగుతుంది. జార్జి మెక్ డోనాల్డ్ అనే రచయిత తన పిల్లలను కోల్పోయినపుడు ఒకసారి ఇలా వ్రాశాడు.

మన తలవెంట్రుకలన్నీ లెక్కించబడినప్పుడు మన పిల్లలు అసంపూర్ణతతో ఈ లోకంలోకి రాకూడదని, ఆయనకు తెలుసు. వారు ఇతరుల కనికరం పైన, మందుల ప్రభావం పైన వుండరాదని ఆయనకు తెలుసు. అంతే కాక పరలోక దేవుని చిత్తము ప్రకారము ప్రేమామయుని ఆజ్ఞ ప్రకారం జరుగుచున్నది. మనలో కొంత మందిమి మనవారు మరణించినందుకు గొప్పగా ఏడ్చి సిగ్గుపడతాము.

ప్రియమైన బిడ్డలారా ! ప్రియమైన మీ ముఖములు చూచుటకు మేము వేచి యుంటాము. మిమ్మల్ని చూస్తూ మీకు మాకు మనకందరికీ తండ్రియైన వానిని చూస్తాము. మీరు ఆయన దగ్గరే వున్నారు. మాకు ఒకరోజు వస్తుంది. మీ సంతోషం, మా సంతోషం, మన అందరి సంతోషం పరిపూర్ణమవుతుంది.



# 5. గౌరవం

రూబి తన రెండవ శిశువు ఆన్ కు జన్మనిచ్చినపుడు 'ఊహించలేని ఉత్సాహంతో" ఆ రాత్రంతా గడిపింది. ఆ విధంగా చేయడానికి కారణం ఆమె సాధారణంగానే గర్భం ధరించడం శిశువు అందంగా, ఆరోగ్యంగా వుండటం అంతేకాక ఆమె మొదటి సంతానమైన కుమారుడు డేవిడ్ తోబుట్టువుగా పెరుగుచుండటం. అయితే రెండు రోజుల తరువాత ఆన్ చనిపోయింది. ఆ విషయాన్ని ఆమె తండ్రి డౌగ్ ఈ విధంగా జ్ఞాపకం చేసుకుంటాడు.

ఆన్ ఒక్కరోజు శిశువుగా వున్నప్పుడు అమ్మాయిని గూర్చి డాగ్ చాలా శ్రద్ధ తీసుకున్నాడు. ఎందుకంటే ప్రసవ సమయంలోనే ఏదో పొరపాటు జరిగిందని ఆయన గ్రహించాడు. వెంటనే మనకేమో తెలియదు అని ఎందుకన్నాడో తెలియడం లేదు. అయినప్పటికీ ఆన్‌ను వేరే ఆసుపత్రికి తీసుకెళ్ళాలంటే ఆ రాష్ట్రంలో చాలా దూరం. (ఆ సమయంలో మేము నార్త్ కరోలినా గ్రామంలో వున్నాము). మరియు శిశు జననము ఆ ఆసుపత్రిలో జరుగలేదు. రూబిని ఆ శిశువుతో పాటు వుండటానికి అనుమతించలేదు కాబట్టి మేము ఇంటికి తిరిగి వెళ్ళాము. వార్త కోసము ఎదురుచూస్తూ వున్నాము. గంటలు తరబడి వేచియున్నాము గానీ ఏమీ చేయలేకపోయాము. మాకు ఆసుపత్రిలో ప్రత్యక్ష సంబంధం లేకుండినది.

రెండవ రోజు ప్రశస్తమైన మా చిన్నబిడ్డ తన తుది శ్వాస విడిచింది. రూబి ఆదరణ పొందలేనంతగా ఒకటే ఏడుపు. వైద్యులు సమస్య గూర్చి

చెప్పినపుడు పరిస్థితులు ఇంకా దిగజారి పోయాయి. మా ఆర్.హెచ్ గ్రూప్ భిన్నంగా వున్నది. వైద్యపరంగా చెప్పాలంటే మాకు పిల్లలు పుట్టే అవకాశం లేదు.

రూబీని వదిలి ఆన్ అంత్యక్రియలు చేయడానికి ఆసుపత్రి నుండి తీసుకొని రావడానికి ఒక్కడినే వెళ్ళాను. ఆసుపత్రికి వచ్చినపుడు స్థానికంగా వుండే ఒక వ్యక్తి చట్టప్రకారంగా ఆమె దేహాన్ని ఇచ్చి వేశామని చెప్పాడు.

సమాధి చేసే చోటుకి నేను వెళ్ళాను. మొట్టమొదట ఎంతో గౌరవంతో జాలితో నన్ను చేర్చుకున్నారు. ఆ వ్యక్తి నేను శవపేటికను కొననని అంత్యక్రియలు అక్కడ చేయనని తెలుసుకున్న తర్వాత నిరాశతో ఆ గదిలో నుండి వెళ్ళిపోయాడు. మొదటి బెంచిపైన బేబి వారితో నేనక్కడ వేచియున్నాను. ఆ వ్యక్తి మా చిన్న అమ్మాయిని తలక్రిందులుగా ఒక్క చేయితో పట్టుకుని వచ్చాడు. నేను, రూబి అమ్మాయి కోసం తయారు చేసిన పరుపుకోసం వెదకుచున్నాము. కానీ అది అక్కడ లేదు. ఆయన నిరాశతో వున్నాడు.

చాలా దూరం వున్న మా ఇంటికి వెళ్ళిన తరువాత ఆ అమ్మాయిని ఆసుపత్రిలో చేర్చినందుకు చాలా విచారపడ్డాను. మా ఇంటి దగ్గరే ఒక సమాధి సిద్ధం చేసి బాధాతప్త హృదయాలతో భూస్థాపితం చేశాము.

డౌగ్ రూబీల కథ వింతగా కనిపించవచ్చు. అయితే నేటి దినములలో జరుగుతన్న విషయమును విశదీకరిస్తున్నది. ఈ పరిస్థితి అంతా ఎందుకు జరిగిందంటే జీవితమును గూర్చిన గౌరవ భావం లేకపోవడమే. (మరణమును గూర్చి). వారికి మరణం అంటే ఒక పనికిరానిది, నిర్లక్ష్యం చేయవలసినది లేదా కఠినమైనది. ఇవి లెక్కలేనన్ని జరుగుతూనే వుంటాయి కనుక లక్ష్యం చేయవలసిన అవసరం లేదని వారి భావన. ఆసుపత్రిలో "వృత్తిలక్షణం"గా భావించి రోగులను పేర్లతో కాక నంబర్లతో పిలుస్తారు. సమాధి తోటలలో ఎక్కువ సొమ్మును ఖర్చు చేస్తారు. లేకపోతే మరణమనునది నిర్లక్ష్యం చేయబడిందని లేదా లోభి యని పిలుస్తారు. (కుటుంబంగా మలిచే తల్లిని బడ్జెట్





డబ్బాగా భావిస్తారు). అక్కడే బిడ్డలు మనకు తెలియకుండా దేవుని చిత్తానికి వంశపారంపర్యాలకు మధ్య పోరాడతారు. మరణిస్తున్న తల్లిదండ్రులకు శాంతియుతమైన మరణం లేకుండా చేస్తుంది.

మనయొక్క డాబు వలన గౌరవప్రదమైన మరణాన్ని గౌరవంగా చూడలేక పోతున్నాము. ఎదుటివారి బాధను, వేదనను పంచుకోలేక పోతున్నాము. బలవంతమైన నవ్వుతో పైపైకి కనిపిస్తూ తప్పించుకుని పోతాము. నేను మరియొక అధ్యాయంలో వ్రాసిన ఒక యౌవనస్థుని తల్లి లిండా ఈ విధంగా చెబుతుంది. ముందే దౌర్భాగ్యంగా వున్న పరిస్థితులను ఇంకా దౌర్భాగ్యంగా దిగజారుస్తుంది.

వైద్యపరంగా మాటలాడినపుడు మాథ్యూస్‌కు ఏ వైద్యమూ పనిచేయదు. అని తెలిసినపుడు అర్థం చేసుకున్న పొరుగింటి వ్యక్తి నవ్వుతూ మా కుమారుడు ఏదో ఒక విధంగా జీవితం లాగేస్తాడు. అని నా భర్తతో చెప్పింది. "మాథ్యూ చనిపోవడం లేదు. నాకు తెలుసు. మాథ్యూ చనిపోడు." దానిని నేను మామూలుగా నమ్మాను. కానీ ఇలాంటి అబద్ధపు విషయాలు త్వరగా నీరసపడుతున్న మాథ్యూకు నిరీక్షణ నిస్తాయా? అది మంచిది కాదని అనుకుంటాను. కొన్ని రోజుల తరువాత ఒక స్నేహితుడు నిలువబడి మాథ్యూతో ఇలా చెప్పాడు. "అద్భుతం జరగాలని ఇంకా ప్రార్థిస్తున్నాను." అప్పుడు మాథ్యూ ఇలా జవాబిచ్చాడు. "చాలా వందనాలు కానీ ఆ స్థితి దాటిపోయాననుకుంటాను. అయితే ఇప్పుడు ప్రాముఖ్యమైనది నేను ప్రశాంతంగా వుండటం".

మాథ్యూ చివరి వారాలు-లిండా కూడా మరణం యొక్క అంతిమ దశను గౌరవించడానికి పోరాడాడు. అతనిలోనూ అతని స్నేహితులలోనూ మా అందరిలోనూ ఈ పోరాటం వుండినది.

అతను చనిపోవడానికి మూడు రోజుల ముందు ఎవరో ఒకరు సినిమా చూడటానికి కొన్ని సీడిలను అద్దెకు తెచ్చారు. అతని చివరి గంటలు భూమిపైన వినోదంతో వుంటాయని నేను విచారించాను. మా కుటుంబంలో కలతలు రేగినవి.

ఆయన రోగగ్రస్థుడిగా వున్న సమయమంతా చాలా వీడియోలు తెచ్చి ఇచ్చాడు. వాటి వలన బాగుపడతాడని నేను భావించాను. అయితే వాటి వలన నాకు అసౌకర్యంగా వుండేది. సినిమాలను గురించి కాదు అతను చూస్తున్న ఆ సినిమాలలో చూడవలసినంత గొప్పవేమీ కాదు. చాలా సార్లు ఆయన వాస్తవం నుండి వేదన నుండి తప్పించుకోవడానికి ఉపయోగపడింది. అవి ఆరోగ్యకరమైనవని నేను తలంచను.

వాస్తవంగా చెప్పాలంటే ఇతరులు తెచ్చి ఇచ్చే మిగతా వాటిని గురించి కూడా నేను చాలా బాధ పడే దానిని ఎందుకంటే వారు మధ్య పానీయాలు, డజన్ల కొద్ది సీడీలు, చిత్రపటాలు, హెడ్‌ఫోన్లు, రేడియో, ఆరు స్పీకర్లతో కూడిన సౌండ్ బాక్స్‌లు, ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకునే రియల్ ప్లేయర్ మొ॥ వుండేవి.

నా భర్తతో చాలా సార్లు ఆశ్చర్యపోతూ ఒక కాన్సర్ రోగికి ఇలాంటి వాటిని ఇవ్వడం సరియైనదేనా అనేదానిని. ఒకవేళ అతడు ఈ లోకసంబంధంగా ఆదరించవచ్చు. ఇవన్నీ కూడా ఆయన ఎదుర్కొనబోయే జీవన్మరణ సమస్య నుండి ప్రక్కకు మళ్ళించే వస్తువులు మాత్రమే. మాథ్యూ కూడా ఇలానే భావించేవాడు. ఒక సమయంలో తన గది నుండి చాలా వాటిని తీసివేయించాడు.

ఎలాగైతేనేమి అతని చివరి మధ్యాహ్నములు ఈ సినిమాలను చూస్తూ గడపమని చెప్పాను. కానీ అతడు అందుకు అంగీకరించలేదు. "ఆ చివరి గంటలు నవ్వుతూ బాధను మరచిపోగలుగుచున్నాను. అది చాలు మా యొక్క బాధ నివారించేవాడిగా ఇప్పుడు నీవు ఎలా వుండగలవు?" అని అతడు పిచ్చిగా అనేవాడు.

"ఈ దీనుడు కొన్ని గంటలలో ఈ లోకం నుండి వెళ్ళిపోతాడు. కాబట్టి ఈ కొంత సమయమైనా అతడు సంతోషంగా వుండటానికి హక్కు లేదా?" అని భావించి నా కళ్ళ వెంట నీళ్ళు వచ్చాయి. అంతేకాకుండా మరణము మరణించే వారిని గూర్చి వ్రాయబడిన ఈ పుస్తకాన్ని అప్పుడే చదివి





వుంటే ఒక మరణిస్తున్న వ్యక్తికి శాంతి యుతమైన వాతావరణ కల్పించడము అనునది ఎంతో ముఖ్యమని రచయిత వ్రాశాడు. మనమిప్పుడు పోట్లాడుకొనుచున్నట్లు "కుటుంబ కలహాలు వుండరాదు". అని ఆ పుస్తకములో వ్రాయబడి వుంది. ఆ మాట నన్ను కలచి వేసింది.

సినిమాలు చూడటం అంటే నాకు చాలా ఇష్టం. కష్టమైనటువంటి విషయాల నుండి నీవు తప్పించుకోవడానికి (నీ పిల్లలు) అది సులభమైన మార్గం. అని ఇప్పటికీ ఎప్పటికీ తలంచుతాను. కాన్సర్ నుండి మాత్రమే కాదు. ఎప్పుడైనా నీకు ఏ విధమైన పోరాటం వున్నా నిన్ను బలపరిచే దృశ్యాలపైన నీ మనసును వుంచాలే తప్ప నిన్ను బలహీనపరిచే వాటిపై కాదు. అది నీవు వాటి ద్వారా ఉపశమనం పొందాలనుకుంటేనే.

"నేనెంతో నీతి బోధ చేస్తున్నానని మాథ్యూ ఆందోళన చెందుతున్నాడు. నేను ఆయన చెప్పేవి వినాలి. ఒకవేళ నేను హృదయ పూర్వకంగా స్వీకరించాల్సినవి ఏవైనా వుండవచ్చు. ఎలాగైతేనేమి ఆయన మరణించబోతున్నాడు. అయినప్పటికినీ అతడు నా కుమారుడే. తప్పించుకొని పోయినట్టుగా పోవడం మంచిది కాదని నాకు తెలుసు. ఎంతో ప్రాముఖ్యమైన విషయాన్ని చెప్పకుండా వుండవచ్చా ?" అని నేను తలంచాను. ఆ క్షణాలు నేను ఎప్పుడూ ఎదుర్కొనని కఠినమైన క్షణాలు.

తరువాత మాథ్యూ నెమ్మదిగా వుండి నేను ఎక్కడినుండి వస్తున్నానో తనకు తెలుసుకొని చెప్పాడు. అతని హృదయంలో తాను కూడా సినిమాలను చూద్దాం వ్యర్ధమని చాలా తక్కువ సమయం మిగిలింది కాబట్టి ఇతరులతో తన సమయం గడపడం మంచిదని ఆయన గ్రహించినట్లు చెప్పాడు. అవి చూడకుండా చేస్తున్నందుకు నాకు కృతజ్ఞతలు చెప్పాడు.

మరణమును గౌరవించడమనగా విచారవదనంతో వుండటం కాదు. అంతకంటే ఎక్కువైనది. కారోల్ ఒక సహోద్యోగి బ్రెస్ట్ కాన్సర్ చేత బాధింపబడేది. ఆమెను

జీవింపజేసింది ఏదీ కాదు గానీ నిరుపయోగకరమైన హ్యాము. కొన్ని సార్లు ప్రతి ఒక్కరు వారి దగ్గర వుండే జోకులను మెయిల్ చేయమని చెప్పేది. ఆమె వాటనన్నింటిని "నేను నిరాశతో వుండి నవ్వుకావాలి అనుకున్నప్పుడు" అను శీర్షికతో వాటిని సేకరించేది. కారోల్ విషయంలో మరణాన్ని అగౌరవపరచడం కాదుగానీ ఆమె యొక్క ఒంటరితనాన్ని పంచుకోవడానికి ఆమె చనిపోవడానికి కొంచెం ముందు నాతో ఇలా చెప్పింది.

> నేను యదార్థంగా చెప్పుచున్నాను. సమయం వచ్చినపుడు పరలోకంకు ఎక్కి పోవునప్పుడు ఎవరూ పాటలు పాడరు. నేను సమాధిలోకి దిగి పోతున్నానని నేను తలంచుచున్నాను. ఈ పాటలన్నీ చాలా లోతుగా వుండి జీవితం యొక్క నిస్సహాయతను తెలియజేస్తున్నాయి. అవి ఆ విధంగా వుండకూడదు. అయితే శక్తిని పోరాడటానికి బలాన్ని ఇచ్చేవిగా వుండాలి.

> చుట్టూ చాలా మంది చేరి వుండటం, విచారంతో వుండటం, నా బాధను తెలుసుకోవడం నన్ను భయకంపితుణ్ణి చేస్తుంది. నాకు తెలియదు గానీ ప్రతి మరణం వేరువేరుగా వుంటుందని ఊహిస్తాను. నేను వెళ్ళిపోతున్నప్పుడు బయట మంచి బాస్కెట్ బాల్ ఆడుతూ వుండటం మెట్ల క్రింది నుండి మంచి సంగీతం వుండాలని కోరుకుంటాను.

అలాగైతే, గౌరవించడం అంటే ఏమిటి ? నిఘంటవు ప్రకారం "సన్మానించడం" లేదా "భేదం చూపడం" ఈ మాటలు సరిపోవచ్చు కానీ సంపూర్ణ అర్థం ఇవ్వదు. నా మట్టుకైతే గౌరవించడను అనుభవించాలి, అర్థవంతంగా తెలుసుకోవాలి.

నేనీ అధ్యాయాన్ని Rh సరిపోని తల్లిదండ్రుల కుమార్తె ఆన్ మరణంతో ప్రారంభించాను. ఆన్ మరణానికి కారణం ఆమె తల్లిదండ్రుల Rh ఒక సం॥ తరువాత డౌగ్, రూబీలలో పరిశోధనల ద్వారా కనుగొనబడిన మందులతో మరొక శిశువును పొందాలని ఆశించారు. అయితే మరలా నెలలు నిండని శిశువే జన్మించింది. ఈ సారి వారు దుఃఖమును అధిగమించారు. (డౌగ్ మాటల్లో) "గౌరవించడంలో విడుదల కలుగజేసే ప్రభావం వున్నది". రూబీ అతని ఆశలకంటే శిశువును కోల్పోయిన బాధ అంత బాధాకరం కాదు. అయితే ఈ సారి ఇంతకు ముందులాగా ఒంటరితనం బిడ్డతో





సంబంధం లేకుండా వుండటం లేదు. ఇక్కడ ఎప్పుడూ స్నేహితుల ప్రేమ, మిగిలిన వారి జాలి ఆదరణ మాటలు పలికిన పాస్టర్ గారు వున్నారు. ఆయన ఎంతో నిశ్చయతతో కూడిన మాటలు ఈ విధంగా పలికాడు. "జీవం లేకపోయినా జీవిత విధానాల్లో నిరీక్షణ లేకపోయినా వ్యర్థము". ఈ మాటలు వారినెంతో ఆదరించాయి. డౌగ్ అంటాడు వారు ఫ్రాన్సిస్‌ను భూస్థాపన చేయడానికి సమాధి తోటకు వెళ్ళినపుడు చంద్రుని వెలుగులో లాంతరు పట్టుకొని రావడం అతడేదో ఇంతకు ముందు ఊహించని భయంకరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడని అనిపించలేదు గానీ "వెలుగుమయమైన పరలోకం" లోకి ప్రవేశిస్తున్నట్లు వుండింది.

# 6. పిల్లల వంటి మనసు

పెద్దలముగా, మనము జీవితంలోని పోరాటాలను విశ్లేషించి కారణం కనుగొని వాటి పరిష్కారాలను వెదకుతాము. కొన్ని పర్యాయాలు ఇది పనిచేస్తుంది. కానీ అన్ని సార్లకు సరిపోదు. వ్యాధి విషయంలో మరణ విషయంలో ముఖ్యంగా ఒక మర్మం గానే వుంటుంది. మనము ఎన్ని వివరణలు ఇచ్చినా ఇంకా ఏదో తక్కువగా వున్నట్లు అనిపిస్తుంది. పిల్లల విషయంలో కూడా ఈ మర్మము చాలా సహనాన్ని కోరుతుంది. ఇవేవో "చిన్నవిషయాలు" అనుకున్నవి జీవితంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసినవిగా వుంటాయి. ఎన్నో సందేహాలకు తావిస్తాయి. భవిష్యత్తును గూర్చిన ప్రశ్నలు, విచారాలు ఎక్కువ అవుతాయి. అంతేకాక ఆ విషయాలు ఎక్కువగా సాగదీయబడి అనూహ్యామై గొప్పగా ఎంచబడి ఎక్కువ ప్రభావం చూపుతాయి.

కాస్సి బెర్నాల్ అనే కొలేరాడో యువకుని మరణము అవామకమైన కొలంబైన్ హై స్కూలులో జరిగిన మరణకాండ ఎంతో ప్రసిద్ధి తెచ్చింది. అది ఏప్రిల్ 1999లో జరిగింది. దీనికి కారణం సాయుధులైన ఇద్దరు హై స్కూలు విద్యార్థులు గ్రంథాలయంలో వేసిన ప్రశ్న. "నీవు దేవునిని నమ్ముతున్నావా" ? వారిలో ఒకరు ధైర్యంగా "అవును" అంటేనే మరో వ్యక్తి తుపాకితో కాల్చాడు. కొన్ని రోజులలోనే అంతర్జాతీయ పత్రిక ఆమెను అంత్యకాలంలోని హతసాక్షిగా వర్ణించింది. ఆమెను ధైర్యసాహసాలకు గుర్తుగా నిలిపారు. ఆ సమయంలో ఎంతో సన్నిహితులైన స్నేహితులు సైతం ఆమె ధైర్యాన్ని శంకించలేదు. ఆమె సాధారణమైన యౌవనస్థురాలు. ఆమె కూడా మిగిలినవారి వలె సమస్యలు బలహీనతలు వుండినవి. ఆ తరువాత కాస్సీ తల్లితో ఒక సహాధ్యాయిని ఈ విధంగా చెప్పింది.





ప్రజలు కాస్సీని హతసాక్షి అవి పిలువవచ్చు. అయితే హతసాక్షిగా పిలువబడేంత నీతి పరిశుద్ధత ఆమెలో వున్నాయంటే పొరపాటే. ఆమె చేసిందంతా ఏమిటంటే బైబిలు చదివింది. అంతే, కానీ ఆమె అలాగ వుండేది కాదు. ఇతర యౌవనస్థుల వలె ఆమె కూడా వుండేది. ఆమె కథల నుండి ఆమె పేరున వచ్చే టి-షర్టులు, వెబ్సైట్‌లు, గుండీలు, పిన్నులు ఆమెకు గొప్ప ప్రాపగాండ ఇస్తున్నాయి. కానీ వాటి వలన ఆమె దెబ్బతింటుంది. ఒకవేళ ఆమె పరలోకంలో వుండి కళ్ళార్పకుండా అంతా చూస్తుండవచ్చు. చుట్టూ తిరుగుతూ వుండవచ్చు. కానీ ఆమె భూలోకంలో వున్నప్పుడు ఆమెను ఆరాధించే వారితో నేనేమీ ప్రత్యేకమైన వ్యక్తిని కాదు.  అందరిలాంటి దాననే అని చెప్పేది.

ఆమె కళ్ళార్పకుండా చూడటానికి మరొక కారణం ఆమె యొక్క చిన్న పిల్లలాంటి విశ్వాసం. "హతసాక్షులు" అనే దానికి ఆమెకు అర్థం తెలియదు గనుక ఆమె ముఖంలో అంతా వింతగా ఆశ్చర్యంగా వుంటుంది. ఆమె తల్లి మిస్టి ఈ విధంగా జ్ఞాపకం చేసుకుంటుంది.

కాస్సీ మరణానికి వారం రోజుల ముందు ఒకరోజు మేము వంటగదిలో బల్ల యొద్ద కూర్చున్నపుడు మాట్లాడుకునేటప్పుడు మరణం గురించి కూడా మాట్లాడుకున్నాము. అయితే ఆ విషయం ఎలా వచ్చిందో నాకు గుర్తు లేదు. ఆ సమయములో ఆమె "అమ్మ చనిపోవాలంటే నాకు భయం లేదు. ఎందుకంటే చనిపోతే నేను పరలోకంలో వుంటాను". అని అన్నది. ఆమె మరణాన్ని నేను ఊహించలేనని ఆమె లేకుండా జీవితాన్ని గడపలేనని చెప్పాను. అప్పుడామె "అయితే అమ్మా ఒకటి నీవు తెలుసుకోవాలి. అదేమంటే నేను మంచి శ్రేష్ఠమైన ప్రదేశంలో వుంటాను. అలాంటప్పుడు నీవు సంతోషంగా వుండవా" ? అన్నది.

మరో విధంగా ఆలోచిస్తే కాస్సీ యొక్క మరణానంతర జీవిత భావాలు వాస్తవాలు అవి ఎంతో తెలివైనవి. అదే సమయంలో తల్లియైన మిస్టీకి తను పోగొట్టుకున్న కుమార్తెను మరలా పొందుతాననే నిశ్చయతను ఇస్తుంది. ఆ మాటలు "అయితే అమ్మా ఒకటి నీవు తెలుసుకోవాలి. అది ఏమంటే నేను శ్రేష్టమైన స్థలంలో వుంటాను."

మరియొక బిడ్డను పోగొట్టుకున్న తల్లి మేరి తన కుమారుడు పేటి దేవుని దగ్గర వున్నాడని అదే రకమైన ఆదరణ పొందింది. పేటి 5 సం॥ వయసున్నప్పుడు చాలా భిన్నమైన పరిస్థితులలో మరణించాడు. 1960 సం॥ వేసవిలో న్యూయార్క్ సిటిలో ఆయన మరణించాడు. కానీ అకస్మాత్తుగా కాదు.

సంతోషంగా వుండే ఒక అబ్బాయికి రెండు తలలుండేవి. నీలి కళ్ళు వుండేవి. తన కారు లారీ బొమ్మలతో పేటి ఇంటి ముందు ఇసుకలో ఆడుకొనుటకు ఇష్టపడేవాడు. ఒకసారి వారు నర్సరీ క్లాసు ఆగస్టు మాసంలో బ్రాంక్స్ జూకువెళ్ళినప్పుడు పేటి అత్యానందభరితుడయ్యాడు. క్రొత్త నిక్కరు, మంచి చొక్క వేసుకున్నాడు. అదే అతనికి చివరి రోజుని ఎవ్వరమూ అనుకోలేదు.

మధ్యాహ్న 3గం॥ సమయంలో ఆ బాలుని తల్లి మౌంట్ సీనాయి ఆసుపత్రి నుండి ఒక ఫోన్ వినింది. ముందే ఊహించినట్లు పేటి గుండెపోటుతో ఆసుపత్రిలో చేరాడని చెప్పారు. మేరి చాలా దుఃఖించింది. ఆమె భర్త వెండెల్ వ్యాపారం నిమిత్తం వేల మైళ్ళ దూరంలో వున్న ఐరోపాలో వున్నాడు. హాస్పిటల్ నుండి ఆమె రెండు గంటల ప్రయాణమంత దూరంలో వున్నది. తన పొరుగువారి సహాయంతో వెంటనే ఆసుపత్రికి బయలుదేరింది. ఆమె హాస్పిటల్ చేరగానే ఆమె కుమారుడు క్లిష్ట పరిస్థితుల్లో వున్నాడని తెలిపారు. ఎందుకు ? ఎలా ? భూమిపైన అతనికి ఏమయింది ? ఆమె మా తండ్రియైన పాస్టర్ గారిని పిలిచింది. ఆశ్చర్యచకితుడై ఆయన ఆ విషయాన్ని సంఘస్థులందరికీ తెలిపాడు. ప్రతి ఒక్కరు ఆ పిల్లవాని కోసం ప్రార్థించడానికి ఊరేగింపుగా వచ్చారు.

పేటి అపస్మారక స్థితిలో వుండి ఇంకా విషమపరిస్థితులలో వున్నాడు. ఆందోళనతో వైద్యులు వారు చేయగలిగినదంతా చేశారు. డ్యూటీలో లేని వైద్య నిపుణురాలు కూడా వచ్చి ఆమె ఏమైనా చేయగలదేమోనని పరీక్షించింది. అయితే అదంతా వ్యర్థమైపోయింది. రాత్రి 10గం॥లకు అంతా అయిపోయింది. ఎవ్వరూ నమ్మలేక పోయారు. ఆ రోజు ఉదయమే పేటి జీవంతో ఇంటిలో నుండి వెళ్ళాడు. అయితే రాత్రికే అతడు విగతజీవుడు అయ్యాడు. అతని తండ్రి ఇంకా రాలేదు. మార్గమధ్యంలో వున్నాడు.

మరుసటి రోజు మాత్రమే విషయాలన్నీ బయటపడ్డాయి. పిల్లలంతా కోతి తల్లి





పిల్లలను చూస్తూ వున్నప్పుడు టీచరు పేటి కొన్ని క్షణాల ముందే పేటి కనిపించకపోవడం గమనించింది. వారితో పాటు జూ అధికారులు కూడా ప్రతి ఒక్క మూలను ఎంతో వేదనతో వెదికారు. చివరగా స్కూలు వ్యానులో చివరి సీటు దగ్గర అనస్మారక స్థితిలో పడివుండటం గమనించారు. గుహలను చూడటానికి గుంపుతో కూడా వచ్చినవాడు వాహనాలు నిలిపే స్థలానికి ఎలా వచ్చాడు ? ఆయనను కాచి వుండే దూత తప్ప ఎవరు ఆయనను అక్కడకు నడిపించారు ?

పేటి చనిపోయిన మరుసటి రోజు మా పొరుగువారంతా నమ్మలేక మౌనంగా వుండిపోయారు. తల్లిదండ్రులైన మేరి వెండెల్ టీచర్లు మాత్రమే కాక సమాజమంతా దిగ్భ్రాంతి చెందింది. అకస్మాత్తుగా జరిగిన సంఘటనలకు అందరూ హృదయ విదారకమయ్యారు. పిల్లలు అలా కాదు. వారు ఇంకా వేదన చెందారు. ముందురోజు వారు అందరూ కలిసి జూ లోని జంతువులను చూస్తూ వుండినారు. కానీ ఇప్పుడైతే వారు పేటీ వెళ్ళిన క్రొత్త ఇంటిని గూర్చి చర్చిస్తున్నారు. నక్షత్రాల మధ్యలో, నక్షత్ర కూటమీల గుండా, మేఘాల గుండా, ఇంద్రధనస్సుల గుండా ఒక దేవదూత అతనిని తీసుకుని వెళ్ళుతున్నట్లుగా పెద్ద చిత్రపటాన్ని రంగులతో వేశారు. పేటీకి ఇష్టమైన పాటలను జ్ఞాపకం చేసుకున్నారు. వాటిని మరి మరీ పాడుకున్నారు.

40 సం॥ తరువాత మేరి ఆ బాధ నుండి ఉపశమనం పొందింది కానీ పేటి ఏ విధంగా చనిపోయాడన్నది మర్మం గానే మిగిలింది. కానీ ఏమి జరిగిందో ఆమె అంగీకరించింది. పేటి సహ అధ్యాయినిలతో పాటు తాను కూడా శాంతంగా దేవునిలో నమ్మకం వుంచింది. "దేవుని చిత్తాన్ని అంగీకరించాలని నేను నేర్చుకున్నాను. అది అర్థం చేసుకోలేనంతటిదైనా సరే. ఒక చిన్న బిడ్డను దేవుడు పిలుచుకున్నప్పుడు దానిని తెలుసుకొనుటకు జీవితకాలం చాలదు. ఇప్పటికీ నేను ఆ మరణం వలన దేవుడు ఏదో చెబుతున్నాడని నమ్ముతాను."

చాలా కాలం తరువాత మాకు తెలిసిన ఒక కుటుంబం కాన్సర్ నుండి ఒక బిడ్డను కోల్పోయింది. పేటీ మరణం లా కాక మార్క్ జాన్ మరణం హఠాత్తుగా జరుగలేదు. అయినప్పటికీ పిల్లల్లాంటి మనసు మరణించుచున్నవారి చుట్టూ అలుముకున్న విషాధ ఛాయలను జయిస్తుంది. ఎలా జయిస్తుందో తెలియజేస్తుంది. ఆ

అనుభవము ఒక నివారణోపాయంగా పనిచేస్తుంది. అతని తల్లిదండ్రుల దినచర్య పుస్తకంలో ఇలా వ్రాయబడింది.

ఏల్–న్యూహావెన్ లోని వైద్యులు 3 సం॥ల మార్కు జాన్‌ను న్యూయార్క్ నగరంలోని వేరే ఆసుపత్రికి తరలించి కీమోథెరపితో పాటు క్రొత్త చికిత్స ప్రారంభించాలని చెప్పారు. అతని పరిస్థితి ఇంకా పరిశీలనాత్మక పరిస్థితే. అది ఎంత వరకు మార్క్ జాన్‌కు ఉపయోగపడుతుందని మేము అడిగినపుడు వైద్యులు అతనిని రెండు నుండి ఎనిమిది నెలల వరకు జీవింపజేస్తుంది. ఆ తరువాత అతడు మరణాపాయి స్థితికి చేరుకుంటాడు. మేము ఎంతో అడగగా నిర్లక్ష్యంగా అతడు భయంకరంగా శ్రమపడతాడనియు, చికిత్స మధ్యలోనే చనిపోవచ్చునియు చెప్పారు.

ఆ బాలుడు కొంతకాలమే జీవిస్తాడు కాబట్టి ఆసుపత్రిలో వుంచకుండా మాకు దగ్గరగా మా ఇంటి వద్దనే బాలుణ్ని వుంచుకోవాలనుకున్నాము. నిజానికి అది వింతైన నిర్ణయం. మన ప్రాణాలన్నీ దేవుని చేతిలో వున్నాయి. ముఖ్యంగా చిన్నవాడైన మా కుమారుడి ప్రాణం. అందుకే అలాంటి నిర్ణయం తీసుకున్నాం.

రోజురోజుకు మార్క్ జాన్ బలహీనుడవుతున్నాడు. కొన్ని వారముల తరువాత మా పాస్టర్ గారు వారిని ఆరాధనకు తీసుకురమ్మన్నాడు. అక్కడయితే దేవుని సన్నిధిలో అతనిని వుంచి సంఘం అంతా అతని కోసం విజ్ఞాపన చేయుటకు వీలవుతుంది. మేము యేసుప్రభువు అతనిని స్వస్థపరచవచ్చు లేదు తిరిగి పిలుచుకోవచ్చని అనుకున్నాము.

ఆరాధన చాలా సరళంగా వుండింది. మా పాస్టర్ గారు ప్రపంచంలోని పిల్లలందరిని యేసు ఏ విధంగా ప్రేమిస్తున్నాడో వివరించాడు. దేవుని చిత్తమే జరగాలని మేము ప్రార్థించాము. అది ఏమయినా సరే దేవుని చిత్తాన్ని అంగీకరించుటకు మేము సిద్ధపడ్డాము.

పునరుద్ధాన పండుగకు మాకు ఒక ప్రత్యేకమైన అవగాహన వుండినది. పునరుద్ధానపండుగ అంటే యేసు శ్రమలు, వేదన, దేవుని చేత





విడువబడుట, నిస్సహాయిగా వుండుట అనువాటిని గురించి ధ్యానించడమే గాక మరణం నుండి తిరిగి లేవడం. ప్రతి యొక్క విశ్వాసికి ఇది నమ్మలేనంత వాగ్దానం. మార్క్ జాన్ కూడా ఒక మంచి విశ్వాసి. ఆయన యేసు చెప్పిన పిల్లల వంటి మనసు కలిగి వుండండి అను విషయాన్ని నమ్మినవాడు. పునరుద్ధాన పండుగ రోజు అతన్ని బండిలో చాలా దూరం తీసుకుని వెళ్ళాము. అలా వెళుతున్నప్పుడు అతడి తల్లి పరలోకం గురించి దేవదూతల గురించి యేసుప్రభువును గురించి మాట్లాడింది. అంతేకాక అతడు ముందుగా త్వరలో పరలోకానికి వెళతాడని మా కోసం అక్కడ వేచి వుంటాడని ఒకరోజు మేమంతా తిరిగి కలుసుకుంటామని చెప్పింది. అతడు అన్నీ విని అర్థమైనట్లు తల ఊపి కొన్ని సార్లు “అవును” అని కూడా చెప్పాడు. ఆ తరువాత మా ఇల్లు చేరినపుడు మిగిలిన వారందరితో కలిసినపుడు అతని పెద్ద అక్కను తనవైపుకు పిలిచి సంతోషంగా ఆమె చెవిలో “నటాలీ త్వరలోనే నాకు రెక్కలొస్తాయి !” అన్నాడు.

తరువాత మార్క్ జాన్ ఒక కంటి చూపు కోల్పోయాడు. ఆయన దానిని గుర్తించినపుడు చాలా విలపించాడు. యేసు అతనిని తీసుకోకముందే గ్రుడ్డి వాడవుతాడేమోనని ఆందోళనకు గురి అయ్యాము. అతడు అపరాధిగా ఎంచబడకూడదని మేమందరము కోరుకున్నాము.

ఒకరోజు మా మధ్యలో అతడు పడుకుని వున్నప్పుడు మా పరుపుకు ఎదురుగా వ్రేలాడుతున్న చిత్ర పటమును గూర్చి అడిగాడు. అది మంచికాపరిని సూచించే చిత్రపటం. ఒక గొర్రెపిల్లను రక్షించడానికి ఆయన ఒక కొండమీద నుండి వాలినట్టుగా వున్నది. ఒక పక్షి అతనిని ఆవరించినట్లుగా వున్నది. మా చిన్నవాడి పైన కూడా ఒక పక్షి ఆవరించినట్లు మాకు తెలుసు. అది అతనికి తెలియదు. ఆ పటాన్ని చూస్తూ ఆ పటం గురించి చెప్పమని ఆసక్తి కనబరిచాడు. యేసు మంచి కాపరి అని మనమంతా గొర్రెలమని అతడు కూడా మాతో పాటు ఒక గొర్రె అని చెప్పాము. ఆ పిల్లవాడు ఎంతో ఆసక్తితో వినడం దానిని అర్థం చేసుకోవడం గుర్తింపదగినది...

ఆయన ఆరోగ్యం ఎంతగా క్షీణించిందంటే అతడు ఏమీ తినుట లేదు. చాలా సన్నబడిపోయాడు. ఆకలితోనే మరణిస్తాడేమో అని తలంచాము. మిగిలిన పిల్లలు అతని బాధను, వేదనను చూడలేకపోతారేమో అనుకున్నాము. ఎందుకంటే ఈ వ్యాధి నెమ్మదిగా భయంకరంగా మారిపోయింది. అతని సుందరమైన ముఖము, శరీరము మారిపోయింది. అయినప్పటికీ ప్రేమ తన మార్గాన్ని కలుగజేసుకున్నది. ఆశ్చర్యంగా మిగిలిన పిల్లలందరూ అతని తోనే వుండాలని కోరుకుంటున్నారు. ఆయన వేదన పడటం చూడగలిగారు...

ఒకరోజు ఆయన బండిలో వున్నప్పుడు మేమందరం ఆయన చుట్టూ వున్నాము. అప్పుడతడు తన సన్నని చేతులు బయటపెట్టి దయనీయంగా "నాకేమీ కనిపించడం లేదు, నాకేమీ కనిపించడం లేదు" అవి అరిచాడు. అప్పుడు మేము "నీవు పరలోకానికి వెళ్ళినపుడు యేసు చేతుల్లోకి నీ అంగరక్షకుడైన దూత నిన్ను వుంచినపుడు నీవు మరలా చూడగలవు". అయితే ఆ బాలుడు తృప్తిపడలేదు. అతడు "ఎప్పుడు ? ఎప్పుడు" ? అని అడిగాడు. అందుకు మేము "త్వరలోనే" అని చెప్పాము. "లేదు" అని అతడు వాదించాడు. అందుకు నేను ''నా ప్రమాణంగా చెప్పుచున్నాను" అన్నాను. తరువాత అతడు నెమ్మది పడ్డాడు.

ఒటి రెండు రోజుల తరువాత మేము మార్క్ జాన్‌కు గుడ్‌నైట్ చెప్పాము. అప్పుడతడు పైకి లేచి "అమ్మా నేను నిన్ను ముద్దు పెట్టుకోవాలని వుంది" అని చెప్పి ముద్దు పెట్టుకున్నాడు. అతడు మొదట వాళ్ళ అమ్మను తరువాత నన్ను ముద్దు పెట్టుకున్నాడు. ఈ విషయం మాకు బాధ కలిగించినా సంతోషపడ్డాము. ఎందుకంటే ఇంతకు ముందులాగా తనకు ముద్దు పెట్టమని అడగలేదు. ఆ తరువాత అతని చిన్న తల వాళ్ళ అమ్మవైపు తిప్పి వాళ్ళమ్మనే చూస్తున్నట్టుగా వుంది. అతని ప్రశస్తమైన కన్నులు ఇక ఏమాత్రం చూడకుండా ఆగిపోయాయి...

మేము మార్క్ జాన్‌తో మాట్లాడుతున్న అతని చివరి రోజులలో అతడు ధైర్యం గల బాలుడని చెప్పేవారము. మాక్కు చాలా చాలా సంతోషం





ఏమిటంటే అతడు మాతో వుండి మంచి బాలుడుగానే జీవించాడు. రెండు పర్యాయాలు మాత్రం అతడు " లేదు, లేదు" అని తన చిన్న తలను అడ్డంగా ఊపుతూ బలంగా చెప్పాడు. అది మమ్మల్ని నిరాశ పరిచింది. అలా ఎందుకన్నాడో దాని అర్థమేమో మాకు తెలియదు. అయితే వాడిభావాలు ఆ విధంగా బయట పెడతాడేమో అవి తలంచాము.

చివరి రోజు అతడు రక్త వాంతి చేసుకున్నాడు. మా డాక్టరు మా వైపు చూచి "త్వరగా" అన్నాడు. అప్పుడు మేము చివరి దినాల్లో చాలా సార్లు పాడిన పాటను పాడాము. అది "నా రక్షకుని వెంబడింతు..." పల్లవి పాడేటప్పుడు "యేసున్నేను ఎన్నడెన్నడు" అనేటప్పుడు మార్క్ జాన్ "అవును అవును అవును" అనేవాడు.

చివరి గంటల సమయంలో మార్క్ జాన్ కు అనూహ్యమైన బలం వచ్చింది. చాలాసార్లు "పైకిపైకి" ! అని చెప్పాడు. పరలోకానికి ఎక్కి పోవాలనుకుంటున్నావా అని మేము అడిగినపుడు "అవును" అని చెప్పాడు. ఒక సందర్భంలో "గుడ్‌బై మార్క్ జాన్" అని చెప్పినపుడు "ఇప్పుడే కాదు" అని అన్నాడు. ఆ తరువాత ఒక గంటకే అతడు కొనిపోబడ్డాడు.

ఆ తరువాత మేము అతని చుట్టూ చేరినపుడు హఠాత్తుగా "నవ్వండి" అన్నాడు.

"మార్క్ జాన్ ఏంటి ?"

"నవ్వండి"

"మేమెందుకు నవ్వాలి ప్రియా ?"

"ఎందుకంటే" అని మాత్రమే చిన్న జవాబు గట్టిగా పలికాడు. ఆ తరువాత మేమింకా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు "దయచేసి నవ్వండి" అని మళ్ళీ అన్నాడు.

ఆ తరువాత "గుడ్ బై మార్క్ జాన్" అని అన్నప్పుడు "బై బై" అన్నాడు. మేము త్వరలోనే ఆయనను మళ్ళీ చూస్తామని చెప్పాము. ఎందుకంటే

ఆయన త్వరగా నిత్యత్వం లోకి వెళతాడు. తరువాత అతడు తన రెండు చేతులను పైకెత్తి అతని వ్రేళ్ళు పరలోకం వైపు చూపిస్తూ అతని కన్నులు ఏదో చూస్తున్నట్లుగా కనిపించింది. అతని అంధకన్నులు భూమి మీద దేనినీ చూడలేవు కానీ భూమికి అతీతమైన వాటిని ముందే చూశాడు కాబట్టి "ఇద్దరు కాదు ! ఒక్కరే !" అని గట్టిగా అరిచాడు. ఈ మాటను రెండు లేదా మూడుసార్లు గట్టిగా చెప్పాడు. "ఇద్దరు కాదు ! ఒక్కరే ! అనుటలో అతడు ఇద్దరు దూతలు రావడం చూశాడు. మేమైతే ఒక్క దూతను గూర్చి మాత్రమే చెప్పియుంటిమి.

తరువాత వాళ్ళ అమ్మవైపు తిరిగి స్పష్టంగా దయనీయంగా "అమ్మా అమ్మా" అన్నాడు. ఆ తరువాత "నాన్న నాన్న" అన్నాడు. అది ఎలా వుందంటే మా ఇద్దరినీ ఇంకా సమీపస్థులను చేయడానికి పలికినట్లు వుంది. ఆ తరువాత ఎంతో ప్రేమతో గుర్తించదగినట్టుగా తన తలను ఆడిస్తూ "మార్క్ జాన్ మార్క్ జాన్" అన్నాడు. అది ఎలా వుందంటే యేసు ఆయనను పేరుపెట్టి పిలుస్తున్నప్పుడు ఆ పేరును తాను కూడా పలికినట్లు వున్నది. ఇంతకు ముందు ఎప్పుడూ తన పేరు తాను అలా పిలుచుకోలేదు. మేమందరం అతని చుట్టూ చేరాము. మరి రెండుసార్లు తన రెండు చేతులు పైకెత్తి పరలోకం వైపు చూపించాడు. ఆ చేతులు చాలా బలహీనమైన చేతులు. కొన్ని రోజుల నుండి ఆ చేతులతో కాఫీ తాగడానికి కూడా వీలయ్యేది కాదు.

తరువాత శ్వాసతో పోరాడుతూ "అమ్మా అమ్మా అమ్మా" అని గట్టిగా అరిచాడు. ఎలెన్ అతనితో నెమ్మదిగా అభయమిస్తూ మాటలాడింది. ఆయన చిన్న గుండె పని చేయడం కనిపించలేదు కానీ కష్టంగా శ్వాసిస్తున్నాడు. చివరగా అతడు తుది శ్వాస విడిచాడు. చివరి నిట్టూర్పు గట్టిగా విడిచాడు. మరణం అతని శరీరాన్ని తీసుకున్నది గానీ అతని ఆత్మ జయించింది. స్వేచ్ఛను పొందింది. మా ప్రియమైన కుమారుడిని "మార్క్ జాన్ మార్క్ జాన్" ! అని పిలిచాము గానీ అతడు లేదు. మా వైద్యుడన్నాడు "అంతా అయిపోయింది. ఆయన ఆత్మ విడుదల పొంది





దేవునితో వున్నది. అతనికి ఇంకెంత మాత్రం బాధ లేదు". "డాక్టర్ గారు ఇది నిజమా" అని మేము అడిగాము. ఆయన "ఏ సందేహము లేదు ఇది నిజం" అని అన్నాడు. ఇది తెల్లవారుజామున 3-4 గం॥ మధ్యలో జరిగింది.

తరువాత మేము ఆ రాత్రి జరిగిన సంఘటనలన్నీ జ్ఞాపకం చేసుకున్నపుడు మార్క్ జాన్ నెమ్మదిగా పరలోకం వెళ్ళాడని గ్రహించాము. ఆయన నమ్మకంగా, సంతోషంగా వెళ్ళి యున్నాడు. అది ఎలా వుందంటే మేమందరం నిత్యత్వపు ద్వారం వద్ద నిలిచి అంత దూరం అనిని తీసుకుని వెళ్ళి అతనిని మాత్రం వదిలి వచ్చినట్లుగా వుంది. అతనైతే లోపలికి వెళతాడు గానీ మేము వేచివుండవలసిందే.

# 7. ముందుగా ఊహించడం

మరణం అనునది చివరి పరిస్థితి అయినప్పటికీ కొన్నిసార్లు మన జీవితములో మరణము మొదటిదిగా మనలను ఆవరించవచ్చు. రహదారి పైన జరిగిన ప్రమాదం గానీ, ఉగ్రవాదుల ముట్టడి గానీ సామాన్యంగా ఏర్పడే దుష్పరిమాణాలు గానీ లేదా వార్తలలో చెప్పబడే హింసా నేరాలు గానీ మనము ఎక్కువగా ప్రేమించే వ్యక్తి తీవ్రంగా అస్వస్థతకు లోనై కాన్సర్ అవి నిర్ధారణ జరిగినప్పుడు గానీ మరణం ఏ విధంగా అనుకోకుండా, హఠాత్తుగా మీద పడుతుందనేది జ్ఞాపకం చేస్తాయి. హఠాత్తుగా మరణించడం దీర్ఘకాలిక పరిస్థితి కాకపోయినా దాని గురించి ఎక్కువగా విచారించకపోయినా దానిని ఎదుర్కొనక తప్పదు. మనము దానిని ఏ విధంగా ఎదుర్కొంటున్నాము ? భయంతోను లేక నిశ్చయతతోను అన్నది ముఖ్యమైన విషయం.

చాలా మంది త్వరగా మరణించాలి కానీ ఎక్కువ కాలం శ్రమ పడి చనిపోరాదు అని చెప్పేవారిని నేను కలిశాను. అయినా ఈ 30 సం॥ల హితోపదేశంలో ఒక్కరు కూడా విధానంగా చనిపోవడం అనునది మరణానికి సిద్దపాటు అని ఎవరూ కృతజ్ఞతా పూర్వకంగా దానిని ఎదుర్కొనడం లేదు.

వినిఫ్రెడ్  అనే ఒక సంపాదకురాలు గుండె శస్త్రచికిత్సకు ఏర్పాటు చేయబడినపుడు ఆమె తరువాత తనకు ఆరోగ్యకరమైన క్రొత్త జీవితం వచ్చే అవకాశం వుందని ఎదురు చూసింది. ఆమె చాలా సం॥లు బలహీన స్థితిలో వుండింది. ఆమె వైద్యులు గుండె కవాటం మార్చాలని సూచించారు. అదే సమయంలో ఆ విధంగా చేయునపుడు ఆమెకు





ఏర్పడబోయే తీవ్ర స్థాయిని ఆమె నిర్లక్ష్యం చేయలేదు. ఆమె లోలోపల దారుణం జరిగినప్పటికీ సిద్ధపడింది.

ఆమె తనయొక్క రచనతో మొదలుపెట్టింది. ఆమె యొక్క బల్ల నిండా పుస్తకాలు, ఫైళ్ళు వున్నప్పటికీ ఆమె శస్త్రచికిత్స అయిన మధ్యాహ్నామునకు చెప్పశక్యం కాకుండా ఖాళీ అయిపోయింది. అన్ని పుస్తకాలు శుభ్రంగా సర్ది వుంచారు. అది ఏ విధంగా వుందంటే ఎవరో వచ్చి దాని మీద కూర్చుంటారు అన్నట్లు వున్నది. అదే రోజు ఆమె తన సహ ఉద్యోగి అయిన కాథీ తో తను రహస్యంగా మాట్లాడుటకు సమయమిమ్మని అడిగింది. కాథీ అంటుంది “అదేమంత పెద్దది కాదు.” అవి కొన్ని ఆమె చాలా సం॥ల క్రితం చేసిన సమాచార సేకరణ. ఆ సంఘటనలు వార్తా పత్రికలో వేయవలసిన అవసరం లేదు. ఆ విషయాలు ఆమెను వేధిస్తున్నాయి. ఒకసారి ఒక టీచరు గారు తన విద్యార్థులతో కఠినంగా అసహనంగా ప్రవర్తించిన సంఘటన. అది సామాన్యమైనది.

వినిఫ్రెడ్ శస్త్రచికిత్స అనంతరం సగం స్పృహతో బయటకు వచ్చింది. చాలా రోజుల తరువాత మరణించింది కానీ తన భర్తకు గానీ తన 5 మంది కుమార్తెలు గానీ వీడ్కోలు పలుకలేకపోయింది. వినిఫ్రెడ్ అప్పుడు 79 సం॥ల వయస్సు కలిగినది. చాలా రోగములతో బాధపడుతూ వుండేది. ఒకవేళ ఆమెకు శస్త్ర చికిత్స జరుగకపోయివుంటే గుండెజబ్బుతో మరణించి వుండేది. ఎవరూ ఆశ్చర్యపడేవారు కాదు. ఇప్పుడైతే ఆమె కుమార్తెలంతా ఆమె పక్కలోనే వుండి లోపల్లోపల వేదన పడుతూ వున్నప్పుడు ఆమె మరణించింది. ఆ శస్త్ర చికిత్స చేయడంలో ఎంతో ఇబ్బంది వుంటుందని అందరికీ తెలుసు అయితే చివరకు ఈ రకంగా జరుగుతుంది అని వారు ముందే ఊహించారు. అయితే వైద్యులు అంతా సజావుగా జరుగుతుందని నిశ్చయతతో వున్నారు. వారి తల్లి శస్త్రచికిత్స అనంతరం నూతన స్త్రీగా వుంటుంది అని చెప్పలేదు. అంతేకాక వారి తండ్రి కొద్ది రోజుల క్రితమే అదే శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసుకుని వున్నాడు.

ఒకవేళ కుటుంబస్థులు వినిఫ్రెడ్ మరణాన్ని ముందే ఊహించకపోయి వుండవచ్చు కానీ వినిఫ్రెడ్ కాథీతో మాటలాడిన మాటలను బట్టి ఆమె ముందే ఊహించిందని స్పష్టం అయింది. చాలా నెలలు ఆమె మరణానంతరము దుఃఖించిన ఆమె సౌఖ్యమైన

శాంతికరమైన మన జ్ఞానానికి మించిన ఎవరూ ఇవ్వలేని ఆనందంలో వుందని తెలుసుకున్నారు.

ఆ తరువాత 35 సం॥ల రిల్లాకు కాన్సర్ వుందని నిర్ధారణ చేయబడింది. ఆమె శస్త్ర చికిత్స చేయించుకుని అజాగ్రత్తగా వున్నది. 2 సం॥ల తర్వాత మరలా ఆ వ్యాధి సంక్రమించింది. ఇక ఏ వైద్యం ఆమె పైన ప్రభావం చూపలేవని తెలిసిపోయింది. ఇది వైద్యుల అశ్రద్ధ వలన ప్రమాదవశాత్తు సంభవించిన రోగం కాదని ఆమె గ్రహించి ఈసారి ఆ వ్యాధితో పోరాడకుండా ఆ వ్యాధి దేవుని చిత్తముగా అంగీకరించింది. రిల్లా పొడగరి. ఎర్రని వెంట్రుకలు కలిగి ఎవరూ మరచిపోలేని చిరునవ్వు కలిగిన రూపము. నెమ్మదిగా మాట్లాడేది కానీ గర్విష్టిగా వుండేది కాదు. ఆమె అందమైన పువ్వులు సంగీతం పద్యాలు పిల్లలను ఇష్టపడేది. అదే సమయంలో 1960 తరువాత జరిగిన హింసలను చూసినపుడు ఆమె జీవితం యొక్క చేదు నిజాలను తెలుసుకున్నది. అందుకే ఎల్లప్పుడు ఖైదీలతో కలవాలని కదలలేక ఇళ్ళలోనే వుండే వృద్ధులను కలవాలని మానసికంగా, శారీరకంగా వికలాంగులను కలవాలని ఆశించేది. ఈ పనులను ఆమె జబ్బుపడిన తరువాత ఆ బాధలో కూడా కొనసాగించేది.

ఆమె అంతిమ జీవితంలో ఆమె బయటకు తిరుగలేనప్పుడు రిల్లా లోకంలో వున్న, అవసరతలో వున్న వారి కోసం కన్నీరు కార్చేది. ముఖ్యంగా హింసలో నున్న చిన్న పిల్లల కోసం ఇలా ప్రార్థించేది. "మా హృదయాలు చాలా చిన్నవి. అయినప్పటికీ ఎలాగైనా అవి విశాలపరచబడాలని ఆశిస్తున్నాను. హింసించబడేవారి కోసం ప్రార్థించునట్లు మా హృదయాలను విశాలపరచండి".

మా నాన్నగారి అంతిమ ఘడియల సమయంలో రిల్లాకు కాన్సర్ వుందని నిర్ధారించబడింది. మా నాన్నగారి సలహా లేకుండానే ఆమెకు మరణ సమయంలో హితోపదేశం చేశాను. మరణశయ్య మీద వున్నవారికి నేను హితోపదేశం చేసిన వారిలో ఈమె మొదటిది. అంతకు పూర్వము నేను మా నాన్నగారి సలహా పైనే ఆధారపడి హితోపదేశం చేస్తూ వుండేదానిని.

మిగిలిన సున్నితమైన ఆత్మల లాగానే రిల్లా కూడా కఠినమైన వ్యక్తి కాదు. ఆమె సులువుగా నిస్పృహలోకి వెళ్ళి తనయొక్క పొరపాట్ల కోసం చింతించేది. వ్యక్తిగత విశ్వాసం





కలిగి వుండుటకు ఎన్నో సం॥ నుండి పోరాడుతూ వుండేది. ఆమెతో మా నాన్నగారి అంతిమ పరిస్థితిని పంచుకున్నప్పుడు తనయొక్క మరణం కూడా దూరంలో లేదని గ్రహించింది. జీవితం ఎంతో సరళమైనదిగా తోచింది.

ఒకరోజు రిల్లా తనకు బాప్తీస్మం ఇవ్వమని అడిగింది. మా నాన్న మరణించిన ఒక వారానికి నేను ఆమెకు బాప్తీస్మం ఇచ్చాను. ఆమె తన విశ్వాసం ఉజ్జీవింపజేసుకుని ఎంతో గొప్ప శక్తిని పొందింది. ఆమె ఇలా చెప్పింది. "నేను నా జీవితములో కృపను అనుభవిస్తున్నాను. దేవుని యొక్క ధనవంతమైన జీవితం దేవునిలో పరిపూర్ణతను అనుభవిస్తున్నాను !"

ఆమె రోగము తీవ్రస్థాయికి చేరుచున్నప్పుడు ప్రతిరోజు ఈ లోకంలో తన చుట్టూ వున్నవారి నుండి వెళ్ళిపోవడానికి సిద్ధపడటం. ఎంతైనా అవసరమని గ్రహించింది. ఆమె ఈ లోకంలో ఎన్నో పనులు చేయాలని తలంచింది. కొన్ని పద్యాలను సేకరించాలని తాను రాసిన వాటిని సేకరించాలని ఎవరెవరు ఏ ఏ విషయాలు చేయాలో వారికి చెప్పింది. ఆమె సహోదరుడు జస్టిన్ ఈ విషయంలో ఆమెకు సహాయం చేశాడు. ఆమె చేసిన పని ఎంత జాగ్రత్తగా ఎంత ఉపయోగకరంగా చేసింది అని దాని గురించి ఆకర్షితుడయ్యాడు. మరుసటి రోజు ఆమె ఇంకా ఎక్కువ బాధ కలిగించనని ఆమె మరణాన్ని గుర్తించి చెప్పింది. తన మరణం గురించి మాటలాడినందుకు క్షమించమనింది. అయితే వినిఫ్రెడ్ మరణసమయంలో ఆమె గురించి దుఃఖించిన వారందరూ ఆమె భవిష్యత్తులో దానిని అంగీకరింపజేయడం ఒక సహాయంగా తలంచారు. ఆ చివరి దశలో ఆమెలో అంకురించిన ధైర్యము ఆమె మరణించిన తరువాత మిగిలినవారికి ఆదరణ కలిగించింది.

లిన్ 1979 సం॥ 6వ కుమారునికి జన్మనిచ్చిన తరువాత లుకేమియా సోకిందని నిర్ధారించబడింది. మొదట కీమోథెరపి, రేడియేషన్ ఆమె కాన్సర్‌ను తగ్గించాయి. తరువాత మరలా మొదలయింది. రెండవ సారి చికిత్స కూడా ఆమె రోగాన్ని తగ్గించి ఆమె కోలుకుంటుందన్న నిరీక్షణ కలిగించాయి. అయితే అలా జరుగలేదు. ఆమె మరలా మూడవసారి లుకేమియాకు గురి అయింది.

నిపుణులైన వైద్యులు పరిశోధనాత్మక చికిత్సకోసం వారి ఆసుపత్రికి రమ్మని

ఆమెను అర్థించారు. అయితే ఆమె ఆసుపత్రి చాలా దూరమని తలంచి చికిత్స చేయించుకొనుటకు నిరాకరించింది. అంతేకాకుండా ఆమె భర్త జేమ్స్ కూడా ఆమె కుటుంబం అంతా దేవుని చేతిలో వుందనియు వారు దేవుని యందే నమ్మకముంచి యున్నారని చెప్పారు.

ఈ విధంగా చెప్పడం అంటే మరణం కోసం ఎదురుచూస్తూ కూర్చోవడం కాదు. ఆమెకు ఇంకా ఎంత తక్కువ సమయం కేటాయించబడిందో గ్రహించి తన బిడ్డలను తాను లేకుండా ఎలా జీవించాలో ఒక పద్ధతిని నేర్పించాలనుకున్నది. ఆమె పెద్ద పెద్ద పరుపులను తెప్పించి కావలసినన్ని ఏర్పరచింది. ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ఫోటో ఆల్బమ్‌లు పిల్లలకు సరిపోయిన వస్తువులు వారి భవిష్యత్తు కుటుంబాలకు చాలినన్ని ఏర్పరచింది. ఆమె మరణము అనంతరం పిల్లలను గురించ శ్రద్ధ తీసుకొనువాడు శ్రమపడకుండా ఎవరికి చెందిన వస్తువును, గుడ్డలు ఒక క్రమంలో పెట్టింది. అంతకంటే ఎక్కువగా ఆమె సమయాన్ని స్నేహితులను పొరుగువారిని విడిచి రాబోవు జీవితములో (మరణానంతర జీవితం) ప్రవేశించడానికి సిద్ధపడింది. లిన్ యొక్క పాస్టర్ గారు ఆమె బైబిలులో చెప్పబడిన అయిదుమంది బుద్ధిగల కన్యకలలో ఒకరి లాంటిదని చెప్పాడు. ఆమె తన దీపంలో నూనె నింపుకొని పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు సిద్ధపడినది.

ఆమె బలము క్షీణించినపుడు ఆమె కుటుంబముతో ఎక్కువ సమయం గడపలేకపోయింది. ఎప్పుడైనా ఆమె కుటుంబంతో గడిపితే సంపూర్ణంగా పిల్లలు చెప్పే విషయాలను వినేది. వారి పోట్లాటలను సర్దిచెప్పేది. లేదా వారికొరకు ఒక కథను చదివి వినిపించేది. ఆమె రోగము ఆమెను మంచానికే పరిమితం చేసినప్పటికీ ఆమె తల్లిగా తన బాధ్యతను విస్మరించలేదు. ప్రతి ఒక్క పిల్లవానితో ఎంత సమయము గడపగలదో అంతసమయం వెచ్చించింది. చివరగా ఆమె కళ్ళలో సంతోషం కనిపించేది. లిన్ తన ఇంటిలోని తన పరుపుపైన ఆమె కుటుంబం అంతా చుట్టూ చేరి వున్నప్పుడు మరణించింది.

ప్రతి ఒక్కరు మరణం కొరకు సిద్ధపడటానికి సమయం ఇవ్వబడదు. నాకు తెలిసినా చాలా మంది మరణం గురించిన ముందు ఊహ లేకుండానే మరణించారు.





కనుక ప్రతి ఒక్కరు భూమిపైన తమ జీవితం పరిమితమైనది అని గ్రహించాలి. ఇది 9 సం॥ల రేచల్ విషయంలో వాస్తవమైనది. ఆమె నేను యెరిగిన పెరుగ్వేగు చెందిన గ్రామంలో నివసించేది.

ఆమె పొయ్యి పైన మిఠాయి చేస్తున్నప్పుడు రేచల్ తల్లి "ఒక్కక్షణం" ఇటు రమ్మని పిలిచింది. అప్పుడు ఆమె పొయ్యి మీదకు వంగి మిఠాయిని కలుపుతూ వుండింది. ఆ సమయంలో ఆమె బట్టలు మంటలకు అంటుకున్నాయి. ఆమె భయపడి పరుగెత్తింది. బట్టలన్నీ మంటల్లో చిక్కుకున్నాయి. రేచల్ తండ్రి ఆమె కేకలు విని పరుగెత్తి వచ్చి నేలపైన ఆమెను పడవేసి అటు ఇటు పొర్లించాడు. వెంటనే మంటలు ఆరిపోయాయి. అయితే నష్టము వాటిల్లింది. ఆమె శరీరంలోని పాతిక భాగం తీవ్రంగా గాయపడింది.

దగ్గరలోని మిషన్ హాస్పిటల్‌లోనికి ఆమెను తీసుకుని వచ్చి చేతనైనంత మంచి చికిత్సను అందించారు. అయితే తరువాత రోజుల్లో ఆమె పరిస్థితి ఇంకా దిగజారిపోయి భయంకరంగా శ్రమ పడింది. ఆమె వైద్యులు అసంషన్‌లోని నిపుణులతో సంప్రదించినా వారి సలహా వ్యర్థమైపోయింది. ఆమె శరీరంలోని ద్రవం అంతా ఆవిరైపోవుట వలన బలహీనమై నాలుగవ దినం సాయంత్రానికి స్పందనలు లేకుండా పోయింది.

అప్పటికి రేచల్‌ను రక్షించడానికి ఏ మందులు లేవని తెలిసిపోయింది. వారి కుటుంబం అంతా ఆమె మంచం చుట్టూ నిలిచి ఆమెకు ఇష్టమైన పాటలను పాడారు. ఒక సమయంలో ఆమె తల్లి ఆమెను పిలిచింది. అనుకోని రీతిగా రేచల్ లేచి కూర్చుని వారితో కలిసి పాట పాడింది. తరువాత కొన్ని గంటలు స్పృహలో వుండి వాళ్ళమ్మతో మాటలాడింది. తనంతట తాను పాటలు పాడుకుంది. మరుసటిరోజు తెల్లవారుజామున మరలా ఆమె స్పృహ కోల్పోయి తిరిగిరాని లోకాలకు వెళ్ళింది.

తరువాత చాలా రోజులకు వారి కుటుంబము ఒక సంఘటనను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ అగ్ని ప్రమాదం జరగడానికి కొన్ని రోజుల ముందు రేచల్ తన వస్తువులలో చాలా వాటిని ఇతరులకు ఇచ్చేసింది. ఒక వారం క్రితం అందరూ ఇంటి బయట కూర్చున్నపుడు ఆకాశంలోని నక్షత్రాలను చూస్తూ మరణం గూర్చి ప్రస్తావిస్తూ దేవుని గురించి అడిగింది. అయితే ఆమె మరణానికి సిద్దపడిందని మాత్రం నిశ్చయముగా చెప్పలేము. తన పోకడను గురించి స్వతహాగా సిద్ధపడిందని రూఢీగా చెప్పలేము.

# 8. సిద్ధపాటు

జవేరి ఒక బలియైన ఎల్లప్పుడూ నవ్వుతూ వుండే ఆరాధించదగిన భార్య మరియు ప్రేమగలిగిన తల్లి. ఆమెకు జీవితంలో తొలి దశలోనే అనారోగ్యం సంభవించింది. అప్పుడు ఆమె వయసు 33 సం॥లు. ఆమె రెండవ కుమారుడు గారెత్‌కు జన్మనిచ్చిన తరువాత అకస్మాత్తుగా అనారోగ్యం పాలయ్యింది. మొదట ఆమె కన్నులు నొప్పిగా వుండినవి. తరువాత కడుపునొప్పి అనంతరం తలపైన గడ్డలు వచ్చినవి. ఆమె టైలినాల్ అనే ఔషధంతో చికిత్స ప్రారంభించేది. ఒక వారం లోపలే మార్ఫిన్ వాడే దశకు చేరింది. చాలా రోజుల తరువాత ఆమె మరణించింది.

జవేరికి కాన్సర్ వుందని తెలిసినపుడు ఆమె ఆశ్చర్యపోయింది. ఆమె భర్త జాన్‌తో ఈ విధంగా చెప్పింది. "దేవుడు మనము మోయలేని దానికంటే ఎక్కువ భారం పెట్టడు. ఇది నేను మోయగలనని ఆయన తలంచాడు. కాబట్టి నేను మోయగలనని ఆయన తలంచాడు. కాబట్టి నేను మోస్తాను." తన తల్లితో ఈ విధంగా చెప్పింది. "అమ్మా నీకు తెలుసా నా జీవితంలో పెద్ద భయం ఏమంటే నాకు కాన్సర్ వస్తుందేమో అందుకే నాకు కాన్సర్ వచ్చింది అని వినిన క్షణమే నాకు ఏమాత్రం భయం లేదు." తరువాత వాళ్ళ అమ్మ సిబిల్ ఈ విధంగా వ్రాసింది. "ఆమె రోగనిర్ధారణ గూర్చి వినినపుడు 'జాన్, అమ్మా నేనేమీ విచారించడం లేదు. కన్నీళ్ళు పెట్టడం లేదు. ఇదేదో గొప్ప పరిశుద్ధమైన అనుభవముగా భావించడం లేదు. నేను చిన్న పిల్లలాగా వుండి సంతోషంగా వుండాలనుకున్నాను.' లోలోపల నేను దుఃఖించాను అలాగే జాన్ కూడా దుఃఖించి వుండవచ్చు ఈ లోకంలో గంభీరమైన ముఖాలతో ఎలా వుండగలము ?





జవేరి తన వ్యాధిని ఒక పిలుపుగా భావించింది. తాను ప్రేమించే జీవితాన్ని విడిచిపెట్టడానికి అది ఒక పిలుపు. తనను గొప్పగా ప్రేమించే దేవుని కోసం తన కుటుంబాన్ని వదిలి పెట్టుటకు అది ఒక పిలుపు. ఆమె ప్రతిదినము క్రీస్తుకు సమర్పించుకొనుట వలన కొన్ని సం॥లు బలం పొంది ఈ గొప్ప నూతన త్యాగానికి సిద్ధపడింది. మామూలుగానైతే ఆమె తన పిల్లలను ఎంతో ప్రేమించింది. అయితే ఇప్పుడు తనకు మరియొక పని కల్పించబడింది – తాను మరణించడానికి సిద్దపడాలి – వారికోసం భావోద్రేకంతో తాను వ్రేలాడకూడదు. పొరుగువారు తనను గూర్చి శ్రద్ధ వహించడానికి ఏర్పరచబడినపుడు చాలా మంది తల్లులు క్లిష్టంగా పరిగణిస్తారు – కానీ ఆమె వారి సహాయాన్ని కృతజ్ఞతా పూర్వకంగా అంగీకరించింది. పొరుగింటి స్త్రీని హృదయపూర్వకంగా అభినందించింది. నమ్మశక్యం కాని విషయం ఏమిటంటే తన భవిష్యత్తు గురించి ఎప్పుడూ ఆందోళన చెందలేదు. ఆమె వ్యాధిగ్రస్తురాలైనది మొదలు మరణించేవరకు ఏ రకమైన నిందారోపణ చేయలేదు. ఆమె కన్నీరు కార్చినట్లు ఎవరూ చూడలేదు.

ఒకరోజు నేను నా భార్య ఆమెను పరామర్శించుటకు వచ్చినపుడు ఆమె యాకోబు 5లో వ్రాయబడిన ప్రకారము ఆమె తలపై నా చేతులుంచమని అడిగింది. అక్కడ ఈ విధంగా వ్రాయబడి వుంది. "మీలో ఎవడైనను రోగి యాయెనా అతడు సంఘపెద్దలను పిలిపించి ప్రార్థన చేయవలెను. వారు అతనికి నూనె రాసి ప్రభువు నామంలో ప్రార్థన చేయవలెను."

కొన్ని దినముల తరువాత విజ్ఞాపన చేయుటకు జవేరి కోసం ఒక ఆరాధనను నిర్వహించాము. అక్కడ వచ్చిన జన సమూహము నిరీక్షణతో వున్నారు కానీ హృదయభారంతో వున్నారు. అక్కడ వున్న ప్రతి ఒక్కరూ కన్నీరు కారుస్తున్నారు. చలించి పోతున్నారు. మేమందరము నిత్య దేవుని సన్నిధిని మా మధ్యలో అనుభవించాము.

జవేరి గర్నే అనే వాహనం పై IV–లైన్ ఆక్సిజన్‌తో గదిలో ప్రవేశించింది. సంతోషంతో అందరివైపు చేతులూపి కూర్చొనుటకు ప్రయత్నించింది. ఈ పరిస్థితిని ఒక ఫోటోలో చూశాను. ఆ సమయంలో జాన్ ముఖంలో ఆందోళన కనిపించింది. అయితే ఆమె ముఖములో ఎంతో వెలుగు నిరీక్షణతో కూడిన ఆనందం కనిపించాయి.

నేను ఆమె పైన చేతులుంచినపుడు ఆమె నా వైపు నమ్మకంతో చూచి ఇలా అన్నది. "దేవునికి అన్నియు సాధ్యమే !" ఆమె దేవుని చిత్తంలో తాను స్వస్థత పొందాలంటే తప్పకుండా స్వస్థత పొందుతుంది. లేదా చనిపోవడానికి కూడా సంపూర్ణంగా సిద్ధపడింది.

మరుసటి రోజు ఉదయం నేను నా భార్య మరలా దర్శించినపుడు ఇలా అన్నాము. "జవేరి నీ కొరకైన దేవుని చిత్తములో మేము నమ్మకముంచియున్నాము. నీవు నిత్యత్వం కోసం సిద్ధపడియున్నావ ? ఆమె మనస్సాక్షి ఏ మాత్రం గద్దించడం లేదనియు తనకు ఎంతో శాంతి వుందనియు "నేను దేవుని చిత్తాన్ని అంగీకరిస్తాను అది ఏమైనా సరే దానికి నేను సిద్ధంగా వున్నాను అని రూఢీగా చెప్పింది." ఆ రోజు సాయంకాలమే ఆమె మరణించింది.

మరణాపాయ స్థితిలో నున్న వ్యక్తి దేవునితో సమాధానపడి తన జీవితంలోని ఒడిదుడుకులను సరిచేసుకోవడము అది దేవుని కృపయే. అది వారికి క్షమాపణ కోరడానికి, క్షమించడానికి అనారోగ్యకరమైన బంధుత్వాలను జయించడానికి పాత గాయాలను మాన్పుకోవడానికి అది ఒక తరుణం. అయితే ఆ అవకాశం అందరికీ రాదు.

రిక్ ఒక మంచి నైపుణ్యం గల వడ్రంగి ఎప్పుడూ ఆస్తమా చేత బాధపడేవాడు. అయితే ఒకసారి ఆయన డాక్టర్ కూడా భయపడేంత ప్రాణాంతకంగా ఆ వ్యాధి సోకింది. అయినప్పటికీ సంతోషంగా వున్నాడు. బయటకు వెళుతూ వస్తూ జోక్స్ వేస్తూ సంతోషిస్తూ వున్నాడు. తన పిల్లలను ప్రేమించాడు.

అయితే ఒకరోజు ఆయన బ్రైన్ హెమరేజ్ చేత మరణించాడు. ఆయన భార్య లిజ్ ఒకటి నుండి 14 సం॥ల వయసు మధ్యగల ఎనిమిది మంది సంతానం ఒంటరిగా విడువబడ్డారు. మామూలుగానే తన యొక్క దినాన్ని ప్రారంభించాడు. తన పెద్ద కుమార్తెను ఉన్నత పాఠశాలలో వదలడానికి ఉదయం త్వరగా లేచాడు. మిగిలిన కుటుంబంతో పాటు అల్పాహారం భుజించాడు. దగ్గరలో వున్న ఫ్యాక్టరీకి ఉద్యోగం నిమిత్తం వెళ్ళాడు. వెళ్తూ వెళ్తూ తలుపు దగ్గర నిలబడి పిల్లలను లేపడంలో ఆ రోజు ఆమెకు సహాయం చేయనందుకు క్షమాపణ అడిగాడు. అది లిజ్‌ను చాలా ఆశ్చర్యపరిచింది. అయితే ఏదో జరుగబోతుందన్న సంకేతాలు ఏవీ కూడా కనిపించలేదు.





ఉదయం అయిపోవు సమయానికి జెఫ్ అనే సహ ఉద్యోగి రిక్ తీవ్రమైప తలనొప్పితో నిరుపయోగంగా వున్న పరికరాల కుప్పను అనుకొని వుండటం చూశాడు. అతను పని మధ్యలో విశ్రాంతి తీసుకునే వ్యక్తి కాదు కనుక జెఫ్ అదేదో క్లిష్టంగా వున్న పరిస్థితి అని గ్రహించాడు. ఆయనను క్రింద పడుకోబెట్టి మరొకరిని తోపుడు బండికోసం పరుగెత్తించాడు. కొన్ని నిమిషాల తర్వాత రిక్ స్పందించడం లేదు. అతనిని ఆసుపత్రికి తీసుకుని వెళ్ళారు కానీ అప్పటికీ సమయం దాటిపోయింది. అదేరోజు సాయంకాలం తన జీవిత తొలి ఘడియలలోనే మరణించాడు. ప్రతి ఒక్కరూ ఆశ్చర్యచకితులయ్యారు.

ఎఫెసీ 4: ప్రతిరోజు సమాధాన పడమని సలహా ఇస్తుంది. అది కూడా "సూర్యాస్తమయమునకు ముందే". రిక్ ఆ పనే చేసినట్టుగా కనిపిస్తుంది. అతని జీవితంలో ఎన్నటెన్నటికీ సూర్యుడు అస్తమించడు. ఆయన మరణించే సమయంలో భార్యాభర్త లిద్దరి మధ్య పోట్లాట లేకుండా సమాధాన ముండిందని అదే ఆమెకెంతో నెమ్మదినిస్తుందని ఆయన భార్య ఎప్పుడో చెప్పింది.

ఫ్రెడ్ అనే ఇంజనీరు అంతకంటే ఎక్కువ హఠాత్తుగా మరణించాడు. ఒకరోజు ఉదయం నిర్మాణాలను పరీక్షిస్తున్నప్పుడు గుండెనొప్పి వచ్చింది. దగ్గరలో వున్న వైద్యుడు ECG తీసి గుండెపోటుకు ఇది ఒక సంకేతమని సూచించాడు. అంబులెన్స్ పిలిపించారు. ఫ్రెడ్ భార్యయైన మార్గరెట్‌ను పిలిపించారు. ఆమె త్వరగా వచ్చింది కానీ ఆసుపత్రిలో వుండుటకు, అన్నీ సర్దుకుని రావడానికి తిరిగి ఇంటికి వెళ్ళింది. కొన్ని క్షణాల తరువాత ఫ్రెడ్ పరీక్షించే బల్లపై నుంచి తనకు కళ్ళుతిరుగుతున్నాయని చెప్పి మూర్ఛబోయాడు. భయంకరమైన రీతులుగా ఆయనను రక్షించడానికి ప్రయత్నించారు. కానీ ఏవీ ఫలించలేదు. హృదయ సంబంధమైన సాంకేతిక అభివృద్ధి వుంది కానీ ఇంకా అభివృద్ధి చెందవలసి వుంది. రక్తము పలుచన చేసే పరికరాలు నాణ్యమైనవి కావు. గంట లోపల మార్గరెట్ తిరిగి వచ్చింది. తన భర్త ఇక ఏ మాత్రం బ్రదకడనే వార్తను వినింది. అది ఆమెకు ఏ మాత్రం నమ్మశక్యంగా లేదు.

నిర్మాణం జరుగుచున్న స్థలంలో ఫ్రెడ్ చనిపోయాడన్న వార్త దావానంలా వ్యాపించింది. పని అంతా నిలిచిపోయింది. కొన్ని గంటల క్రితం ఆయన పడిపోయిన స్థలంలో పూలగుత్తుల నుంచారు. చిన్న చిన్నగా మాటలాడుకుంటున్నారు. ఫ్రెడ్ ఎక్కువ

మాటలాడే మనిషి కాదు. ఇప్పుడు అది కూడా లేదు. ఆయనకు గౌరవం సమర్పించడం అంటే మౌనం వహించడం కంటే ఎక్కువైనది ఏముంది.

రిక్, ఫ్రెడ్‌లకు సంభవించినట్లు అనుకోని సమయంలో మరణం సంభవించినట్లయితే మొట్టమొదట దిగ్భ్రాంతి కలుగుతుంది. అవగాహన చేసుకుంటే భయం అనునది ఎంతో దూరం లేదు. జర్మన్ రచయిత క్రిస్టాఫ్ బ్లమ్‌హార్ట్ ఒకసారి ఇలా సూచించాడు. మనలో చాలా మందిమి వివిధ రకాలైన బాధ్యతల వలన ఒత్తిడికి భయభ్రాంతులు చెందుచున్నాము. ఎందుకంటే రక్షణ, అభద్రతాభావంతో. ఇటువంటి జీవితం జీవించడం చాలా ప్రమాదకరం. ఎందుకంటే "ఈ జీవితం సంరక్షణ లేనిదిగా అవగాహణ లేనిదిగా, పరధ్యానం కలిగించేదిగా వాస్తవం నుండి దూరంగా తీసుకుని వెళ్ళేదిగా వున్నది." అని ఆయన అన్నాడు.

అలాగైతే ఏమి. ఏ సమయంలో నైనా మరణానికి సిద్ధపడి వుండాలని దాని అర్థమా ? మన గురించిన లెక్క అప్పగించడానికి మన సృష్టికర్త ఎదుట మనం నిలువగలమా ? జీవితము సున్నితమైనది. మనలో ఎవరమైనా ఏ సమయంలోనైనా ఆర్పివేయబడతాము. మార్కు సువార్తలో యేసు ఉదయము రాత్రి మెలుకువగా వుండమని తెలిపియున్నాడు. "ఎవరు కూడా వారి మరణ దినమును వారెరుగరు". 10 మంది కన్యకల ఉపమానములో "పెండ్లి కుమారుడు" తిరిగి వచ్చినపుడు నిర్లక్ష్యంగా సిద్ధపాటు లేకుండా వుండేవారికి ఏమి జరుగుతుందో హెచ్చరించాడు. అలాగని మనము ఎల్లప్పుడు భయముతో విచార ముఖములతో ఏదో జరుగుతుందని జీవించాలా ?

మార్టిన్ లూథరు రేపు ఈ ప్రపంచానికి అంతం వచ్చినా ఈ రోజు తను ఒక మొక్కను నాటుతాను అని చెప్పాడు. మంచి భక్తిగల లూథరు సాంప్రదాయబద్ధంగా చెప్పబడే పాత నానుడి "తినుము, త్రాగుము, సుఖించుము" ఎందుకంటే రేపు మనం చనిపోవుచున్నాము. అనుదానికి వ్యతిరేకి. ఒకని పాదములు నేలమీద స్థిరంగా వుంటే అతని కన్నులు హృదయము పరలోకం వైపు వుంటాయి. ఈ మాట అతనికొక నిశ్చయతను ప్రకృతి వైపరీత్యాలు ఏమాత్రం కదిలించలేవు అనే నమ్మకాన్ని కలిగించాయి. అదే విధమైన అవగాహన నిత్యత్వం పట్ల కూడా వుంటే – మనము దేవుని చేతులలో వుండి భద్రపరచబడుచున్నామని తెలుసుకొని వుంటే – అది మన జీవితాలలో కూడా





వాస్తవం అవుతుంది. భవిష్యత్తులో ఏమైనా జరగనీ మనమైతే నెమ్మదిగా వుంటాము. ఎందుకంటే దేనికైనా సిద్ధంగా వుండటం అనునది మన దృక్పథము.

ఆరోన్ మరియు కౌథీ వారి ఏడు మంది యౌవనస్థులైన పిల్లలతో ఓహియో నుండి యుద్ధంలో నాశనమైన హోండురాస్ అను ప్రదేశానికి వెళ్ళినపుడు చాలా అసహనముగా వుండింది. 1994 సం॥లో ప్రకృతి వైపరీత్య శరణాలయంలో మెనొనైట్ సంఘ స్వచ్ఛంద కార్యకర్తలు వారి బస్సు నిండా సరఫరా చేయు సామగ్రితో రోడ్డుపైనే వుండిపోయారు. ఎందుకనగా సెంట్రల్ అమెరికా వారు అక్కడ జరిగే హింసలను గూర్చి జాగ్రత్తగా వుండమని హెచ్చరించారు. ఇప్పుడు వారు దక్షిణమునకు ప్రయాణం చేయుచున్నారు.

యుద్ధ బాధితుల సహాయార్థం వెళ్ళే వాహనాల వెంట ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి ప్రయాణించి తరువాత ఏ సంఘటన లేకుండ మెక్సికో చేరుకున్నారు. అయితే చాలా వారముల తర్వాత ఒక ఉదయకాలం టెగుసిగల్ప అనే ప్రాంతంలో పర్వతాల మధ్య వున్న దారిలో నుండి దిగే సమయంలో ప్రకృతి వైపరీత్యం సంభవించింది. వారి కుమార్తె షెర్లీ ఈ విధంగా జ్ఞాపకం చేసుకుంటుంది.

> నేను నిద్రలో జోగుతున్నప్పుడు మా నాన్న వాహనం యొక్క బ్రేకులను కష్టంతో వేగంగా వేస్తున్నాడు. మా అమ్మగారు, మండి ఇరువురు భయముతో "బ్రేకులు పడటం లేదా ?" అని అడిగారు. వెంటనే నేను లేచి కూర్చున్నాను. నా నిద్ర అంతా పోయింది. మా నాన్నగారు వెంటనే జవాబివ్వలేదు. తరువాత ఆందోళనతో అవును అని జవాబిచ్చి కారు యొక్క CB ని గట్టిగా పట్టుకున్నాడు. మా వెనుక మా సహోదరులు మరొక వాహనమును నడుపుచుండినారు. ఏమి జరుగుతుందో మా అన్న వారికి చెప్పాడు. "ప్రార్థించండి" అని ప్రాధేయపడ్డాడు. "గట్టిగా ప్రార్థించండి" అని కేక వేశాడు.
>
> మేము వేగాన్ని అందుకుని మలుపు దాటవలసి వుంది. ఒక వైపు పెద్ద రాతిగోడ వుంది మరొక వైపు లోయ వుంది. మేము మా నాన్నతో గోడవైపు పోనివ్వమని చెప్పాము. అది కూడా ప్రమాదమే అని మాకు తెలుసు. కానీ మా నాన్న వాహనాన్ని ఆ విధంగా ఆపలేకపోయాడు.

మేము ఇంకా వేగంగా వెళ్ళాము. అకస్మాత్తుగా రోడ్డు వైపు నిలిచివున్న వాహనంలోకి రాళ్ళు నింపుతున్న వ్యక్తులపై పడబోయాము. నాన్నగారు దానికి కొడతారని తెలిపి వాహనాన్ని ఎక్కువగా వణికించారు. దాని చుట్టు తిప్పడానికి ప్రయత్నించి చూడగా స్టీరింగ్ పైన నియంత్రణ కోల్పోయాడు. మార్గం తప్పిపోయాడు. "మనము నిత్యత్వంలోనికి పోతున్నాము !" అని గట్టిగా అరిచాడు. అదే సమయంలో వాహనం చక్రాలు నేలపైనుండి పైకి లేస్తున్నట్టు గమనించాడు. రాళ్ళు మా మీద పడ్డాయి. వాహనం యొక్క గాజు ముక్కలు అంతటా చెదిరి పడ్డాయి. ఆ తరువాత నాకు ఏమీ కనిపించలేదు.

ఎత్తైన కొండపై నుండి జారిపడిన తరువాత షెర్లీ సోదరులు ఆమె, ఆమె సహోదరీలు తీవ్రంగా గాయపడినట్లు గమనించారు. కానీ వారు జీవంతో వున్నారు. అద్భుత రీతిగా ఆ వాహనం బలమైన లోహంతో చేయబడినందున – వారు తమ్మును తాము తీవ్రమైన పరిణామాల నుండి తప్పించుకున్నారు. ఆమె సహోదరులను చూచి నిస్సహాయురాలిగా వుండక షెర్లీ ఆమె సహోదరుల వైపు ప్రాకుతూ వచ్చింది. వారు మరణించుచున్న వారి తల్లిని ఈ విధంగా ఆదరించారు.

అమ్మా చాలా కష్టంగా శ్వాసిస్తుంది. ఆమె ఎంతో ఆందోళనలో నిస్సహాయ స్థితిలో వున్నారు. నేను మా అమ్మతో "అమ్మా మేమంతా నిన్ను ప్రేమిస్తున్నాము" అని చెప్పాను. ఆమె ఒక్కక్షణం నావైపు తీవ్రంగా చూసింది కానీ తరువాత శూన్యంలోకి వెళ్ళిపోయింది. అప్పుడు నాన్నకూడా అమ్మకు కొన్ని అడుగుల దూరంలో నిర్జీవంగా పడివుండటం చూశాను. నా గుండె జారిపోయింది – నాన్నగారు చాలా బలంగా వుండి ఎప్పుడూ ఆదరించేవారు – ఎల్లప్పుడు మా కోసం నిలిచి వుండేవారు.

ఆమె తన తల్లివైపు చూచి "ఆమెను పోనివ్వండి" అని చెప్పడానికి ఎంతో శ్రమించింది. తరువాత ఆమె ఆ విధంగా చేసింది.

నేను చాలా బాధపడ్డాను. "అమ్మా జీవించు ! దయచేసి జీవించు !"





అని గట్టిగా అరవాలనిపించింది. మరోవైపు ఆమె పోతేనే మంచిది. తొందరగా ఈ బాధ నుండి ఉపశమనం పొందుతుంది అనిపించింది. నేను ఆమెతో నీవు వెళ్ళడమే మంచిది. మనమందరం మరలా ఒకరోజు తప్పక కలుసుకుంటాం అని వాగ్దానం చేశారు. తరువాత నా దగ్గర వున్న మరణానికి సమీపంగా వున్న నా సహోదరి మేరి వైపు తిరిగాను. సముదాయించుటకు ప్రయత్నించాను. మరలా అమ్మవైపు తిరిగి చూచినపుడు ఆమె అప్పుడే తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయింది. ఆమె ప్రక్కనే చాలా సేపు మోకరించి నా దుఃఖం అంతా మింగివేశాను.

ఆరోన్ కేథీ తప్ప బస్సులో వున్న ప్రతి ఒక్కరు బ్రతికారు. కానీ తరువాత రోజులలో రాత్రులు ఎంతో భయపెట్టేవి. టెగుసిగల్పలో నున్న ప్రభుత్వ ఆసుపత్రిలో షెర్లీ ఆమె సహోదరీలు చాలా పరీక్షలు చేయించుకుని ఒకటి తరువాత మరొక శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. వైద్యము వారికి బాధ నుండి ఉపశమనం కల్పించింది. కానీ రాత్రులలో భయం గొల్పే జ్ఞాపకాలను వారి మనసులలో నుండి ఏవీ తుడిచిపెట్టలేక పోయాయి. వారి మెదడు మొద్దుబారినట్లయింది. వారి తల్లిదండ్రుల దేహాలు యునైటెడ్ స్టేట్స్‌లో భూస్థాపన చేయడానికి తెచ్చినందువలన ఆమె వారి దేహాలను చూచినందువలన నెమ్మది పొందింది. వారిరువురు దేవుని సన్నిధికి చేరడానికి సిద్ధపడిన వారని షెర్లీకి తెలుసు.

నేను నాన్నగారి పేటికను చూసినపుడు గొప్ప సమాధానం నా ఆత్మలో కలిగింది. ఆయన ముఖములో పరలోకం కనిపించింది. ఆయన ముఖములో ఎన్నడూ కనిపించని సంతృప్తి కనిపించింది. నేను అమ్మవైపు చూచినప్పుడు కూడా అదే భావన. వారు ఎంతో సంతోషంగా కనిపించారు. వారిరువురు పరలోకంలో వున్నారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

# 9. ప్రమాదములు

పది సం॥ గడిచినా కూడా ప్రజలు హిల్లరీ కుమారుని చూచి "శ్వాస ఆడక బాధపడిన వ్యక్తి ఇతడేనా ?" అని అడుగుతారు.

మేము చర్చిలో కూర్చున్నప్పుడు ఆరాధన మధ్యలో ఒక పరిచారకుడు వచ్చి మమ్ములను బయటకు పిలిచాడు. పిల్లల సంరక్షణ కేంద్రంలో నున్న మా కుమారుడు జేరియస్ శ్వాసించడానికి కష్టపడుతున్నాడని తెలిసింది. మాకు తెలిసిన మరియొక ముగ్గురు వ్యక్తులతో నిమిషాలలో మేము అక్కడకు చేరుకున్నాము. ముగ్గురిలో ఇద్దరు వైద్యులు ఒకరు నర్సు. వెంటనే వారు శ్వాసకోశము తెరచుటకు ప్రయత్నించారు కానీ కొంచెం తెరవగానే ఆ బాలుడు బలహీనంగా ఏడుస్తున్నాడు. మధ్య మధ్యలో మౌనంగా వుంటున్నాడు. వైద్య బందము ఆయన శరీరం అంతటితో పోరాడుతూ అప్పుడప్పుడూ ఆయన వెనుక భాగమును గొంతును నిమురుతున్నారు.

జేరియస్‌కు తొమ్మిది నెలలు. కానీ ఆరోగ్యవంతమైన శిశువు. సంతోషంగా వుంటూ తన చుట్టూ వున్న ప్రదేశాన్ని ప్రాకేవాడు. ఆయనకు ఇష్టమైన ప్రాకడం ఏమంటే ప్రక్కలకు దొర్లడం. ఈ విధంగా ఆ పిల్లవాడు ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళేవాడు. ఏదైనా ఆటవస్తువు తెచ్చుకోవడానికి ఈ విధంగా వెళ్ళి తెచ్చుకొని వెల్లకిలా పడుకుని దానిని చూస్తూ వుండేవాడు – లేదా తన చేతి వ్రేళ్ళు ఏ విధంగా కదిలిస్తున్నమో





పరీక్షించేవాడు. ఆ రోజు ఉదయం నేలమీద ఆడుకుంటూ వున్నప్పుడు సంరక్షణ కేంద్ర ఉపాధ్యాయుని ఆ బాలుడు శ్వాసించడానికి కష్టపడుచున్నాడని గుర్తించింది. అదృష్టవశాత్తు వెంటనే సహాయం కొరకు పంపించింది.

ఆ ముగ్గురు వైద్య బృందము ఆయనకు సహాయం చేయలని పోరాడుతున్నా వారికి చేత కావడం లేదని గ్రహించారు. ఇప్పుడు ఆయన ఏ మాత్రం ఊపిరి పీల్చలేక పోతున్నాడు. ఎప్పుడో ఒకసారి గాలి పీల్చినా కూడా తగినంత ఆక్సిజన్ అందడం లేదు. ఒక అంబులెన్స్‌ను పిలిచారు. అది వచ్చినపుడు నా భర్త ట్రావిస్, నేను జేరియస్‌తో పాటు ఎగిరి కూర్చున్నాము.

ఆసుపత్రికి వెళుతున్నప్పుడు కూడా ఈ వైద్య బృందము అతనికి శ్వాస అందించుటకు ప్రయత్నం చేస్తూనే వున్నారు. అతనిలో వచ్చే మార్పులను క్షుణ్ణంగా గమనిస్తున్నారు. దురదృష్టం ఏమంటే అతని శ్వాసకు అడ్డంకి ఏదో కనుక్కోలేకపోయాము. ఆహారము ? ఏదైనా పడనిదా ? మేము వైద్య నిపుణుడి వద్దకు వెళ్ళేలోపు శ్వాస సంపూర్ణంగా ఆగిపోతుందా ?

వాహనంలో ముందు సీటులో కూర్చున్నప్పటికీ నా కుమారుని నేను చూడలేకపోతున్నాను. కానీ అతని బలహీనమైన స్వరాన్ని వినగలుతున్నాను. అప్పుడప్పుడు ఏడుపు వినిపిస్తుంది. మధ్య మధ్యలో అతని దీర్ఘమైన మౌనం నన్ను భయపెడుతుంది. వైద్య బృందం తరువాత ఏమి చేయాలా అని మాట్లాడుకునే మాటలు వినబడుతున్నాయి. నేను ఏమీ చేయలేని నిస్సహాయతలో వున్నాను. లోలోపల ఆయనను రక్షించమని దేవునికి ప్రార్ధన చేస్తున్నాను.

మేము ఆసుపత్రికి చేరుకున్నాము. జేరియస్‌ను కాపాడటానికి పోరాటం కొనసాగుతుంది. ట్రావిస్‌ను నన్ను ప్రక్కకు పిలిచి ముందటి చరిత్రను గూర్చి ప్రశ్నలు అడిగారు. ఇంకా సహాయక చర్చలు కొనసాగుతూనే వున్నాయి. వారు జేరియస్‌కు ఎక్స–రే తీయడానికి సిద్ధం చేస్తున్నారు.

అప్పుడు ఒకరు ఈ విధంగా అరిచారు. "అది పోయింది ! అది బయటకు వెళ్ళిపోయింది". మేము బయటకు పరుగెత్తాము. మా కుమారుడు దీనంగా నర్సు చేతిలో ఏడుస్తున్నాడు. ఒక చిన్న పుస్తకాల షెల్ఫ్ యొక్క అట్టపెట్టెతో ఒక లోహపు క్లిప్ అమర్చాడు. దానిని అతడు నోటిలో పెట్టుకున్నాడు.

ఈ శుభవార్త పంచుకొనుటకు మేము మా సంఘమును పిలిచే సరికే ఆరాధన ముగిసిందని చెప్పారు. కానీ అదే అంతా కాదు. మా కుమారుడి కొరకు ప్రార్థన చేయడం ద్వారా ఆరాధన ముగిసింది. మరియు ఆ రోజు నుండి, ప్రార్థనలో ఎంత శక్తి వుందో నేను తెలుసుకున్నాను. ఎందుకంటే మరణంతో పోరాటంలో ఆ శక్తే అతనిని విడిపించిందని నేను బలంగా నమ్మాను – నమ్ముచున్నాను.

ప్రతి ఒక్కరు అదృష్టవంతులు కారు. ఎవిలిన్ అను స్త్రీ తన బంధవుల వద్దకు కెనడాలోని పొలానికి వెళ్ళిన తరువాత ఆమె తన స్వంత బిడ్డలనే సంరక్షించలేదు కానీ పొరువారిలో సగం మంది పై శ్రద్ధ కలిగి వుంది. ఒక నరాల బలహీనత కలిగిన ఎప్పుడూ సంతోషంగా వుండాలని ఆశించు యువతి పిల్లలంతా తన చుట్టూ మందలా చేరేలా ఆకట్టుకొన్నది. ఎప్పుడైతే ఆమె ఇంటి పని చేసుకోకుండా సహాయకార్యక్రమాలలో పాల్గొనకుండా వుంటుందో అప్పుడు తన స్నేహితులు బంధువులతో ఆడుకుంటూ కనిపించేది.

చాలాసార్లు వారు వారి పొలం ప్రక్కనే వున్న నదిలో గడిపేవారు. ఎవిలిన్ ఆమెతో నున్న వారందరూ తడవకూడదని షరతుపెట్టారు. అయితే ప్రవాహము బలంగా వుండి సుడిగుండాలు ఏర్పడుతూ వుండినవి. 1982 వేసవికాలం చాలా ఎండలు వుండి ఈతకు వెళితేనో చల్లని నీటిలో ఆడుకుంటేనో ఎండ నుండి ఉపశమనం కలిగేది. ఆ విధంగా నీటిలో నడవాలనిపించేది.

ఎవిలిన్ మొదట వారి స్నేహితులతో, బంధువులతో కలిసి వెళ్ళాలనుకోలేదు. అయితే ఒకరోజు ఎండ నుండి ఉపశమనం పొందుటకు నిమిషాల్లో తయారై బయలు ప్రాంతంలో తాడు లాగే ఆటకు ఉపక్రమించారు. అయితే ఆమెతో పాటు ఆడుతూ వున్నవారు ఇంకా కొంచెం ముందుకు వెళితే ఇసుక తిన్నెలున్నాయి. అక్కడ ఈ ఆట





ఆడితే బాగుంటుందని సలహా ఇచ్చారు. ఎవిలిన్ వారందరి కంటే పొడవైనది కాబట్టి పొట్టిగా వున్నవారు క్రింద పడకుండ జాగ్రత్త వహించింది.

మధ్యాహ్న భోజన సమయానికి ఎవిలిన్ అదే దారిలో వెనుకకు మళ్ళింది – అలాగ వస్తూ అనుకున్నది – ఒక చిన్న అమ్మాయి చేతులు పట్టుకుని రావాలనుకున్నది. దారి మధ్యలో ప్రవాహంలో ముగ్గురు అనుకోకుండా సుడిగుండంలో కూరుకుపోయారు. మిగిలిన పిల్లలంతా ఇసుక తిన్నెల పైన వున్నారు. ఈ ముగ్గురు నిలదొక్కుకొనుటకు పడేపాట్లను చూచి వారు భయకంపితులయ్యారు. అదృష్ట వశాత్తు అక్కడ వున్న ఒక యువకుడు వారి కేకలు విని పరుగెత్తుకుని వచ్చి వారిని రక్షించడానికి నదిలోకి ఈత కొడుతూ వెళ్ళాడు. అయితే ఆ ముగ్గురు కలిసి కట్టుగా వున్నందున అతనికి అధిక భారమై ఆయాసపడ్డాడు. "ఎవరో ఒకరు వెనుకకు వెళ్ళాలి – నేను రక్షించలేను !" అని అరిచాడు. అప్పుడు ఎవిలిన్ తన పట్టును సడలించి మిగిలిన ఇద్దరిని క్షేమంగా పంపించడానికి సంకల్పించింది.

ఆ యౌవనస్థుడు వారిద్దరిని ఒడ్డులో వదిలి త్వరగా ఎవిలిన్ కోసం నీళ్ళలోకి దిగాడు. అయితే అప్పటికే చాలా ఆలస్యం అయింది. ఆమె కనిపించలేదు. చాలా మంది వచ్చి సహాయం చేశారు కానీ చివరికి ఎవిలిన్ తల్లిదండ్రులు కూడా నిశ్చేష్టులై నమ్మలేక మౌనంగా నిలిచిపోయారు.

చాలా వందల అడుగుల దూరంలో ఒక చెట్టుకు అతుక్కుని ఎవిలిన్ దేహము వుండటం వారు చూశారు. ఆశ్చర్యకరంగా ఆమె ముఖంలో ఎటువంటి భయం లేదు. అంత కష్టంలో కూడా తను జీవించాలని ప్రయత్నం చేసింది కానీ సఫలం కాలేదు. కానీ ఆమె ముఖము నెమ్మదితో ప్రకాశించింది.

ప్రమాదాలు వస్తాయి. కొన్నింటిని నిరోధించవచ్చు అన్నట్లుగా వుంటాయి. కొన్నింటిని నిరోధించలేము. "అనవసరమైన" మరణం విషయంలో ఆ విధంగా మరణించిన వ్యక్తికి క్షమించకూడదని అనుకుంటాము. కొన్నిసార్లు మన పొరపాట్లను బట్టి ఆ విధంగానే తలుస్తాము. ముందు దారి కనబడనప్పుడు మన యొక్క హృదయం సమాధానం కోసం ప్రాకులాడుతుంది. మనము దాని ద్వారా వచ్చే ఇతర భావోద్రేకాల

కోసం ప్రార్థిస్తాము – ముఖ్యంగా మనకు చేదు అనుభవాలు మిగిల్చే శోధన విషయంలో లేదా మనలను మనము నిందించుకునే సమయంలో క్లుప్తంగా చెప్పాలంటే మనలను బాధ నుండి విముక్తి కలిగించలేని బాధాకరమైన విషయం జరిగినపుడు అది మనలను దేవుని హస్తములలోకి నడిపిస్తుంది. లేదా నిరాశా నిస్రృహలకు లోను చేస్తుంది. మనము ఎటువంటి అవకాశం ఇస్తామో అటువంటిది జరుగుతుంది – కరెన్ విషయంలో ఈ క్రింది జ్ఞాపకం దానిని తెలియజేస్తుంది.

హైతి లోని ఒక మిషనీ కరెన్. ఆమె తమ 3 నెలల కుమార్తె హన్నాను ఒక భయంకరమైన ప్రమాదంలో వారి ఇంటిలోనే కోల్పోయింది.

> ఒక మధ్యాహ్నం నా భర్త తన పని నుండి వస్తాడని ఎదురు చూస్తున్నప్పుడు నా కుమార్తెకు స్నానం చేయించుటకు పొయ్యి పైన వేడి నీళ్ళను వుంచాను. ఆమెకు స్నానం చేయించడానికి నీళ్ళు తోడి తువ్వాలు, వస్త్రములు, పిన్నులు సిద్ధం చేసేసరికి మా పరుపు పైన ఆమె నిద్రించింది. కనుక ఆమె పడుకుని విశ్రాంతి తీసుకుని వుంటే మంచిదని భావించాను. నేను వేడి నీళ్ళను క్రింద వుంచి ఆ పాప దొర్లి పడకుండా ఒక తువ్వాలును మడిచి ఆ పాప ప్రక్కలో అడ్డం వుంచి వంటగదిలోకి వెళ్ళాను.
>
> ఆ పాప విశ్రాంతి తీసుకోనాలే అనుకున్న ఆ నిర్ణయము నన్ను జీవితంలో కోలుకోలేని పరిస్థితికి తెచ్చింది. నేను ఆమెకు దగ్గరలో లేనప్పుడు హన్నా నిద్ర నుండి లేచి పరుపు చివరకు వచ్చి వేడి నీళ్ళలో పడిపోయింది. కొన్ని నిమిషాల తరువాత అది నేను చూశాను. కానీ అప్పటికీ ఆలస్యం అయింది. నా బిడ్డ మునిగి పోయింది. ఆ క్షణమును నేను ఎలా ఎదుర్కొన్నానో మాటల్లో చెప్పలేను. నా హృదయం లోపల నుండి దేవునికి మొరపెట్టాను...

ఇటువంటి అనుభవాలు కలిగిన తల్లిదండ్రులు అపరాధభావం నుండి బయటకు రాలేరు. బిడ్డను కోల్పోయామన్న అపరాధభావం వారి జీవిత పర్యంతం వేధిస్తుంది – నేను కరెన్‌తో మాటలాడినపుడు తన బిడ్డను కోల్పోయినపుడు ఏమి జరిగిందో గ్రహించావా





అని అడిగాను. ఆమె తన్ను తాను నిందించుకుంది. ఆ విధంగా చేయడం వలన నెమ్మదిని సమాధానమును పొందింది.

> హన్నా మునిగిపోయి 9 సం॥ అయిన తరువాత ఇప్పటికీ ఆమె గురించి "ఇప్పుడు ఆమె వుంటే ఎంత వయసు వుండేదో ?" అని ఆశ్చర్యపోతాను. "ఒకవేళ ఇది జరిగి వుండకపోయి వుంటే జీవితం ఎలా వుండేదో ?" ఇప్పటికీ అప్పుడప్పుడు దుఃఖంతో ఏడుస్తాను. ఇటువంటి ఆలోచనలకు నా మనసును విడిచిపెడితే అది అంతా ఒక చెత్త దిబ్బలా తయారవుతుంది. సర్వసృష్టికర్త నా కాపరి అను విశ్వాసము నాకు నెమ్మది నిస్తుంది. ఆయన యొక్క "పెద్ద చిత్రపటం" నాకు అర్థం కాకపోయినా గొర్రె లాగా ఆయనను వెంబడించాల్సిందే.
>
> ఇప్పుడు దేవునిలో నేను పొందుతున్న ఆదరణ వర్ణించలేనిది. అది ఒక మర్మము. ఏమి కార్మికేల్ ఇలా చెబుతాడు – "సంకుచితమైన జీవితంలో ఒక అంగుళమును మాత్రమే ఎంతో కష్టంగా మనం చూడగలం. మన దేవునికి నిత్యత్వం ఒక బహిరంగ మైదానం లాంటిది. పరలోకంలో వున్న వారికి వారి యొక్క అందమైన అంతిమ స్థానాన్ని చేరుకున్న వారికి మన పరిస్థితి ఒక వింతగా వుంటుంది. ఎందుకంటే నీవు నేను ప్రేమ ఎటు తీసుకుపోతుందో ప్రశ్నించలేము..." నేను హన్నా మరణానంతరం ఎవరో ఒకరు దీనిని నాకిచ్చారు. అది సరియేనని నేను తలుస్తాను.

ఎవరైనా కరేన్ లాగా స్వస్థత వెదికే వారందరికీ దొరకాలనుకోవచ్చు. కానీ అది అరుదైన వరం. ఒకవేళ అది ఇవ్వబడినా అన్నిసార్లు జరుగదు. కొన్ని సమయాలలో మాత్రమే జరుగుతుంది. ఒక ప్రమాదం జరిగినపుడు అది నిరీక్షించింది కావచ్చు అకస్మాత్తుగా జరిగింది కావచ్చు ఎక్కువగా అడగబడే ప్రశ్న ఏ విధంగా దాని నుండి బయటపడాలి. అది ఏ విధంగా జరిగింది, ఎందుకు జరిగింది. "జరిగిందేదో జరిగింది ఇక కొనసాగిపోదాం" అను అవగాహనకు వచ్చే వరకు ఒక చర్చనీయాంశంగా వుంటుంది.

ప్రమాదాలు అర్థరహితమైనది. చాలా మందిమి మొట్టమొదట చెప్పే వివరణ

సరియైనదని దానికే కట్టుబడి వుంటాము. కొందరు పరిష్కార పద్ధతులు కలిగి వాటిని ముందే నివారించే పద్ధతులను అవలంభిస్తారు. లేదా తెలుసుకోవలసిన "గుణపాఠం" నేర్చుకుంటారు. ఒకవేళ ఒక ప్రమాదం జరిగినపుడు దాని యొక్క గూఢార్ధాన్ని తెలుసుకోవడం చాలా కష్టం. డౌన్ 40 సం॥ల వయసు గలవాడు. ఒక ప్రమాదం తర్వాత మరణ పడకలోనే వున్నాడు. ఆయన ప్రమాదానికి కారణాలను తెలుసుకోవడం అంత ముఖ్యం కాదు కానీ తరువాత తలెత్తే ప్రశ్నలకు సంతృప్తికరమైన జవాబివ్వాలి అంటాడు :

> ఒకసారి కార్నెల్ అనే ప్రదేశానికి వెళ్ళుచున్నప్పుడు ఒకరాత్రి సంగీత కార్యక్రమము నుండి ఇంటికి గుంపులు గుంపులుగా వెళ్ళుచున్నాము. మేము అడ్డదారి గుండా వెళ్ళుచున్నాము. అది రాతితో కూడిన మార్గము. దాని ప్రక్కలోనే ఒక చివర లోతైన గొయ్యి వుందని చూచాయిగా మాత్రమే తెలుసు.
>
> నేను ఒక్క క్షణం అక్కడ నిలబడి తర్వాత వెళ్ళానని నా స్నేహితులు చెప్పారు. నేను చనిపోయానని వారు తలంచారు. కొందరు గొప్ప శబ్దంతో పారే జలపాతాల మధ్య ఆ రాళ్ళలో నా దేహం కోసం వెదికారు. ఒకరు పోలీసులను పిలుచుటకు వెళ్ళారు. నేను వారికి ఎక్కడా కనిపించలేదు. అక్కడ ఒకరు నిలిచి వుండిపోయారు. నాకు ఏమీ జ్ఞాపకం లేదు. ఒక్కటి మాత్రం జ్ఞాపకం. అది ఏమంటే నేను కళ్ళు తెరిచి చూచినపుడు నేను నేలమీద పడుకొని ఆకాశంలోని నక్షత్రాల వైపు చూస్తున్నాను. నేను సహాయం కోసం రెండు సార్లు కేక వేశాను. అయితే రెండవసారి కేకకు ప్రతిగా 20 అడుగుల ఎత్తు నుండి ఒక స్వరం వినిపించింది. అతడు నా స్నేహితులలో ఒకడు. ఆయన నాకు సహాయం చేయడానికి పరుగెత్తుకుని వచ్చాడు. వెంటనే అతడు వెళ్ళి పర్వతాలను అధిరోహించే విద్యార్థిని తీసుకుని వచ్చాడు. వారిరువురు కలిసి తాడు క్రిందికి వేసి మరలా రోడ్డు పైకి తీసుకుని వచ్చారు.
>
> నా స్నేహితులు పరవశించి పోయారు. ఎవరో ఒకరు నా కాలును





> సరిచేశారు. ఏమి జరిగిందో మేము వివరంగా చర్చించుకున్నాము. నేను కొండ చివరకు వచ్చి 3 అడుగుల వెడల్పు వుండే గోతిలో పడ్డాను. ఆ కొండ చివర ఒక మైలు వరకు ఇలాంటి గొయ్యి వున్నది. ఇక్కడ కాక ఇంకెక్కడైనా పడి వుంటే నేను బ్రదికే వాడనుకాను. నేను అలాగే క్రింద పడినపుడు గడ్డిపైన పడుకున్నాను. నా శరీరంపైన దెబ్బల యొక్క ఆనవాలు ఒక్కటైనా లేదు.
>
> తిరుగు ప్రయాణంలో తుఫాను సంభవించింది. మేము సంతోషంగా వున్న ఒక సహ విద్యార్థి మాత్రం ఎవరో ఒక దయ్యము చనిపోయిన వారిలో నుండి వచ్చినట్లు నా వైపే తదేకంగా చూస్తున్నాడు. నాలాంటి దయ్యం వుండవచ్చని నేను ఊహిస్తాను. ఎందుకంటే నేను మృత్యువును కొన్ని అంగుళాలలోనే మోసం చేశాను.
>
> నేను క్రింద పడటం నన్ను ఏ మాత్రం ప్రభావితం చేయలేదు. దాని వలన ఎవరో ఒకరు జాగ్రత్త పడి వుంటారు లేదా జీవితం యొక్క ప్రశస్తతను గుర్తించి వుంటారు. అయితే నా అంతట నేను హీనమైన వాటితో నశించిపోవాలనుకోను. అయితే దానికి బదులు క్రొత్త అభ్యంతరాలతో విందు చేసుకున్నాను.
>
> వెనుకకు తిరిగి చూసుకొని ఈ సంఘటనను చూచి వెక్కిరిస్తాను. దాని చేత ప్రభావితం కాకుండా మా జీవితాన్ని సరిచేసుకోవడానికి ఒక అరుదైన అవకాశంగా భావిస్తాను – జీవితం అంటే ఏమిటి ? అది ఎటువైపు వెళుతుంది ? దాని గురి ఏమిటి ? అని ఆలోచిస్తాను. ప్రపంచం గూర్చిన అవగాహన అప్పుడు నాకు వాస్తవంగా తెలియదు. దాని నుండి ఏదైనా గూఢమైన సత్యాన్ని తెలుసుకునే స్థితిలో లేను. చాలా సం॥లు అయిన తరువాత దాని వలన మార్పు చెందాను. వాస్తవానికి ఏం జరిగిందో అప్పుడు ఆలోచించాను. విచారకరమైన సంఘటన జరగనందుకు సంతోషించాను. ఆ రోజు రాత్రి ఆ విధంగా రక్షించబడిన అనుభవం నన్ను ఆశ్చర్యపరుస్తుంది.

ప్రమాదకరమైన కారు ప్రమాదంతో పాటు మరికొన్ని కూడా జరిగాయి. మా అమ్మగారు వాటి వలన కొత్తగా ఆలోచించి కొత్త సంగతి తెలుసుకోవాలని చెప్పింది. ఆమె "యేసు తన జీవితములో శ్రమ పొందక పోయి వుంటే నీవు ఎక్కడ వుండేవాడివి ?" అని అడిగింది. ఆ మాటలను నేను ఎప్పుడూ జ్ఞాపకం చేసుకుంటాను. ఒక మరణం వలన గానీ మరణానికి సమీపంగా వున్న స్థితి వలన గానీ తిరిగి జీవంలోకి ప్రవేశించడం అనునది ఒక మర్మం. ముఖ్యంగా దేవుడు జీవితం యొక్క నరకం నుండి మనలను పరలోకానికి నడిపించడం. దానిని మనం గ్రహించలేము. అర్థం చేసుకోలేము అయినా అది సంభవిస్తుంది.



# 10. ఔషధాలకు అందనిది

నేను నా భవిష్యత్తును గురించి ఏదైనా చేయాలని ఆలోచిస్తూ వుంటిని. అప్పుడు ఒక మంగళవారం ఉదయం నా గడ్డకు చికిత్స ఇస్తున్న డాక్టర్ గారు ఆయన ఇచ్చే మంచి మందులకు కూడా అది ఏ మాత్రం స్పందించడం లేదని చెప్పాడు. కనుక పెద్ద శస్త్ర చికిత్స చేసి నన్ను బాగు చేయాలని చాలా సార్లు చికిత్స చేశాడు. కానీ అది పని చేయలేదు. ఇప్పుడు వ్యాధి తిరుగబెట్టింది. తరువాత చేసే వైద్యము జీవితాన్ని పొడిగిస్తుంది కానీ వ్యాధిని బాగు చేయలేదు.

దానిని గురించి ఆలోచించిన ప్రతిసారి ఇక ఏ మాత్రం వైద్యం వద్దు అనుకుంటాను. అదొక అశాంతికరమైన అనుభవం. నాలో వున్న సమస్తము మరలా దాని గుండా పోగలనా అనే ఆలోచనకు వచ్చేవి. రెండవసారి వెంట్రుకలు ఊడిపోయి వుండే ముఖము అనుభవించలేను. ఇది చిన్న విషయమే కావచ్చు కానీ అవసరమైన విషయం.

మరో రకంగా చెప్పాలంటే ఆ ఒక్కరోజు జీవిస్తే చాలు అనుకునే వాడిని. నేను యేసు చేతిలో వుంటే ఆయన గాఢాంధకారమైన లోయలగుండా నడిపిస్తాడని నాకు తెలుసు. ఎందుకంటే ఆ పరిస్థితి ఆయన అనుభవించాడు. యోబు చెప్పిన మాటలు "నా విమోచకుడు సజీవుడు... ఈలాగు నా చర్మము చీకిపోయిన తరువాత సజీమైన దేహంతో కూడా నా దేవుని చూస్తాను". నేను నిజంగా నమ్ముతాను.

రాబోవు దినాలు చాలా కష్ట సమయాలని నాకు తెలుసు. అయినా నా పరమ వైద్యుని వైపు తిరగాలని నా ఆశ. ఏమైనా గాని ఆయననే నమ్ముకుంటాను. ఏ విధంగా స్వస్థపరచాలో ఆయనకే బాగా తెలుసు. ఆయన నాకు సంపూర్ణమైన జీవితం ఇచ్చాడు. దానిని ఆయనకే తిరిగి ఇవ్వాలని కోరుకుంటున్నాను.

**– బ్రాన్ వెన్**

49 సం။ల వయసుగల బ్రాన్ వెన్ నా భార్యకు ఈ ఉత్తరం వ్రాసింది. అప్పుడు ఆమెకు శరీరం అంతా గడ్డలు వచ్చాయి. ఇక ఏమీ చేయలేమని ఆమెకు తెలుసు. కాన్సర్‌తో ఆమె చాలా సం။లు పోరాడిన తరువాత కీమోథెరపితో "అయిపోయింది" అని చెప్పేది. కానీ తరువాత పరీక్షలో స్కానింగ్‌ల కోసం వేచి చూచి వేసారి పోయింది. ఆమె జీవించడానికి జీవితంతో వేసారి పోలేదు. ఆమె జీవించడానికి ఔషధాలకు అధిగమించి సిద్ధపడింది. అప్పటి వరకు బ్రాన్ వెన్ ఏ విధంగా పోరాడిందో తెలిసినవారు ఆమెను సులభంగా అర్థం చేసుకునేవారు. ఆమె చనిపోవాలనుకోవడం లేదు కానీ ఆమె ఇప్పుడు చేసే పోరాటం అంతకు ముందుదాని కంటే వేరైనది. ఎందుకంటే రెండవసారి తన రూపాన్ని ఊహించుకోలేకపోతుంది. తరువాత వ్రాసిన మరియొక లేఖలో ఈ విధంగా వుంది. "ముందు జరగుబోయే దానికొరకు నాకు నెమ్మది వున్నది. మీరు చేయలిగినంత కాలము ఏమి చేస్తారో చేయండి. కానీ చివరకు ప్రార్ధననే ఆశ్రయించదగినది.

విచారకరమైన విషయం ఏమంటే బ్రాన్‌వెన్ లాంటి నిశ్చయత కలిగిన వారిని మనము నిర్లక్ష్యం చేస్తాము. ఇది మన సంస్కృతి. యునైటెడ్ స్టేట్స్‌లో చాలా మంది అకాల మరణం చెందేవారు తమ ఇంటిలోనే చనిపోవడానికి ఇష్టపడతారు ఆమె అదే చేసింది. తన పరుపు పైన వున్నప్పుడు కుటుంబ సభ్యులు స్నేహితులు ఆమె మంచం చుట్టూ వుండిరి. అయితే వాస్తవంగా చాలా మంది తమ చివరి దినాలను ఆసుపత్రులలో పైపులకు పరికరములకు బంధింపబడి ఎవరో క్రొత్త వ్యక్తుల సంరక్షణలో వుంటారు. అందువలన వారి చివరి దినములలో వారి జీవితాలను గురించి ఆలోచించలేరు. జ్ఞాపకాలను పంచుకుంటూ స్నేహితులకు వీడ్కోలు చెబుతూ పూర్వపు స్థితులను జ్ఞాపకం





చేసుకుని సంతృప్తి పడుతూ నెమ్మదిని అనుభవించలేరు. వారు వైద్యంతో బంధించబడి ఇష్టం లేని వాటిని అనుభవిస్తూ వుంటారు.

దీనికి కారణాలు చాలా వుండవచ్చు. వాటిలో మొదటిది వైద్యశాస్త్రంలో గతకొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న సాంకేతిక అభివృద్ధి వలన అన్ని రంగాలలో నిరీక్షణ ఏర్పడింది. ప్రయోగాత్మకమైన అభివృద్ధిపై బలమైన ఆశ రేకెత్తించింది. టైమ్ అనే వైద్య పత్రికలో ప్రొఫెసర్ ఇవి లీగ్ ఇలా వ్రాశాడు. "క్షయమైన ప్రమాదంలో పైలట్ లాంటి పోరాటం మనసుకు సఫలతనిస్తుంది". ఆ భావన యువ డాక్టర్లలో మానవత్వమును మరిపించి ముందుకు కొనసాగిస్తుంది. "వారు శాస్త్రాన్ని ఆరాధిస్తారు. ఆ వ్యక్తిత్వ భావనల చేత చుట్టుబడి వున్నారు... ఇవన్నీ కూడా మరణంపై విజయం అనే భావంతో చేస్తున్నారు." మరణిస్తున్న వ్యక్తి మరియొక్కు వైద్యం ఇవ్వమన్నప్పుడు ఆ విధంగా చేయడం చాలా కష్టం – యువ వైద్యులు అపజయాన్ని చూడరాదని నేర్చుకుని వున్నారు.

అయితే అది సగం కథ మాత్రమే. మిగిలిన సగం మన యొక్క అవాస్తవిక ఊహాగానాలు – ఇంకొక శస్త్ర చికిత్స జరిగి వుంటే బాగుండేది. మరియొక ప్రయోగాత్మక వైద్యం చేసి వుంటే బాగుండేది అవి చెప్పడం – చనిపోతున్న వ్యక్తి తన మనసులోని మాటను చెప్పనివ్వండి : "ఈ ఆసుపత్రి నుండి నన్ను బయటకు తీసుకుని వెళ్ళండి. నేను ఇంటిలోనే మరణిస్తాను."

కొన్ని పర్యాయాలు భయం రెండు వైపులా పని చేస్తుంది. ఆసుపత్రి దానిలో జరిగే అసామాజిక కార్యక్రమాలు. "రోగి"ని పోగొట్టుకోవచ్చు. చివరి పరీక్షగా అతని ఇంటికి వెళ్ళనియ్యకపోవచ్చు. వారు మాత్రమే వ్యాధితో పోరాడి బంధువుల యొక్క విచారానికి కారణం కావచ్చు. వైద్యులు ఇంకా ఎక్కువ వైద్యం చేయవలసింది అని అనవచ్చు. ఒక కుటుంబం వారు చేయగలిగిందంతా చేశామని భావించినా మరణిస్తున్న వ్యక్తిని ఇంటికి తెచ్చుకోవాలంటే బాధపడతారు. ఎందుకనగా మరియొక స్థితి రోగి పొందబోతున్నాడని గ్రహించడం వారికిష్టం లేదు.

చివరి ఘడియలలో ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. ఎవరూ ఏ నిర్ణయ పద్ధతులు సూచించలేరు. మిగిలిన అందరి లాగానే వారిని చూస్తారు. ప్రతి వ్యక్తి అదే రోగ నిర్ధారణ కలిగినవాడు మరణాన్ని మాత్రం ఒక్కో రీతిగా ఎదుర్కొంటాడు. ప్రతి వ్యాధి

చివరి దశలో ప్రశ్నార్థకంగా మారుతుంది. అయితే ఆ ప్రశ్నలు నమ్మకంగా బహిరంగంగా చర్చించబడాలి.

కొన్నిసార్లు ఇంకా ఎన్ని రోజులు ఆ దేహం అలా జీవిస్తుంది. అతని నుండి ఆత్మ ఎప్పుడు విమోచించబడుతుంది అనేవి ఆశ్చర్య పరుస్తాయి. జీవితమును పొడిగించడమంటే వారాలు, నెలల తరబడి ఆసుపత్రిలో వుండి బంధువులతో తక్కువగా మాట్లాడటం ఆశించినంత చికిత్స లేకపోవడం కాదు. అలాంటప్పుడు మనలను మనం ఇలా ప్రశ్నించుకోవాలి. మనము అతనిని అతని కోసం జీవితం పొడిగిస్తున్నామా లేక ఆయనను వెళ్ళనీయకుండా వుండేవారికోసం జీవితాన్ని పొడిగిస్తున్నామా ? నీతియుక్తమైన స్థితిని మనం కాపాడుతున్నామా ? లేదా పరిశోధించే వారి ఆసక్తి కోసం మనం ఒత్తిడికి గురి అవుతున్నామా.

ఔషధాలను అధిగమించి పోవడమంటే ఔషధాల ప్రాముఖ్యతను తగ్గించడం కాదు. లేదా వాటి నుంచి కలిగే బాధ నివారణ లేదా రోగంతో దాని పోరాటం నిర్లక్ష్యం చేయడం కాదు. అయితే మన దృష్టిని సూది మందుల నుండి మందు బిళ్ళల నుండి రక్త పరీక్షల నుండి తప్పించి సామాజిక ఆధ్యాత్మిక విషయాలపై దృష్టిని మరలించడమే!

పాట్ అనే వృద్ధ సహోద్యోగి చాలా కాలం నుండి గుండె జబ్బు కలిగి ఇంక ఎక్కువ సమయం బ్రతుకడు అనినపుడు ఆయన, ఆయన కుటుంబము ఆసుపత్రికి వెళ్ళరాదని నిర్ణయించుకున్నారు. ఈ విధంగా చేయడం అనునది చాలా మంది నిపుణుల సలహాకు విరోధం. ఆసుపత్రులలో "మరియొక చికిత్సను ప్రయత్నిస్తాము". అయినా మీ ఇష్టం అని చెబుతారు. విషయాన్ని అరుదుగా మీ చేతుల్లో వుంచుతారు – అయితే పాట్ కుటుంబం చేసినది ఎవరూ ప్రశ్నించలేరు. కొన్ని వారముల తరువాత అతడు మరణించాడు. "మనమందరము అక్కడ వుంటాము. చిన్న పిల్లలు కూడా. రోగి ఆసుపత్రిలో వుండటం ప్రశస్తమైన సమయాన్ని చివరి దినములు తన పిల్లలతో గడపక పోవడం ప్రశస్తమైన సమయాన్ని వ్యర్థపరచడమే."

టీనా అను స్త్రీ ఇంట్లోనే మరణించింది. ఆమెకు సిఫారసు చేసిన వైద్య సహాయము ఉపయోగించలేదు. ముఖ్యంగా చివరి దశలో కూడా. అదేదో సిద్ధాంతాలతో కూడిని కాదు. ఆమె రొమ్ము కాన్సర్‌తో బాధపడేది. చివరి దశలో బాధ నివారణ మాత్రలపైన





ఇతర మాత్రలపైన ఎక్కువగా ఆధారపడింది. మరణించడం అనునది కుటుంబ విషయము అని చెప్పి వైద్య సదుపాయములను నివారించింది. ఒక నర్సు ఆమెను ఈ విధంగా జ్ఞాపకం చేసుకుంటుంది.

> ఒకసారి టీన తాను నిజంగా మరణిస్తుందని గ్రహించింది. ప్రతి విషయాన్ని ముఖ్యంగా అవసరమైన వాటన్నిటిని పూర్తి చేసుకోవాలని తలంచింది. ఆమె కఠినురాలు కాదు గానీ ఛాదస్తపు మనిషి; "ఎలాగైనా నేను మరణిస్తున్నాను. డాక్టరు దగ్గరకు రావలసిన అవసరం లేదు. రక్త పరీక్ష చేయనవసరం లేదు బరువు వుండవలసిన అవసరం లేదు. అలాంటి వేవీ అవసరం లేదు. ముఖ్యమైన విషయం ఏమంటే నేను సుఖంగా ఈ మిగిలిన జీవితాన్ని జీవించాలి."
>
> పరుపులో వుండటానికి ఇష్టపడక వాంతులవుతూ బలహీనంగా వున్నా పనిచేయడానికి ప్రాకులాడేది. (ఆమె ఇంటిలోనే వ్రాసే పని). ఎన్నిసార్లు వీలయితే అన్నిసార్లు చేసేది. "నేను కాన్సర్ చేత మరణించడం లేదు. కాన్సర్‌తో జీవిస్తున్నాను" అని చెప్పింది.

టీనా తన దగ్గర వున్న నర్సులను పని నుండి తొలగించింది. తన ఇంటి వారిలో ఎవరో ఒకరు చేయగలరని చెప్పింది. అదే విధంగా కుటుంబ సభ్యుల ఆమె చివరి శ్వాస వరకు చేశారు. ఆమె మరణించినపుడు ఒక నర్సు గానీ డాక్టరు గానీ వున్నారనుకోను.

ఔషధానికి దూరంగా వుండటం అంటే చనిపోవడానికి దగ్గరవడం అని కాదు. వాస్తవానికి దీనికి వ్యతిరేకమే హార్డీకి జరిగింది. ఈయన మా బంధువు. ఆయన చివరి సం॥లు ఒక పాత నిజాన్ని జ్ఞాపకం చేసింది : ఒక వ్యక్తి తన చేతులు వదిలేసి వాటిని ప్రక్కకు పెట్టినపుడే దేవుడు ఆ పోరాటాన్ని పోరాడడానికి లోనికి ప్రవేశిస్తాడు.

మా నాన్నగారి పెద్దన్నయ్య హార్డీ గుండె జబ్బు నుండి మధుమోహం నుండి చాలా సం॥లు బాధపడ్డాడు. 1984 సం॥ సెప్టెంబరు మాసంలో గుండె బై–పాస్ శస్త్ర చికిత్స జరిగింది. అదే సం॥ నవంబరు మాసంలో గుండె ఆగిపోయింది. ఆసుపత్రిలోని వారు ఇంటి వద్దనే వుండి శ్రద్ధ తీసుకోమని విడుదల చేశారు. డిసెంబరు మాసంలో

ఆయన రక్తపోటు ప్రమాదకరంగా పడిపోయింది. కొన్నిసార్లు ఆయన అసహనంగా నిస్పృహలో వుండేవాడు. మరికొన్ని పర్యాయాలు నెమ్మదిగా వుండేవాడు. ఇలాంటి సమయాలలో ఆయన గదిలో ప్రవేశించిన వారు నిత్యత్వం దగ్గరలో వుందని గ్రహించేవారు. మామూలుగా ఒకసారి ఇలా అన్నాడు. "నేను చనిపోతున్నాను నీకు తెలుసా". హార్డీ నరముల నుండి మందులు పంపవలసిన అవసరం ఏర్పడింది. ఆ విధంగా రక్తపోటును పెంచవచ్చు ఆయన శ్వాస సంబంధమైన బాధ నుండి గుండె నొప్పి నుండి ఉపశమనం పొందాలంటే ఆక్సిజన్ అందించాల్సి వచ్చింది. ఒకరోజు ఆశ్చర్యంగా ఐ.వి ని తొలగించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన చనిపోవడానికి సిద్ధపడ్డాడు అని అన్నాడు. మేము ఆయన వైద్యుని పిలిచి సుదీర్ఘంగా చర్చించి అసంతృప్తి తోనే ఐ.వి.ని తొలగించడానికి అంగీకరించాము. మందులు లేకుండా హార్డీ ఎక్కువ కాలం బ్రదుకడని మేము నమ్మాం. అది ఆయనకు కూడా తెలుసు. అది విశ్వాసంతో కూడిన మలుపు. అయితే మేము దేనికైనా సిద్ధంగా వున్నాము. ప్రాముఖ్యంగా హార్డీ కూడా అదే తలంపులో వున్నాడు.

అతని నర్సు ఐ.వి.ని తొలగించిన తర్వాత హార్డీ అతన్ని ముందుకు వంగమని ముద్దు పెట్టాడు. ఆశ్చర్యరీతిగా ఇంకా కొన్ని రోజులు ఆయన బ్రదికి దినదినము బలం పొందాడు. ఆ విధంగా వారాలు, నెలలు గడిచి బలం పొంది అంతకు ముందువలె చురుకుగా తయారుయ్యాడు, దూరప్రయాణాలు కూడా చేశాడు. యూరప్ దేశానికి కూడా ప్రయాణం చేశాడు. 3సం॥ తరువాత గుండె ఆగిపోయి చనిపోయాడు.

నా అవ్వగారైన ఎమ్మి ఆర్నాల్డ్ తన తల్లిలాగానే ఒకసారి ఇలా వ్రాసింది. "చనిపోవడానికి ముందు కొన్నిసార్లు ప్రాణము వస్తున్నట్టుగా వుంటుంది. ఎంతగా అంటే బాగుపడి ఉజ్జీవం పొందుతాడన్న నిరీక్షణ పొందునంతగా చల్లని చలికాలానికి ముందు ఆకులు రాలు కాలం వచ్చినట్లు ఆ తర్వాత వసంతకాలం వస్తుంది చెట్లు చిగురిస్తాయి ; అదే పునరుత్థానం".



# 11. దేవుని హస్తములలో

ఆరోగ్యవంతమైన శిశువు రే పుట్టిన తరువాత కొన్ని వారములకే కామెర్ల బారిన పడింది. చాలా తీవ్రమైన పరిస్థితిలో వుందని నిర్ధారించారు. బైల్ నాళాలు కాలేయమునకు చిన్న పేగులకు అతుకబడి లేవని తెలిసింది. ఈ రోజులలో అయితే దానిని సరిచేయవచ్చు కానీ 1967 సమయంలో దానికి చికిత్స లేదు. యేల్‌లో వుండే వైద్యులు వేసారిపోయిన రే తల్లిదండ్రులకు ఆ బాలుడు ఒక సం॥ కంటే బ్రదుకడని చెప్పారు. అందువలన వారు ఆ బాలున్ని ఇంటికి తీసుకుని వెళ్ళారు.

6 నెలల వరకు రే సామాన్యమైన పిల్లల వలె పెరిగాడు. అయితే రంగులో మాత్రం కొంచెం పచ్చగా కనిపించేవాడు. తరువాత అతడు కృంగిపోసాగాడు. మొదట బరువు పెరిగాడు కానీ రానురాను బరువు తగ్గిపోయాడు. అతని కడుపు బాగా పెరిగిపోయింది. మోహం ఉబ్బిపోయింది. ఆ బాలుడు చర్మము ఎముకలు కలిగి పెద్ద వెడల్పైన కళ్ళతో ఎంతో కాలం నుండి ఆకలిగొన్న వాని వలె కనిపించేవాడని వాళ్ళ నాన్న అనేవాడు. అయితే అతని తోబుట్టువులు దానిని గ్రహించలేదు. అతడు చనిపోవునంతగా రోగగ్రస్థుడైనాడనునది వాస్తవం. అయినా వారు అతనిని ప్రేమించి అతనియందు శ్రద్ధ కనబరచి ఎప్పటికైనా అతడు పెరుగుతాడని నమ్మేవారు.

14 నెలల తరువాత అతడు మరణించాడు. వైద్యులు చెప్పినట్లు జరిగింది. చివరిగా అతని చర్మము గాఢమైన కొషాయ వర్ణానికి మారింది. 8 పౌండ్ల బరువుకు దిగిపోయాడు.

ఇప్పటికీ శాస్త్రీయంగా సాంకేతికంగా ప్రపంచం అభివృద్ధి చెందినప్పటికీ – గుండె మార్పిడులు జరుగుతున్నా శ్వాస ఆడేలా చేసి జీవితాన్ని పొడిగిస్తున్నా శక్తివంతమైన మందులు వాడుతున్నా మందుల వలన మరణం వుండదు అనే భరోసా లేదు. ఒకవేళ

మానవుని సృష్టి నుంచి మార్పు లేనిది ఇదే కావచ్చు ; మన ప్రాణాలు దేవుని హస్తాలలో వున్నాయి.

స్పృహలోనూ నిస్పృహలోనూ ఈ విషయాన్ని అందరమూ తెలుసుకుంటాము – ఒక నాస్తికుడు గానీ పదార్థవాది గానీ ఒక విశ్వాసిగానీ ఎన్నిసార్లయితే "ఓ నా దేవా" అంటాడో అన్ని సార్లు వారు భయంతో ఎక్కువైన బాధలో వున్నప్పుడు అంటారు. మంచి దినాలలో దేవుడు వారి కేక ఆలకిస్తాడు. మేము బాగున్నాము. మాకు కొన్ని ప్రణాళికలున్నాయి. మా ప్రాణం మా చేతుల్లో వుందని రే తల్లిదండ్రులు రేకు చేసినట్లుగా అనుకుంటారు.

మనము దేవునిపై ఆధారపడి జీవిస్తున్నాము అనే అవగాహనకు అర్థమేమి ? అదేల అను నాకు తెలిసిన ఒక యౌవనస్థురాలు హాడ్కిన్స్ అను జబ్బుకు గురి అయింది. అది ఆమెకు దేవునిని నమ్ముకోవడానికి తను ప్రాణంతో వుండి తన కలలను సంపూర్ణం చేసుకొనుటకు కాన్సర్ ఆమెకు దూరమై భవిష్యత్తులో జీవించడానికి ఒక సదవకాశంగా మారింది. అదేల తన జీవిత ప్రారంభంలోనే 25 సం॥ ప్రాయంలోనే వ్యాధి వుందని నిర్ధారించబడింది. అదే సమయంలో ఆమెకు జీవితంపై మక్కువ ఏర్పడింది. వ్యాధి అనునది మరొక దంపతుల జీవితాన్ని సరిచేసింది. అయితే ఆమెకు సెర్గికి కాదు. వాస్తవానికి వారి మధ్య సంబంధాలు కొంతమట్టుకు తొలగిపోయాయి. అది వారు ముందే భావించినది నిర్ధారణ అయింది; ఆమె ఆరోగ్యానికి అతీతంగా ఆమె ప్రాణము దేవుని చేతిలో వుంది. వారి ప్రధాన కార్యక్రమాన్ని, వివాహాన్ని తదుపరి ప్రణాళికలను విడగొట్టుకోవలసిన అవసరం లేదు.

సెర్గీ, అదేలా వివాహాన్ని 1985 ఆగస్టులో నేను జరిగించాను. నేను అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా వారి పరిస్థితులను ఒప్పుకొనిన సంగతిని నేను ఎప్పటికీ మరచిపోలేను; "ఆరోగ్యమందును వ్యాధి యందును సంతోషమందును దుఃఖమందును మరణము మట్టుకు నీ భాగస్వామిని భరిస్తావా ?" ఆ ప్రశ్న ఏ మంత ప్రాముఖ్యమైనదిగా వాస్తవమైనదిగా కనిపించలేదు.

మానవ రీతిగా ఈ క్రొత్త వివాహము అర్థవంతంగా లేదు; వారి జీవితము కీమోథెరపి చికిత్సలతో బాధతో నిట్టూర్పుతో వెనక్కు పడిపోయినట్లుగా కనిపించింది.





మొట్టమొదటిగా అదేలా తీవ్రమైన స్థాయికి చేరుకుంది. మొదటి మూడు సం॥లు అనేక సార్లు కీమోథెరపి చికిత్స తీసుకోవలసి వచ్చింది. ఇతర వ్యాధులు ప్రాప్తించాయి. చాలాసార్లు ఆస్పత్రిలో వుండవలసి వచ్చింది. అయినప్పటికీ సెర్గీ న్యాయంగా ఆమె ప్రక్కలోనే వుండేవాడు.

తరువాత నిపుణులు ఇంకా మంచి చికిత్సను అనగా ఎముకలోని మూలుగును మార్చే చికిత్సను సూచించారు. దానిని కూడా వారు అనుసరించారు. కానీ ప్రయోజనం మాత్రం కొంచమే వుండింది. చివరగా మిగిలిన చికిత్సను ఆమె వద్దని చెప్పింది.

బాల్యం నుండి పెద్దయ్యాక కూడా అదేలా హాస్యంపై వున్న తన ఆసక్తిని పోగొట్టుకోలేదు. కీమోథెరపి వలన ఆమె వెంట్రుకలు రాలిపోయినపుడు తలకు రంగు వేసుకున్నది. ఒక హాస్యగాని వలె వస్త్రములు వేసుకుని ఒక వార్డు నుండి మరొక వార్డుకు వెళ్ళి ఆసుపత్రిలో వున్న రోగులను నవ్వించింది. ఆమెకు పిల్లలు పుట్టరనే సంగతి తెలిసినపుడు ఆత్మన్యూనతకు లోను కాకుండా ఒక బాలుడిని దత్తత తీసుకుందామని సెర్గీకి సలహా ఇచ్చింది. ఎప్పటి లాగానే ప్రమాద సూచిక వారిని భయపెట్టినా వారి ప్రణాళికలను వారు వదులుకోలేదు. సెర్గీ ఒక ఊయల తెస్తే ఆమె పొత్తిగుడ్డలు తయారు చేసేది. అయితే ఎప్పుడూ వాటిని ఉపయోగించలేదు.

1989 జనవరి అనగా వివాహమైన 3 సం॥లకు అదేలా మరణించింది. అంతకు క్రితం కొన్ని రోజుల ముందు తన భర్తకు ఇలా వ్రాసింది !

> దయచేసి నేను మరణించినపుడు ఒక్కటి జ్ఞాపకం వుంచుకో, నేనొక కథానాయకురాలని కాదు. నేను చాలా సార్లు దేవుని చిత్తాన్ని అంగీకరించలేదు. నేనొక పాపిని. నేను ఇతరులకు సేవ చేయలేదు. ఇతరులను ప్రేమించలేదు. నాకు నిరాశ నిస్పృహ భయం సందేహం ఇంకా ఇతరమైన అపవాది కలిగించే శోధనలు మాత్రమే తెలుసు. మరొకటి కూడా జ్ఞాపకముంచుకో. నేను కన్నీళ్ళకంటే హాస్యాన్ని ప్రేమించేదానిని. ఒకవేళ నేను కాన్సర్‌తో మరణించవచ్చు గానీ కాన్సర్‌తో జీవించి దానిని అసహాయి కూడా చేయవచ్చని భావించాను. నేను చేసిన వాటిని లేదా నేను వ్రాశానని గానీ పనులు చేయవద్దు. అవన్నీ

లోకసంబంధమైనవి. వాటిలో ప్రత్యేకత లేదు. మరొకటి గుర్తుంచుకో. దేవుని చిత్తాన్ని "ఎందుకు ?" అని ప్రశ్నించలేము – అది ఆయన ఇష్టం. అదే శ్రేష్ఠమైనది; చర్చిలో ఒంటరిగా నిలబడవద్దు. నిస్పృహ కంటే నిరీక్షణ గొప్పది. భయం కంటే విశ్వాసం గొప్పది. ఒకరోజు దేవుని రాజ్యము దేవుని శక్తి అన్నింటిని జయిస్తుంది...

ఆమె ఒక పద్యం కూడా వ్రాసింది. దానిని ముద్రించడానికి సెర్గీ అనుమతి ఇచ్చాడు :

ప్రియమైన సెర్గీ
ఇది చదువుటకు నీకు కష్టం అనిపించవచ్చు
నేను కూడా వ్రాయుటకు కష్టపడుచున్నాను.
అయితే నేను వ్రాయవలసిందే
చాలా సం|| గడిచి పోయినా
అంతకు ముందు ఇది నీకు అవసరం.
నేను లేకుండా నీవు జీవించవలసి వచ్చినా
నీవు లేకుండా నేను జీవించడం నేను చూడలేను.
మన సమయం దేవునికి మాత్రమే తెలుసు.
ఒకవేళ నా సమయం వస్తే
దేవుని చిత్తమైతే దయచేసి నా ప్రక్కలో వుండు.
ఇది చివర అని నాకు చెప్పు.
నా సృష్టికర్తను నేను కలుసుకొనుటకు సిద్ధంగా వున్నానా అని నన్నడుగు.
నా చేయి పట్టుకో
నా పాపాలు క్షమించబడాలని ప్రార్థన చేయి.
నా ఆత్మ శాంతి కోసం ప్రార్థించు
నీ ఆదరణ కోసం నేను ప్రార్థిస్తాను
నీ కోసం పోరాడి నిన్ను ప్రేమిస్తాను.
నిత్యత్వం వరకు.





పాత నానుడి "ప్రమాదకరంగా జీవించు" అను మాట కఠినమైన తీర్పునకు కఠినమైన శ్రమలు మీద వేసుకున్నట్లుగా వుంటుంది. భాదస్తంగా కనిపిస్తుంది. అయితే సెర్గీ అదేలా యొక్క తక్కువ దాంపత్య జీవితం అలా వుండదని ఋజువు చేస్తుంది. ఇంకా భయంకరమైన పరిస్థితులు జాగ్రత్తలు మరణానికి దారి తీస్తాయి – నీళ్ళను పరీక్షించడం, గీత దాటడం జీవితాన్ని సంపూర్ణంగా జీవించడం కంటే గొప్పదేదీ లేదు. జీవితంలో వచ్చే కొన్ని పరిస్థితులను సవాలుగా తీసుకోవలసి వస్తుంది. వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని పరిస్థితులు ఎగురగొట్టకుండా మెడకు వేసుకోవలసి వస్తుంది. అనగా అసంభవమైన వాటిని కూడా చేయడానికి సాహసించాలి. కొన్నిసార్లు విశ్వాస జీవితంలో కూడా దొరలి పోవలసి వుంటుంది. దాని ఫలితం అదేలాలో గమనించినట్లు మరణంలో కూడా నెమ్మదిని చూడవచ్చు.

మరణిస్తున్న వ్యక్తి దేవుని చేతిలో వున్నాడన్న విశ్వాసం ఆ నమ్మకం వలన ఆదరణ పొందడం ఒక వరం – చనిపోతున్న వ్యక్తికి ఆశీర్వాదకరం మరియు చనిపోయిన తరువాత దుఃఖపడేవారికి ఆదరణ. అయితే మరణం తరువాత నిరీక్షణ లేని వారి సంగతేమిటి ? సిద్ధంగా లేని వ్యక్తి మరణించినపుడు విడిచిపెట్టబడిన వారు దుఃఖించి ఇంకా గాయపడేవారి సంగతి ఏమిటి ? ప్రాముఖ్యంగా విడాకులు లేదా దాంపత్యంలో వేరైన వారు. తల్లిదండ్రుల నుండి వేరు చేయబడిన పిల్లలు చెడు స్నేహాలు వారి పరిస్థితి ఏమిటి ? విడిచిపెట్టబడిన వారు భయానికి లోనుకావడం అసామాన్యం కాదు. వారి భయం తొలగించవచ్చు. వారు నా భర్త లేదా భార్య లేదా తండ్రి లేదా కుమారుడు లేదా కుమార్తె ఎక్కడికి వెళ్ళింది ? దేవునితో వున్నారా ? అనే ప్రశ్నలతో వేధించబడతారు.

చాలాసార్లు ఈ భయము ఈ చింత విడువబడిన వారికే పరిమితం కాదు. విశ్వాసులు కడవరి తీర్పులో వారికేమి సంభవిస్తుందోనని ; అవిశ్వాసులు తెలియని భయాన్ని కలిగి వుంటారు. ఒక హితోపదేశకుడిగా, పాస్టర్ గా మనం అనుకున్న దానికంటే ఎక్కువ మంది ఈ ప్రశ్నలతో సతమతమవుతున్నారు. సామాన్యంగా ఎవ్వరమూ చనిపోయిన వారి గురించి మాట్లాడలేము. ఒకవేళ మాట్లాడినా అది ఒక్క పరిస్థితిని కూడా మార్చలేదు. దేవుడు ఆశ్చర్య రీతిగా పని చేస్తాడు. కానీ ఎవ్వరూ మరణ మర్మాన్ని ఛేదించలేరు. అయినా మనం ప్రేమించే వారిని దేవుని చేతిలో వుంచడం వలన నెమ్మది వున్నది – అనగా ఆయన ఎన్నడూ విడువకు ఎడబాయడు అనే నమ్మకం.

1978 జూన్ మాసంలో ఉదయకాలముననే లీసా తన ఇంటి దగ్గర వున్న సరస్సులో మునిగిపోయింది. పొరుగు వారికెవరికీ తెలీదు. ఆమె మరణానికి కారణం తెలుసుకోవడం అసాధ్యమయింది. ఎందుకంటే ఆమె ఆత్మహత్య చేసుకుంది.

55 సం॥ల లీసా శోధనల గుండా వెళ్ళిందని నాకు తెలుసు. ఆమెకు తొమ్మిది మంది పిల్లలున్నారు. ఒకరు నెలలు నిండకముందే పుట్టిన వాడు మరొకడు శిశువు గానే మరణించాడు. మూడవవాడు అరుదైన ఎముకల వ్యాధితో బాధపడుచున్నాడు. లీసా అనేకమైన వైద్యపరమైన మానసిక సమస్యలతో బాధపడుచున్నది. గజ్జి, మతిభ్రమణం, పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతుంది. నడవడానికి కష్టపడుతూ వుంది. కొన్నిసార్లు తనకు తాను బట్టలు వేసుకోలేనంతగా భోజనం తీసుకోలేనంతగా చేతులు భయంకరంగా వణకుతాయి. అంతకంటే ఎక్కువగా ఆమె భర్త ఆమెను వదిలివేశాడు.

మంచి సహవాసం గల సంఘంలో చురుకైన సభ్యురాలు. లీసాకు స్నేహితులు లేకపోలేదు. అంతేకాకుండా ఒక మంచి వైద్యుడు ఒక నర్సు ప్రతి దినం ఫోన్ చేసి ఆమె బాగోగులు తెలుసుకుంటారు. ఇరుగు పొరుగు వారు ఆమెపై ఎక్కువ శ్రద్ధ కలిగి వుంటారు. ఆమె పిల్లల్లో పెద్ద పిల్లలు ఆమెకు అన్ని విషయాలలో సహకరిస్తారు. వారందరినీ విడిచి ఆమె ఏదో సందేహంతో అపరాధభావంతో విచారంతో వెళ్ళిపోయింది.

చాలా సం॥ క్రితం నేను లీసా ఒకే ప్రాంతంలో నివసించేవారము. ఆమె నా భార్య నర్సు శిక్షణ పొందిన ఆసుపత్రిలో నర్సుగా పనిచేసేది. ఇప్పుడైతే ఆమెకు మాకు మధ్య వందల మైళ్ళ దూరం వున్నది. మేము ఏళ్ళ తరబడి ఆమెతో సంబంధం కలిగి వున్నాము. ఆమె నిరాశ నిస్పృహలో వున్నదని తెలుసు అయితే ఈ రకంగా తనను తాను మరణానికి అప్పగించుకుంటుందని ఊహించలేదు…

ఎవరైనా ఆత్మహత్య చేసుకోవడం వల్ల భూస్థాపితంలాగే లీసాది కూడా బాధకరమైన భూస్థాపన. మా నాన్నగారు ఎంతోకాలం నుండి వారికి కుటుంబ స్నేహితుడు. జరిగిన దానికి చింతించవద్దని నిస్పృహకు లోనుకావద్దని వారిని ప్రోత్సహించాడు. సూక్ష్మంగా చెప్పాలంటే రోమాను గార్జిని అను రచయిత మన గాయాలు ఎంత తీవ్రమైన వైనా దేవుడు ఎల్లప్పుడు చూస్తాడు అవగాహన చేసుకుంటాడు అంతం లేకుండా కృప చూపిస్తాడు అని జ్ఞాపకం చేస్తాడు :





ఎవరైనా ఒకరు తన తల్లిని కోల్పోతే హృదయానికి గాయమైనట్లే. అయితే దేవుని ప్రేమ అత్యధికమైనది. ముఖ్యంగా ఈ మరణ సమయంలో దేవుని నమ్ముకోవడం ప్రాముఖ్యమైనది. ఆ విధంగా మనం చేసినట్లయితే మన ప్రతి అవసరతను ఆయన తీరుస్తాడు. యెషయా గ్రంథంలో దేవుడు ఈ విధంగా వాగ్దానం చేశాడు. “ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను నిన్ను ఆదరిస్తాను.”

ఒక వ్యక్తిని అన్ని విషయాలలో మనం అవగాహన చేసుకోలేక పోవచ్చు. ఎందుకనగా మనం అతని బాహ్య రూపాన్ని మాత్రం చూడగలం. అయితే హృదయాంతరంగములను పరీక్షించే దేవుడు అన్ని విషయాలను అవగాహన చేసుకుంటాడు. కొన్ని సార్లు మూర్ఖమైన పని చేసిన వ్యక్తి దానికి విరోధమైన తీర్పు పొందవచ్చు; ఆయన శక్తి కొలది ఆయన చేయాలనుకున్నది చేయలేకపోవచ్చు. తన మనసులో వున్నదానిని సరియైన విధంగా బయట పెట్టలేక పోవచ్చు. ఏదైనా ఒక విషయాన్ని హృదయపూర్వకంగా చేయవచ్చు కానీ ఆయన ఉద్దేశ్యమును చెప్పలేక పోవచ్చు. ప్రతి ఒక్కరు ఏదో ఒక అసహనాన్ని కలిగి వుంటారు. దాని నుండి అతడు ఎంత ఎక్కువగా బయట పడాలనుకుంటే అంత ఎక్కువగా ఇరుక్కుపోవచ్చు. అందువలన సంపూర్ణంగా మౌనంగా వుండవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి చాలా బాధను శ్రమలను కలిగిస్తుంది. అయినప్పటికీ దేవుడు చూస్తాడు, వింటాడు…

దేవుడు చూడటం అనేది ప్రేమతో కూడిన పని. అది ఆయన సృష్టిని కౌగిలించుకుంటుంది ధైర్యాన్నిస్తుంది ప్రోత్సహిస్తుంది. ఆయన సృజించిన దానిని దేన్ని కూడా ఆయన ద్వేషించడు. ఆయన ప్రేమగల కన్నులతో చూస్తాడు. ఆయన కన్నులకంటే ప్రకాశవంతమైనవి ఏవీ లేవు. ఆయన కన్నుకంటే ఎక్కువ ఏదీ ఆదరించలేదు. దేవుని కన్నులచే చూడబడటం అనునది ఏదో చూడలేని కనులకు కనబడటం కాదు. ఆయన కనులకు కనబడటం అనగా లోతైన, శ్రద్ధగల ఎక్కువగా ఆదరించే హృదయంతో కప్పబడటం.

నేను ఎల్లప్పుడు ఈ మాటలతో కట్టుబడతాను – లీసాతో వున్న సంబంధమే కాదు 5 సం॥ క్రితం ఫ్రాన్స్‌లో ఆకాశంలో విమానాలు గుద్దుకోవడం వలన మా బంధువు చనిపోయాడు. జోయల్ అనునతడు మా తండ్రితో కూడా కలిసి అదే చర్చిలో దశాబ్దాలుగా పనిచేసేవాడు. ఒక్కసారిగా వారి మధ్య సంబంధ తొలగిపోయి ఇద్దరూ వేరైపోయారు. ఎందుకంటే మా నాన్న సహోదరిని పెళ్ళి చేసుకున్న జోయల్ మరొక స్త్రీతో సంబంధం కలిగి వున్నాడని తెలుసుకున్నప్పుడు వారి మధ్య వున్న కోపం వలన జోయల్ తన కుటుంబాన్ని సంఘాన్ని వదిలి వెళ్ళిపోయాడు. చాలాకాలం తరువాత మా నాన్న కుటుంబానికి సంబంధించిన నష్టాన్ని చూడమని సమాధానపడమని యాచిస్తూ విజ్ఞాపన చేశాడు. కానీ జోయల్ అంతకంతకు కఠినుడయ్యాడు.

1973 ఆరంభంలో జోయల్ వ్రాసిన ఉత్తరం మా నాన్నగారు అందుకున్నాడు – అది ద్వేషపూరితమైన అపహాస్యం చేస్తున్న ఉత్తరము. కొన్ని రోజులకు ఆయన మరణ వార్త తెలిసింది. జోయల్ భార్య పిల్లలు తీవ్రంగా చలించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ వున్నాడు ? ఆయన జీవించిన జీవితానికి మరణం ద్వారా ఆయన ఆత్మకు శాంతి లభించిందా ?

మా నాన్న ఒక ఉన్మాదిలా మారాడు. కానీ కుటుంబ సభ్యులం తీర్పునకు లోను కావద్దని హెచ్చరించాడు. గొల్గొతాలో మరణించిన రెండవ దొంగను జ్ఞాపకం చేశాడు. యేసు ప్రభువిచ్చిన వాగ్దానం "నేడు నీవు నాతో కూడా పరదైసులో వుందువు" అను మాటతో ప్రోత్సహించాడు. పశ్చాత్తాపపడిన ప్రతి ఒక్కరికీ ఆ మాటలు ఎంతో వాస్తవమని మా నాన్న చెప్పారు. వారికేమి తెలుసు జోయల్ చివరి నిమిషంలో క్షమాపణ కోరి పొందివుండవచ్చు ?

జోయల్ కుటుంబ సభ్యులకున్న భయము సాంప్రదాయక క్రైస్తవులకు గల నరకంపై అభిప్రాయం వలన అని అర్థం చేసుకోవచ్చు. కానీ అది ఆరోగ్యవంతమైనది నిర్మాణాత్మకమైనది కాదు. దేవుడు తీర్పు తీరుస్తాడు. అది వాస్తవం. పా.ని.లో ఆయన ఇలా అంటాడు. "దుష్టుడు మరణించుట వలన నాకు సంతోషం కలుగునా ? అతడు మనసు మార్చుకుని జీవించాలని నేను ఆశించుట లేదా ?" క్రొ.ని.లో ఇలా వ్రాయబడింది. "ఏ ఒక్కరూ నశించుట దేవుని చిత్తము కాదు. అందరూ అంతట మారుమనసు పొందవలెనునదియే ఆయన చిత్తము".





మన చింతలకు ఏవైనా కారణాలుండవచ్చు కానీ క్రీస్తులో నిరీక్షించుటకు అనేక కారణాలున్నాయని నేను స్థిరంగా నమ్ముతాను – యోహాను మొదటి పత్రికలో వ్రాసినట్లు ఆయన ప్రేమలో నిలిచివుంటే భయాన్ని తొలగిస్తుంది. రోమా 8 లో ఈ విధంగా వ్రాయబడింది. "మరణమైన జీవమైన దేవదూతలైనను నరకమైనను ప్రస్తుత మందున్నవియైనను రాబోవునవియైనను ఏ శక్తులైనను ఎత్తైనను లోతైనను సృష్టిలో వున్న మరి ఏవైననూ దేవుని ప్రేమ నుండి మనలు ఎడబాప లేవు".

# 12. శ్రమలు

శ్రమను గురించి తలంచినపుడంతా మిర్యాము మనసుకు వస్తుంది. ఆమె అనేకమైన అంగవైకాల్యలతో జన్మించింది. మింగడానికి కూడా చేతనయ్యేది కాదు. కొన్ని వారాల వరకు చుక్కలు చుక్కలుగా పాలను నోట్లో వేసేవారు. పైపు ద్వారా ఆహారం పంపించి ఒక సం॥ వరకు పోషించాము. ఆమెకు సంభవించిన జబ్బు తీవ్రమైన "వెముక విరిగే" వ్యాధి. (పెలుసైన ఎముకల వ్యాధి). ఆమె ఊయలలో ఇనుపచువ్వల గుండా కాళ్ళను పెట్టి వాటిని తీసుకునే ప్రయత్నంలో ఒక నడుస్తున్న శిశువు వలె ఎముక విరుగగొట్టుకునేది. తరువాత తలుపు సందులో లేదా చిన్నగా తట్టుకుని పడటం వలన కాళ్ళు గానీ చేతులు గానీ లేదా రెండూ విరుగగొట్టుకునేది. చాలా పర్యాయాలు ఆసుపత్రిలో వుండేది. చాలా శస్త్ర చికిత్సలు జరిగినవి. ఎప్పుడూ బాధపడుతూ వుండేది. ఆరు వారాల కంటే తక్కువ లేకుండా బాధపడేది. 8వ సం॥ వచ్చేసరికి 16 సార్లు కాళ్ళు విరుగగొట్టుకున్నది.

10 వ సం॥ మిర్యాము గుండెజబ్బుతో బాధపడింది. దానితోపాటు వెన్నెముక వంకర వలన ఊపిరి తిత్తులు పనిచేయడం తగ్గిపోయింది. అందువలన ఎల్లప్పుడు శ్వాస అందక బాధపడేది. కౌమార దశకు చేరేసరికి చక్రాల బండికి అంకితమయింది.

అన్నింటికి మించిన పెద్ద దెబ్బ 14 సం॥ వయసులో జరిగింది. అది ఆమె తల్లి యొక్క ఆత్మహత్య. మిర్యాము 28వ యేట మరణించింది. అప్పటికి ఆమె 40 సార్లు ఆసుపత్రిలో చేరి వందల సార్లు ఎముకలు విరిగి కనీసం 15 శస్త్ర చికిత్సలకు గురి అయింది.





తక్కువ కాలం జీవించినా మిర్యాము జీవితంలో ఆమెకున్న వైద్యపరమైన పరిస్థితులను బట్టి ఎటువంటి బరువు బాధ్యతలు లేకుండా స్వేచ్ఛా జీవితం గడిపింది. వాస్తవానికి ఒక చిన్న సంతోషంగా వుండే, ఉత్సాహంగా వుండే పిచ్చుక లాంటి జీవితం గడిపింది. ఆమె జీవితపు చివరి ఘడియలలో కూడా ఇది సత్యమే. ఆమె శ్వాస కోసం కష్టపడిన ప్రతిసారి మొండిపట్టుదల కనిపించేది. వైద్యపరంగా ఏదీ పని చేయనపుడు ముక్కులో ఆక్సిజన్ గొట్టమునకు ఇలా చెప్పింది. "నేను సిద్ధంగా వున్నాను. నేను కొన్ని వందన సమర్పణ లేఖలు వ్రాయవలసి వుంది".

మిర్యాము లాగా జీవితకాలమంతా శ్రమపడటం లేదా చాలాకాలం అనారోగ్యంతో వుండటం దేవుని చిత్తమా ? అలా కాదు అంటే మనము ఎంతో ఒత్తిడికి గురి అవుతాము. క్రొ.ని.లో పుట్టుగ్రుడ్డి వాడి విషయంలో "దేవుని మహిమ పరచుటకు" అని వ్రాయబడి వుంది. అదే విధంగా యేసు శ్రమపడి మరణించుట దేవుని చిత్తమై వున్నది. మరో విధంగా చెప్పాలంటే దేవుడు స్వస్థపరచి రక్షించి జీవింప జేయుటకు శక్తి గలవాడు. అని నిరూపించు సంఘటనలు బైబిలు నిండా వున్నాయి. వ్యాధి, మరణం ఇంకా విస్తరించి వుండటం అవగాహన కాని విషయం.

రచయిత ఎలిజబెత్ ఇలియట్ మనం వీటిని అంగీకరించకపోయినా జీవితంలో ఒక స్థాయి "ఒక శిశువు మరణించడం, 'అమాయక' వ్యక్తి మరణించడం లేదా మన భావోద్రేకాలపై ప్రభావితం చూపే మరొక వ్యక్తి మరణించడం" అనునది అంగీకరించడం చాలా కష్టం అంటారు. కాబట్టి మనం సహేతుకంగా వివరించి దైవజ్ఞానంతో ముడిపెట్టి వాటికి జవాబులు ఇవ్వడానికి ప్రయత్నిస్తాము. నా అభిప్రాయంలో ఇది సమయం వ్యర్థం చేయడమే శ్రమ యొక్క అర్థాన్ని వివరించడం ఖచ్చితంగా ఉపయోగకరమైనది. "గొప్ప ప్రశ్నలకు సమాధానమివ్వడం వలన అవి మనలను ప్రభావితం చేస్తాయి. అదే సమయంలో ఇలియట్ మనం వెల చెల్లించవలసి వున్నది అని అంటారు. "శ్రమలాంటి సహేతుకమైన విషయాల వలన సంతృప్తి చెందుతాం. ఒకసారి మనము ఒక మర్మాన్ని ఛేధించామంటే ఆ విషయాన్ని వదిలి ఇంకా ముందుకు పరిశీలించవలసి వున్నది. ఒక సమస్యకు పరిష్కారం లభించకపోతే దానిని కనుగొనడం అనునది ఒక సవాలుగా మారుతుంది. అది చేయలేకపోతే దాని అవగాహనను గుర్తింపును కోల్పోతుంది.

సెప్టెంబరు 11,2001లో న్యూయార్క్ లో జరిగిన **వరల్డ్ ట్రేడ్ సెంటర్** నాశనమును గురించి వివరిస్తూ రచయిత బార్బర్ కింగ్ సాల్వర్ ఈ విధంగా చెబుతున్నారు.

> సమాధానాలు చాలా వున్నాయి కానీ ఒక్కటి కూడా సరియైనది కాదు. ఆ విధంగా ప్రజలు నాశనం కావడానికి వారేమీ చేయకపోయినా వారికి ఆ విధంగా సంభవించడం నిస్పృహను, బాధను కలుగజేస్తుంది. చాలా వరకు జీవితాలు ఈ విధంగానే అంతమవుతాయి. మనం వయోవృద్ధులం కావచ్చు కాకపోవచ్చు. మనకు కాన్సర్ రావచ్చు, కరువు రావచ్చు. దెబ్బ మీద దెబ్బ పడవచ్చు. కానీ మన నిత్య నివాసానికి పోతున్నామన్న ఆలోచన వస్తుంది. అయితే అది జరుగుతుందో లేదో తెలియదు. ఆశీర్వాదాలు అద్భుతాలు భయంకరమైన సంఘటనలు దానిని స్థిరపరచవు. ఎలాగనగా మనము విజయం సాధిస్తాం అన్న పందెములో ఓడిపోయినట్లు జీవితంలో ఏదో ప్రత్యేకతను సాధిస్తున్నామనుకుంటాం. కానీ అలా జరుగదు.

ఆశీర్వాదాల గురించి మాట్లాడితే అర్థరహితమైన శ్రమకు అర్థం చెప్పగలగడమే గొప్ప ఆశీర్వాదం. "అర్థరహితమైన" అనడంలో బాధ అనునది ముఖ్య ఉద్దేశంగా వుంటుంది. ప్రసవ వేదన, వ్యాయామం వలన ఏర్పడే బాధ శస్త్ర చికిత్స వలన కలిగే నొప్పి వాటిని అంగీకరించవచ్చు. వాటి వలన సంతృప్తి వుంటుంది. అయితే ఎటువంటి కారణం ఉద్దేశం లేని బాధవలన కాలుకాలిన పిల్లి వలె చలించవలసి వస్తుంది. సి.ఎస్.లెవిస్ చెప్పిన విధంగా ఒక జంతువుకు చికిత్స చేయడానికి పరిశోధన చేయడం అనే వాటికి బేధం వుండదు. జంతువులు కొరికి రక్కుతాయి. ఒక్క సెకను కూడా వ్యర్థం చేయకుండా వేగంగా స్పందిస్తాయి.

అలెగ్జాండర్ సోల్జ్‌నిస్సెన్ అనునతడు కనుగొనినది చాలా గుర్తించదగినది. తనకు అర్థం కాని శ్రమలను నెమ్మదిగా ఓర్చుకున్నాడు. అంతేకాక ఆయన కూడా వాటివలన మారిపోయాడు. అలెగ్జాండరు సైబీరియా కూలీలపై జరిగిన దాడుల నుంచి తప్పించుకున్న ప్రఖ్యాతి గాంచిన సజీవి. అతడు కారాగార శిక్షకు కారణమేమిటని సం॥ తరబడి పోరాడాడు. ఒకవేళ తన వున్న ఆ పరిస్థితికి దేవుని రాతయేయై దానికి





కారణం అతని చెడుతనమైతే దానిని సులభంగా అంగీకరించవచ్చు. కానీ తనకంటే క్రూరమైన శిక్షలను భరించినవారి పరిస్థితి అనగా కాల్చబడినవారు దానికి కారణం ఏమిటి ? వారు ఇంకా ఎక్కువ చెడుతనం చేసిన వారా ? కానీ అతడు ఏమి గమనించాడంటే అమాయకులే కఠినంగా శిక్షించబడతారు. వారిని హింసించే వారి గురించి ఏమని చెప్పవచ్చు ? మంచివారి కంటే వారెందుకు ఎక్కువ అభివృద్ధి చెందుతారు ?

ఈ ప్రశ్నల వెంట ఆశ్చర్యపోవడం కంటే అలెగ్జాండరు వాటిని పట్టుకుని వ్రేలాడటం కంటే శ్రమ అనే పొడుపు కథలో మిగిలిపోవడం మేలు అనుకున్నాడు. ఆ విధంగా తనలో తాను నెమ్మది పొంది తనకు అర్థమైనా కాకపోయినా శ్రమ అన్నది తప్పకుండా వుంటుందని భావించాడు. ఈ అంగీకారంతో క్రొత్త భావన ఆయనలో వచ్చింది అదేమంటే ;

> అప్పటి నుండి నేను శ్రమ అంటే ఇది అనుకున్నాను ; భూమి మీద మన జీవిత ఉనికికి కారణం మనం ఆలోచనా జ్ఞానం కలిగివున్నామని అభివృద్ధి చెందుతున్నామని కాదు గానీ ఆత్మ అభివృద్ధిలోనే వుంది. ఆ దృక్పథం తోనే మన హింసకులు అందరికంటే ఎక్కువగా మనలను శిక్షించారు ; వారు పందులుగా మారుతున్నారు ; మానవత్వం నుండి దిగజారి పోతున్నారు. ఆ దృక్పథం తోనే శిక్ష అనునది నిరీక్షణతో జీవించే వారి అభివృద్ధిని... అడ్డుకుంటుంది.
>
> వెనుకకు చూస్తే నా జీవితం అంతా ఏమిటో నా పోరాటములు ఏమిటో నాకు అర్థం కాలేదు. ఏవైతే లాభదాయకం అనుకున్నానో అవన్నీ ఇప్పుడు పనికి మాలినవిగా కనిపించాయి. వాస్తవానికి అప్పటి కంటే ఇప్పుడు వేరైన వ్యతిరేకమైన దిశలో నేను వెళ్ళవలసి వుంది. సముద్రంలోని అలలు అనుభవజ్ఞుడైన ఈతగానిని ఢీకొని అతనిని ముందుకు వెనుకకు చలింపజేసి ఒడ్డుకు తీసుకుని రావడానికి పనిచేసినట్లే దురదృష్టం వలన ఏర్పడే బాధలు నేలపైన నన్ను వెనక్కు ముందుకు నడుపుతాయి. అందువలననే నేను నడవవలసిన మార్గములో నేను ప్రయాణిస్తున్నాను.

> నా భుజంపైన నా కారాగార సం॥లను మోసుకొని వెళుతున్నాను. ఆ భారము చాలా వరకు తొలిగిపోయింది. అయితే అవసరమైన అనుభవం మిగిలిపోయింది. ఒక మానవుడు మంచి వాడుగా లేదా చెడ్డవాడిగా అందువలననే మారతాడు. నా యవ్వనంలోని అనూహ్యమైన విజయాలు నేనెన్నడూ పొరపాటు చేయననే భావన కలిగించాయి. అందువలననే నేను క్రూరంగా మారాను. నేను తిని త్రాగడం వలన వచ్చిన బలంతో హంతకుడిని, హింసకుడిని అయ్యాను. నాకు కలిగిన దుర్భరమైన పరిస్థితులలో నేను మంచి చేస్తున్నాను అని భావించాను. ఒక క్రమమైన పద్ధతిలో నా విధానం సరియైనదని వాదించేవాడిని. భయంకరమైన ఖైదులో వున్నపుడు మంచి అంటే ఏమిటో నా మనసును తాకింది.

శ్రమ తాకింది. పడకూడని వాడు శ్రమ పడితే దాని అర్ధం ఏమిటి ఒకవేళ అర్హుడైనవాడు దానిని అంగీకరించకపోతే దాని అర్ధం ఏమిటి ? చక్ అనే సహ కాపరి ఈ విధంగా అంటాడు. ఆయన కుటుంబము ఆయన స్నేహితులు మరియొక పద్ధతి అనగా పళ్ళు కొరకడం అవలంభించేవారు. అది అంత ప్రభావితమైనది కాదు :

> నేను ఒక మధ్య తరగతిలో పెరిగాను. మరణానికి సంబంధించిన – రోగాలు దుఃఖాలు, గుండెపోటు – మిగిలిన ఆందోళనలు – బుద్ధి పూర్వకంగా వాటిని గుర్తించేవారు కాదు. అంటే ఏదో ఉద్దేశ పూర్వకమైన ఆచారం కాదు. అయితే "వ్యతిరేకమైన" అనుభవాలు ఇంటి బయట చర్చించుకునేవారు. సంభాషణతో "అక్కడికి" వెళ్ళేవారం కాదు. ఉద్యోగం చేస్తున్న పెద్దవానిగా అనే మౌనాన్ని అనే శ్రద్ధను ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితములో గమనించాను. నేను పనిచేస్తున్న కర్మాగారంలో మార్గదర్శకమైన దయగల ఇంజనీరు భార్య కాన్సర్‌తో బాధపడేది. అయితే ఆయన ఏ మాత్రం జాలి కనబరిచే వాడు కాదు. ఆయన ఏదో మాటలాడలేని సంకేతాలను పాటిస్తున్నట్టుగా వుండేది. ఆయన మాటలలో కూడా స్థిరత్వం వుండేది కాదు. దీనికి కారణం బాధ అనే బలహీనత. అది కాకుండా ఎవరితో కూడా కలిసి వుండేవాడు కాదు. తనంతట తాను బలంగా వుండేవాడు.





> ఎడ్ తన భార్యను చాలా ఎక్కువగా ప్రేమించాడని నాకు తెలుసు. ఇప్పటికీ నాకు ఆశ్చర్యం వేస్తుంది. ఆమె శ్రమలో అతడు ఏ విధంగా వేరుగా వుండేవాడో పని చేసే సమయంలో కూడా ఆమె గురించి బాధపడినట్టు కనిపించేవాడు కాదు. అయితే ఒకరోజు ఆమె కాన్సర్ గడ్డ పగిలిందని చెప్పాడు. కొన్ని దినముల తరువాత అతను ఆఫీసులోకి వెళ్ళి ఆ రోజు ఉదయం తన భార్య మరణించిందని చెప్పాడు. ఆయన తిరిగి పనిలోకి రావడం నన్ను ఆశ్చర్యపరిచింది. ఒకవేళ తనకు ఇంట్లో మాట్లాడేవారు ఎవరూ లేరు కాబట్టి వచ్చి వుండవచ్చు. మరోవైపు ఆలోచిస్తే తన భార్యను కోల్పోవడం అనునది అతని పిచ్చివానిగా చేసి వుండవచ్చు. పనికే ప్రాధాన్యం ఇచ్చే ఈ లోకంలో ఇది సాధ్యం కావచ్చు. ఆయనకు స్నేహితులు లేక కాదు కానీ ఆ విధంగా చేయక తప్పదు. పరిస్థితులు అణగారిన స్థితిలో వున్నప్పుడు వాటిపైన నీవు మూత వేస్తావు – నీవు ఎంతవరకు వాటిని బాధిస్తున్నావో నీవు గమనించవు.

చాలా మంది బాధను వారి పెదవులు కొరకడం ద్వారా అణచవచ్చునని భావిస్తారు. తుఫానుకు ఎదురీదడమన్నది భయంతో కూడినది. భయం నుండి వారు బయటకు రాలేరు. వారిని రక్షించే వానిని వారు నమ్మరు. వారు నిజమైన అనుభూతులను బయట పెడతారు. ఎందుకంటే వారి యొక్క ఈ భావనలు చూసి ఎవరైనా రక్షిస్తారేమోనని బాధతో కూడిన వారి భావనలు వారిని ఇంకా బాధిస్తాయి : ఇతరులను వారు అర్ధం చేసుకోలేరు. వారంతట వారే మౌనంగా ఒంటరిగా భరించాలని అనుకుంటారు.

మరికొందరు శ్రమలు లేనట్టుగా నటిస్తారు. అవి వారికి రాలేదు అనుకుంటారు. ఫ్రాన్ అనే వ్యక్తి కాన్సర్‌తో తన కుమారుని కోల్పోయినపుడు రానున్న కాలంలో ఇది బాధాకరమైనది అని చెబుతూ ఇలా అంటాడు :

> శ్రమ అన్నది ఎప్పటికీ తీసివేయబడేది కాదు. ఇది వచ్చినపుడు బాధ లేకుండా వుండదు. అటువంటి అనుభూతి వయసుతో అనుభవంతో మాత్రమే వస్తుంది. మరలా నేను అటువంటి అనుభవాన్ని నా జీవితంలో పొందితే ఒకసారి నేను దానిని సహించానని నమ్ముతాను. జీవితం

అనునది చాలా భారభరితమైనది. కొన్ని బాధపరిచేవి వుంటాయి – నీవు వాటిని ఎంతగా సరళం చేసుకోవాలన్నా సాధ్యం కాదు. శ్రమను నీవు మోయాల్సిందే తప్ప అది మాత్రం మాయమైపోదు.

ఫ్రాన్ యొక్క భర్త వారి కుమారుడు అనారోగ్య సమయములో ప్రారంభంలో దానిని ఒక ఆటగా తీసుకున్నాడు. ఆ శ్రమను భరిస్తూ నమ్మకంగా వున్నాడు అయితే లోపల ఎంతో భయాలతో వున్నాడు :

నేను నా కుమారుని పరిస్థితి ఎవరికీ చెప్పలేదు. నా భార్య వాడిపై సరియైన శ్రద్ధ చూపడం లేదనుకున్నాను. ఆమె తన బాధలను నాతో చెప్పుకొనుటకు ఎప్పుడూ అనుమతించనందువల్ల పరిస్థితి దుర్భరంగా మారింది. ఆమె ఆదరించే వారికోసం తన భయాలను గుర్తించే వారికోసం చూస్తుంది. ఆ వ్యక్తి నేనే.

మా మధ్య ఎటువంటి అడ్డుగోడలు లేకుండా ఆమెతో ముచ్చటించడం ఆరంభించాను. నా అంతట నేనే ఆమెతో మాట్లాడేవాడిని. సంభాషణ లేకుండా వుంటే మా దాంపత్య జీవితమే కూలిపోయేదని గ్రహించాను. అయితే చాలా మంది దాంపత్య జీవితాలు బాధ, పోరాటాల ద్వారా దగ్గరయ్యాయని మాకు తెలుసు. కానీ మా దాంపత్య జీవితము దానికి వ్యతిరేకమయినది. దంపతులు వారియొక్క అనుభూతులను మనసులోనే ఉంచుకోవడం వలన వారి మధ్య దూరం ఏర్పరచుకుంటున్నారు. ఎదుటి వ్యక్తి ఏమనుకుంటున్నారో అని తలుస్తూ దూరం అవుతున్నారు.

మన భావోద్రేకాలే మన స్వభావాలకు ముఖ్య కారణాలు : ఈనాడు మనలను నవ్వించి దగ్గర పరిచే పరిస్థితులే మరోసారి ఇద్దరినీ దూతపరిచేవిగా వుంటాయి. నీవు ఒక సామాన్యమైన బలహీనమైన అభివృద్ధి చెందని యదార్థమైన వ్యక్తివి కావచ్చు – అదే అద్భుతమైన ఉపశమనాన్ని ఇస్తుంది. అవి అసమాన్యమైనవిగా పొరపాటుగా ఎంచబడినపుడు ఈ భావోద్రేకాలను అణచుకోలేవు నిన్ను నీవు ఆత్మ న్యూనతకు అప్పగించుకోలేవు కానీ దాని కోసం దుఃఖిస్తూ కృంగిపోతావు.





అయితే ఒకరి ఒత్తిడిని మరియొకరు అవగాహన చేసుకుంటే దానిని యదార్థంగా ఒకరితో ఒకరు పంచుకుంటారు. మేము ఆ విధంగా ఒకరితో ఒకరం సంభాషించుకుంటూ చాలా సేపు కన్నీరు కార్చాము. తరువాత "ఇప్పటికిది చాలు ఇక ముందుకు కొనసాగుదాం" అని చెప్పుకున్నాము.

ప్రతి దానికి చికిత్స చేసే సంస్కృతిలో "ఒకరి బాధను పంచుకోవడం" అనునది పాటించవలసిన శ్రేష్ఠమైన విధానం. అది విశ్వాసము నుండి తొలగిపోవడం కాదు. అనేకమైన శ్రమల గుండా వెళ్ళే ప్రజలకు ఇదెంతో ఉపశమనం కలిగిస్తుంది. ఈ పద్ధతిలో జీవించేవారు ఇంతకు ముందు కంటే బలవంతులుగా వుంటారు. మనలను కృంగదీసే ఏదైనా బాధను మనము తలపోయకుండటం, ఆలోచించకుండా వుండటం మంచిది. మనం దాని గురించి ఆలోచిస్తే దాని ఉపశమనం గురించి కూడా ఆలోచించాల్సి వుంటుంది – దాని యొక్క కఠినమైన గుర్తులు మనలను పునర్నిర్మించలేవు ఇంకా మంచిగా చేయలేవు. **క్రైం ఎండ్ పనిష్మెంట్** అనే నవలలో డాస్టోవ్‌స్కీ తానే ఘోరమైన కష్టాలకు లోనై ఈ విధంగా చెబుతాడు. "ఇప్పుడు మీరు నా మాటలు నమ్మరు. అయితే మీ అంతట మీరు నమ్మవలసి వస్తుంది... శ్రమ అనునది భయంకరమైనది". ఎందుకంటే శ్రమను గూర్చి శ్రమను అనుభవించిన వారే మాట్లాడటం సరియైనది. ఆ మాట మనకు ఎంతగా ఉపయోగపడుతుందో ఇతరులకు చెప్పలేము. తమ భారాలను వారు ఎంతో నెమ్మదితో శక్తివంతంగా భరించడం అనునది అరుదైన విషయం. చాలా మంది ఆ భారం చేత కూలిపోతారు. కానీ నాశనం కారు. అదే విధంగా డాస్టోవ్‌స్కీ మాటలను ఋజువు చేస్తూ తరువాతి సంఘటన తెలుపుతుంది.

డెబ్ ఒక సౌఖ్యమైన కుటుంబంలో పెరిగింది. ప్రైవేటు బడులలో చదివింది. యూరోప్ అంతా ప్రయాణించింది. మార్త ద్రాక్షతోటలో సెలవులను గడిపింది. ఉన్నత పాఠశాల విద్య అయిపోయిన తరువాత బోస్టన్‌లో వున్న స్త్రీల కళాశాల స్మిత్ కళాశాలలో చేరింది. ఆమె బాల్యం అంతా ఎన్నో అవకాశాలతో వుంటే యౌవనం మాత్రం అలా లేదు.

43 సం॥ల డెబ్ ఇప్పుడు వివాహమై 6 మంది పిల్లలను కలిగి వున్నది. ఆమె చేతులలో కాళ్ళలో స్పర్శ లేకుండా వున్నది. వైద్య శాస్త్రం ఆమెకు ఏమీ సూచించుట

లేదు. ఆమె ఎవరితో ఏమీ చెప్పకుండా మౌనంగా ఆ బాధను భరించినది ఆ బాధ ఎక్కువైపోయింది. త్వరగా ఆమె బలహీనమై స్థిరత్వం కోల్పోయింది. ఆమె కుమారుడు టమ్మీ తన సహ అధ్యాయినితో "అమ్మ నాకు జిప్ వేసుకోవడానికి కూడా సహాయం చేయలేదు" అని చెప్పాడు. ఎంతో బలం ఉపయోగించి పాలగిన్నెను ఎత్తుతుంది. రెండు చేతులతో తప్ప బల్లమీద పెట్టలేదు. అయినప్పటికీ తల్లిగా తన బాధ్యతను ధైర్యంగా నెరవేరుస్తుంది.

1969 మొదట్లో డెబ్ మెడకు వెనుక భాగంలో ఒక కణతి వుందని కనుగొన్నారు. ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. అత్యవసర శస్త్ర చికిత్సతో ఆ కణతిని తొలగించారు. అయితే ఆ శస్త్రచికిత్స వలన మెడ నుండి క్రింది భాగం అంతా పక్షవాతానికి గురి అయింది. చాలా వరకు నిస్సహాయ స్థితిలో వుండిపోయింది. తన కనుల ద్వారానే మాట్లాడేది.

చాలామంది ఆమె శరీరం అంతా చెడిపోయింది అని చెబుతుంటే డెబ్ మాత్రం తన ప్రాణము తప్పించబడింది అని అనుకునేది. ఆమె ఎంత ఛాందసవాది అంటే ఆమె తిరిగి మునుపటిలా అవుతుందని వారంలో చాలా సార్లు ఫిజియోథెరపిస్టు దగ్గర చికిత్స పొందేది. ఇంట్లో తన కండరాలు మునుపటి వలే పని చేయాలని ప్రతి రోజు వ్యాయామం చేసేది. ఎందుకంటే మొదటి నుండి కూడా ఆమె పోరాట ధోరణి కలిగిన స్త్రీ. అంతే కాక ఆమె మరలా చలనాన్ని బలాన్ని పొందాలని ఎందుకు ఆశిస్తుందంటే ఆమె గర్భవతి.

శస్త్ర చికిత్స జరిగిన 6 నెలల తర్వాత డెబ్ ఒక మగశిశువుకు జన్మనిచ్చింది. అద్భుతరీతిగా మార్క్ అనే ఆ బాలుడు చాలా బలంగా, ఆరోగ్యంగా వున్నాడు. ఆ బాలుడిని పట్టుకోవాలన్నా సమయం చాలదు. ఆమె చేయగలిగినంత ఆమె చేసింది; తలగడలతో ఆ బాలుని చేతులను తడిమేది. పాలసీసాను ప్రక్కలో నుండి పెట్టి పాలు ఇచ్చేది.

మార్క్‌కు 6 వారాలు వచ్చినపుడు డెబ్ మరలా తన దినచర్యలను వ్యాయామాలను ప్రారంభించింది. తన జీవితం అంతా ఆ విధంగా చేసింది : నడవడం, చెప్పులు వేసుకోవడం, జాకెట్ గుండీలు పెట్టుకోవడం, తల దువ్వుకోవడం, గ్రుడ్లు పగులగొట్టడం





వంటివి చేసినప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. ఎంతో పట్టుదలతో ప్రయత్నించినా ఆమె కొంతమట్టుకు మాత్రం బాగయ్యింది; నడవడం కష్టమయింది ఆమె చేతులు వణకుతున్నాయి. ఆమె ఏమైనా వ్రాసినపుడు పేజీ అంతా వణికేది. ఆమె దిగులుగా వుండిపోయింది.

చాలా సం॥లు డెబ్ ధైర్యంగా తన ఆరోగ్యం మామూలుగా మారడానికి ఒక సోపానం తరువాత మరొక సోపానం శ్రమలలోనే గడిపింది. అనుకోని రీతిగా ఏ మాత్రం ఆశ లేకుండా ఆశను వదులుకోవడం ప్రారంభించింది. శస్త్ర చికిత్స చేయాలని రెండు సార్లు చేశారు. తరువాత చాలాకాలం తరువాత కూడా ఆ శస్త్ర చికిత్సలు ఏ మాత్రం సహాయపడలేదు. ఆమె చివరి అయిదు సం॥లు చక్రాల బండికి అంకితమై ఎంత బలహీనమయిందంటే తన తల, చేతులు ఆమెకే భారం అనిపించాయి. అయినప్పటికీ ఆమె ఆశను వదులుకోలేదు. శారీరకంగా బలహీనమైనా మానసికంగా ఆధ్యాత్మికంగా చురుకుగా వుండేది. నిస్సహాయ స్థితిలో నిష్ప్రయోజన స్థితిలో వుండకుండా తనకు వైద్యం చేసే నర్సుకు ఏదో ఒకటి అందిస్తూ సలహా ఇస్తూ వుండేది. 1982 లో ఆమె మరణించడానికి కొన్ని వారాల వరకు గంటల తరబడి కూర్చుని వుండేది. ఆ సమయంలో స్థానిక ముద్రణ సంస్థకు ప్రూఫ్–రీడర్‌గా పనిచేసింది.

పెద్ద కుటుంబం నుండి రావడం వలన సమాజంతో మంచి సంబంధాలు వుండటం వలన డెబ్ చాలా మందికి లేనటువంటి రక్షణను, సౌఖ్యాన్ని పొందింది – ముఖ్యంగా ఈ రోజులలో ఆమె ఒంటరి తనములో నిర్లక్ష్యం చేయబడిన సమయంలో పేద పరిస్థితిలో వృద్ధులు భారంగా భావించబడే సమయంలో చనిపోవడం "హక్కు"గా భావించబడే ఈ సమయంలో ఆమెకు జీవితం ఆకర్షణీయంగా కలం నిజంగా మారిపోయింది.

డెబ్‌కు అన్ని విషయాలు కలిసి వచ్చినా ఆమె దృక్పథం వేరు : అంగవైకల్యంలో ఆమె మౌనం ఆమెకు కలిగినంత శ్రద్ధ ఇతరులకు లేదన్న అవగాహన ఆమె ఇతరులపై ఆధారపడింది అనిన అంగీకారం ఆమె పోరాడకుండా వుండడానికి కారణం అయింది.

శ్రమపై ఆమెకున్న అభిప్రాయాన్ని ఆమె తుది ఘడియలలో తనను దర్శించిన ఒకరితో మాటలాడిన సందర్భంలో అర్థం అవుతుంది. దర్శించిన వ్యక్తి "నీవు యేసును

అడిగినట్లయితే ఆయన మరలా బాగు చేస్తారు.” అన్నప్పుడు డెబ్ “నాకు తెలుసు. అయితే అంతకంటే ఎక్కువగా ఆయన నాకు అద్భుతాన్ని ఇచ్చాడు. అది – నా కుటుంబం సహోదర సహోదరీల ప్రేమ” అని చెప్పింది. ఆమె జ్ఞాపకార్థ కూటంలో ఆమెకు వైద్యం చేసిన వరాల వైద్యులు తాను వైద్యం చేసిన వేలకొలది రోగులలో డెబ్‌కు వైద్యం చేయడం ఒక ఆధిక్యతగా భావించానన్నాడు. ఆమెకు వైద్యం చేసినంతకాలం క్రీస్తుకు పరిచర్య చేసినట్లుగా భావించానన్నాడు. ఎందుకంటే ఆమెలో క్రీస్తు నివసిస్తున్నాడనేది స్పష్టంగా కనిపించేది.



# 13. విశ్వాసం

ఎడ్ అనునతడు ఒక రకమైన మనిషి, దక్షిణాదికి చెందిన ఒంటరి వ్యక్తి. విశాలమైన హృదయం కలిగి ఇంటి నిండా జీవులకు సంబంధించిన వస్తువులతో వున్నవాడు. మొదట అతడు జార్జియా అను మోటార్ కంపెనీలో ఎక్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు 50 సం॥ల వయసు వున్నప్పటి నుండి నా సంఘానికి ఆసరా అయ్యాడు. ఏ మాత్రం కపటం లేక అనర్గళంగా మాటలాడగలిగేవాడు. చిన్న పిల్లల వంటి విశ్వాసం ఆయనకు వుంది. ఆయన హాస్యాన్ని ప్రేమించే వ్యక్తి. చమత్కారంగా మాటలాడేవాడు. డబ్బు నోట్లపై లేఖలపై “ఎడ్విన్ గ్లోవర్ బక్సన్, ఎల్.బి” అని సంతకం చేసేవాడు – ఎల్.బి. అనగా “లోలి బ్రదర్” (సాత్వీకమైన సోదరుడు).

ఎడ్ తను అనుకున్నదేదో అదే చెప్పేవాడు. ఒకవేళ అతను అనుకుని వుంటేనే. అతనితో సమయం గడపడం అంటే జీవితాన్ని గూర్చి ప్రత్యక్ష వ్యాఖ్యానం విన్నట్లే – కొన్ని సార్లు హాస్యంగా కొన్ని సార్లు గంభీరంగా కొన్నిసార్లు సమయస్ఫూర్తిగా మరికొన్ని సార్లు ఏదీ లేకుండా. ఆయన వివాహం చేసుకోలేదు కాబట్టి కుటుంబమును గురించి అరుదుగా చెప్పేవాడు అయినప్పటికీ ప్రజలను ప్రేమించేవాడు. అతని ఇంటి నిండా యౌవనస్థులు వుండి షూటింగ్ చేస్తూ పాశ్చాత్య గీతాలను వింటూ వుండేవారు. ముఖ్యంగా అతనికిష్టమైన పాట “ఏకీ–బ్రేకీ హార్ట్” వినేవాడు.

చాలా సం॥ నుండి ఎడ్.గుండె వ్యాధితో మాటలాడేవాడు. ఆయన వయసు పెరిగే కొద్దీ ఆయన ఎప్పుడో ఒకసారి “వెళ్తాడు” అనే అవగాహనతో వుండేవాడు.

ఆయనను పరీక్షించడానికి వచ్చిన నర్సుతో ఒకసారి నేను దేవునిని కలుసుకొనుటకు ఎదురు చూస్తున్నాను అన్నాడు. "ఒకవేళ నా మాటలు ఆశ్చర్యంగా భయంగోల్పోవిగా వుండవచ్చు. అయితే నాకు దేవుడు నేను దేవునికి తెలుసు. నా పాత పాప జీవితము ఆయనకు తెలుసు. దానిని గూర్చి నేను పశ్చాత్తాపపడ్డానని కూడా ఆయనకు తెలుసు". ఆయన అతి భక్తి గలవాడు. గ్రెగ్ అనే యౌవనస్థుడు ఎప్పుడూ ఎడ్ ఇంటిలోనే వుండేవాడు. ఆ యౌవనస్థుడు ఎడ్ యొక్క భూస్థాపన ఆరాధన కూడా వుండాలని కోరుకుంటాడని, ఆయన పెట్టెను శ్మశాన వాటికకు తెచ్చునప్పుడు దారిలో నున్న చెట్లలోకి వెళ్ళాలని అదేదో మంచి చేయడానికి చేయాలని చెప్పేవాడని అంటాడు.

ఒకరోజు ఎడ్ నన్ను తన ఇంటికి రమ్మన్నాడు. నేను అతని ఇంటికి వెళ్ళినప్పుడు ఆయనలో భారంగా చాలా విషయాలు వున్నాయని తన మనసులోని వన్నీ నాకు చెప్పుకోవాలనుకున్నాని చెప్పాడు. ఆయన చెప్పిన వాటిలో తీవ్రమైనవేవీ లేవు. నేను అవన్నీ విన్న తరువాత వాటినన్నింటిని దేవుడు క్షమిస్తాడని భరోసా ఇచ్చాను. ఆయన నన్ను కౌగిలించుకుని తన జీవితంలో ఇవి ఎంతో మధురమైన క్షణాలని చెప్పాడు. "ఇప్పుడు నేను నిత్యత్వాన్ని సంతోషంగా కలుసుకోగలను".

కొన్ని దినముల తరువాత ఆయన మరణించాడు. ఆయన జేబులో ఒక చీటిపై ఇలా వ్రాయబడింది : "దాదాపు సాయంకాలం 7.30 గం॥ సమయంలో ఇక్కడ కూర్చున్నాను. రాత్రి భోజనం కోసం కూర్చున్నాను. అయితే నేను దేవునికి వ్యతిరేకంగా పాపం చేశానన్న దుఃఖము, అపరాధభావం నాలో కలిగింది. ఇటువంటి అనుభూతి ఇంతకు ముందు నేను ఎప్పుడూ పొందలేదు. ఒకవేళ నేను నిత్యత్వానికి దగ్గర పడుతున్నానేమో. ఇది ప్రజలంతా తెలుసుకోవాలి – ఎడ్."

ఎడ్ యొక్క జ్ఞాపకార్థ కూటమును నేను జరిగించాను. ఆ కుటంలో చాలా మంది ఆయన వారి జీవితాలను ఎలా ప్రభావితం చేశాడో చెప్పాడు. అన్ని వయసుల వారు యౌవనస్థులు మొదలు వయోవృద్ధుల వరకు ఆయనను గురించి చెప్పారు. అయితే వారు చెప్పిందంతా ఒక్కటే : ఎడ్ యొక్క నమ్మకత్వము భక్తి లేని మాటలు అతని విశ్వాసం ఇతరుల భలే వారి జీవితాలను ప్రభావితం చేసి వారి విశ్వాసం సరియైన రీతిలో వుంచుకోవడానికి ఉపయోగపడింది.





మెరిల్ అను వ్యక్తి తన వెనుకటి జీవితపు వ్యక్తిత్వంలో ఎడ్‌కు తీసిపోడు. ఎడ్ లాగానే మెరిల్ కూడా తన ఒంటరితనంలో విశ్వాసాన్ని సమాధానాన్ని పొందాడు.

నా సహకాపరిగా రెండు దశాబ్దాలు పనిచేసిన మెరిల్ ఆయన పిలుపునకు పాత క్రొత్త నిబంధనల నుండి అనేకమైన సత్యాలు గ్రహించాడు; అంతేకాకుండా అతడు రెండు సంగీత బృందాలను తర్ఫీదు చేసేవాడు. దంపతులకు హైస్కూలు విద్యార్థులకు హితబోధ చేసేవాడు. సండే స్కూలులో బోధించేవాడు. సంఘంలో అనేక రీతులుగా పరిచర్య చేసేవాడు.

1986 లో ఒకరోజు తన 55వ యేట మెరిల్‌కు తీవ్రమైన వాంతులయ్యాయి. కొన్ని రోజుల్లోనే అతనికి క్లోమంలో కాన్సర్ వుందని నిర్ధారించారు. చాలా మంది వైద్యులను కలిసినపుడు అతని భయాలన్నీ నిర్ధారణ అయ్యాయి. అవేవనగా – శస్త్ర చికిత్స గానీ, రేడియేషన్ గానీ (కరెంట్), కీమోథెరపి గానీ, ఏ మాత్రం పని చేయవు. ఇది ఆయనను నిస్పృహలోకి తీసుకుపోలేదు గానీ ఇంకా ధైర్యవంతుణ్ణి చేసింది. ఆయన తన భార్యా పిల్లలతో తనకున్న వ్యాధి, రాబోయే మరణం వారిని వేరు చేయవు లేదా వారిని జయించవు గానీ వారిని ఇంకా ఒద్దికగా వుండునట్లు చేస్తాయి.

తన వ్యాధి ముందు మెరిల్ నిస్సహాయుడిగా నిలుచున్నాడు. అంటే వైద్యపరంగా నిస్సహాయుడు. అయితే అతనికి కదిలించలేని విశ్వాసం వుంది. అప్పుడు ఆయన ఇలా వ్రాశాడు :

> నా భవిష్యత్తు వుందో లేదో చెప్పలేను. అది సంపూర్ణంగా దేవుని చేతిలో వుందని తెలుసుకుని సంతోషిస్తున్నాను. నేను చేయవలసినదంతా ఆయనకు వందనాలు చెల్లించడమే. నేను ఎక్కువ కాలము జీవించలేకపోవడం దేవుని చిత్తం. దానికేదో ఒక అర్థం వుండే వుంటుంది. ఆ అర్థమేదో కనుగొనడమే నా పని; నాకు ఎలాంటి వ్యాధులు లేవు. అందుకు దేవునికి కృతజ్ఞతలు. ఒకవేళ ఆయన నా జీవితాన్ని పొడిగిస్తే అది ఎంతో వింత. ఒకవేళ ఆయన నా జీవితాన్ని పొడిగించక పోతే దాని ద్వారా ఆయనకు ఏవో కొన్ని ఉద్దేశ్యాలు వుంటాయి. వాటిని నేను అంగీకరిస్తాను. విశ్వాసం అంటే నా మీద నేను ఆధారపడి నా ఇష్ట

ప్రకారం చేయడం కాదు – విశ్వాసం అంటే దేవునిపై ఆధారపడి ఆయన ఇష్టప్రకారం చేయడం. అదే నాకు అత్యంత సంతోషాన్ని ఆనందాన్ని ఇస్తుంది. లేకపోతే "నీ చిత్తం నెరవేరు గాక" అని నేనెట్లు ప్రార్థించగలను?

మెరిల్ మరణించడానికి అతని స్నేహితులు మెక్సికోలో లభించే హోమియోపతి వైద్యాన్ని గురించి సమాధానం పంపించారు. మెరిల్ వారందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. మరియు వారితో ఇలా అన్నాడు. "ఈ పద్ధతికి సామర్థ్యం లేదని నేను సందేహపడను... అయితే నేను ఏ రకమైన వైద్యము తీసుకోకూడదని నిశ్చయించుకున్నాను". తరువాత దానిని గురించి నాకు వివరిస్తూ ఈ జీవితం పొడిగించడం కంటే దేవుని మీద ఆధారపడటమే నాకు ఎంతో సంతోషాన్నిస్తుంది; "నా నిర్ణయము మీకు ఛాదస్థంగా తోచవచ్చు కానీ నా నిర్ణయాన్ని నేను మార్చుకోను. నన్ను నేను దేవుని దయకు సంతోషంగా అప్పగించుకుంటాను ఆయన తన చిత్తాన్ని నా దేహం ద్వారా నెరవేరుస్తున్నందుకు ఆయనను స్తుతిస్తాను... ?

ఆయన నిర్ణయాన్ని మనము అభినందించవచ్చు. ఇటువంటి నిర్ణయము అందరికీ రాదు. వాస్తవానికి చాలా మంది విశ్వాసాన్ని వ్యాధికి వ్యతిరేకంగా తీసుకుని అది వ్యాధిని తీసివేస్తుందని నమ్మి చివరకు అభాసు పాలవుతారు. ఇటువంటి దృక్పథాన్ని సరిచేసి దేవుని శక్తిన తన మీద పని చేయడానికి ఉపయోగించిన మొదటి వ్యక్త మెరిల్. అయితే ఇది ఒక సవాలు. ఒకవేళ మరణిస్తున్న వ్యక్తికి తన విమోచన పై గానీ మరణానంతర జీవితంపై గానీ నమ్మకం లేకుంటే దేవునిని కలుసుకొనుటకు సిద్ధంగా లేకుంటే ఏమి చేయాలి ? 84 ఏళ్ళ వయసు గల నా స్నేహితుని తండ్రి పదార్థవాది నిత్యజీవాన్ని గూర్చి ఏమాత్రం ఆలోచించడు. విశ్వాసాన్ని సూచించే మాటను నిరుపయోగమైన "ఎఫ్ – వర్డ్" గా నసుగుతాడు. అటువంటి వారి పరిస్థితి ఏమిటి?

అటువంటి విషయాలను చర్చించవలసిన అవసరం లేదని నేను భావిస్తారు. ఎందుకనగా "మత పరమైన" ప్రశ్నలు ప్రజలను విభజించి దూర పరుస్తాయి. అటువంటి దృక్పథం వున్న వ్యక్తులను మన అవగాహనకు తెచ్చుకోవడం కంటే వారిపై జాలి చూపడమే మంచిదనుకుంటాను. ఎందుకంటే అటువంటి వారి పదజాలం కూడా వ్యాధిగ్రస్థమైనదే. అంతేకాకుండా వారికోసం అసలే విశ్వాసం లేని వారి కోసం ప్రార్థించాలి. రచయిత బ్రూస్ ఎప్పర్లీ ఈ విధంగా వ్రాస్తాడు :





మన స్వేచ్ఛ దేవుని అనంత శక్తి ఘర్షణ పడినప్పుడు ఇతరుల మన బరువు బాధ్యతలను వహించుటకు అనుమతించాలి. దేవుని యందలి మన విశ్వాసము బట్టి కొన్నిసార్లు ఇతరుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసి వస్తుంది... సువార్తలలో వ్రాయబడిన పక్షవాయువు గలవాని విషయంలో అతని విశ్వాసం గురించి ప్రస్తావించబడలేదు. అంతే కాకుండా అతనికి వున్న వ్యాధి స్పష్టంగా లేదు. అయితే యేసును చూడాలంటే మాత్రం అతడు తన స్నేహితులపై ఆధారపడవలసి వచ్చింది. అయితే ఆ స్నేహితుల గొప్ప విశ్వాసమే తన స్వస్థతకు ఉత్ప్రేరకంలా పని చేసింది.

మా నాన్నగారు ఒకవేళ ఎవరైనా విశ్వాసం కోల్పోయి నిరీక్షణ కోల్పోయి వుంటే వారి కోసం మనం విశ్వాసం నిరీక్షణ కలిగి వుండాలని అనేవారు. ప్రతి ఒక్కరు "భక్తిగలవారు" సహితం ఒకానొక సమయంలో విశ్వాసాన్ని కోల్పోయి ఆత్మీయంగా శూన్యస్థితికి వస్తారు. ఇప్పుడు విశ్వాసంలో బలంగా వుండేవారు రేపు శోధింపబడి పరీక్షింపబడరని అర్థం కాదు.

కలకత్తా లోని మదర్ థెరిసా వాటికన్ వారి చేత పరిశుద్ధురాలిగా తీర్చబడిన కొన్ని సమయాలలో వార్తా పత్రికలలో పెద్ద అక్షరాలతో విశ్వాసము ద్వారా ఎంత పోరాటం సల్పిందో తెలియజేసింది. కొన్ని పర్యాయాలు పూర్తిగా శూన్యంగా మారిపోయినట్టు కూడా తెలిపింది. ఆ మధ్య ఒక లేఖలో "దేవుడు నాలో జీవిస్తున్నాడని నాకు తెలుపబడింది – అయినా గాఢాంధకారము లేమి తనము శూన్యము అవి ఎంత గొప్పవైనా నా ఆత్మను తాకజాలవు." అని వ్రాసింది – మరియొక లేఖలో "నా ఆత్మలో ఎంత అంధకారం వుందో చెప్పలేను – ఎంత బాధవుందో ఎంత భయంకరంగా వుందో చెప్పలేను. నేను దేవునిని తిరస్కరిస్తున్నానేమో అనిపిస్తుంది... నా ఆలోచనలన్నీ పరలోకానికి వినబడాలని ప్రయత్నిస్తున్నాను. కానీ అవన్నీ పదునైన కత్తుల వలే వెనుకకు తిరిగి వచ్చి నాలో శూన్యమును మిగుల్చుచున్నాయి. ప్రేమ – దేవుని మాట – వాటి వలన శూన్యము ఏర్పడదు." అని ఒప్పుదలగా వ్రాసింది.

విశ్వాసం అన్నది సం॥ తరువాత సం॥ తీసుకునే సంస్థ మూలధనం కాదని

స్పష్టమవుతుంది. అది పదును చేయగల ఆకురాయి లాగా మరలా మరలా వెదికి తిరిగి పొందవలసి వుంది. ప్రాముఖ్యంగా అనారోగ్య సమయంలో మరణ సమయంలో ఆ విధంగా చేయవలసి వుంది. స్వచ్ఛందంగా భవిష్యత్తును గూర్చిన నిశ్చయత లేనప్పుడు దంపతులు వేరుపడినపుడు నష్టం కలిగినపుడు విచారంతో వున్నపుడు తప్పక భరించాల్సిన శోధనలు వచ్చినపుడు ఆ విధంగా చేయవలసివుంది.

ఇవి మనలను నిస్పృహలోకి హృదయ విదారకంగా వుండుటకు కారణం కాకూడదు. నా అనుభవంలో విశ్వాసం కోసం పోరాటం జీవిత అర్థం కోసం పోరాటం ఎంత తీవ్రంగా విశ్వాసంతో పోరాడతామో అంత గొప్ప ఫలితాలను పొందుతాము. విశ్వాసం లేకపోతే మానవుల ఉనికియే శూన్యం అవుతుంది. పైపై భావనలు సాదృశ్యమైన విషయాలు విసుగు చెందించే విషయాలు నిస్పృహ హృదయములో చొరబడతాయి. వాటి ద్వారా ప్రతి నూతన దినం క్రొత్త శక్తి వస్తుంది.

ఎవరైనా ఒక వ్యక్తి భక్తిగా వున్నాడంటే సాంప్రదాయకమైన సంఘ జీవితాన్ని సూచిస్తుంది. ఎందుకనగా - విశ్వాసం ద్వారా క్రమమైన జీవితం అలవడుతుంది. ఏదో తప్పక చేయవలసినది కాక ఆదరణతో కూడిన సంప్రదాయం. కనుక భక్తి గల జీవితం అంటే ఇది కాదు. అటువంటి వారితో చర్చించడం చాలా కష్టం. ఇంగ్లండ్‌లోని మెల్కమ్ మగ్రిడ్జ్ అను పదార్థవాది టి.వి. వ్యాఖ్యాత తన జీవితమంతా విశ్వాసం కోసం అన్వేషించాడు. ఒకసారి ఆఫ్రికాలో రిపోర్టర్‌గా పనిచేస్తున్నప్పుడు తన అపజయం గురించి బేజారై ఒకరాత్రి సముద్రంలోకి మునిగి పోవాలనుకున్నాడు. అయితే చివరి క్షణాల్లో ఏదో ఒక అదృశ్య శక్తి అతనిని వెనుకకు లాగింది. తన హృదయాంతరంగం నుండి ఒక క్రొత్త ఉద్దేశ్యం క్రొత్త ఉత్సాహము అతడు జీవించాలనే తలంపును కలిగించాయి. మెల్కమ్ తరువాత ఇలా వివరించాడు.

> సూక్ష్మంగా చెప్పాలంటే భూసంబంధమైన నిరీక్షణ లేమిని కలిగించినపుడు ఈ లోకం అందించే ప్రతి విషయము నీతి గలదై పదార్థ సంబంధమైనది అయినపుడు విశ్వాసం యొక్క ప్రభావం ఏమీ వుండదు... అంధకారాన్ని పోగు చేసుకోవడంలో ప్రతి ఆశాకిరణం అంతరించినపుడు - అప్పుడు క్రీస్తు హస్తము తప్పక స్థిరంగా నిన్ను తాకుతుంది.





కెత్లీన్ అను విశ్రాంతి ఉపాధ్యాయుని తన మరణాన్ని సమీపిస్తున్నప్పుడు విశ్వాసం ద్వారా అలాంటి బలాన్ని పొందింది. చాలా వారాలు గుండె నొప్పితో శ్వాస సరిగా ఆడక క్రమంగా కృషించిపోయింది. కుటుంబ సభ్యులు చేతులెత్తేశారు. అయినప్పటికీ ఆమె ఎంతో శాంతంతో క్రీస్తు తను మోయగలిగిన దానికంటే ఎక్కువ శ్రమను తనపై వుంచడని వారికి గుర్తు చేసింది. " ఆ విధంగా ఆయన వాగ్దానం చేశాడు". అని ఆమె నొక్కి చెప్పింది.

కెత్లీన్‌కు లాగానే మనకు కూడా మరణమునకు అవతలనున్న శ్రేష్టమై ప్రపంచాన్ని దాకిస్తాడని విశ్వాసం. నిరీక్షణ కంటే ఎక్కువైన ఋజువును ఇస్తుంది. అది ఆకాశంలో ఏదో ఒక స్థలానికి పరిమితం కాదు. ప్రస్తుతము ప్రపంచంపైన మనకున్న భావనను మార్చివేసి అది మనలను నిస్పృహ నుండి ధైర్యానికి నడిపిస్తుంది. రాజీనామా నుండి తీర్మానంలోనికి నడిపిస్తుంది. ఇది కూడా అది జరగడానికి అనుమతిస్తేనే జరుగుతుంది. మెనోనైట్ రచయిత క్లారెన్స్ బామన్ ప్రకారం "విశ్వాసం అనునది సగం హృదయంతో పాత పాటలను పాడటం కాదు. పాప సంబంధమైన కన్నీళ్లకు అతీతంగా అపోస్తులుల ఆనందాన్ని శాశ్వతంగా పొందుతామని నిరీక్షణ". ఒకవేళ మనం నిండు జీవితాన్ని విశ్వాసానికి పణంగా పెట్టవలసి వస్తే ఆ విశ్వాసము క్రొత్త పరిష్కారాలను ఆనందం ఈ లోకంలో జయించడానికి క్రొత్త మార్గములను ఏర్పరుస్తాయి. - ఇప్పుడున్న ప్రపంచం దేవుడు సృజించి ప్రేమిస్తున్న ప్రపంచం. దాని కోసమే యేసు జీవించి మరణించాడు.

ఈ జయోత్సాహాన్ని మా బంధువు హెర్మాన్ మరణ సమయంలో అనుభవించాను. ఆయన మా నాన్న చిన్నతనంలో చాలా పొడవైన వాడు, ఒక్క పలుచని వాడు. డాక్టరు కావాలని కలలుగన్నవాడు. అయితే 2వ ప్రపంచ యుద్ధం సమయంలో ఆయన విద్యాభ్యాసం కుంటుపడింది. మొదట ఆయనను స్విట్జర్లాండ్‌కు తరువాత ఇంగ్లాండ్‌కు ఆ తర్వాత దక్షిణ అమెరికాకు చివరకు యునైటెడ్ స్టేట్స్‌కు పంపించారు. ఆయన ఒక రైతుగా ఒక ఉపాధ్యాయునిగా ఒక సేవకునిగా పనిచేశాడు. అన్ని ఉద్యోగాలలో తప్పనిసరిగా పొగత్రాగేవాడు. ఆయనకు 50సం॥ వయసు వచ్చేసరికి ఊపిరితిత్తుల వ్యాధి సోకింది

1972 ఆగస్టులో అతనికి 57 సం॥ వయసున్నప్పుడు అతనికి ఊపిరితిత్తుల

కాన్సర్ సోకిందని నిర్ధారించారు. నాలుగు నెలల తరువాత ఆయనకు ఆక్సిజన్ తప్పనిసరిగా కావలసివచ్చింది. ఆయన ఎంత బాధపడ్డాడంటే ఆ బాధ భరించలేక నిద్రలోనే మరణించాలని కోరుకునేవాడు. ఒక గడ్డు రాత్రి గడిచిన తరువాత ఉదయం ఆయన "ఈ విధంగా జీవన్మరణాల మధ్య ఊగిసలాడటం చాలా కష్టం" అన్నాడు. నిత్యత్వాన్ని గురించి తరచుగా మాటలాడేవాడు. అది ఎలా వుంటుందోనని ఆశ్చర్యపోయేవాడు. ఆశ్చర్యరీతిగా అతడు ప్రాణంతో వున్న దానికంటే ఆత్మలో చాలా సమయం గడిపేవాడు.

వెనుకకు చూస్తే కాన్సర్ తన జీవితాన్నంతా బలవంతంగా తీసివేసిందనడం కంటే హెర్మాన్ తన లోటుపాట్లను అనూహ్యమైన రీతిలో స్పష్టం చేసుకునేవాడు – తన యౌవన సంవత్సరాలలోని ఉత్సాహాన్ని మరలా పొందాలనుకునేవాడు. ఆయనకు వచ్చే భావాలను తన మనసులోనే ఉంచుకునేవాడు కాదు గానీ ప్రతి ఒక్కరిని దేవునిలో గల తన "మొదటి ప్రేమ"ను పునరావలోకనం చేసుకోమని సవాలు చేసేవాడు.

క్రిస్మస్‌కు ఒక వారం ముందు ఒక ఆదివారం ఉదయం హెర్మాన్ యొక్క నర్సులు ఆయనను నిద్రనుండి లేపి స్నానం చేయించారు. ఆ తరువాత ఆయన భార్య గెర్ట్‌రూడ్ ఆయనతో కలిసి కూర్చున్నది. హఠాత్తుగా ఆయన తన ఆక్సిజన్ మాస్క్‌ను తీసివేసాడు. ప్రకాశవంతమైన నెమ్మది సంతోషం ఆయనలో కనిపించింది. ఇక తుది శ్వాస విడుస్తాడని గెర్ట్‌రూడ్ తన కుటుంబం వారినందరినీ మా నాన్నను నన్ను కూడా దగ్గరకు పిలిచింది. కొన్ని నిమిషాల తరువాత హెర్మాన్ తన రెండు చేతులతో తన భార్యను చప్పట్లు కొట్టి పిలిచారు. ఆమె వైపు చివరగా చాలాసేపు ప్రేమతో చూశాడు, ఆ తరువాత వెళ్ళిపోయాడు.

ఆ ఉదయాన్ని జ్ఞాపకం చేసుకుంటూ మా నాన్న "నా తమ్ముని ముఖంలో ఏదో జయోత్సాహం వున్నది. అది దేవుని చిత్తాన్ని సంతోషంతో ఒప్పుకోవడమని నా నమ్మకం. అది దేవుని సమయమని అతడు తెలుసుకున్నాడు" అని చెప్పాడు. ఈ విధంగా నిశ్చయతతో మరణాన్ని ఎదుర్కొన్న ఎవరినీ నేను ఇంతవరకు చూడలేదు.



# 14. ధైర్యము

నేను బాలుడిగా వున్నప్పుడు తొలి క్రైస్తవ హతసాక్షులలో పాలికార్ప్ కథచే ప్రభావితుడనయ్యాను. పాలికార్ప్ 18వ శతాబ్దంలో కాల్చబడ్డాడు. దానిలో కొంత భాగాన్ని నాటకీయంగా చూడవచ్చు – రోమా ప్రభుత్వపు రక్తపూరితమైన మైదానాలు అందులో పరిశుద్ధులు ఆయుధాలతో జంతువులతో పోరాడే యోధులు క్రూరమైన సింహాలు సంతోషంగా వినోదభరితంగా జన సమూహాలు వుండేవి. నన్ను ఎక్కువగా ప్రభావితం చేసింది ఏమిటంటే క్రీస్తును అంగీకరించినందుకు చనిపోవడానికి సిద్ధపడిన పాలికార్ప్ మనసు. ఆయన ధైర్యంగా మరణాన్ని ఎదుర్కోవడమే కాక సాక్షుల కథనం ప్రకారం – ఆయన వెనుకకు తిరగలేదు తనకు మరణశిక్ష విధించడం చూడడానికి వచ్చిన జన సమూహాన్ని ద్వేషించలేదు. ఆయన ముఖంలో ఎలాంటి భయం లేదు.

> నా రాజు నా రక్షకుడు అయిన నా దేవునికి 86 సం॥లు పరిచర్య చేశాను. అయితే ఆయన నాకు ఎలాంటి హాని చేయలేదు. అటువంటి దేవునిని ఎలా దూషిస్తాను ? మీరైతే ఒక గంట మండి కొద్ది సేపటిలో ఆరిపోయే అగ్ని చేత నన్ను భయపెడుతున్నారు కానీ దేవుడు లేని వారి కొరకు రాబోతున్న తీర్పు నిత్య శిక్ష అనే అగ్ని గురించి మీకు తెలియదు. మీరెందుకు వేచియున్నారు ? ఏవేవి తెస్తారో వాటన్నిటిని తీసుకుని రండి.

ఈ విధంగా ఆయన చెప్పిన తరువాత జన సమూహం ఆయన చుట్టూ కట్టెలు పేర్చాడు, (అప్పటికే ఆయనను తాళ్ళతో బంధించి వున్నారు). ఆయన తప్పించుకున్నట్లయితే

సిలువ వేస్తామని బెదిరించారు. పాలికార్ప్ నెమ్మదిగా "నేనిలాగే వుంటాను ఈ అగ్నిని సహించే శక్తిని ఇచ్చేవాడే గుంజతో సహ కాలిపోయే వరకు శక్తి నిస్తాడు. మీ మేకుల సహాయం అక్కరలేదు" అని అన్నాడు.

పాలికార్ప్ లాగానే అసంఖ్యాకమైన స్త్రీలు పురుషులు – క్రైస్తవులే కాక యూదులు, ముస్లింలు ఇతర మతస్థులు కూడా వారిని ఒప్పుకోలు లకు బదులుగా వారి జీవితాలను అర్పించుకున్నారు. వారి ద్వారా మనము చాలా నేర్చుకోవాలని నేను అనుకుంటాను. అదే ఒప్పుకోలుతో అదే ధైర్యంతో మనము మరణాన్ని ఎదుర్కొంటామా – దేవునితో సమాధానము మనలో మనకు సమాధానము వుందనే నిశ్చయత మనకు వుందా ? లేదా మనము భయంతో కృంగిపోతామా. మన పొరపాట్లు విచారాలు తలుచుకుంటూ తప్పించుకుని మరలా జీవిస్తామని కోరుకుంటామా ? హతసాక్షులు అనునది మొదటిగా చారిత్రాత్మకమైన అంశము. ఎటువంటి ప్రశ్నలకు ఈనాడు తావు లేదు. అయితే ధైర్యము అనునది ప్రాచీన గుణం కాదు. అది గొప్ప ఆయుధము. మనకైతే మరణ శాసనం విధించే మైదానాలు ఇప్పుడు లేవు – అయితే ఒకరోజు మనలో ప్రతి ఒక్కరము ఒక మైదానాన్ని ప్రవేశించవలసి వున్నది – భయం లేకుండా ఈ పుస్తకంలో చెప్పబడిన ప్రతి వ్యక్తి యొక్క గుణాలలో ధైర్యం అనునది గుర్తించవలసిన విషయం. ధైర్యంతో శ్రమను అనుభవించడం నష్టంలో శూన్యంలో ధైర్యంగా వుండడం. భవిష్యత్తును ఎదుర్కొనే ధైర్యం కలిగి వుండటం చివరకు మరణము నిశ్చయమైనప్పటికిని దానిని ధైర్యంగా ఎదుర్కోవడం. ధైర్యం లేకపోయి వుంటే ఎవరూ వారి భయాలను జయించేవారు కారు సమాధానాన్ని పొంది వుండేవారు కారు.

ధైర్యము అనునది జీవితం యొక్క అంతిమ ఘడియలలో చాలా ప్రాముఖ్యమైనది. వాస్తవానికి అది అవసరమైనప్పుడు మనము దానిని తెచ్చుకుంటాము – ముఖ్యంగా మరణ సమయంలో అయితే ప్రతి దినం దానిని మనము అలవరచుకోవలెను. మనలో మనము దానిని కనుగొనలేకపోతే మనచుట్టూ చూసి ధైర్యం తెచ్చుకోవాలి. నా స్వస్థలమైన న్యూయార్క్‌లో స్వార్థ రహితుల కథలు పోలీసు అధికారులు చూపిన సాహసకార్యాలు అగ్ని మాపక దళం వారి పనులు ఇతర రక్షక భటుల సహాయక కార్యక్రమాలు ఇంకా పెరుగుతూనే వున్నాయి. సెప్టెంబరు 11,2001 ఉదంతం జరిగి నెలలు గడుస్తున్నా ఇంకా కొనసాగుతూనే వున్నాయి. రమోనా లాంటి "సామాన్య" ప్రజలు ఇంకా అడుగునే





పడిపోయారు. ఎటువంటి బహిరంగ సంఘటనకు అనుసంధానం చేయబడలేదు. ఇంతకు ముందు తెలియని కొంతమంది కుటుంబాలతో స్నేహితులతో మాత్రమే సంబంధం కలిగి వున్నది ఆమె కథ ఎంతో ఆసక్తికరంగా వున్నది.

అయిదు నెలల గర్భవతియైన రమోలా భవిష్యత్తుకై ఆసక్తితో ఎదురు చూస్తున్నది. లేదా తదుపరి వైద్యుల పర్యవేక్షణ కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఆమె ఆశలన్నా అడియాసలై ఎన్నటికీ తేరుకోని విధంగా ఆమె జీవితాన్ని మార్చివేసింది :

> అది ఒక శుక్రవారం నా భర్త బ్యారి పనిలో వున్నాడు. కాబట్టి నేను పరీక్ష చేయించుకొనుటకు ఒంటరిగా వెళ్ళాను. వైద్యుడు స్కానింగ్ పూర్తి చేసి నన్ను కుర్చీలో కూర్చోమన్నాడు. ఆయన ఏమి చెబుతాడోనని వినడానికి నేను సిద్ధంగా లేను : నా బిడ్డ తలకు సంబంధించిన వ్యాధితో బాధపడుచున్నాడు. ఆ వ్యాధి అర్థం పుర్రె లేదు. అతని తల పై భాగము అసంపూర్తిగా వుండి గర్భంలో వున్నంతకాలం ఏ సమస్య వుండదు కానీ పుట్టిన తరువాత 48 గం॥ కంటే ఎక్కువ బ్రదుకడు.
>
> నేను దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇప్పటికే నేను రెండు అసంపూర్ణ గర్భములను అనుభవించాను. అది గర్భముగా నున్న తొలి రోజుల లోనే గర్భస్రావం జరిగింది కనుక బిడ్డల పరిస్థితిని ఏమీ చూడలేదు. అయితే ఇప్పటి పరిస్థితి విభిన్నంగా వుంది. ఈ బాలుడు స్కానింగ్‌లో బాగుగా అన్నీ అభివృద్ధి చెందిన వాడిలా కనిపిస్తున్నాడు.
>
> ఇంటికి వెళ్ళు వరకు ఏడుస్తూనే వున్నాను. ఆ సమయంలో పా.ని.లో దేవుడు అబ్రహామును తన కుమారుడైన ఇస్సాకును బలి ఇవ్వమని ఆజ్ఞాపించిన సంఘటనను జ్ఞాపకం చేసుకున్నాను. నేను నా కుమారుని చంపడం లేదు. అయితే ఆ బాలుడు బ్రదుకడు కనుక దేవునికే వదిలిపెట్టవలసి వున్నది.
>
> ఇది నేను ఎప్పుడూ భరించని కఠినమైన పరిస్థితి. ఎందుకు ఇలా జరిగింది అని అడగడం మానలేకపోయాను. నేను ఆయనను ప్రేమిస్తున్నానని ఆయన ఇచ్చే బిడ్డలను స్వీకరిస్తున్నానని దేవునికి తెలుసు. అయితే ఆయన ఎందుకు నాకిలా చేస్తున్నాడు ?

ఎలాగైతేనేమి రమోనా కొద్ది సమయంలోనే తన ప్రశ్నకు జవాబు కనుగొన్నది. ఎందువలన ఆమె ఈ భారం మోయాలో తెలియకపోయినా దానిని అంగీకరించాలని నిశ్చయించుకున్నది. కనుక ఆ శిశువును దినములు నిండువరకు మోయాలనుకున్నది. ఆమె ఇది చాలా సులువైన విషయం "దేవుని బహుమానమును గౌరవించాలి" అని అంటుంది.

రమోనా ఒకసారి తన నిర్ణయాన్ని తప్పవలసి వచ్చింది. తన గర్భస్థ శిశువు బరువు 24 వారాల శిశువుగానే వున్నాడు కాబట్టి ప్రభుత్వ చట్టం ప్రకారం దానిని తీసివేయవలసి వుంది – కాబట్టి దానికి ఒప్పుకోవాలని ఆమె వైద్యుడు సూచించాడు. స్నేహితులు నెళవైన వారు కూడా – ఆమె సంఘమైన కాథోలిక్ సంఘం కూడా – దాని గురించి "ఏదో ఒకటి చేయమని" సూచించారు. అయితే ఆమె వారి మాటలను పట్టించుకోలేదు : "నేను ఎప్పుడూ కూడా గర్భస్రావం ఒక పరిష్కారముగా తలంచలేదు. మా డాక్టరు గారికి మా చుట్టూ వున్నవారికి వింత గొలుపునట్లు నా శిశువు ఆ స్థితిలో కూడా బ్రదికి వున్నాడు. దేవుడు ఎంతకాలం వానిని బ్రదికిస్తాడో అంతకాలం వానిని గూర్చి శ్రద్ధ తీసుకుంటాను". అవి వివరించాను.

రమోనా దృక్పథము వాస్తవమైనది. తన నిర్ణయాన్ని నిలుపుకోవాలంటే ఎంతో సాహసం చేయవలసి వుంది. అంతేకాకుండా ఎక్కువ ప్రార్థన చేయవలసి వుంది. ఆమెను జ్ఞాపకం చేసుకున్నపుడు "నా గర్భంలో శిశువు కదలికలు తెలుస్తున్నవి. కొట్టినట్టుగా వున్నది. నన్ను ప్రార్థించమని జ్ఞాపకం చేస్తున్నట్లు వున్నది." ఈ విధంగా నా శిశువు నాకు సహాయపడుతున్నాడు. రమోనాను దేనికోసం ప్రార్థిస్తున్నావు అని అడిగినపుడు తన మానసిక శాంతి కోసమే కాదు గర్భస్రావమే గర్భస్థ శిశువు యొక్క అపరిపక్వతకు పరిష్కారమని చెప్పు వారి కొరకు నా నిర్ణయం నేను నిలుపుకొనుటకు – నా ఈ చిన్న అలక్ష్యం చేయదగిన నమ్మకము విలువైనదిగా భావించడానికి ప్రార్థిస్తున్నాను అని అంటుంది.

ఆమె నిరీక్షణ ఫలించింది. డిసెంబరు మాసంలో తన వైద్యుని దగ్గర పరీక్ష చేయించుకున్న తరువాత అతడు "ప్రాణం పట్ల నీకున్న గౌరవాన్ని నేను అభినందిస్తున్నాను రమోనా" అన్నాడు.





ఫిబ్రవరి 4,2001 న రమోనా ఒక బాలునికి జన్మనిచ్చింది. రమోనా బ్యారీ ఆ బాలునికి ఐజయ – అనే పేరు పెట్టారు.

> అకస్మాత్తుగా చాలా బాధాకరంగా ప్రసవ వేదన పడ్డాను. స్పృహ కోల్పోతున్నట్టుగా వుండింది. గర్భంలో వుంటేనే ఐజయ సురక్షితముగా వుంటాడని నాకు తెలుసు. నా స్నేహితురాలు యేసుక్రీస్తు సిలువలో నున్న చిత్ర పటాన్ని తెచ్చింది. దానిని నేను నాకు కనబడేతా పెట్టుకున్నాను. దాని వైపే చూస్తూ చాలా గంటలు యేసు నాతో కూడా వున్నాడని ప్రార్థించాను.
>
> నేను ఆ బాలునికి జన్మనిచ్చిన తర్వాత రకరకాలైన భావోద్రేకాలు ముసురుకున్నాయి. ఒకేసారి గొప్ప సంతోషం ఎక్కువ దుఃఖము కలిగింది. ఐజయ మామూలు శిశువు కంటే భిన్నమైన వాడిగా కనిపించాడు. వైద్యులు చెప్పినట్లే ఆ బాలుడికి కపాలం లేదు. ఆ బాలుని కళ్ళు పెద్దవిగా ఉబ్బి గర్భం నుండి బయటకు వచ్చినపుడు రాపిడికి గురి అయ్యాయి. అయినా ఆ బాలుడు జీవిస్తున్నాడు, శ్వాసిస్తున్నాడు, కాళ్ళు చేతులు కదిలిస్తున్నాడు. ఆ బాలుడు ఆరోగ్యవంతంగా చూస్తున్నాడు.
>
> ఐజయ యొక్క తోబుట్టువులు ఆ మొదటి రోజు ఆ బాలుడిని చూస్తు ఎత్తుకున్నారు. నా చిన్న కుమారుడు ఆరోగ్యంగా వున్నాడు – వారు వారి చిన్న తమ్మునిలో ఏ విధమైన బేధాలు గుర్తించలేదు – అయితే నా 15 సం॥ కుమార్తె ఆస్పత్రిలోని నా గది నుండి జాగ్రత్తగా బయటకు వచ్చి తన బంధువుతో సహా క్యాంటీన్‌లోకి వెళ్ళిపోయింది. ఆమె నాతో సంభాషించకపోవడం చూచి లోపల ఏదో బాధ పడుతుందని గ్రహించాను. అదంతా అందరికీ తెలిసినా కూడా నేనేమీ ఆశ్చర్యపడలేదు. ఐజయ్య మరణించిన తరువాత నా కుమార్తె ఆ బాలుని పట్టుకుని "అమ్మా నేను ఈ బాలుడిని బ్రదికి వున్నప్పుడు ఎత్తుకోలేదు" అని ఏడ్చింది.

ఐజయ పరిస్థితి రమోనా బ్యారీలు చేయలేనిది ఆస్పత్రి వారు ఏమీ చేయలేదు. వారు అతనిని అత్యవసర చికిత్స విభాగంలోనికి తీసుకెళ్ళి ఇంటికి పంపించారు. ఆ రోజు సాయంత్రమే ఆ బాలుడు మరణించాడు.

నేను ఐజయ కొరకు తోపుడు బండి సిద్ధం చేశాను కానీ ఆ బాలుడు దానిని వినయోగించుకోలేదు – మేము కారు నుండి దిగిన తర్వాత ఆ బాలుని ఎత్తుకోకుండా వదిలి పెట్టలేదు. సాయంత్రం 7.30 గం॥లకు అతని సోదరుడు అతనిని తన చేతులలో పట్టుకుని “అమ్మా ఐజయకు మార్పు కావలసి వుందని అనుకుంటాను” అన్నాడు. అప్పుడు నేను ఆ బాలుడిని తీసుకుని బండిలో వుంచాను. హఠాత్తుగా ఆ బాలుడు కొయ్యబారి పోయి నీలిరంగులోకి మారాడు. ఇలా జరుగుతుందని ముందే చెప్పారు. కానీ ఆ సమయం వచ్చినప్పుడు ఆందోళన చెందాను. వారి నాన్న చేతిలో వుంచుతూ బాలుడిని చంపానేమో అని స్థానిక వ్యాధి గ్రస్థుల పోషణాలయ నెంబరు కోసం వెదికాను. అయితే ఆ స్థితి నుండి నేను బయట పడేసరికి నేను ఎవరిని, ఏమి చేస్తున్నాను, ఏమి మాట్లాడుతున్నానో, వారు తెలుసుకోలేక పోయారు. ఆ తరువాత ఆస్పత్రికి ప్రయత్నించాను. ఐజయ నర్సులైన ఆమె లేక స్యూ ల కోసం అడిగాను. వారు చాలా త్వరగా వచ్చేశారు కానీ అప్పటికే అంతా అయిపోయింది. వారు వచ్చే సమయానికి ఐజయ మరణించాడు.

దాదాపు 20 నిమిషాలు తీసుకున్నది. ఆయన మరణించడానికి ముందు 7 సార్లు శ్వాస గట్టిగా పీల్చుకుని – నిట్టూర్చాడు. మధ్య మధ్యలో ఏ శబ్దమూ జేయలేదు. ఆ తర్వాత ఇక చలనమే లేదు. నేను ఆయన మీద పడి శ్వాస ఆడుతుందా లేదా అని పరిశీలించాను. అది ఏమీ లేదు. అంతకు ముందు ఎవరూ చనిపోవడం నేను చూడలేదు. ఇదే మొదటిసారి నా స్వంత కుమారుడు చనిపోవడం చూశాను. దీనిని ఏను ఎప్పుడూ మరచిపోలేను.

ఐజయ రోగ నిర్ధారణ జరిగిన తర్వాత దేవుని మీద కోపగించుకున్నావా అని అడిగితే రమోనా ఇలా చెప్పింది :

లేదు – అంటే మొట్టమొదట నేను కోపగించుకున్నాను అయితే నాకు తెలిసిన ఒక మత సన్యాసిని సిస్టర్ కాథిరీన్ యేసు నీ స్నేహితుడు.





కొన్ని సార్లు స్నేహితులు పిచ్చిగా మారతారు అయినా నీవు ఆయనకు ప్రతి సంగతి చెప్పాలి – అది కోపం కావచ్చు సందేహం కావచ్చు – ఏదైనా కూడా ఆయనకు చెప్పాలని చెప్పింది. ఆయన నీ జీవితంలో ఇచ్చే ప్రతిదీ బాగా వుంటుందని అనుకోరాదు. ఆమె అలా అన్నప్పుడు దాని గురించి ఎక్కువగా ఆలోచించాను. అప్పుడు నాలో నేను దేవునినే కోపగించుకోవడానికి నీకెంత ధైర్యము ! అని నాలో నేను అనుకున్నాను. ఆయన సృష్టి అంతటికి సృష్టికర్త. నేనెంతటి దానను ?

రమోనా తన నిర్ణయాన్ని పాటించడంలో వైద్యుల సలహాను నిరాకరించి ఐజయను పొందడం ఒక ఆధిక్యతగా భావిస్తుంది. చాలా సంఘటనలు ఆమె దేవుని చిత్తాన్ని నెరవేరుస్తున్నట్టుగా కనిపించాయి. మొదటిగా ఆమె ఐజయ పరిస్థితిని తెలుసుకున్న రోజు ఒక శుక్రవారం – ఆ రోజు కాథోలిక్‌కు మరియమ్మను “బాధల తల్లి”గా జ్ఞాపకం చేసుకుంటారు. రమోనా కూడా దానిని భరించినట్లు గుర్తించింది. రెండవది తన పుట్టిన రోజైన జనవరి 22 “ప్రో–లైఫ్ డే” గా సంఘ కాలెండరులో గుర్తించబడింది. “అందువలననే నేను ప్రాణం విలువ తెలిపేందుకు సాక్షిగా వుండాలని దేవుడు నన్ను ఎన్నుకున్నాడని భావిస్తాను” అని రమోనా అంటుంది.

కొన్నిసార్లు సాహసమైన నిర్ణయాలు తీసుకోవడమనునది వ్యక్తిగత ఒప్పుకోలు నుండి వస్తుంది. రమోనాకు గర్భస్రావం  ఇష్టం లేని విషయం. అయితే మరొకరికి అదే పరిష్కారం కావచ్చు. కొద్ది సమయంలోనే తన నమ్మకాన్ని కుదుర్చుకున్నప్పటికీ క్లిష్ట సమయంలో ధైర్యాన్ని కోల్పోయింది. అయితే ఓర్పు ద్వారా పోరాటం ద్వారా తిరిగి పొందింది. శారీరక అపాయము జరిగినపుడు ఇది వాస్తవము. అలాగే ఒక సవాలుగా విషయాలను తీసుకున్నప్పుడు కూడా ఇది సాధ్యము.

ఏ విధంగా జరుగుతుందో గానీ ప్రతి సాహసము ఒక క్రొత్త విషయాన్ని పైకి తెస్తుంది. ప్రత్యక్షంగా గానీ కొన్ని మార్పుల వల్ల గానీ క్రొత్త విషయాలు ఏర్పడతాయి. ఇది రమోనా విషయంలో ఋజువు అయింది. దాదాపు 10 సం॥క్రితం అదే ఆసుపత్రిలో మరొక తల్లి కూడా కపాలం లేని శిశువును గర్భం ధరించివున్నదని ఆమె కూడా ఆ వార్త వినిన తరువాత కూడా శిశువును పొందాలని నిర్ణయించుకుంది. అయితే రయోనాకు

తనపై తనకు ఎక్కువ నమ్మకం వుండింది మరియు ఆత్మలో నెమ్మది కలిగి వుండింది. అయినా కథ అయిపోలేదు : ఐజయ పుట్టి చనిపోయిన సంవత్సరమే రమోనా ఆస్పత్రి వారు ఆమెను పిలిచి దుఃఖంలో వున్న స్త్రీల గుంపునకు హితోపదేశం చేయమన్నారు.

నా బంధువురాలైన ఆనీ కూడా తన ధైర్యాన్ని కోల్పోలేదు. ఆమె పరిస్థితులు కూడా చాలా భిన్నమైనవి. తూర్పు మధ్య భాగంలో జరుగుతున్న అనంతపోరు ద్వారా బాధపడి దానిని గురించి వార్తా పత్రికలలో చదవడమే మంచిదని తలంచింది. వెస్ట్ బాంక్‌లోని సంస్థవారు సహాయం కోసం అర్థించినపుడు ఆమె బెత్లెహేమునకు స్వచ్ఛందంగా వెళ్ళుటకు సంతకం చేసింది.

చాలా ప్రమాదభరితమైన పరిస్థితిలోకి తాను వెళ్తున్నట్లు ఆనీ గ్రహించింది. నగరంలోని రెండు వ్యతిరేక శక్తుల వలన నిరంతరం ముందుకు వెనక్కు లాగబడి – అవి ఇశ్రాయేలీ రక్షణ దళం మరియు పి.ఎల్.ఒ – ఏదైనా ఎవరైనా ముందుకు కదిలారంటే వారిలోని శక్తి వలననే ముఖ్యంగా రాత్రులలో, తమను రక్షించుకోవడం అంటే గదిలోపల వుండి తలుపు వేసుకోవడమే అయితే వారు బెత్లెహేముకు వెళ్ళడం ఎందుకు ?

ఒకసారి తమ క్రొత్త ఉద్యోగంలో చేరి క్రొత్త ఇంటిలో చేరిన తరువాత (ఆమె ఒక ప్రవేటు గృహంలో గ్రుడ్డివారు మరియు అంగ వైకల్యం గల స్త్రీలను పిల్లలను సంరక్షించే) ఆనీ బెత్లెహేము చుట్టూ వున్న ప్రదేశములకు నడిచి వెళ్ళేది. ఆమె ఇటువంటి వారు ఎంతమంది వున్నారో వారందరినీ తెలుసుకొనుటకు ఈ పోరాటం గూర్చి విని వారికి సహాయం చేయుటకు ప్రయత్నించేది.

ఆనీ జీవితము ఒక మల్లయుద్ధం లాంటి కాబట్టి ఒత్తిడి తప్పకుండా వుంటుందని అంటుంది. ఆమె తుపాకి యుద్ధాలను హెలికాప్టర్ దాడులను చూసింది. కాబట్టి నామాలతో వున్నవారికి ఆమె ఆదరించవలసి వున్నది. అంతం కాదు అనుకున్న యుద్ధానికి వారంతట వారే రాజీనామా ఇచ్చిన వారిని ఆమె కలిసింది. అదే విధంగా బలానికి నిరీక్షణకు సహనానికి మూలస్తంభాలైన వారిని కలుసుకుంది. వారు – ప్రేమగల వారు ధారాళంగా ఇచ్చే వారు క్రొత్త వ్యక్తులకు కూడా ఆతిథ్యం ఇచ్చేవారు పరదేశులకు ఆహారం ఇచ్చేవారు.





ఒకసారి ఆనీ విమాన విధ్వంసకం చేత ఏర్పడిన అగ్ని ప్రమాదాన్ని 46 గం॥ సేపు వీక్షించింది. అది దగ్గరలోని యూదుల పాలస్తీనీయుల గ్రామాల మధ్య జరిగింది. మరియొకసారి ఇశ్రాయేలీయుల యుద్ధ ట్యాంకులు ఆమె ఇంటి సమీపానికి వచ్చాయి.

> ఇక్కడ పరిస్థితులు చేతులు దాటి పోతున్నాయి. ఈ పరిస్థితి చాలా ఆసక్తికరంగా వున్నది... ఎవరు ఎవరిని కాలుస్తున్నారో ఎవరికి తెలుసు. నా కిటికీకి 20 అడుగుల దూరంలో వున్న ఒలీవ తోట గుండా అనేకమైన కాల్పులు జరుగుతున్నవి. గత రాత్రి వేగంగా ఈల వేస్తూ ఏదో వెళ్ళింది. అదైన వెంటనే హెబ్రోను మార్గంలో పెద్ద విస్ఫోటనం జరిగింది. నా గుండె ఆగినంత పని అయింది. మరికొంత సమయం తరువాత చెవులు చిల్లులు పడే శబ్దాలు వినిపించాయి. ఇశ్రాయేలీ టాంకుల నుండి బేర్ జాలలో ఎర్రని బంతులు ఒకదాని తర్వాత ఒకటి నెమ్మదిగా రావడం నేను చూశాను. అవి వచ్చిన వెంటనే పెద్ద శబ్దం రావడం విన్నాను. నా ఇంటికి మూడు ఇళ్ళ అవతల ఒకడు కాలుస్తున్నాడు...
>
> యుద్ధం జరుగుతన్నప్పుడు నాకు గాఢనిద్ర పట్టింది. నేను రాత్రంతా నిద్రించాను. మీరు ప్రార్థన చేసినందుకు కృతజ్ఞతలు. వీటన్నిటి వలన నా సంరక్షణలో వున్న ఒక వృద్ధ స్త్రీ నిస్పృహకు లోనయ్యింది. ఆమెను వైద్యునికి చూపించుటకు అవకాశం దొరకలేదు. ఆమెకు మూడు వారాల క్రితం పెద్ద శస్త్ర చికిత్స జరిగింది. ఆమె వాడుతున్న నొప్పి నివారణ మందులు, రోగ నిరోధర మాత్రలు 10 రోజుల క్రితమే అయిపోయాయి.

ఆమె భద్రతకై విచారిస్తూ ఆనీటిని తాను ఏ విధంగా చేసుకుంటుందోనని ఈ–మెయిల్ లో అడిగాను. ఆమె జవాబు నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. అదేమనగా "నేను వర్ణించలేను గానీ నేను ఆనందంగా సంపూర్ణ శాంతితో వున్నాను. దేవుడు మన ప్రార్థనలు విని జవాబిస్తాడని నేను నిజంగా నమ్ముతున్నాను. ఆయన చిత్తప్రకారం ఆయన చేస్తాడు. అదే నన్ను ఇక్కడ జీవించడానికి శక్తినిస్తుంది. ఒకవేళ నేను శ్రమపడవలసి రావచ్చు. అయితే నేను ఆయన చేతులలో వున్నానని ఆయనే నాకు సమస్తమని నాకు తెలుసు ?

వెస్ట్ బాంక్‌లో చాలా నెలలు వున్న తరువాత ఆనీ కొంత సమయం ఊపిరి

సల్పడానికి తిరిగి వచ్చింది. ఆమె మారిపోయింది. ఒకప్పుడు పిరికిగా, గాభరా పడు వ్యక్తిగా వుండేది ఇప్పుడు ఆమె ఉపశమనం పొందిన స్త్రీ. ఇంతకు పూర్వము జీవితంలోని చిన్న విషయాలు – పెరట్లోని మొక్కలు, సంగీతం, దుస్తులకు అంకితమయ్యేది – ఇప్పుడైతే విశాల దృక్పథం కలిగి వున్నది.

వీటన్నిటి గురించి నేను ఆమెను ఎప్పుడూ అడుగలేదు. వీటి గురించి వ్యాఖ్యానం చేయలేదు. అయితే ఆమె సిగ్గుపడకుండా నాకు వివరించింది. ఒక ప్రత్యేకమైన ఆందోళన సమయంలో యెరుషలేములో గెత్సెమనే తోటలో ఆశ్రయం తీసుకున్నపుడు అక్కడ ఏదో ఒకటి తన జీవన విధానమంతటిని సరిచేసిన అనుభూతిని పొందిందని చెప్పింది.

> నేను విసిగి ఒంటరిగా వున్నాను. నేను ఆలోచించుకొనుటకు నిశ్శబ్దంగా వుండే ప్రదేశం అవసరం. ఒకసారి నేను అక్కడికి వెళ్ళిన అనంతరం నన్ను నేను మరచిపోయాను – నేను యేసును గూర్చి ఆయన పొందిన వేదనను గూర్చి తలపోస్తున్నాను. ఆయన వేదన పొందిన చోటనే నేను కూర్చున్నాను. అక్కడే ఆయన "నా చిత్తం కాదు నీ చిత్తమే" అని ప్రార్థించాడు. అందరూ విడిచిపెట్టిన అనుభవాన్ని పొందాడు. ఎలాగో కాని నాకు తెలియని ధైర్యము బలము నేను పొందాను. ఇక మీదట నా ముందు ఎటువంటి పరిస్థితులు వచ్చినా నేను వెళ్ళగలగనే నిశ్చయత నాలో కలిగింది.

లియో టాల్‌స్టాయ్ తన పత్రికలో మరణం గురించిన ఆందోళనలను వర్ణిస్తూ వాటిని జయించడానికి అలాంటి సంఘటనను వివరించాడు.

> నా తోట అంటే నాకు ఇష్టం. ఏదైనా ఒక పుస్తకం చదవడం అంటే నాకు ఇష్టం. ఎవరైనా ఒక చిన్న పిల్లపై శ్రద్ధ తీసుకోవడమంటే నాకు ఇష్టం. నేను మరణించినపుడు ఇవేవీ వుండవు. అందుకే చనిపోవడం నాకు ఇష్టం లేదు. చావంటే భయం. నా జీవితం అంతా ఇలాంటి ఆశలే వున్నాయి... అలాగైతే ఈ విధంగా భయపడటం వలన రాబోయే వాటిని నేను ఆపలేను. అయితే అవి నాలో వుండి వేరే వాటిపై ఆసక్తిని కల్పించాలి – దేవుని చిత్తాన్ని నేను ఇష్టపడాలి. ప్రస్తుతం వున్న





> పరిస్థితులలో భవిష్యత్తులో కలుగబోయే ఏ పరిస్థితులనైనా నేను ఆయనకు నన్ను నేను సమర్పించుకోవాలి. ఈ విధమైన కోరికలు ఎక్కువగా కలిగినపుడు మరణం గూర్చి నేను తక్కువగా భయపడతాను. నాకు మరణం అరుదుగా సంభవిస్తుందని తలుస్తాను.

నేను వ్రాసినట్టుగా ఆనీ తిరిగి ఇశ్రాయేలుకు వచ్చి బెత్లెహేము పరిసర ప్రాంతంలో పని చేస్తుంది. ఆ సమయంలో గస్తీ కొనేవారు వుండేవారు. రాత్రి అంతా పెంకులను కొలుస్తూ వెలుతురు పొందేవారు. ఆ ప్రాంతంలో విదేశీయులు కొందరు మాత్రమే వున్నారు. అయినా ఆమె ధైర్యంగా వుంది. ఆమె రావడానికి ముందు క్లుప్తంగా "ప్రతిరోజు రక్షణ కోసం నేను ప్రార్థిస్తాను" అని చెప్పింది. మరియు అనేక మంది నా కోసం ప్రార్థిస్తున్నారని నాకు తెలుసు. నేనెందుకు దుఃఖించాలి ? వారందరి ప్రార్థనలు దేవునికి వినబడవా ?

# 15. స్వస్థత

1933 లో మా బంధువు హార్డీ టూబింజన్‌లో చదువుతూ సహ అధ్యాయిని ఎడిత్‌ను కలుసుకుని ప్రేమలో పడ్డాడు. ఒకటిన్నర సం॥ తరువాత ఆల్ప్స్‌లోని చిన్న సమాజంలో సిలంలో వివాహం చేసుకుని కుదురుకున్నాడు. పద్యభాగంలోని చతురతులతో చరిత్రకు, సాహిత్యానికి గల వాత్సల్యమును యౌవన దంపతులు ఒకరికొకరికి సరిపోలేదు. సంతోషంగా వుండేవారు కాదు. ఆ సమయంలో ఎడిత్ గర్భవతిగా వున్నది. వారి ఆనందం చాలా వుండలేదు.

శిశువు జన్మించిన తరువాత ఎడిత్‌కు బాలింత వ్యాధి వచ్చింది. అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి. వ్యాధి రక్తప్రసరణకు ప్రాకింది. శరీర ఉష్ణోగ్రత పెరిగింది. నాడీ వేగవంతమయింది. ఆమె నాడులు వేడిగా వున్నాయి. ఆమె దేహం అంతా వాచిపోయింది. ఆమె మరణిస్తుంది. బాగవుతుందనే నిరీక్షణ లేదు.

హార్డీకి తన యౌవన భార్య పోవడం ఇష్టం లేదు. అది వారి నాన్న అయిన – తాత అయిన పోగొట్టుకోవడం ఇష్టం లేదు. ఎడిత్ పరిస్థితి దిగజారి పోయింది. సిలంలోని వారినందరినీ సమకూర్చి ఆమె పక్షంగా ప్రార్థించారు. ఆయన కూడా తన హస్తములు ఆమెపై వుంచి దేవుని చిత్తమైతే ఆమెను బాగుచేయమని ప్రార్థించాను.

ఎడిత్ నెమ్మదిగా బాగుపడింది. ఆమెకు వైద్యం చేస్తున్న వైద్యుడు కూడా ఆమె ప్రమాదం నుండి తప్పించుకున్నట్లు చెప్పాడు. కొద్ది కాలానికే మరలా ఆమెకు జ్వరం వచ్చింది. మరలా నిస్సహాయ స్థితిలో వుండిపోయింది. ఒకరోజు బాగున్నానని చెప్పేది. తరువాత రోజే తీవ్రమైన అనారోగ్యానికి గురి అయ్యేది.





ఆ సమయంలోనే మా తాతగారు తనకు కూడా ఇంతకు ముందులాగా లేదని గుర్తించాడు. ఎడిత్ ఆత్మ ఆమె ఆరోగ్య పరిస్థితులతో ఊగిసలాడుతూ వుంది. ఆమె చుట్టూ వున్న మనుష్యుల సంబంధాన్ని బట్టి కొన్నిసార్లు ఆరోగ్యంగా కనిపించేది. మరికొన్ని సార్లు తీవ్ర అనారోగ్యంతో వుండేది. వారు నిస్పృహతో లేదా నిరాశతో లేదా అణగానీ స్థితిలో వుంటే ఆమె కూడా స్పృహ లేనంత బలహీనంగా వుండేది; ఆమె చుట్టూ వున్నవారు సంతోషంగా ఆనందంగా వుంటే ఆమె బలం పొందేది. అక్కడ వున్న గుంపు ఏ విధంగా వుందో కొలవడానికి ఆమె శరీరం ఒక కొలమానుగా కనిపించేది.

ఆమె యొక్క ఈ మర్మాయుత స్థితికి చలించి సిలంలోని ప్రజలు ఎడతెగక ప్రార్థించారు. వారి ధ్యేయం ఎడిత్ యొక్క శారీరక ఆరోగ్యం కాదు. వారు ఆమె ఆత్మీయ పోరాటాన్ని అర్ధం చేసుకునేటట్లు వారి కన్నులు తెరువబడాలని జయం పొందకుండా అడ్డగించే ప్రతి శక్తిని గుర్తించి తొలగించాలని ఒక వేళ అవి వారి యొక్క వ్యక్తిగత విధానాలైనా దృక్పథాలైనా సరే. అవి ప్రార్థించేవాడు – ఈ విధంగా దేవుడు కలుగజేసుకుని వారినందరినీ శారీరకంగా ఆత్మీయంగా స్వస్థపరచమని ప్రార్థించేవారు. ఆ సమయంలో మా తాతగారు మనుష్యులు రోగాలను స్వస్థపరిచే వారుగా పరిశుద్ధాత్మ కంటే ఎక్కువగా ఊహించుకుంటే విజయం ఎన్నటెన్నటికీ రాదు. ఆత్మ మాంత్రిక శక్తితో సమానమైనది కాదు. అది స్వస్థపరుస్తుంది కానీ స్వచిత్తలీము చేత కాదు. మిగిలిన మనుష్యులు అది కావాలని కోరుకుంటే శక్తి కనుమరుగై పోతుంది. అప్పుడే పరిశుద్ధాత్మ రోగాలను స్వస్థపరచి దయ్యములను వెళ్ళగొట్టి మరణాన్ని జయిస్తుంది అని వివరించాడు. ఈ విధంగానే ఎడిత్ వ్యాధి స్వస్థపరచబడి కొన్ని వారాలకు ఆమె దానిని జయించింది.

దానినంతటినీ చాలా సం॥ తరువాత మా తల్లిదండ్రులు జ్ఞాపకం చేసుకున్నారు. ఎందుకంటే వారు ఆ సమయంలో సిలంలో నివసించారు. ఎడిత్ చాలా గొప్పగా ఆత్మీయంగా పోరాడిందని వివరించారు – అది ఎలా వుండిందంటే వెలుగుకు చీకటికి జీవానికి మరణానికి మధ్య పోరాటంలా వుండింది. అందువలన ఆమె కోసం మాత్రమే పోరాడలేదు లేదా ఆమె కుటుంబంకోసం పోరాడలేదు. ఎలాగైనా ఆమె జీవించాలనుకున్నది. అంతేకాక తాను జీవించాలనుకున్నది. అంటే ఆమె జీవించడమే

విజయంగా భావించింది. ప్రజలు ఐక్యతతో ఒకే విషయంపై ప్రార్థించినపుడు శక్తి వస్తుందనుటకు అది ఒక సజీవ సాక్ష్యం.

ఆరు దశాబ్దాల తరువాత మా బంధువు ఒకరు ప్రార్థన ద్వారా స్వస్థత పొందుకున్నాడు. 1966 ఫిబ్రవరిలో ఒకనాడు 3 సం॥ క్రితం వివాహం చేసుకున్న మా బంధువు నన్ను నా భార్యను తన ప్రసవానికి పిలుచుకున్నది. సైమన్ అనే శిశువు అందంగా ఆరోగ్యంగా అన్ని విషయాలలో సరియైన విధంగా వుండి 6 పౌండ్స్ బరువు వున్నాడు. మొదట అలా వున్నాడు కానీ కొన్ని గంటలలోనే శ్వాసించడం కష్టంగా మారింది. ఆక్సిజన్ తీసుకుని వచ్చారు. అంబులెన్స్ పిలిపించారు. (గ్రామ ప్రాంతంలో జననం సంభవించింది). ఆసుపత్రికి వెళుతున్నప్పుడే శిశువు నీలిరంగులోకి మారాడు.

ఎక్స్‌రేలన్నీ డాక్టర్లు భయపడే విషయాన్నే నిర్ధారించాయి. సైమన్ యొక్క రెండు ఊపిరి తిత్తులు జబ్బుపడ్డాయి. ఒకవేళ ఆ బాలుడు బ్రదికినా చెవుడు, గ్రుడ్డితనం వస్తుందని ముందే చెప్పారు. లేదా మెదడు చెడిపోతుంది.

డాక్టర్ల మాటలు వ్యర్థములని బాలుని అంతము ప్రారంభం అయిందని భయపడుతూ సైమన్ తల్లిదండ్రులు వేదనతో నిరుత్సాహంతో స్పర్శలేని వారిలా తయారయ్యారు. అయితే చాలా కాలం అలా వుండలేదు. దేవుని వైపు తిరిగి సైమన్‌ను స్వస్థపరచమని దేవునిని ఎందుకు అడుగకూడదు ? అపజయాన్ని ఎందుకు అంగీకరించాలి ? సైమన్ డాక్టర్లకు తెలియని విషయాలు దేవునికి తెలుసు. మరియ సైమన్ తనంతట తాను వదిలించుకోవడం లేదు. తీగెలు, సూదులు, పైపులు మరియు లైట్ల మధ్య శ్వాస కోసం ఉపయోగించిన  పరికరం శబ్దంతో అతడు ఇంకా ప్రాణం కోసం పోరాడుతూ తన్నుకుంటున్నాడు.

సైమన్ తల్లిదండ్రులు ప్రార్థించారు కానీ అతని పరిస్థితి దిగజారి పోయింది. సాయంత్రానికి ఆయన ఊపిరితిత్తుల నుండి రక్తస్రావం జరుగుతుందని రక్త మార్పిడి యొక్క అవసరత ఏర్పడింది అదే రోజు రాత్రి రక్తపీడనం తగ్గిపోయింది. డోపోమైన్ అనే శక్తివంతమైన ఔషధం ప్రారంభించారు. అయినా ఆయన ప్రాణం త్రాసులో వ్రేలాడుతూ  వుంది. 10 మైళ్ళ దూరంలో వున్న మరొక శక్తి బయటకు వచ్చింది : మా సంఘంలోని డజన్లకొద్ది మంది యొక్క ప్రార్థనలు. అనంతంగా త్వరత్వరగా అవి





జరుగుతున్నాయి : ఒకరి తరువాత ఒకరు సైమన్ కోసం ప్రార్థిస్తున్నారు. ఆయన పక్షంగా విజ్ఞాపన చేయడానికి పథకాలు వేస్తున్నారు. అదే సమయంలో సైమన్ తల్లిదండ్రులు మరికొందరు స్నేహితులు ఆసుపత్రిలో శిశువు చుట్టూ వుండి ప్రార్థనలు కొనసాగిస్తున్నారు.

అర్ధరాత్రిలో సైమన్ హఠాత్తుగా మూలవైపుకు తిరిగాడు. ఉదయం 5 గం॥లకు ఆక్సిజన్ వాయువు క్రిందికి పంపారు. ఆమె వైద్యుడు “నా దేవా ఈ ప్రజలు ఏ విధంగా ప్రార్థించాలో నేర్చుకోవాలి. ఆయన ఎందుకు ఇంకా ఈ లోకంలో వున్నాడో నేను వివరించలేను” అన్నాడు. మరియొక వైద్యుడు ఇంకా కఠినంగా వున్నాడు. “నీ కుమారుడు మరణించ వుండవలెను” అని అవిశ్వాసంతో ఆమె తలను కదిపాడు.

తరువాత దినాలలో నిపుణుల యొక్క సూచనల ప్రకారం రావలసిన అడ్డంకులు రాకుండా సైమన్ ఆరోగ్యము కుదుట పడి ఆ ఆసుపత్రి నుండి బయటకు వచ్చాడు. ఈ రోజు అతడు నరాల సంబంధంగా ఎలాంటి వ్యాధి లేని 5 సం॥ బాలుడు.

సైమన్ కథ ఎడిత్ కథలాగా ప్రార్థనా శక్తికి గుర్తుంచుకోవలసిన సాక్ష్యం. నాటకీయంగా వారి కథ వ్యక్తిగతమైనది. ఈ దినములలో వ్యాధి బాగుపడటం విజ్ఞాపన ప్రార్థనలు ఒకదానికొకటి స్వస్థత ప్రార్థన ఒకేసారి చెప్పబడే అంశాలుగా వున్నాయి. వాటి గురించి చాలా మామూలుగా మాటలాడుకుంటున్నాము. ప్రతిసారి ఆసక్తికరంగా వుంటున్నాయి. చాలా మంది వాటిని ఆశ్చర్యంతో వలలాగా చుట్టబడినదిగా తలంచుచున్నారు.

అయినా మత్తయి సువార్తలో చెప్పబడిన మాట ప్రకారం ప్రార్థన స్వస్థతల మధ్య సంబంధం విడదీయరానిది : “అడుగుడి మీకు ఇవ్వబడును, వెదకుడి మీకు దొరుకును తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతి వానికి ఇవ్వబడును. వెదుకు వారు కనుగొనును తట్టు వానికి తలుపు తీయబడును.

స్వస్థత అనుభవించిన ఎవరికైనా లేదా ఇతరులు స్వస్థత పొందుట చూచిన వారెవరికైనా యేసు చెప్పిన ఈ మాటలు వాగ్దానమే కాదు గ్రహించలేని వాస్తవము. మరోవిధంగా నమ్మని వారికి విసుగు పుట్టిస్తాయి. భాగస్వామి కోసం లేదా తల్లిదండ్రుల కోసం లేదా బిడ్డల కోసం దినాలపేరిట ప్రార్థించి కూడా పొందలేకపోతే ఎలా ?

ఒకవేళ ప్రార్థించినపుడు స్వస్థత నొంది తర్వాత చనిపోతే వారి పరిస్థితి ఏమి ? (ఈ పరిస్థితులు ఎడిత్‌కు సంభవించినవి. 8 సం॥లు ఆమె మరణంతో పోరాడిన తరువాత అపెండిక్స్ పగలడం వల్ల ఆమె మరణించింది).

అటువంటి ప్రశ్నలకు జవాబివ్వవలసి వచ్చినపుడు నా దగ్గర సమాధానాలు లేవు. కానీ నా దగ్గర కొన్ని ఆలోచనలు వున్నాయి. మొదటిది ఒకరి నిరీక్షణలను అద్భుతాలపై వేయడం మరియు ఆశ్చర్యములను వారి నిరుత్సాహములపై మోపడం. ఆశావాదం అనునది శక్తివంతమైన ఔషధం, కానీ అది ప్రకృతి నియమములను గానీ దేవుని చిత్తమును గానీ చేయలేదు. మనము విశ్వాసంతో ప్రవర్తించినప్పుడు అద్భుతాలు జరుగుతాయి అనునది నిజం. కానీ స్వీడెన్ ఆలోచనకర్త అయిన డ్యాగ్ హామర్స్‌క్‌జోల్డ్ ఒకసారి గమనించినట్టు, పరిణామ మేమంటే జరిగే పరిస్థితులకు మనం వ్రేలాడటమే, మనము "అద్భుతములు చేయుటకు శోధించబడతాము అది మన నిరీక్షణకు ఆధారం... మరియు విశ్వాసమును గురించిన నమ్మకాన్ని కోల్పోతాము."

ఇంకా, మన ప్రార్థనలను గురించిన స్పష్టమైన ప్రభావాన్ని గురించి అవసరం లేదు. మనము ఇంకా దేవుని వైపు తిరిగి ఆయన మన ప్రార్థనలను వింటున్నాడని మనం నమ్మాలి. అలా చేయడం వలన మన ప్రార్థనలో మనం అలవాటుగా ఆయనకు మనం చెప్పే మన సమస్యలు మరియు కోరికలు మాత్రమే కాక, 'ఆయనకు మాట్లాడించుట' చేత ఆయన చిత్తమును తెలుసుకోవడంలో మనం కృతార్థులం కావాలనే విషయమును మనం మరచిపోకూడదు.

చివరగా, మనం ఆశించిన రీతిగా స్వస్థపరుస్తూ దేవుడు మన ప్రార్థనలకు ప్రతిస్పందించక పోవచ్చు మరియు మనం అడిగే ప్రశ్నలకు మనం ఊహించిన విధంగా జవాబు ఇవ్వకపోవచ్చు అని మనం గుర్తించాలి. ఎ గ్రీఫ్ అబ్సర్ల్డ్ అనుదానిని వ్రాస్తూ, సి.ఎస్, లీవస్ ఇలా వ్రాశాడు, "నేను కొన్ని ప్రశ్నలు దేవునిని అడిగినపుడు నాకు సమాధానం రాలేదు. కానీ ఒక ప్రత్యేక రకమైన 'జవాబు లేదు'. అది తాళం వేయబడిన తలుపు కాదు. అది మౌనంగా జాలితో కూడిన చూపు. ఆయన నిర్లక్ష్యంతో కాకుండా ప్రశ్నకు జవాబిస్తున్నట్టుగా వుంది. ఏ విధంగా అంటే 'శాంతి, నా కుమారుడు, నీవు అర్థం చేసుకోలేవు'.





లెవిస్ కొనసాగిస్తూ "అశాశ్వతమైన మానవుడు దేవుడు జవాబు ఇవ్వలేని ప్రశ్నలు అడగగలడా ? చాలా సులభంగా నేననుకుంటాను... ఒక మైలులో ఎన్ని గంటలున్నాయి. పసుపురంగు చతురస్రంగా వుంటుందా ? గుండ్రంగా వుంటుందా ? చాలా మట్టుకు మనం అడిగే సగం ప్రశ్నలు ఇలాంటివే – సగం ప్రశ్నలు వేదాంతం గూర్చి పదార్థ సంబంధమైన సమస్యల గూర్చి – ఇలాంటి ప్రశ్నలే వుంటాయి" అని అన్నాడు.

అధునాతన దృక్పథం ప్రతి వ్యాధిని బాగు చేస్తాడు అని నమ్మి మనం చాలా కష్టపడి చూసిన ఇది అంగీకరించలేని ప్రాముఖ్యమైనదిగా వున్నది. స్వస్థత కార్యంలో వ్యాధి కంటే చికిత్స ముఖ్యమైనది. అది ఖచ్చితంగా ఎలా చెప్పగలము ? ఒకటి ముగిసి మరొకటి ఎక్కడ ప్రారంభమవుతుంది ? ఒక్కోసారి మొదలు తుది ఒకే చోట జరగవా ? ఒక మూర్ఖుడు దిక్కులేని వాడు దురదృష్టవశాత్తు బాధాకరమైన సంఘటనల ద్వారా సాత్వీకుడిగా ప్రేమగల వాడిగా మారినపుడు అతనికి కీడు కలిగిందా ? స్వస్థత కలిగిందా ? మనం కూడా మన ఆలోచనలకు చాలా పరిమితమై వుంటున్నాము. స్వస్థత అనగానే శారీరకమైనదిగా భావిస్తాము.

సంపూర్ణత్వము స్వస్థత అనునది మరణ సమయంలోనూ జీవిత కాలంలోనూ జరుగుతాయి. వీటిని ఏళ్ళు నిండిన వృద్ధుని యెడల మరణానికి సిద్ధపడిన వ్యక్తి యెడల అంగీకరించడం కష్టమైన పని. జాక్ అనే యౌవనస్థుడు తీవ్రమైన కాన్సర్ సోకినపుడు సంఘమంతా దేవుడు అతనిని స్వస్థపరచాలని తిరిగి ఆరోగ్యవంతునిగా చేయాలని ప్రార్థించారు. జాక్ ఉన్నతమైన వైద్య చికిత్సను స్థానిక యూనివర్సిటీ ఆసుపత్రిలో చాలా సం॥లు పొందాడు. తన కోసం ప్రార్థించేవారి నమ్మకాన్ని సవాలు చేస్తూ కాన్సర్‌తో పోరాడాడు. ఒక పరిస్థితిలో పాపపు ఒప్పుకోలు కూడా జరిగింది. మరలా ఒక నెల తరువాత ఆరోగ్యం క్షీణించింది. కొన్ని వారములలోనే అతడు మరణించాడు.

జాక్ చనిపోవడానికి ముందు అతని కుటుంబంతో మాటలాడినప్పుడు వారు సంఘము ఆయన స్వస్థత కోసం ఎడతెడక ప్రార్థించినా నమ్మకంగా పరిచర్య చేసినా వారి శ్రమ తక్కువ కాలేదు – కొన్నిసార్లు పరిస్థితి తీవ్రంగా వుండేది. తన సన్నిహిత స్నేహితులు జాక్ దీనిలో నుండి బయట పడతాడు అని చెప్పినపుడు కానీ దానికి

వ్యతిరేకంగా జరగడం నిజమయింది అని తమ మనసు రూఢీ పరుస్తున్నప్పుడు వారు ఎలా స్పందించాలి ? వారితో పాటు దేవుని యందు 'నమ్మిక వుంచండి' అని చెప్పి వారి మాటల్లో విశ్వాసం వుంచకుండా వుండాలా ? ఏం చేయాలో తెలియక "జాక్ ఏం జరిగినా నీవు సిద్ధంగా వున్నావా – శారీరకంగా స్వస్థపడటమే కాదు చనిపోవడానికి కూడా నీవు సిద్ధమా" అని గట్టిగా అరిచాను. నా ఉద్దేశ్యం ఏమిటంటే బాగుపడటం అంటే లేదా స్వస్థత పొందడం అంటే ఆయన ఎక్కడికో వెళ్ళడం కాదు. ఆయన వ్యాధి ఎంత మాదిరి పోయిందంటే ఆయన ఒకటి లేక రెండు వారాలకంటే ఎక్కువగా బ్రదుకడనేది ఖచ్చితం. ఇప్పుడు ఆయన మనసు వేరే విషయాలకు తొలగిపోవడానికి సమయం కాదు...

తీవ్రమైన పోరాటం తరువాత తను ఎదుర్కోవలసిన వాస్తవమైన సమస్య అతడు మరణించడం. అని నిర్ణయించుకున్నాడు. నమ్మకంగా షరతులు లేకుండా దేవుని చిత్తాన్ని అతడు అంగీకరించాలి. అది ఏమైనా సరే. కొన్ని రోజుల తరువాత ఇంకా పరిస్థితి దిగజారిపోయింది. అయినా ఆయన ఆందోళన చెందలేదు. ఆయన మరణిస్తున్నాడు కానీ మరణిస్తున్నట్టు లేదు. ఆయన నుండి వచ్చే శబ్దాలు ఏలు రకాలుగా వున్నాయి – స్వస్థత జరుగుతుంది అనే సుదీర్ఘ ఆలోచన ఇప్పుడు లేదు.

ఆంతర్యంలో జాక్ తప్పుపట్టలేని మార్పు పొందుతున్నాడు. తన గురించి తాను ఆలోచించడం లేదు. ఇతరుల గురించి ఆలోచిస్తున్నాడు. బాగా మెత్తబడ్డాడు. ఇరవై వయసులో వుండే బాధించే గుణం లేకుండా చిన్న బిడ్డల వంటి మనసు ఏర్పడింది. యేసుక్రీస్తు దేవుని రాజ్యం చేరాలంటే చిన్న బిడ్డల వంటి మనసు వుండాలన్నాడు.

జాక్‌లో ఈ మార్పు అంత సులభంగా ఏ వెల చెల్లించకుండా రాలేదు. లేదా తను పొందిన స్వస్థత సులభంగా కొన్నింటికి వీడ్కోలు చెప్పుట ద్వారా కలుగలేదు. ముఖ్యంగా అతని తల్లికి ఆమె చాలా కష్టంగా అరుదుగా మాట్లాడేది. "ఎవరైనా సమీపస్థులను నీవు కోల్పోయినప్పుడు ముఖ్యంగా అతడు బాగుగా తిరగడం చూసి ఇప్పుడు అచేతనంగా వుండే పరిస్థితి చూడాలంటే ఆ బాధ ఆ గాయం వర్ణించలేనిది. అటువంటి పరిస్థితి నుండి నేనెలా బయట పడ్డానో నాకు తెలియదు." అని చెప్పింది. ఆమె భర్త కూడా "జాక్ మరణం ఒక ఓటమి. అతని కాన్సర్ విజయవంతంగా చికిత్స





చేయబడలేదు. అయితే అతనికి మనశ్శాంతి వుండింది. ఆ విధంగా అతడు స్వస్థపడ్డాడు అని చెప్పినపుడు ఆమె అంగీకరించింది.

వారి దుఃఖానికి అతీతంగా జాక్ తల్లిదండ్రులకు కూడా స్వస్థత కలిగింది. తరువాత అతని తండ్రి "జీవితంలో ఎగుడు దిగుడులు వుంటాయి. కొన్నిసార్లు మనం విడిపోతాము మరికొన్ని సార్లు కలుసుకుంటాము. మేము మా కుమారునితో కూడా గడిపిన చివరి రాత్రి మా జీవితాలనే మార్చేసింది ఆఖరికి "మరణం అనుని భయపడవలసిన అవసరం లేనిదని గ్రహించాను. అదే చివరి శత్రువు కావచ్చు కానీ జీవితానికి అంతం కాదు" అని అన్నాడు.

# 16. శ్రద్ధ వహించుట

కార్ల్ అవే 89 సం॥ వయసు గల వ్యక్తి వృద్ధాప్యంతో తిరుగబడ్డాడు. దానికి కారణం అతనిపై శ్రద్ధ చూపడం అంత సులభం కాదనే విషయమే. అతడు ఒంటరిగా నడవటం సురక్షితం కాదని తెలిసినా అతనిని ఒంటరిగా నడవనీయక పోతే ఆందోళన చెందుతాడు. ఆయన వినికిడి మందగించినందువలన నీవు చెప్పినది ఆయనకు వినబడక పోయినా ఆందోళన చెందుతాడు. ప్రతి ఒక్కరూ అతనిని ప్రేమతో చూసుకుంటారు. అతని నర్సు వీధిలో అతనిని చక్రాల బండిలో తిప్పే సమయంలో పొరుగువారు వారు చేస్తున్న పనిని ఆపి అతనిని పలుకరించుటకు వచ్చేవారు. ఆడుకునే చిన్న పిల్లలు కూడా పరుగెత్తుకుంటూ వచ్చి కరచాలనం చేసి తోటలోని పూలుకోసి ఇచ్చి ఆ రోజు జరిగిన సంగతులు ముచ్చటించేవారు. జర్మనీ భాష మాసలో సంతోషంగా 'జ-జ' అనేవాడు. యౌవనస్థులు కూడా ప్రేమించే వారు ఎందుకంటే వయోబేధం లేకుండా "యౌవన కార్యకలాపాల"తో వారితో కలిసి వుండేవాడు. వార్తా పత్రికలు చదివి ఏం జరుగుతుందో తెలుసుకునేవాడు. వారితో చదివించుకుని ఆసక్తిగా వినేవాడు. ప్రస్తుత పరిస్థితులను గురించి వారి అభిప్రాయాలను తెలుసుకునేవాడు.

కార్ట్ తనపై చంపించే ప్రేమతో తృప్తి చెందేవాడు కాదు. అతని బాల్యము చాలా కఠినంగా దొర్లింది. చిన్నతనంలోనే తల్లి మరణించింది. క్రూరమైన అతని తండ్రి నుండి అతడు పారిపోయి వచ్చి ఇంత వాడయ్యాడని ఆశ్చర్యపడడు. గుర్తించదగిన విషయం ఏమంటే అతడు తన జీవితంలో చివరి దినాలను చేరేకొద్దీ అతడి చిరచిరలాడే వ్యక్తిత్వం బయటపడింది. కొన్నిసార్లు తన పరుపులోనే వుండి తనపై శ్రద్ధ చూపేవారిని





(అతని పిల్లలు, మనుమలు, మనుమరాండ్లు) ఆ రోజంతా ఏదైనా అభ్యంతరం కలిగించి వుంటే క్షమించమని నిద్రపోయే సమయంల అడిగేవాడు. "నేను కోపపడినందుకు విచారిస్తున్నాను. దయచేసి నన్ను క్షమించండి" అనేవాడు. అతడు తన 90వ సం॥ తన కుటుంబం అంతా 70 ఏళ్ళ అతని భార్య ఇర్మా తన చుట్టు వున్నప్పుడు నెమ్మదితో మరణించాడు.

మొట్టమొదట కార్ల్ యొక్క వృద్దాప్యం సామాన్యమైనదిగా వుండినది - బంగారు సం॥లుగా పిలువబడే వృద్ధాప్యం ఎలా వుండాలో అనేదానికి సంపూర్ణమైన ఉదాహరణగా చిత్రపటంగా వుంటుంది. ప్రతి ఒక వృద్ధుడు కలిగి వుండవలసిన శ్రద్ధను అతడు అనుభవించి అదృష్టవంతుడయ్యాడు. ఎందుకంటే వాస్తవానికి చాలా మందికి ఆ అదృష్టం వుండదు. విచారమేమంటే భయము నిర్బంధ జీవితము సామాన్యమైనవే. ఒంటరి తనాన్ని మౌనాన్ని ఛేదించడానికి ఎప్పుడూ టి.వి. వుండాల్సిందే. సామాజిక రక్షణ లేకపోతే మిగిలిన వేరే వయసు వారిలో లేని పేదరికం వీరిలో వుంటుంది.

రెండు మూడు తరాలకు ముందు ప్రజలు తమ జీవిత కాలమంతా ఒకే ప్రదేశంలో వుండేవారు. వారికి సంతానం కలిగి వృద్ధులైన తరువాత వారి ఇంటిలోనే వారి కుటుంబ సభ్యులు సంఘం అంతా చుట్టూ చేరినపుడు మరణించేవారు. అయితే నేటి సమాజంలో చాలా రకాలైన చేరినపుడు మరణించేవారు. అయితే నేటి సమాజంలో చాలా రకాలైన ప్రజలు - అర్ధ రహితమైన ప్రయాణాలతో గుర్తించబడుచున్నారు - ఒక ప్రత్యేకమైన సమాజానికి చెందిన వారు అనే గుర్తింపు కోల్పోతున్నారు. నేడు వృద్ధులు వారికున్న కొద్ది పాటి సంబంధం కూడా మధ్య వయసులోనే కోల్పోయి ఒంటరిగా వృద్ధాప్యంలోనికి ప్రవేశిస్తున్నారు.

ఒక నర్సింగ్ హోంలో పనిచేసే నాకు తెలిసిన ఒక యౌవనస్థురాలు చనిపోతున్న ఒక వ్యక్తి కుటుంబం వారు సిబ్బందిని రాత్రులలో తమను పిలువవద్దని హెచ్చరిక చేయడం క్రొత్తేమీ కాదు అంటుంది. ఒకరి తండ్రి ఆ రాత్రి చనిపోవచ్చని అతనికి చెప్పడానికి అతనిని పిలిచినపుడు "నేను నిద్రిస్తున్నప్పుడు నన్ను పిలువవద్దు. నీవు చెప్పాలనుకున్నది ఉదయకాలంలో మాత్రమే పిలిచి చెప్పు" అన్నాడు.

ఇటువంటి కఠినమైన బండబారిన హృదయాలు వుండుటకు కారణాలు

తెలుసుకోవలసి వుంది : బంధుత్వం చెడిపోయి వుండవచ్చు. ఒంటరిగా వుండవచ్చు చాలా కాలం నుండి శారీరకంగా వేరుపడి వుండవచ్చు. 1990 మధ్య ప్రాంతంలో మదర్ థెరిసా యునైటెడ్ స్టేట్స్‌ను దర్శించినపుడు మా దేశస్థులు వృద్ధులతో సంబంధం పెట్టుకోకుండా చూసే విధానాన్ని చూచి దిగ్భ్రాంతా చెందారు. ఆమె దర్శించిన ఒక ప్రదేశములో వారికి ఏ విధమైన లోటు లేదు – ఆహారం, ఔషధం, నర్సులు సుఖంగా వుండే సామగ్రి, వినోదము మొ॥ నవి – ఆమె వారి యొక్క విసుగు, శూన్యత ఆయాసపడే పరిస్థితి, వారి తిరస్కారం ఎల్లప్పుడూ తలుపు వైపు చూడటం కూడా వివరించారు. ఆమెకు "ప్రతిరోజు 'ఇదే' తంతు వారు వారి కుమారుడు గానీ కుమార్తె గానీ వచ్చి దర్శిస్తారని వేచివుంటారు. వారు మరువబడ్డారని బాధపడుతూ వుంటారు". అని నర్సు చెప్పిందని అన్నారు.

ఇలాంటి సంస్థలలో వున్న వృద్ధులను గూర్చి శ్రద్ధ తీసుకోవడం సులువే. కానీ దాని పరిష్కారానికి ఎన్నో కారణాలు సవాలుగా నిలుస్తాయి. వృద్ధులైన తల్లిదండ్రులతో ఎవరితో మాటలాడినా ముఖ్యంగా స్వతంత్రంగా జీవించలేని వారెవరైనా ఎదుర్కొనే అనేకమైన సమస్యలు స్పష్టమవుతాయి. ఎవరూ కూడా వారి తల్లి గానీ తండ్రి గానీ ప్రేమ లేకుండా క్రూరంగా చూడబడాలని వ్యక్తిత్వం లేని వాతావరణంలో వుండాలని కోరుకోరు గానీ వారికున్న బరువు బాధ్యతలు పని చేసే వేళలు ఉదయం నుండి సాయంత్రం వరకు – వారిని ఆ విధంగా సంస్థలలో ఉంచడానికి కారణమని అవగాహన అవుతుంది. అందుకే చాలా కాలము వారు ఆ విధంగా వుండవలసివస్తుంది. మరి కొందరికి డబ్బు లేదా సమయం లేదా స్థలము లేదా శక్తి లేకపోవచ్చు లేక నాలుగూ లేకపోవచ్చు.

ఒంటరిగా జీవించే వృద్ధులకు ఇంట్లో జీవించడం సుఖంగా వుండకపోవచ్చు. వారి కోసం వారి కుటుంబం అంతా శ్రద్ధ తీసుకుని వారి ఇంటిలోనే ప్రేమిస్తున్న జోన్ లాగా అనేకమైన సవాళ్ళను ఎదుర్కోవలసి వస్తుంది – అతను మంచంలో నున్న తండ్రితో ఏర్పడిన అనుబంధాన్ని ఈ విధంగా ఒప్పుకుంటాడు :

> మొట్టమొదటి సారిగా వ్యాధిగ్రస్థుడైన కుటుంబ సభ్యున్ని పరామర్శించడం ఎంత శ్రమతో కూడినదో ఎంత చమటోడ్చి పని





> చేయాలో ఊహించలేము. నేను మీ ఇంట్లో వుండను – నాకు నా స్వంత ఇల్లు స్వంత కుటుంబం వున్నది అని చెబుతారు. అయితే నేను నాకు వీలున్నప్పుడంతా నా తండ్రితో సమయాన్ని వెచ్చిస్తాను. అందువలన పరామర్శించడం అంటే ఏంటో నాకు అర్థం అయింది.
>
> మా నాన్నగారు వయోవృద్ధుడే గాక నిమోనియాతో "యాత్ర ముగించారు". అయితే అది క్రమక్రమంగా జరిగింది. రోగము దినాల నుండి వారాలుగా, నెలలుగా మారి ఎప్పుడు బాగవుతారా అనుకున్నాము కానీ బాగుకాలేదు. ఆయన బాగుపడేటప్పుడు మరలా జ్వరం వస్తుంది మరలా రోగ నిరోధక మాత్రలు వేసుకోవలసి వస్తుంది.
>
> చివరగా అప్పటికే చాలా రోజులయ్యాయి. 24 గంటలు నర్సులు అవసరమని గుర్తించి ఆ విధమైన ఏర్పాటు చేశాము. అయితే ఆయన చాలా వేగంగా కృంగిపోయి చాలా బలహీనపడ్డాడు. అది ఆయన ఆఖరి పరిస్థితి అని వైద్యులు చెప్పారు. ఏమి జరుగబోతుందో తెలుసుకొనుటకు మా మనసులు ఆరాటపడుతున్నాయి. మరణంలో భాగంగా వుండవలసిన వీడ్కోలు పరిస్థితులకు ఎక్కడా ఏకాంతం దొరకడం లేదు. ఎప్పుడూ వుండే నర్సుకు చెప్పవలసిన అవసరత ఏర్పడింది. నాన్న అంటే నాకెంత ప్రేమో ఆయనకు ఎలా చెప్పాలి. అలా చెప్పినట్లయితే డాక్టరు గారు చెప్పింది నిజమని అంగీకరించడం కాదా. నేను ఏకాంతంగా విలపించాను.
>
> మా కుటుంబంలోని పరిస్థితులు సంబంధాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే తిరుగబడినట్టుగా వున్నాయి. అంతకు ముందు నాన్న అమ్మకోసం ఎదురు చూసేవాడు. ఇప్పుడైతే ఆమె ఆలనా పాలన కోసం ఎదురుచూస్తున్నాడు. ఆసుపత్రిలో వారి యొక్క మంచము 50 సం॥లు పరుండిన మంచము వేయబడింది. ప్రతి చోట ఉమ్మివేయబడింది. ఆక్సిజన్ వైర్లు నీళ్ళు త్రాగిన గ్లాసులు ముట్టుకోని ఆహార పదార్థాల గిన్నెలు ఆ గదిలో వున్నాయి.
>
> డాక్టరు గారి అనుమతితో రక్త పరీక్షలు పరుపులు మార్చడం స్నానం

చేయించడం ఇవన్నీ జరుగుచున్నాయి. కొన్ని గంటలు మాత్రమే నాన్నగారు నెమ్మదిగా వుంటున్నారు. బాహ్యమైన ఈ ఆటంకాలే కాక శ్వాస అందక పోరాడుతున్నాడు. సుఖం లేదు దుప్పట్లను లాగివేయడం తలగడలు పడవేయడం కాళ్ళు ఎక్కువగా కదిలిస్తూ అసహనంగా వున్నాడు. ఆమెకు ఏ విధంగానూ ఉపశమనం కలిగించలేనని అనిపించింది. ఆయన గాఢనిద్రకు పోయేలోపు శ్వాస అరుదుగా తీసుకుంటున్నాడు.

నాన్నగారు మరణించలేదు. ఆయన జీవానికి మరణానికి మధ్య వ్రేలాడుతున్నాడు. త్వరగా కోలుకోలేదు. ఇప్పుడు కొంత శారీరకంగా బలంగా కనిపించినా 24 గం॥ శ్రద్ధ అవసరం. ఆయన ఇంతకు ముందు జీవితంలో అలవర్చుకున్న అన్ని రకాల శ్రద్ధ తీసుకోవడం కష్టంగా వున్నది. వైద్యులు ఇచ్చిన భరోసా రావచ్చు కానీ సమయము దానిని వ్యర్థం అని నిరూపిస్తుంది.

ఈ వ్యాధికి ముందు నాన్నగారు తన జీవితాన్ని నియంత్రించుకున్నాడు. ఇప్పుడైతే అంత శ్రద్ధ అవసరం లేదు కానీ అలానే చేయాలని ఆశిస్తాడు: ఆయనను వాహనంపై తిప్పాలంటే చాలా చల్లగా వుంది; అతని నర్సు కొన్ని క్షణాలు కనిపించకపోతే ఆమె రాకకోసం గడియారం చూస్తూ వుంటాడు; ఉదయము 3గం॥ అయితే స్నానానికి టైం అయిందని అనుకుంటాడు. ఆయనను మరలా నిద్రపుచ్చడము అసాధ్యము. ఒకరోజు నేను ఆయన వాడిపోయిన చర్మంపైన నూనె రాయాలనుకున్నాను. "చాలా జిడ్డుగా వుంది". అన్నాడు కాబట్టి నేను సీసాను పక్కకు పెట్టేశాను. కాలం గడుస్తున్న కొద్దీ ఆయన నొప్పులు తీసివేయలేను అని చెప్పవలసి వస్తుంది. అందువలన నేను వున్నా కూడా నా పనులు ఏవీ అతనికి ఉపశమనం కలిగించలేవని నమ్మకాన్ని కలిగిస్తున్నాయి.

జోన్ తన తండ్రికి సహాయం చేసే సదవకాశం వచ్చిందని భావిస్తుంది. కానీ కొన్న సమయాలలో తానేమీ చేయలేననే భావనకు వస్తుంది. ఆమె ప్రేమ లేకుండా ఏ కుటుంబం





కూడా బద్ధికగా వుండలేదనే నిర్ధారణకు వచ్చింది. తప్పించుకోలేని ఒత్తిడులు కుటుంబంలో కలతలు రేకెత్తిస్తాయి తప్ప కూల్చలేవు.

అటువంటి సందర్భాలలో తలెత్తే సవాలులు ఒక కుటుంబాన్ని పరిచర్య చేసే కుటుంబంగానూ చివరగా పరిరక్షించే కుటుంబంగా లేక విశ్రాంతి గృహంగా మారుస్తాయి. అందువలన సిగ్గుపడవలసిన అవసరం లేదు. ఎవరైనా తీవ్రస్థాయి పరిస్థితులలో వున్నవారికిని పరిచర్య చేస్తే సందర్భానుసారంగా మరణాన్ని గుర్తించే వారుగా మారతారు. వారు చేసే అల్పమైన పనులు ప్రేమతో చేస్తే అది ఒక సదవకాశంగా భావిస్తారు. ప్రేమతో జాలితో చేస్తున్నట్లయితే కష్టమైన నిర్ణయాన్ని కూడా సహించే శక్తి పొందుతారు.

భాధాకరమైన విషయం ఏమిటంటే వృద్ధులు అయిష్టమైన వారుగా తృణీకరించబడిన వారిగా వుంటున్నారు. వారు మాటల్లోనే జీవిస్తున్నారు కానీ లేమిలో వుంటున్నారు. చాలా మంది వారి కుటుంబాలకు భారంగా వున్నారని భావించడం ఆశ్చర్యం కాదు. పదవీ విరమణ పొందేవారు త్వరగా జీవితముతో అలసిపోయి ఏ మాత్రం వెలివేయబడి అనారోగ్యవంతులైన వారు చెప్పే మరణపు 'హక్కు' అని సామాన్య ప్రదేశానికి వస్తాడు. అటువంటి దానికోసం జీవిత శ్రద్ధ నుండి దిగిపోయే హక్కు లేదా ప్రేమించబడే హక్కు అనే వాటికి గ్యారంటీ ఇస్తే ఎంత మంది పోరాడతారు.

ఇంగ్లాండు నుండి ఒక వైద్యుడు వ్రాసిన అంశములో ఆత్మహత్యకు ప్రోత్సహించిన వైద్యుడిగా తనను మన్నించమని ఇలా వ్రాశాడు : "ఆమె చనిపోవడానికి మరొక వారం పడుతుంది. కానీ ఆ మంచం నాకు అవసరం". ఈ దేశంలో కూడా అటువంటి సంఘటనలు లేకపోలేదు. ఇది మనము వృద్ధులకు ఎంత శ్రద్ధ చూపాలి. చూపలేకపోతున్నాము లేదా అతడు నిర్లక్ష్యం చేయబడుతున్నాడని ప్రాముఖ్యంగా తలంచినపుడు బాధాకరంగా అనిపిస్తుంది. ఒక వృద్ధుడు కూడా తన యొక్క ఉనికి అవసరమనిపిస్తే ఎంతో ఓర్పుతో నేర్పుతో తన వంతు కర్తవ్యం నిర్వరిస్తాడు.

నేను పెరిగిన పెరుగ్వే గ్రామంలో ఒక విద్యార్థిగా బెర్నార్డ్ అనే వ్యక్తికి తన గుర్రపు శాలలలో పని చేయడానికి సహాయం చేసేవాడిని. బెర్నార్డ్ గుర్రంలతో పని చేసి ఎద్దులాగా బలంగా వుండేవాడు – అందుకే అతనిని నేను నా చిన్నతనంలో

హీరోగా అనుకున్నాను. దశాబ్దాల తరువాత 25 సం॥ల వయసప్పుడు అతనిని భిన్నమైన రీతిలో మరలా తెలుసుకున్నాను. ఒకప్పుడు రకరకాలైన ఆసక్తులతో తలాంతులు కలిగివాడు. (జంతువులతో సహజీవనం చేయడమే కాక రసాయన శాస్త్రము, జీవశాస్త్రం తెలిసిన మంచి తోటమాలి). అయితే ఇప్పుడు అల్జెమిర్ వ్యాధితో బాధపడుతూ క్రమంగా తనకున్న నైపుణ్యాలను తలాంతులను తిరిగి పొందలేనంతగా కోల్పోయాడు.

బెర్నార్డ్ యొక్క అనారోగ్యం అంతకంతకు ఎక్కువయింది. నిరాశ ఎక్కువయింది. టీ చేసుకోవడం లాంటి చిన్న విషయాలు కూడా చేయలేకపోతున్నాడు. వివేచన కోల్పోయాడు. అది ఏ దినము ఏ సమయము అనే ఆలోచన కూడా చేయలేక పోతున్నాడు. తనకు అవసరమైన ముఖ్య అవసరాలను కూడా చెప్పలేకపోతున్నాడు. ఆయన ముఖం చూసి ఎవరైనా ఆయన బాధను అర్థం చేసుకోవలసిందే తప్ప బెర్నార్డ్ మాత్రం ఏమీ చెప్పలేని స్థితిలో వున్నాడు. చివరకు తన కుటుంబాన్ని కూడా గుర్తించలేక పోతున్నాడు – ఎయిలీన్ అనే తన 50 సం॥ల భార్యను కూడా గుర్తించలేక పోతున్నాడు. కానీ బెర్నార్డ్ తన నవ్వును మాత్రం కోల్పోలేదు – విశాలమైన ముఖంలో చిన్న గడ్డము సంతోషాన్ని చూపించేదిగా వున్నది. అంతేకాకుండా తన పిల్లలు కోసం వున్న ప్రేమ కోల్పోలేదు. వాస్తవానికి తన పొరుగువాని శిశువును తెచ్చినపుడు చివరగా నవ్వాడు.

బెర్నార్డ్ లాగానే మార్గరెట్ అనే మా అత్తగారు మరణించే సమయానికి ఏ శక్తీ లేకుండా మరణించింది : లో గెరిగ్ వ్యాధితో ఆమె బాధపడేది. 13 సం॥లు ఆ వ్యాధితో బాధపడింది; వాటిలో 8 సం॥లు ఆమె మంచానికి పరిమితం అయింది.

11 మంది పిల్లల చేత ఆశీర్వదించబడి 60 మంది కంటే ఎక్కువ మనుమలు మనుమరాళ్ళు కలిగి విరామం లేకుండా పని చేసిన వ్యక్తి మార్గరెట్. ఏ పని ఎలా చేయాలో జ్ఞానం కలిగిన వ్యక్తి. ఆమె తలాంతులు కలిగిన స్త్రీ కూడా. ఆమె తెలిసినవారు ఎవరైనా గాయక బృందాన్ని నడిపించమని గానీ వాయిద్యకారులను నడిపించమని గానీ అడుగుతారు. (యూరోప్ కన్జర్వేటరీలో పేరు మోపిన కళాశాలలో వయోలిన్ నేర్చుకున్నది). ఇప్పటికీ ఆమెను గురించి జ్ఞాపకం చేసుకున్నపుడు జర్మన్ నానుడి "నెమ్మదిగా ప్రవహించే నీరు లోతుగా వుంటుంది" జ్ఞాపకం వస్తుంది. ఆమె భర్త ఎక్కువగా మాట్లాడే వ్యక్తి. దానికి వ్యతిరేకంగా ఆమె తన సలహా కోసం అడిగినపుడు మనము





ఊహించని రీతిగా చిరునవ్వు నవ్వి నేను వింటున్నాను అనేది. అదేదో ఆమె పిరికిదని కాదు. వాస్తవానికి ఆమెలో దృఢ నిశ్చయత ఖచ్చిత స్వభావము వున్నది. అవి మాటలకంటే ఎక్కువ చెబుతాయి.

ఆమె చివరి సంవత్సరాలు వయో వృద్ధులను శ్రద్ధతో చూస్తూ ఉన్నతంగా వున్నట్లు నేను గ్రహించాను. ఏదో వారికి సహాయం చేయాలని పరిచర్య చేయాలని కాదు గానీ వారు తిరిగి ఇచ్చే బహుమానాలు ఎలా వుంటాయో తెలుసుకోవాలని చేసేది. ఎవరైనా ఒక విద్వాంసుడు ఆమె నైపుణ్యాలను గురించి మదనపడితే ఆమె మదనపడేది కాదు దానికి భిన్నంగా ఆమె పరిమితులలో ఆమె దీనత్వం కలిగి వుండేది. రాను రాను ఆమె గొప్ప శక్తిని కూడ దీసుకుని మాట్లాడే పరిస్థితికి వచ్చింది. తన పని తాను చేసుకోలేక పోతుంది. అయితే తనను చూడడానికి వచ్చిన వారి చేతులు తీసుకుని చప్పట్లు కొట్టేది. వారిని తదేకంగా చూస్తూ చూపులతోనే మౌనంగా మాట్లాడేది. ఒకనాడు ఒక నర్సుతో "నేను ఇంకా ప్రార్థించగలను" అని గుసగుసగా చెప్పింది. వీటన్నిటి ద్వారా యౌవనములో ఆమె పొందిన గర్వకారణమైన విజయాలకు భాన్నంగా ఆమె సరళ స్వభావం ప్రేమ నాశనం చేయబడినవి గుర్తు చేస్తాయి.

మరణిస్తున్న ఒక వ్యక్తి యొక్క వయసు గానీ పరిస్థితిగాని ముఖ్యమైనది కాదు. ప్రతి ఒక్కరిలో ప్రేమ అనే మెరుపు వుంటుందని నేను నమ్ముతాను. ఒకవేళ అది దాగి వున్నందువలన మనం కనుగొనలేకపోవచ్చు. అయితే మనము నిజంగా శ్రద్ధ తీసుకుంటే దానిని చూడకుండా వుండలేము. ఒకసారి దానిని తెలుసుకున్న తరువాత దాని యందు ఆసక్తి కలిగి జ్వాలగా మార్చి చివరి వరకు దానిని వృద్ధిలోకి తెస్తాము.

# 17. మరణించుట

నా భార్య తండ్రియైన హాన్‌స తన 80 పైబడిన వయసులో కూడా కనెక్టికట్ నుండి యూరప్‌కు ప్రయాణాలు చేసేవాడు. స్వంతగా అభ్యసించి పండితుడై చరిత్ర మతముపైన ఆసక్తి గలవాడు. ఆయన వయసంతా కాన్ఫరెన్స్‌లు, ప్రయాణాలతో సాగించాలని అనుకోలేదు. ఒకవేళ ఆ కూడిక ఆసక్తి కరమైనదైతే ప్రజలు దూరప్రాంతాలకైనా విమాన ప్రయాణాలు చేస్తారు. అలాగే ఆయన కూడా. ప్రయాణము ఆయనకు భారంగా వుండేది కాదు. అది ఆయనను శక్తివంతుని చేసేది. ఆ కుటుంబము ఒకరు "ఆయన చనిపోతే ముస్తాబుతోనే చనిపోతాడు" అని ముందే చెప్పాడు.

1992 క్రిస్మస్ పండుగ రోజు 90 సం॥ వయసప్పుడు హాన్స్ గడ్డివాయుపై కూర్చుండినాడు. గొర్రెల కాపరులు వేసుకునే నిలుపుటంగీ వేసుకుని వున్నాడు. ఒక కర్ర ఆయన చేతిలో వుండింది. అక్కడ ప్రదర్శించే క్రీస్తు జన్మ నాటికలో స్వచ్ఛందంగా పాల్గొన్నాడు. చలిగా అనిపించి లోపలికి తీసుకుని వెళ్ళమని అడిగాడు. వెంటనే ఒక వ్యక్తి రాతివేత దూరంలో వున్న ఇంటికి తీసుకుని వెళుతున్నాడు. కానీ అది జరగలేదు. వెళ్ళిన తరువాత ఆ వ్యక్తి కారు తలుపులు తెరిచినపుడు ఆయన ప్రాణంతో వున్నట్లు కనుగొనలేదు.

ఒక స్నేహితునిని గానీ కుటుంబంలోని వ్యక్తిని గానీ ఊహించని విధంగా కోల్పోవడం దిగ్భ్రాంతిని కలుగజేస్తుంది. ఒకవేళ ఆ వ్యక్తి వృద్ధుడైనా తన పూర్తి జీవితాన్ని జీవించినా ఆశీర్వాదకరమైన జీవితాన్ని జీవించినా కూడా అది దిగ్భ్రాంతినే కలుగజేస్తుంది. ఎవరిని అడిగినా చాలా మంది హాన్స్ లాగా మరణించడాన్నే ఎన్నుకుంటారు –





సంతోషంగా త్వరగా చనిపోవడం కానీ కొందరికి మాత్రమే అలా జరుగుతుంది. చాలా మందికి మరణం క్రమక్రమంగా వస్తుంది.

మరణించడం అన్నది కష్టమైన పోరాటంతో కూడినది. భయము దానిలో ఒక భాగము. అది తెలియని తెలుసుకోవలేని భవిష్యత్తును గురించిన అనిశ్చిత మరియు చేయవలసిన బాధ్యతలు సంపూర్ణం చేయలేకపోవడం లేదా అంతకు ముందు కాలంలో సంభవించిన తిరస్కారాలు అపరాధ భావనలు కూడా మరణములో భాగమే. మనకు తెలిసిన అన్ని విషయాలు సహజమైన నిరోధక శక్తి అంతిమ దశకు వచ్చింది అనే భావన కూడా మరణించడంలో ఒక భాగమే. బ్రదకాలన్న కోరిక లేదా జీవితంపై ఆశ అది ఏదైనా – ప్రధానమైన ప్రాథమిక శక్తి. అరుదైన సంఘటనలలో తప్ప (తీవ్రమైన వైద్యంలో వుండి చనిపోయేవారు) అది ఆ వ్యక్తికి అద్భుతమైన తేరుకోలేని గుణంగా వుంటుంది.

మౌరీన్ రెండు సంవత్సరాల క్రితం తన 90 ఏళ్ళు పైబడిన వయసులో క్రిందపడగా తుంటి ఎముక విరిగినది. అప్పటి నుండి ఆమె చెల్లి మరణించే వరకు ఆమెకు పరిచర్య చేసింది తరువాత ఆమె చెల్లి కుమారులలో ఒకడు పరిచర్య చేశాడు. ఆమె రోజులో చాలావరకు మంచానికి పరిమితమై మిగిలిన సమయం చక్రాల బండికి అంకితమవుతుంది. ఈ కఠినమైన "వృద్ధ పక్షి" (తనను తాను ఆమె అలా పిలుచుకుంటుంది). తనను చూడడానికి వచ్చే వారి కాఫీలో రబ్బరు ఎలుక వేసి నక్కి వుండి దిగ్భ్రాంతికి గురి చేసేది. ఆమె వయసులో సగం వయసు వున్నవారికి దిగ్భ్రాంతికి గురి చేసేది. ఆమె 2000 సం॥ను చూడాలని ఉద్దేశించి ఇప్పుడు తన వయసు 100 సం॥లు వచ్చేవరకు జీవించడానికి పథకం వేస్తున్నానని హాస్యమాడేది. వృద్ధురాలిగా వుండడం ఇష్టం లేదంటూ అక్షరాలా జీవిస్తున్నది.

ఎస్తేరు అనే మా సహోదరీలలో ఒకరి సవతి కుమార్తె 10 సం॥ వయసప్పుడు కాన్సర్ వచ్చిందని నిర్ధరించబడింది. కొన్ని రోజులలోనే స్కిప్పింగ్ చేస్తూ, తాడు లాగే ఆట ఆడుతూ తన తండ్రితో కూడా గుర్రపు స్వారికి వెళ్ళే అందమైన అమ్మాయి మంచమునకే పరిమితమయింది. ఆ తరువాత ఆమె తన ఒక కాలు తీసివేయవలసి వచ్చింది. ఎస్తేరు చాలా విలపించి కట్టుడు కాలు కోసం అడిగింది. "క్రిస్మస్ లోపల

నేను నడుస్తాను – ఊరికే వేచి చూడండి" అని వాగ్దానం చేసింది. ఆ తరువాత ఆమె గ్రుడ్డిదై పోయింది. ఆమె బెదిరిపోయి వుండుటకు తిరస్కరించి ఎలాగైనా పియానో పాటలు కొనసాగిస్తానని చెప్పింది. ఎప్పుడూ సంతోషంగా వుండి ధైర్యంగా వుండే అమ్మాయి కాన్సర్‌తో పోరాడి చివరకు కాన్సర్‌తో చనిపోలేదు.

జీవించాలనే ఆశతో ఒక వ్యక్తి నమ్మశక్యం కాని పరిస్థితులను జయించవచ్చు. మరణమును ఎప్పుడూ ముందు వుండి శారీరక జీవనం ఆగిపోయేలా వుండదు. వింతగా మన సంస్కృతి ఈ వాస్తవాన్ని తిరస్కరిస్తుంది. ఫ్లోండాలో యుద్ధ సంఘం వారు పదవీ విరమణ వయసు వారు దృత్యం చేస్తూ వ్యాయామం చేస్తూ సూర్య స్నానం చేస్తూ – విలువైన చర్మ సౌందర్యానికి సౌందర్య వనరులను రాసుకుంటూ యౌవనంలో వున్న వారిలాగా కనిపిస్తారు. ఎవరూ కూడా ఆ వృద్ధులను చూసి ఈర్ష చెందరు. కానీ నవ్వుతూ "జీవితము మట్టుకు సంపూర్ణంగా జీవించండి" అని చెబుతారు. అదే సమయంలో 70 లో కూడా 20 లో వున్నట్లు అవి చెప్పడానికి ఏదో సంకోచము ఆటంకపరుస్తుంది – అటువంటి పై రూపం చర్మం ముడతలను గుండె జబ్బును తీసివేస్తుంది. కానీ సంతృప్తి వుండదు, జ్ఞాపక శక్తి వుండదు.

క్రితం శతాబ్దాలలో వ్యాధులు కరువుల నగరాలను పట్టణాలను నష్టపరిచింది. తరువాత లేదా వెంటనే ప్రతి కుటుంబంలో ప్రసవ సమయంలో తల్లిని గానీ బిడ్డను గారి కోల్పోయేవారు. ఫిలిప్ యాన్సీ అనే రచయిత "మరణం లేకుండా ఎవరూ జీవించలేరు" అని నొక్కి చెప్పాడు. ఈ రోజులలో పౌష్టికాహారం అభివృద్ధి చెందింది. పరిసరాల పరిశుభ్రత నెలకొని వుంది. అందువలన ఆధునికి వైద్యాన్ని అభినందించాలి. ఎక్కువ కాలం జీవించే ఆశ మరణం తప్పించుకోలేని వాస్తవం కాదు అని తెలిపింది. మనము దానిని తప్పించుకోలేనప్పుడు దానిని మూసిపెట్టడానికి ప్రయత్నం చేస్తాము. మరలా యాన్సీ "హెల్‌త క్లబ్"లు అభివృద్ధి చెందుతున్న కర్మాగారాలుగా వున్నాయి. వాటిలో పౌష్టికాహారము దొరుకుతుంది. శారీరక ఆరాగ్యాన్ని మనము ఒక మతంగా చూస్తున్నాము. అదే సమయంలో మరణం యొక్క కోరలు అయిన శ్మశాన వాటికలు, అత్యవసర వైద్య విభాగాలు, శవాల గదులు మొద్దుబారి పోయాయి" అని అన్నాడు.

అటువంటి నిషేధాలు పాటించడం ద్వారా అనుదిన జీవితంలో మరణాన్ని





చాలా వరకు తీసివేసుకున్నాము. అయితే ఏదో ఒక అసంతృప్తి :మన జీవితానికి అంతం వచ్చిన సమయంలో దానిని అంగీకరించలేక పోతున్నాము. మరణించేవారి భయాలను ఎక్కువ చేయాలని నా ఉద్దేశ్యం కాదు గానీ కొంతమంది నిపుణులు మరణాన్ని స్నేహితునిలా అంగీకరించాలని నా ఉద్దేశ్యం. బైబిలు చెప్పినట్లుగా మరణం ఒక శత్రువు అనడానికి మంచి కారణం వున్నది. కీర్తనల రచయిత దేవుని హస్తాన్ని "గాఢంధకార లోయలో" కోరినట్లు చాలా మంది మరణించడానికి ముందు చూపు కలిగి వుండరు. అయితే దానిని గురించి అభ్యంతర పడతారు. మా బంధువు హెర్మాను కూడా అంతే. అతడు నిశ్చయతతో మరణించినా ఆ సమయంలో భయంతో పోరాడి ఏదో పొడవైన చీకటి గొయ్యి గుండా పోవలసి వస్తుందేమో అని తలంచాడు.

అంతంలో వ్యాధితో వుండే వారిని ఏ విధంగా ఆదరించాలో చాలా వ్రాశాను కానీ ఒకటి గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతమైన ప్రత్యేకమైన వివిధ రకాలైన కోరికలు వుంటాయి. ఒక వ్యక్తి వాగుడుకాయిగా వుండి నరాల బలహీనత కలిగి వుండవచ్చు. మరొకరు నెమ్మదిగా వుండి యక్కోపిగా వుండవచ్చు. మరొకరు సంపూర్ణంగా వ్యాకులంతో వుండవచ్చు. మరొకరు నిస్పృహతో మరొకరు దేవునితో బేరమాడుతూ ఇంకొకరు మౌనంగా వుండవచ్చు. ఇవన్నీ సామాన్యమైన స్పందనలు. ఏదీ సరియని గానీ తప్పు అని గానీ చెప్పలేము. మరణం అనునది సంక్లిష్టమైన కార్యాలు కలిగినది. అందులో మానవుల భావోద్రేకాలీన్న గుప్తమై యున్నవి – భయము ఆందోళన నిర్లిప్తత; నిరీక్షణ విశ్రాంతి ఈ భావనలన్నీ మరణించుచున్న వ్యక్తినే కాదు ఆయన చుట్టూ వున్న వారిని కూడా ప్రభావితం చేస్తాయి. మరణించుచున్న వ్యక్తి యొక్క చుట్టూ వున్న వాతావరణం గమనించడం ప్రాముఖ్యమైనది. ఆసుపత్రి శస్త్రచికిత్స నుండి బాగు కావడానికి శ్రేష్టమైనది. కానీ మరణించడానికి సరియైన ప్రదేశం కాదు. ఒక విషయం ఏమిటంటే ఇంటిలో వున్నంత ఆవరణ స్వేచ్ఛ ఆసుపత్రిలో వుండదు. మరియొకటి దర్శించు సమయం. సన్నిహిత స్నేహితులకు కుటుంబస్థులకు తరచుగా వచ్చి వెళ్ళుటకు అనుమతించదు.

కొన్నిసార్లు ఆసుపత్రా, ఇల్లా అనే ఎన్నిక తీవ్రంగా బాధిస్తుంది. ఒక వ్యక్తి ఆసుపత్రిలోని ఉన్నతమైన సాంకేతిక పరిజ్ఞానంతో అత్యవసర వైద్య విభాగము సరియైన వాతావరణమని తలంచవచ్చు. మరొకరికి తీగల పరంపర తరచుగా వచ్చే ఎలక్ట్రానిక్

కొలమానకల శబ్దం నిద్రించడానికి అభ్యంతరంగా భావించవచ్చు. ఎలాగైనా మరణించే వ్యక్తి యొక్క కోరికలను తెలుసుకొని వైద్యం చేస్తున్న వైద్యునికి చెప్పవలసి వుంది. ఒకవేళ వారు మన మనసునకు వ్యతిరేకంగా చేస్తుంటే అపార్థాలు జరుగుతుంటే వాటిని తొలగించుకోవాలి. వైద్యపరంగా సాంకేతిక శాస్త్రము ఈ రోజుల్లో ముందడుగు వేసింది. ఒకానొక సమయంలో మరణాన్ని వాయిదా వేయవచ్చు. దాని వలన మరణ కాలం పొడిగించబడవచ్చు. ఈ రెండింటి మధ్య సమయం చాలా విలువైనది.

సహజంగా అసహజమైన వాతావరణం శాంతియుత మరణానికి దోహదం చేయదు. మరణించే వ్యక్తి యొక్క కుమారులైన పెద్ద వయసు గలవారు ఎక్కడెక్కడో జీవించేవారు అందరూ కలుసుకున్నప్పుడు ఇంట్లో అయితే తరచుగా అవగాహనతో మెలగగలరు. ఎప్పుడైతే ఇష్టాలు వంశ పారంపర్యాలు కలుగజేసుకున్నప్పుడు దాచుకున్న ఒత్తిడులు కూడా బయటకు రావచ్చు. మరణానికి చేరువగా వున్న ఎవరైనా వ్యక్తి యొక్క గదిలోకి ప్రవేశించునపుడు మనశ్శాంతిని గూర్చిన అవగాహన కలిగి దానిని గౌరవించాలి అని ముఖ్యంగా గుర్తుంచుకోవాలి. ఒక మరణ పడక పాత విచారాలను వెలికి తీసేదిగా వుండరాదు. అని బలంగా చెప్పాలి. సమాధాన పడమని ఏవో జరిగిపోయిన వాటిని బలవంతం చేయరాదు.

మరణిస్తున్న వ్యక్తి ఏవైనా నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే అది వేరే విషయం. లేదా మనం ఏదో ఒక క్షమాపణ ఏర్పాటు చేసి పరిస్థితులను సర్దుబాటు చేయవచ్చు. మ్యాగి కల్లానన్ అనే ఆసుపత్రి నర్సు మరియు ఫైనల్ గిఫ్ట్స్ అనే పుస్తక రచయిత మరణిస్తున్న వ్యక్తి యొక్క భావోద్రేకాలు తరచుగా శారీరక వ్యాధుల కంటే బాధాకరమైనవి ఒకవేళ వాటిని సర్దుబాటు చేసుకోకుండా మరణిస్తే మరణించలేరు. అనుకుంటారని అంటుంది. మరణిస్తున్న ఒక వియత్నం వాడికి సహాయం చేస్తూ సహాయం చేసిన విషయం జ్ఞాపకం చేసుకుంటూ ఇలా వ్రాస్తుంది :

> ఒకరోజు డ్యూటీ నర్సు పిలుపును అందుకున్నాను. "ఇక్కడికి త్వరగా రండి" అని ఆమె చెప్పింది. "అన్ని విషయాలు సరిగా వున్నాయి కానీ ఇప్పుడిప్పుడే గస్ అనే వ్యక్తి తికమక పడి ఆందోళనతో వున్నాడు. మేము నిరీక్షణను కోల్పోతున్నాము" అని చెప్పింది.





> నా మనసుకు నేను "లేదు. ఆఖరికి దానిని జయిస్తాను. సవాలు" అని చెప్పుకున్నాను. గస్ ఎంతకాలం ఆ రకంగా కఠినమైన బాలుడిగా వుంటాడో అనిపించింది. ఆ బాలుడు భయపడే సమయం రావాలని తలంచాము – అతడు దాని గురించి మాటలాడక పోయినా ఆ భయాన్ని అనుమతించక పోయినా, కనుబరచక పోయినా.
>
> అది భయానక దృశ్యంగా వుంది. గస్ తీవ్ర బాధతో అరుస్తున్నాడు; అతని మాటలు ఒకదానికొకటి పొందిన లేకుండా వున్నాయి. అర్థం చేసుకొనుటకు కష్టంగా వుంది. అయితే అతని తికమక భాషలో "గ్రామాలు" "శిశువులు" "నాఫ్తలీన్" "మంటలు" అనే పదాలు వున్నాయి. మరియు "నేను దాన్ని చేశాను !" అనే బాధాకరమైన మాటలు వున్నాయి.

అదృష్టవశాత్తు గస్‌కు పరిచర్య చేస్తున్నవారు ఆయన చాప్లిన్‌ను కావాలని అంటున్నాడని చిత్రీకరించారు – వారు సంతోషంగా చేయగల ఒక విజ్ఞాపన వెంటనే గస్ మరణించాడు. ఒక స్థానిక దైవజనునికి తన భారమంతా అప్పగించి ఉపశమనం పొందాడు.

కొన్నిసార్లు మరణిస్తున్న వ్యక్తి యొక్క నిస్పృహ ఆయన బాధనంతా దాచిపెట్టి మిగిలిన వారు ఏం చేయాలో తోచక – వారే వెళ్ళిపోవాలేమో అనుకుంటారు. ఈ భయము అక్కడ చేరిన స్నేహితుల కుటుంబ సభ్యుల గుంపులలో వుంటుంది. ఫైనల్ గిఫ్ట్స్ అనే పుస్తకంలో వ్రాసిన మరియొక విషయం :

> మరణిస్తున్న వారు చాలామంది ఒంటరిగా వుంటారు. ఎందుకంటే దర్శించేవారు వుండరు అయినా ప్రజలు దర్శించినా ఏం చేయగలరని ఒంటరి తనాన్ని అనుభవిస్తారు. బాధలో వున్న ఆ వ్యక్తితో దర్శించిన వారు వాతావరణం గురించి ఆటల గురించి ఆటల గురించి లేదా రాజకీయాల గురించి బట్టి మాటలు మాట్లాడతారు. స్పృహతో కానీ తెలిసీ తెలియని స్థితిలో అలా చేయవలసి వస్తుంది. వారి మాటల మరణిస్తున్న వ్యక్తిని సన్నిహితంగా మాట్లాడటానికి ప్రేరేపిస్తుంది. మరణిస్తున్న వ్యక్తికి లోకం చిన్నదైపోతుంది. ప్రాముఖ్యమైన బంధుత్వాలు కూడా సన్నగిల్లుతాయి. అతని వ్యాధి తీవ్రతరమవుతుంది. మరణించే

వ్యక్తి తనకేమవుతుందో వ్యక్తీకరించడానికి అనుమతించకపోతే వారు ఒంటరితనాన్ని అనుభవిస్తారు. అతను ప్రేమిస్తున్న వారి మధ్య తనపై శ్రద్ద చూపే వారి మధ్య వున్నప్పటికీ ఒంటరితనాన్ని అనుభవిస్తారు. వారు ఏకాంతంగా నిరాకరింపబడినట్టుగా భావించి మొండి వారిగా కోపోద్రిక్తులుగా మారతారు.

ప్రార్ధనలతో పాటు పరిమిత సంభాషణ హాస్యము అవసరమై వున్నది. అసహజమైన పరిశుద్ధత అంగీకరించదగిన విషయం కాదు. అనవసరమైన మాటల కంటే ప్రేమతో కూడిన చిన్న పనులు గుర్తింపదగినవి : కాలిపోతున్న నుదురును చల్లబరచడానికి ఒక చిన్న గుడ్డ పేలికను ఇవ్వడం వణకుతున్న భుజాన్ని చేయితో ఆపడం తడారి పోయిన పెదవులకు యందు రాయడం. ఇవి అల్పమైనవైనా చివరి దశలో వున్న చాలా మంది ఇవి కావాలని కోరుకుంటారు. ఒక మత సన్యాసి హెలెన్ ప్రెజీన్ కారాగారంలో నున్న వ్యక్తుల మరణ సమయంలో అక్కడ వున్నాడు. మరణించే వ్యక్తికి మనము ఏమీ చేయలేక పోయినా చివరిగా అతడు చూసే ముఖాలు ప్రేమగల కన్నులు అతనిని ఆదరిస్తుంది.

దురదృష్టం ఏమంటే మరణిస్తున్న వ్యక్తే ఒంటరిగానే తన తుది శ్వాస విడుస్తాడు. కొన్నిసార్లు ఆ వ్యక్తి జారి పడుతున్నట్లుగా అనిపిస్తుంది కానీ వారాల తరబడి నెలల తరబడి వ్రేలాడుతూ వుంటాడు. మరికొన్ని సమయాలలో ఆ వ్యక్తి కోలుకున్నట్టుగా కోలుకుని హఠాత్తుగా అందరినీ ఆశ్చర్యంలో ముంచి మరణిస్తాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే మరణిస్తున్న వ్యక్తి తన మరణము నిస్పృహకులోను చేస్తుందేమోనని వారు వెళ్ళే వరకు వేచి వుండి ఒంటరిగా నున్నప్పుడు తన తుది శ్వాసను విడుస్తాడని ఆసుపత్రిలోని పనివారు చెబుతారు.

నా పాత స్నేహితుడైన రాజ్ కొన్ని సం॥ క్రితం మరణించాడు. అతడు తన భార్యను పిల్లలను తన గదిలోకి పిలుచుకున్నాడు. ప్రతి ఒక్కరితో తను ఏ విధంగా వారిని ప్రేమించాడో చెప్పాడు. రాబోవు కాలంలో కూడా వారికి అంతా మంచే జరగాలని కోరుకున్నాడు. కొన్ని గంటల తరువాత ఆయన మరణించాడు. బ్రాడ్ అనే మరియొక స్నేహితుడు వీడ్కోలు చెప్పలేక పోయాడు. ఆయన అనారోగ్యమునకు గురి అయినపుడు (అందరూ పెద్దవారు) ఆయనను మరొకసారి చూడాలని దూరప్రదేశాల నుండి వచ్చారు.





ఒకరు మాత్రం ఆయన ప్రక్కనే వుండి ఒక క్షణంలో అందరినీ పిలవడానికి సిద్ధంగా వుండేవాడు. ఆయనకు మరణం వచ్చినపుడు ఎంత త్వరగా వచ్చిందంటే చాలా మంది ఆ సమయంలో ఇంట్లో లేరు. అందరూ చాలా నిరుత్సాహపడ్డారు. కొంతమంది అపరాధ భావాన్ని కూడా అనుభవించారు.

ఆ కుటుంబం వారిని వారి దుఃఖంలో ఆదరించడానికి ప్రయత్నిస్తూ మనం వున్నా లేకపోయినా మరణించే సమయంలో ఎవరూ ఒంటరిగా వుండరు. మరణించేవారు ఎప్పుడూ దేవుని హస్తాలలో వుంటారని నేను నమ్ముతాను.

ఒక వైద్యుడు తాను వైద్యం చేస్తున్న కాన్సర్ రోగి మరణ సమయంలో చివరి రాత్రిని ఏ విధంగా గడిపాడో జ్ఞాపకం చేసుకుంటూ తన పత్రికలో ఇలా వ్రాశాడు :

> మధ్యమధ్యలో తికమక పడుతున్న మార్క్ అనే వ్యక్తి గాఢమైన నిట్టూర్పుల మధ్య స్పష్టమైన వ్యాఖ్యానాలు చేసేవాడు. ఒక సమయంలో అతడు "పోవడం" గురించి చెప్పాడు. అప్పుడు నేను "సరే, నీవు వెళ్ళవచ్చు, యేసు నిన్ను తీసుకుని వెళతాడు !" అని అన్నాడు.
>
> "కానీ అది చాలా కష్టం !" అని అతడన్నాడు
>
> "మమ్మల్ని పట్టుకోవద్దు. దేవునిని పట్టుకో" ! అని నేనన్నాను.
>
> "ప్రయత్నిస్తున్నను కానీ తరువాత ఏమి చేయాలో నాకు తెలియదు. అది చాలా కష్టంగా వుంది !" అని అన్నాడు.
>
> "అవును. కానీ నీవు మాకంటే ముందు వెళుతున్నావు" అని వాళ్ళ అమ్మ చెప్పింది "తరువాత అక్కడికి ఎలా వెళ్ళాలో నీవే మాకు చెబుతావు" అని వాళ్ళ అమ్మ అంది.
>
> తరువాత మార్కు బైబిలు నుండి ఏదో చదవమని వాళ్ళ నాన్న గారిని కోరగా ఆయన చదివాడు. రోమా 8 చదవడం పూర్తవుతుండగానే మార్కు "యేసు రావచ్చేమో !" అన్నాడు. మాలో అనేక మందిమి "ఆయన వస్తాడు" అని చెప్పాము.

తరువాత ఆయన గట్టిగా “ఎక్కువ సమయం వేచి వుండలేను !” అని అన్నాడు.

తరువాత అరగంట గడిచిన తరువాత మార్కు ప్రయాసతో గాలి పీలుస్తున్నాడు. అయినా కొన్న నిమిషాల తరువాత ఏదో ఒకటి చెబుతాడు. కొన్నిసార్లు ఒకే ఒక పదం పలుకుతాడు. కొన్ని సార్లు ఒక సంపూర్ణ వాక్యం చెబుతాడు. అయితే నిట్టూర్పుల మధ్యలో వేగంగా చెబుతాడు కాబట్టి అర్ధం చేసుకోవడం కష్టం. ఆయన కళ్ళు తెరిచే వున్నాడు కానీ ఆయన ఎన్నటికీ చూడలేడు :

“ఇది గొప్ప పోరాటం... నేను ఎంత అలసిపోయానో నీకు తెలియదు. చాలా హృదయ విదారకం...

దేనిమీద దృష్టి పెట్టవద్దు... ఆత్మీయ సంగతుల పైనే. ఆ తరువాత : “పోవాలి పోతున్నా... యేసూ ... ఎంత అద్భుతం ! చాలా వాస్తవం...” అన్నాడు.

కొంత సమయం తరువాత “నేను చాలా విచారిస్తున్నాను. కానీ దాని గురించి ఇప్పుడు నేనేమీ చేయలేను” అవి అన్నాడు. ఏవైతే అతడు తిరస్కరించాడో అతనికి క్షమించబడినవని అతనికి నిశ్చయంగా చెప్పాము. దేవుడు అతనిని తీసుకుని వెళతాడని అది వెంటనే జరుగుతుందని చెప్పాను. తరువాత మార్కు నీళ్ళకోసం అడిగాడు. “వెళ్ళాలి త్వరగా వెళ్ళాలి... నా మంచి దినములలో ఒకటి...”

ఒక గంటన్నర తరువాత అతడు తన తుది శ్వాస విడిచాడు.

మార్కు కథ చెప్పినట్టుగా మొదట మరణం అనునది ఒక మర్మం. మనం ఆశ్చర్యంతో చూడటం తప్ప ఏమీ చేయలేము. ఎవరైనా ప్రాణం కోసం పోరాడుతుంటే అతనిని పైకి ఎత్తి పట్టి అతనికోసం పోరాడవచ్చు ! ఒకవేళ అతడు చనిపోవడానికి సిద్ధంగా వుంటే అతనిని మనము అర్ధం చేసుకున్నామని అతనికి విడుదల కలిగిస్తామని నిశ్చయంగా చెప్పవచ్చు. అంతకంటే ముందు మనం ఆ మార్గం నుండి బయటకు





రావాలి. ఈ విధంగా ఎందుకు చెబుతున్నానంటే మరణిస్తున్న వ్యక్తి మంచం పక్కలో వుండటం కంటే శాంతియుత వాతావరణం నెలకొల్పడం చాలా కష్టం కాబట్టి, మనము ఆయన ప్రక్కలో వుండి ఆయన బాధను నివారించాలనుకున్నంత కాలం అతనిని వేరే విషయాలపైకి దృష్టి మళ్ళింపజేసి అతను శాంతిని పొందకుండా నివారిస్తున్నాము.

ఎప్పుడైతే జీవితం అన్ని విషయాలలో ఆగిపోవడానికి వస్తుందో – అంతకు ముందు ఎంతో ప్రాముఖ్యమైనదిగా ఎంచినప్పటికీ ముగిసిపోతుంది. ఎప్పుడైతే ప్రాణం పోతుందో ఆత్మ తప్ప ఇంకేమీ వుండదు. మనము ఆ వ్యక్తి యొక్క హృదయంలోకి చూడలేము. లేదా అతడు దేవుని ఎదుట నిలబడతాడని విచారించవలసిన పని లేదు. అతను వెళుతున్న సమయంలో మన కనులను చెవులను తెరిచినట్లయితే అతని బాధ మన బాధగా అతనితో పంచుకుంటాడు. అతడు దేవుని దయను, కృపను పొందాలని ప్రార్థిస్తాము. చివరగా అతడు వెళ్ళడానికి నమ్మకంతో అనుమతించాలి. హెన్రీ నౌవెన్ “మరణానికి ఆఖరి మాట లేదు. మనం వారి వైపు చూడగలం... వారికి నిరీక్షణ ఇవ్వగలం. వారి దేహాలను మన చేతులలో పట్టుకోవచ్చు. మన చేతులకంటే బలమైన చేతులు వారిని స్వీకరించి వారి కోరుకున్న శాంతి సంతోషాలను ఇస్తాయని నమ్మగలం” అని అంటాడు.

# 18. దుఃఖము – విచారము

ఎవరైనా మరణించినప్పుడు పరిస్థితులు ఏ విధముగా నున్నను కారణాలు మాత్రము మూస కారణాలు అంటారు. వాటిలో "తప్పు జరిగింది" అనడం భయంతో ఇతరులను బాధపెట్టుచున్నామేమో అని చెప్పే మాట. ఎందుకంటే మనము భావోద్రేకాలతో బంధింపబడే మనము వాస్తవానికి ఏమి ఆలోచిస్తున్నామో తెలియదు. దానిలో సామాన్యముగా విచారము వలన అసౌక్యము కూడ వుంటుంది.

మనలో చాలా మందికి ఒకరిని కోల్పోవడము. అను వాస్తవమును (లేదా అటువంటి నష్టాన్ని మరొకరు పొందుటను చూచినప్పుడు) నమ్మకముగా, సంపూర్ణముగా ఎదుర్కొనలేము. అందువలన గాయమేర్పడుచున్నది – బలహీనత, ఒకరిపై ఆధారపడడం మనము మన జీవిత తుది భాగమునకు వచ్చామన్న భయమును అనుమతిస్తాము – అందువలన దానిని తీసివేయాలనుకుంటాము. భుజాన్ని తట్టడం వలన కొంత తీసివేయగలము. ఒకవేళ ఆ విధముగా వీలు కాకపోతే త్వరగా మరచిపోతాము : అన్ని విషయములను నెమ్మదిగా ముగించుకొని త్వర త్వరగా ముందుకు సాగిపోతాము

కొన్నిసార్లు దీనిని మనకోసమే చేసుకుంటాము. ఎందుకంటే మనలను మనము ఆదరించుకుంటే "ముందుకు కొనసాగగలము" మన బాధను నివారించుకోగలము. కొన్నిసార్లు మనలను గూర్చి యితరులు ఏమనకుంటారోనని మన బాధను మనలోనే దిగమ్రింగుకుంటాము.

ఈ విధముగా విచారాన్ని తీసివేసుకోవడము మామూలే. కాని ప్రయోజనము





లేదు. విచారాన్ని దాచుకోండి. దానిని గురించి మాట్లాడండి. దానిని వాయిదా వెయ్యండి. అది లేదు అన్నట్లు కనబడండి – చాలా కాలము వరకు విచారము పోదు. అది బయటకు వెళ్ళగ్రక్కి దానిని అనుభవించినప్పుడు అది ముగుస్తుంది. ప్రతి నష్టాన్ని కలిగించిన పరిస్థితులను పరిశీలిస్తే ఒక్కొక్క దానికి ప్రత్యేకమైనవి కనిపిస్తాయి. ఎంతకాలం పట్టునో అనునది ఒక్కొక్క వ్యక్తిని బట్టి ఆధారపడి వుంటుంది. గిన అనే యవ్వనస్తురాలులాగా సమయము దొరకకపోవచ్చు. గిన యొక్క పదహారేళ్ళ సోదరుడు టామే ఎక్కువ మోతాదులో మందులు తీసుకొనడం వలన మరణించాడు. దాని వలన ఆమె విసిగిపోయి "నేను ఇంకా దానిని గురించి ఆలోచించడము లేదు" అని చెప్పింది. స్నేహితులు, నెలవరులు మొదట జాలిపడ్డారు. ఆ తరువాత ఆమె ముందుకు కొనసాగడము." జరగడము లేదు కాబట్టి మీరు అలసిపోయి ఆమె ఇంకా దానితో పోరాడుచున్నందుకు అపరాధిగా ఎంచబడినది.

నేను వివరించి వేసారి పోయాను. కాని ఎవరూ నన్ను అర్థం చేసుకొనలేదు. నా జీవితం మరల "మామూలుగా వుంటుందనివారు వూహించారు. నేను తరచుగా బాధ, వేదన ఇతర బాధాకరమైన భావోద్రేకాలకు గురి యగు చుంటాను. కానీ ప్రజలు వాటివలన అసౌకర్యముగా వుంటారు. అందుకే నేను ఒంటరిగా వుంటాను.

టామే మరణించిన ఆరునెలలకు అతని మంచి స్నేహితుడు మరణించాడు. నాకు చాలా బాధవేసింది. నేను ఎంత బాధపడుచున్నానో ఒక స్నేహితునికి చెప్పినప్పుడు అతడు నా గురించి బాధపడ్డాడు. "అదంతా" ఈ పాటికి అయిపోయింది అని అనుకున్నానే అని అన్నాడు – నేను కూడా అలాగే అనుకున్నాను. ఈ పాటికి బాధ నుండి ఉపశమనం పొందవలసి వుండింది.

నా సోదరుడు, నా స్నేహితుడు ఆందోళన చెందునంతగా దుఃఖించాలను కున్నాను. వారి మరణాలనుండి ఏదైనా అవగాహన చేసుకోవాలని ప్రయత్నించాను. అయితే అది చాలా కష్టము అని అనిపించింది. ప్రతి ఒక్కరు వారిలాగా చనిపోలేదని మాట్లాడుకుంటున్నారు.

మరణము, మరణించేవారు వారిపైన ముఖాముఖి సంభాషణ జరిపినపుడు రచయిత స్టడ్స్ టెర్కెల్ మీరా అనే స్త్రీతో చేసిన సంభాషణను జ్ఞాపకము చేసుకున్నాడు. మీరా తన తల్లి మరణము తర్వాత ఎటువంటి అనుభూతిని పొందలేదు. ఆమె ఏడ్చుటకు హక్కువుందని తలంచినది. కాని మిగిలిన వారి మాటలు ఆమె నుండి దానిని దూరం చేశాయి.

> "స్వేచ్ఛ" లేదు అని తలంచిన మీరా ఇలా వివరించింది. నీవు విచారము పొందలేదేమో లేక విచారముగా వున్న దానిని బయటపెట్టకూడదను కున్నావేమో. మా తల్లి మరణించినపుడు నా వయస్సు ఐదు పదులు పై బడివున్నది. ఆమె వయస్సు ఎనుమది ఒక్క సంవత్సరములు. ప్రజలందరు మామూలుగా వున్నట్లే వున్నారు "ఏమైతేనేమీ ఆమె మంచి జీవితం జీవించినది." "నీవు ఎక్కువగా విచారించకూడదు." అది అంతా కాథలిక్ వారి శాసనము. అందుకే మనము మరణమును సరిగా అంచనా వేయలేము విచారించుట వలన దానినుండి బయటకు రావాలని అనుకుంటాము. దానిని గురించి మాట్లాడవలెను అని అనుకోము. దానిని బ్యాంక్‌లో దాచినట్లుగా దాచవలెనని అనుకుంటాము.

చాలా మంది విచారము నుండి త్వరగా బయటపడ వలెనని అనుకోవడములో ఆశ్చర్యము లేదు. దానిని మెల్లగా తొలగించుకొనవలెనని అనుకుంటారు. గాని అలా చేయడము చాలా కష్టమని తెలుసుకుంటారు. నా అనుభవములో ఆ విధముగా తమను తాము కఠినము చేసుకున్నవారు త్వరగా కాని, ఆలస్యముగా కాని విచారించకపోతే తమను తాము బాగుచేసుకోలేము. కాలమే అన్నింటిని బాగుచేస్తుందని తెలుసుకుంటారు. విచారమన్నది అక్కడ లేకున్నా ఎవరో వున్నారని ప్రేమించి తిరిగి ఆ ప్రేమను పొందలేకపోవడము. మనలను మనము వెనకకే తిరిగి చూసుకుంటే (ఎవరైన మన వెనుకటి విషయములను వివరించిన) మన హావభావాలు మారిపోవును. మనము విసిగి వేసారి పోతాము. కాని మనలను మనము బాగుచేసుకోలేము. మరో విధముగా చెప్పాలనుకుంటే విచారమనునది ఏదైనా కోల్పోయినప్పుడు ఆత్మ పొందే సహజమైన స్పందన. దానిని అణచి వేలనురాదు. రచయిత ఆని మారోవిండ్ బర్గ్ తన కుమారుడు అపహరింపబడి సంహరించబడినప్పుడు ఇలా సలహా ఇస్తున్నాడు :





> ఎవరైనా విచారించవలసినదే. అ చేతన పరిస్థితుల గుండా వెళ్ళవలసినదే. అవి విచారించడము కంటే కష్టతరమైనవి. మానవుల అలవాట్లు, సాంప్రదాయములు ఎగురగొట్టే వారిని తిరస్కరించవలెను. కుటుంబము వారి వలన, స్నేహితుల వలన మొట్టమొదట కలిగే అనుభూతి వికర్షణ ("ఆమెను బయటకు తీసుకొని వెళ్ళండి" - "ఆమెను పంపించి వేయండి". - "దృశ్యమును మార్చివేయండి" - "ఆమెను సంతోషపెట్టుటకు మనుష్యులను తీసుకొని రండి" - "ఆమెను కూర్చొని దుఃఖించ నీయవద్దండి" - ఎవరికైన దుఃఖించడము అవసరమైనప్పుడు ఇలాంటివి చేయరాదు. అటులనే ధైర్యము మొదటి సోపానము. కాని తగిలిన దెబ్బను ధైర్యముగా సహించడము సరిపోదు. ఆత్మ నిగ్రహముతో వుండడము సాహసమే కాని పాడవైన దారిలో ఇంటికి సగదూరములో వున్నట్లు వుంటుంది. అది ఆశ్రయించ తగినదే కాని కొంతకాలము మట్టుకు అనుసరించతగినది. ఆఖరి స్థితిలో ఈ ఆశ్రయములను వదిలిపెట్టి బహిరంగముగా గాయపడవలసినదే. లేకపోతే మచ్చ ఏర్పడి గాయమునకు ముద్ర వేస్తుంది.

దుఃఖిస్తున్న వ్యక్తిని లిండ్ బర్గ్ మాదిరిగా యదార్థముగా గట్టిగా ఏడ్వమని సలహా ఇవ్వడము కఠినత్వమే అవుతుంది. ఒకసారి గాయపడిన తరువాత కొట్లాటలనుండి మనలను మనము స్వార్థముతో రక్షించుకుంటాము. శోధనను ఎదురించడము సులభము కాదు. అయినను ఎవరైనా ఒకరు తమంతకు తాము ఇష్ట పూర్వకముగా దుఃఖించడము కోరుకున్నప్పుడు అది అతనిని క్లిష్ట పరిస్థితిలోనికి తీసుకొని పోయి అతని మార్పునకు కారణమవుతుంది. సాత్వికము యొక్క అవసరత ఎంతైనా వుంది. పగతీర్చుకోవడాన్ని అంగీకరిస్తే చివరకు వ్యతిరేకత చేదు అనుభవములు, ఒంటరి తనము, తిరుగుబాటు దుఃఖమునకు కారణము అవుతుంది. దీనత్వమును భరిస్తే అది ఆత్మను ఖాళీచేసి స్వస్థత పొందడానికి కారణమౌతుంది. ఆత్మ సంతృప్తినిచ్చి శుద్ధీకరిస్తుంది. క్రొత్త దినమునకు అనుమతిస్తున్నది.

నేను పుస్తకము మొదట్లో తెలిపిన మాథ్యూ అనే యవ్వనస్థునా తల్లి దండ్రుల దుఃఖము ఆత్మ పరీక్ష చేసుకొనుటకు, ప్రార్థించుటకు వారిద్దరు ఒకరికొకరు సమీపస్థులై

దేవునికి కూడ సమీపస్థులు కావడానికి కారణమైనది. మాథ్యూ తండ్రి రాండీ తన కుమారుని మరణము తర్వాత "అది నేను మరల పనిలోకి చేరలేనంతగా శోధించినది. నా దినచర్యను నేను చేసుకోలేకపోయాను. దీనంతటి ద్వారా పోవుట వలన నాకేమి లాభము లేకపోతే నేనేమి చేయలేను. మాథ్యూ యొక్క వ్యాధి ద్వారా, మరణము ద్వారా దేవుడు మాట్లాడినాడు. నేను మరలా దానిలోనికి వెళ్ళను. నా శేష జీవితము అంతా మార్పునొందిన వానిగా సవాలుగా జీవిస్తాను". అన్నాడు.

సాంప్రదాయకంగా దుఃఖానికి మొదటి మెట్టు చనిపోయిన వ్యక్తి దేహమును చూడడానికి సిద్ధము చేయడము. ఆ తర్వాత భూస్థాపిత కార్యక్రమము. మాథ్యూ సోదరుడు నిక్‌తో ఇదంతా కోల్పోయిన నష్టానికి ప్రాముఖ్యమైన మొదటి మెట్టు.

> దుఃఖించడము కష్టము. కాని అది నిన్ను ఇతర మనుష్యులతో కలుపుచున్నది. మాథ్యూ చనిపోయిన తరువాత నేను మా నాన్న కలిసి అతనికి వస్త్రములను ధరింప చేసితిమి. మాథ్యూ వైద్యుడు మేము అతనికి సహాయము చేయగలమనే అనుభూతినిచ్చాడు. ఒకవేళ చేయలేకపోతే చేయలేరని చెప్పాడు. ప్రతి విషయములో ప్రమేయము కలిగివుండుట అనునది మంచిదే. కాని వెనక్కు తగ్గి జరిగే వాటినన్నిటిని వేచి చూడడము మంచిది కాదు. నీవు ఒక పరిశీలకుడవు మాత్రమే అయితే అచేతనుడవవుతావు.
>
> మాథ్యూ వస్త్రములను వేసుకొని ఆయన దేహము లాంటి గెంతె అనుభూతి కలిగి వుండడము అది ఒక పక్షిలాంటి అనుభూతి అదే సమయములో దానిని పోగొట్టుకోవడం నా కిష్టము లేదు. అదే చివరి పరిచర్య అదే చివరి ప్రేమతో కూడిన కార్యము అదే నేను చేయగలిగినది.
>
> మరణము దాటి ముందుకు వస్తే "ఓ, ఇప్పుడే ఏమి జరిగినది" అని చెప్పడం తప్ప ఏమి చేయలేము. అయితే "నేనేదో చేశాను. ఇప్పుడే నేనేమీ చేశానని నాకు తెలుసు. అని నీవు చెప్పవచ్చు దానికొక అర్థమున్నది.

దుఃఖము సమాజమునకు మూలమని నిక్ గమనించాడు. ఇది వాస్తవమని నేను సిఫారసు





చేస్తాను. ఉదాహరణకు జ్ఞాపకార్థ కూటములు, భూస్థాపనలు అవి బాధాకరమైనవే కాదు. దుఃఖపడే వారిని బాగు చేసేవి. దీనికి ఒక కారణమున్నది : మన స్నేహితులను, బంధువులను పిలిచి మరణించిన వ్యక్తి దేహమును దర్శించడము దానిని సమాధిలో వుంచడము. లేదా భూస్థాపితము చేయడం, చేసినప్పుడు ఆ వచ్చిన వారందరు మన బాధలో పాలుపంచుకుంటున్నారు.

> దురదృష్టవశాత్తు వయోవృద్ధుల సాంప్రదాయములు కనుమరుగవు చున్నవి. పిడివాదం వలన కాదు గాని వాటి సాంకేతిక శక్తి తిరిగి పోవుచున్నందువల్ల రచయితన డబ్ల్యు పాల్ జోన్స్ మధ్య, పశ్చిమ నగరములో గ్రామములలో వస్తున్న ఆచార వ్యవహారములలోని మార్పులను గూర్చి చెప్పుచూ యిలా వ్రాశాడు !
>
> చాలా చాలా వర్ధంతా కార్యక్రమాలు భూస్థాపితములను సూచిస్తున్న ఏ ఆరాధన లేకుండా జరుగుచున్నవి. ఒ జార్కుహిల్స్ అనే ఈ ప్రాంతములో కూడా మరణించిన వారిలో చాలామందికి ప్రత్యేకస్థానము లేదు. భూస్థాపిత క్రియలు జరిగించేవారు కూడా తనను చివరి ప్రార్థనను మాత్రమే చేయమని చెప్పారని వీలైనప్పుడంతా కనబడకుండా వుండమని చెప్పారని చెప్పాడు. ఆ సమయమున అతడు గులాబి మొక్కలను పెంచమని చెప్పారు.

వేరొకచోట కూడ ఇలాంటి సంఘటనలే చదివాను : చాలా ఐరోపా నగరాలలో భూస్థాపితము చేయాలని చాలామంది కోరుకుంటున్నారు. (లేకపోతే వాటిని అలాగే విడిచిపెట్టేస్తారు. అనామకులుగా : చివరి వీడ్కోలు కార్యక్రమము లేకుండానే విడిచిపెడ్తారు భూస్థాపితము చేస్తారు.

ఆర్థికముగా ముందే ఎక్కువ ఖర్చుపెట్టిన కుటుంబాలకు భూస్థాపన కార్యక్రమములు చాలా వత్తిడితెస్తాయి. అది ఒప్పుకోవలసినదే. డబ్బు ఏ విధముగా నియంత్రణ కార్యకమో ఎవరికైనా ఆశ్చర్యమైతుంది. అలాగైతే డబ్బున్న వారు కూడా ఆరాధనలు వద్దు. గుర్తించబడే సమాధులు వద్దు అనడంలో ఆంతర్యమేమి ? వారికి వారే బారమా ? లేక వారిని ప్రేమతో సహించలేదా ? సహజముగా వారిని జ్ఞాపకం

చేసుకోవాలనే కోరిక వారికి లేదేమో ? వారు మరణించినప్పుడు కూడా మరువబడవలెనని కోరుకుంటారేమో.

ప్రతి కుటుంబము మరణించే వారి నుండి తమదైన పద్ధతిలో సెలవు తీసుకోవాలి. ఫలాన పద్ధతి శ్రేష్టమైనది అని నేను చెప్పను. సాంస్కృతిక మత నేపథ్యాలు బేధించినపుడు అది ఏ విధముగా సాధ్యమౌతుంది ? ఒక వ్యక్తి ఒక పద్ధతిని అర్ధ సహితమైనదిగా భావిస్తే మరొక వ్యక్తి గౌరవించలేనిదిగ అనురక్త లేనిదిగా భావిస్తాడు. అయితే ప్రతి వ్యక్తి కూడ ఆంతర్యంలో అతడు ఎవరో ఒకరికి చెందుతాడని తెలుసుకొనవలెను. అతడు ఆయన వలననే అభివృద్ధి చెందుచున్నాడు. మరణానికి ఏవైనా కారణాలు కావచ్చు. కాని ప్రతి ఒక్కరు ఈ వీడ్కోలు యొక్క హుందాతనమును పొందాలని నేను నమ్ముతాను.

సెప్టెంబరు 11,2001 లో న్యూయార్కలోని వ్యాపారస్తంభాలు కూలిపోయినపుడు వారికి ఏమి మిగులలేదనే దుఃఖములో వున్నప్పటికి వారి ప్రియులు ఖచ్చితంగా మరణించారని అవగాహన కలిగి వుండినారు : చాలామందికి దుఃఖించ వలసిన వారెవరూ లేకపోయారు. లేదా మరణపు ఛాయలు కనబడలేదు. రంధ్రాలు మాత్రమే ఏర్పడినవి : తెరవని మెయిల్లు, బల్ల దగ్గర పూర్తి చేయలేని స్థలము, ఖాళీమంచాలు వుండినవి. హృదయ విదారకంగా వున్నాయి. లోయర్ మన్హట్టనే అనే ప్రదేశంలో జరిగిన జ్ఞాపకార్ధ కూటములో చాలా వారాల తరువాత హాజరైన ప్రతికుటుంబానికి ఆ ప్రదేశములోని మట్టి యివ్వబడినది. దుఃఖించుచున్న వారికి తమ చేతుల్లో మట్టి పట్టుకోవడం తమ ప్రియులను భూస్థాపితం చేయడానికి గాని, రక్షించడానికి గాని సాదృశ్యంగా భావించారు.

కలిగిన నష్టాన్ని ప్రతి యొక్కరు వివిధ రీతులలో సవాలు చేస్తారు. ఒకే కుటుంబములో కూడ కొన్నిసార్లు ఒక్కొక్కరి వూహ ఒక్కొక్క రకంగా వుంటుంది. మా అమ్మ మరణించిన కొద్ది రోజులకే మా నాన్నతో పాటు నేను, నా సహోదరీలు ఇంట్లో కూర్చుని కాఫి త్రాగుచూ వుండినాము. మేము మా కుటుంబములను గూర్చి మాట్లాడుకుంటు మంచి సమయమును గడిపినాము నాన్న మా సంతోషమును చూచి బాధపడి అంత త్వరంగా మామూలు స్థితికి ఎలా వచ్చామని అడిగినారు. అమ్మకోసం





ఆయన దుఃఖపడుచున్నాడని మేము చూడలేదా ? ఆయన లాగా మేమెందుకు ఆమె మరణమును ముఖ్యమైనదిగా భావించలేదు ? "మామూలు స్థితి"కి రావడము బాగుపడడానికి ముఖ్యమైన మెట్టు. ఆ రోజు బాగుచేసేవారు తీసుకున్న శ్రమను నేను గుర్తించాను. చుట్టు వున్న వారికంటే మెల్లగా బాధను తగ్గించేవారి ప్రాముఖ్యతను తెలిసికొన్నాను. రాండి తన శోధననుండి బయటపడి సాధ్యమైనంత త్వరగా తన ఉద్యోగమునకు వెళ్ళాడు. ఆ విధముగా వెళ్ళడం. ఒక అవగాహనకు రావడము చాలు. చాలామంది వారి దుఃఖము వారిని పిచ్చి వారిని చేస్తుందని అంటారు. ఒకవేళ ఉద్యోగము లేకపోతే అదే జరుగుతుంది. ప్రతి దినము వారిని బయటకు పంపించే శక్తి ఏదో ఒకటి తప్పకుండా అవసరము.

ఈ విషయమును చాలామంది ఒప్పుకోరు. ఇంకా తీవ్రమైన దుఃఖములో వుండి "మామూలు" "వ్యవహారాలు" చేసుకోలేక అంతకుముందు చేసిన తీర్మానాలు, బరువు బాధ్యతలు నిర్వహించలేకపోతున్నారు. పని చేసుకుంటున్నారు అంటే వారు దుఃఖములోనుండి బయటకు వచ్చినారని అర్ధము. అది దుఃఖము అంతమవ్వడానికి ప్రారంభము మాత్రమే. వారు నెమ్మది నెమ్మదిగా పుంజుకున్న తర్వాత వారి జీవితాలలో క్రొత్త దనమును పొందుతారు. దుఃఖములో నుండి బయటకు రావడము దుఃఖించే దానికంటే సులభము కాదని తెలుసుకుంటారు.

> క్రిస్ హో లీర్ - గోటువర్డ్ది లైట్ అనే పుస్తకములో తన పదకొండేళ్ళ కుమారుడు రక్త మార్పిడి వలన ఎయిడ్స్ వ్యాధి సోకి మరణించిన సంగతిని జ్ఞాపకము చేసుకుంటూ ఇలా వ్రాసింది.
>
> నా భర్తలో, ఇతర అబ్బాయిలలో నెమ్మది కలిగిందని నేను చెప్పగలను. అది వాస్తవముగా నిజము కాదు... బెన్ యొక్క మరణము తరువాత నా స్వంత పిల్లలను గూర్చి నేను తెలుసుకోవాలని, నా భర్తను గురించి తెలుసుకోవాలని గుర్తించాను. కష్టపరిస్థితిలో కూడ పనిచేయడం నేను నేర్చుకున్నాను. కన్నీటి ద్వారా ఒకరినొకరు ప్రేమించుకోవాలని నేర్చుకున్నాము. కాని ఇప్పుడైతే మామూలు పరిస్థితులలో ఎలా పనిచేయాలో మేము నేర్చుకోవాలి. గడియారము ఉదయము అలారం కొడ్తే మేము రాత్రి చేయడానికి కొంత పని మిగిలి వుంటున్నది.

దుఃఖిస్తున్న కుటుంబము దుఃఖించే యితర కుటుంబములతో సంబంధము పెట్టుకోవడము వలన ఆదరణ పొందురు. వారు కలుసుకునేవారు. ఏ పరిస్థితుల గుండా వెళ్ళారో అటువంటి పరిస్థితులలో ఎలా స్పందించాలో అనే అవగాహన దాని నుండి వస్తున్నది. అంతే కాకుండా ఆదరణకరమైన మాటలు పొందడమే కాకుండా ఇతరుల జాలి పొందడమే కాక వాటిని తిరిగి ఇచ్చుటలో గల సంతృప్తిని పొందుతాము.

మెరిల్ మరణము తర్వాత చాలా నెలలకు అతని భార్య మరొక స్త్రీ తన భర్తను కోల్పోయినందు వలన ఆమెను పరామర్శించడానికి మరో రాష్ట్రానికి వెళ్ళింది. ఈ ప్రయాణము ఆమె బాధను తిరుగతోడకుండ ఆమెకు ఉపశమనం కలుగజేయుటకు సహాయపడిందని కేతి నాతో చెప్పింది. మెరితాను గురించి ఇంతకుముందు అధ్యాయములో చెప్పాను.

సిడ్నీ మార్జోరి అనే దంపతులు ఐదువారాల తమ జ్యేష్ట కుమారుని పోగొట్టుకున్నారు : అతనిని భూ స్థాపితం చేసిన మరుసటి రోజు తీవ్రముగా హింసించబడిన ఒక దత్త కుమారుని వారింట్లోకి తీసుకున్నారు. వారు ఏ విధముగా వుంటారోనని మిగిలిన వారు ఆశ్చర్యపోయారు. అయితే మర్జోడి ఆ అబ్బాయి వారిలో వున్న తమ స్వంత కుమారునిపై చూపవలసిన ప్రేమను బయటికి తెచ్చిందని చెప్తుంది.

ప్రారంభములో మా ఉపాధ్యాయుని డెల్ఫ్ అనుకోని రీతిగా తమ రెండేండ్ల కుమారునిపై ప్రమాదవశాత్తు పడి చంపినప్పుడు అతడు, అతని భార్య తమ పొరుగు వారి ఇంటింటికి వెళ్ళి తమ బాధను దుఃఖాన్ని పంచుకున్నారు. తరువాత వారు ఆ అబ్బాయి వస్త్రములు, ఆట వస్తువులు తెచ్చి అదే వయస్సు గల కుమారుని కలిగిన పేద దంపతులకు ఇచ్చారు.

ప్రతి ఒక్కరు వారి దుఃఖానికి ఈ విధముగా ఉపశమనం పొందలేరు. నాకు తెలిసిన ఒక దంపతులు తమ కుమారుని కోల్పోయిన తర్వాత కొన్ని గంటలు ప్రయాణము చేసి వారిలాగానే అదే పరిస్థితులలో తమ కుమారుని పోగొట్టుకొనిన దంపతులను కలిశారు. (నేను వారిని స్మిత్స్ అని పిలుస్తాను). వారు వారిని మధ్యాహ్న భోజనమునకు పిలిచారు. విచారము ఏమంటే స్మిత్స్ అనేవారు వారి కుమార్తె మరణించుట వలన పొందిన బాధతో ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో నున్నారు. కనుక వారి ఆహ్వానాన్ని





వారు మన్నించలేదు – ఆ పరిస్థితి నుండి బయటకు రాలేకున్నారు. ఎదుటివారి నష్టము మనము మోయలేనంతగా వుంటుంది. వారు వారిని ఆహ్వానించే వారిని కూడ గౌరవించలేని స్థితిలో నున్నారు. వారు ఆహ్వానాన్ని మన్నించలేదు.

తమ ప్రియులను పోగొట్టుకొని ఒక వ్యక్తి స్మిత్స్ లాంటి దంపతులను స్వార్ధపరులుగా చిత్రీకరిస్తాడు. అది హృదయం లేనివారు చేసేది. తీవ్రముగా గాయపడిన వారు ఇతరుల జాలి దయను కొన్నిసార్లు స్వీకరించలేరు. మరింతకు వారే ఆశ్చర్య రీతిగా కోలుకుంటారు. తీర్పు తీర్చడం మన పని కాదు.

ఈ విధముగా చాలా ఉదాహరణలను త్వర త్వరగా చెప్పవచ్చును. సెప్టెంబరు 11, 2001. గూర్చి ఎలిస్ (స్వాగిల్స్) న్యూయార్క్ వాషింగ్‌టన్‌లలో వున్న బహిరంగ వ్యత్యాసాలు మిలియన్‌లు కొద్ది ప్రజలు దేశమును దాటి పోయారు. ఈ ప్రాంతములకు దూరముగా నున్న వ్యక్తులు కూడా మరణించిన వారికోసం దుఃఖించారు. న్యూయార్క్ టైమ్స్ అనే వార్తా పత్రికలో ఆమె “మేమందరము ప్రార్ధించాము” అని వ్రాసింది. “మేము ప్రలాపించాము. మరణించిన వారి పేర్లు తెలుసుకున్నాము. రక్తమిచ్చిన వారిని, డబ్బును పంపిన స్వచ్ఛంద సంస్థలను తెలుసుకున్నాము. క్రొత్త వ్యక్తుల శ్రమ మా స్వంత శ్రమలో భాగమైంది. “అయినా మేము ఇంకా నష్టములో వున్నాము అని ఆమె గుర్తించింది.” ఈ బాధ ఎట్లపోతుంది ? దీనినెట్లా నివారిస్తారు ? ఏదైన ఒక జవాబు ఇవ్వవలయునంటే అది గౌరవించదగినది కాదని, అవమానించేదిగా వుందని అని భావించాము.

ఇది ప్రమాదకరమైనది. ఒకవైపు తగ్గించడము అనే దాని సంబంధము లేకుండా వ్యాఖ్యానించినట్లు వుంటుంది. మరియొక వైపు ఆదరించవలసిన వ్యక్తిని ఇంకా పురిగొల్పినట్లు వుంటుంది. శిశువును కోల్పోయిన తల్లిని ఎవరైనా దేవుడు మరియొక దేవదూతను వుంచవలసి వున్నది అని చెప్పినప్పుడు ఆమె ఏ విధముగా స్పందిస్తుంది. దుఃఖించేవారు మొట్టమొదటగా వారి భుజముల చుట్టు చేతులుంచాలని మొట్టమొదట కోరతారు. తరువాత ఏడ్చుడానికి అనుమతిని కోరుతారు.

నాకు నెలవైన వారొకరు ఆమె తల్లి చనిపోయినప్పుడు మా తల్లి దండ్రుల యొద్దకు ఏడ్చుకుంటూ వెళ్ళి తన అవసరతను వెళ్లగ్రక్కానని చెప్పింది. వారు అదే

పనిగా ఎక్కువ సేపు విన్నారు. చివరగా మా నాన్నగారు నెమ్మదిగా "నేను అర్థము చేసుకున్నాను". అన్నారు. అంతే, ఆ మాటలు మిగతా వ్యక్తులంతా ఇచ్చిన ఆదరణ కంటే ఎక్కువగా అనిపించినవి.

లిండా కుమారుడు మాథ్యూ క్యాన్సరుతో మరణించేటప్పుడు హెన్రీ న్యూవెన్ వ్రాసిన పుస్తకమును చదివింది. దానిలో ఈ విధముగా వ్రాయబడింది. "శ్రద్ధ చూపే ఒక మౌనం శ్రద్ధ కనబరచే చాలా మాటలకంటే ఎక్కువ లోతుగా గుర్తుంటాయి." : అది ఒక సంగీతంలా కనబడింది. గడచిన వేసవి లాగానే ఆమె భర్త బ్రాడ్ మిస్టీ బర్నాల్ అను వారితో చాలా రోజులు గడిపింది. వారు ఏప్రిల్ 1999 లో కొలంబిన్ హై స్కూలులో జరిగిన రక్తపాతములో తమ కుమార్తె అయిన క్యాసిని కోల్పోయారు.

మిస్టీతో గడిపిన సమయాన్ని లిండా జ్ఞాపకము చేసుకుంటూ ఆమెను ఓదార్చుతూ పొందిన అలసటను గుర్తుకు చేసుకున్నది. ఆమె జీవితము ఎటుపోతున్నదో ఆమెకు ఆశ్చర్యమేసింది. "మా మధ్యలో చాలా మౌనం వుండేది. కొన్నిసార్లు అది అవసరమని తలంచేదాన్ని. మరికొన్ని సార్లు ఆమె నా వలన విసుగు చెందినదని బాధపడేదాన్ని". అని జ్ఞాపకము చేసుకున్నది. ఇప్పుడయితే మిస్టీ మాట్లాడలేకపోతున్నది అని లిండాకు అర్థమైంది. "బాగుచేయడానికి మాటలు పనికిరావు. మౌనమే అవసరమైనది. కావలసినది. అది బాగు చేస్తుంది". అని చెప్తూ ఈ విధముగా అంటుంది.

ఒక సంవత్సరమైన తరువాత మాథ్యూస్ యొక్క చివరి నెలలలో మిస్టీ నా గురించి ఆలోచిస్తున్నదని తెలిసింది. ఆమె తనను తాను బాధపరచుకుంటుందని తెలిసింది. ఆమె తనను తాను బాధపరచుకుంటుందని తెలిసింది. ఆమెకోసం నా కోసం బాధపడుతుందని తెలిసింది. ఆమెకు నాకు మధ్యలో ఏ మాటలు లేవు. మా మౌనములోనే ఆమెకు సన్నిహితంగా వున్నాను. కొన్నిసార్లు ఆమెతో మాట్లాడాలని ఫోన్ తీసుకున్నాను కాని మాట్లాడలేకపోయాను. చెప్పడానికి ఏమీ సంగతులు లేవు. ఒకవేళ నేను ఆమెను చూస్తే ఆమె కళ్ళలో నీళ్ళుంటాయి తప్ప మాటలుండవు.

> మాథ్యూ మరణించిన మూడు వారముల తర్వాత బ్రాయే మిస్టీ అందమైన పువ్వుల గుత్తిని "మేము మీ కోసం ప్రార్థిస్తున్నాము" అని వ్రాసిన కార్డును పంపించారు. అటువంటి పరిస్థితులలో పువ్వుల వాటిని





> పిలిచి ఆ విధముగా తయారు చేయించడము ఎంతకష్టము. ఆమెకు ఫోన్ చేసి వందనములు చెప్పాలనుకున్నాము. ఈ సారి ఫోన్‌లో మాట్లాడడము వలన నేను బాగైతానని తలంచాను.
>
> ఆమెకు ఫోన్ చేసి ఆమె స్వరాన్ని ధ్వనిని గుర్తించాను. కనుక నేను "నేను లిండాను మాట్లాడుచున్నాను. హిమిస్టీ పువ్వుల గుత్తి కోసం వందనములు నేను నిన్ను ప్రేమిస్తున్నాను". అని చెప్పాను. ఆ తరువాత నేను గట్టిగా ఏడ్చేశాను. ఆమెలో బాధ - నాలో బాధ - చెప్పడానికి ఇంకేముంది ? నేను దుఃఖముతో ఫోన్ పెట్టేశాను.

మాథ్యూ మరణించుటకు ముందురోజు లిండా చాలాసేపు అతనితో గడిపింది. తన స్నేహితురాలితో కూడా మాథ్యూ దగ్గర మౌనంగా కూర్చొని వున్నది. కొన్ని రోజులైన తరువాత అదే స్నేహితురాలు మరియొక స్త్రీతో అక్కడికి వచ్చింది. ఆ ముగ్గురు కండ్ల వెంట నీరు కారుతూ చెంపపైకి వస్తున్న చేతులెత్తి పట్టుకున్నారు. "ఒకరి బాధను ఒకరు తెలిసికొని మౌనమును వహించడము కన్న ప్రత్యేకమైనవి ఏమియు లేవు. అది గాఢమైన ప్రేమను కనపరచడమే." అని లిండా అన్నది. సామాన్యముగా చెప్పే విషయములు సహాయకరంగా వుండడము అరుదు. ప్రతి ఒక్కరిని దుఃఖము సురక్షితముగా వుండవలయునంటే ఒక విషయము అవసరము : అది అంత త్వరగా దాటిపోయే విషయము కాదని తెలుసుకొనవలయును. దుఃఖము చాలా సమయము, స్థలము తీసుకొంటున్నది. నీవు ప్రేమించిన ఒకరిని కోల్పోవడము త్రిప్పి వేయబడని మార్పును ప్రయాసను తెలిపే సమయము నీతో పోరాడుచున్న భావోద్రేకములను క్రమపరచే ప్రదేశము.

ఒక మరణం తరువాత మొదటి రోజులలో ఆశ్చర్యకరమైన బలమును కొందరు పొందుదురు. కాని వీరు కూడ వారి నష్టాన్ని ఆలోచించి పూర్తిగా ప్రభావితులగుదురు. కొంతమంది సర్దుకొనుటకు సమయము అవసరము లేదు ఎట్లా ? నాకు తెలిసిన ఒక నలుబై అయిదు సంవత్సరముల వ్యక్తి ఈ సంవత్సరముల వరకు తన తండ్రి పదిసంవత్సరముల క్రితము ఎలా మరణించాడో బహిరంగముగ మాట్లాడలేకపోయేది. నా భార్య యొక్క స్నేహితురాలు తన ఒక్కగానొక్క కుమార్తెను కపాలానికి సంబంధించిన

అనేక రోగముల చేత మరణించినది. ఇప్పటికి ఇరవై సంవత్సరములైనను అప్పుడప్పుడు ఏడుస్తూనే వుంది. త్వరగా కోలుకోవాల అనే పరిస్థితి మరొకదానికి దారితీస్తుంది. అది ఎప్పుడు బాధపడుచు వుండటం కావచ్చు. కాలము బాగు చేస్తున్నది అన్నది "సామాన్య జ్ఞానము" అయినా అది ప్రతి యొక్కరి విషయములో సత్యము కాదు. కొందరిలో కాలముతో పాటు వారి దుఃఖము  బాధ కూడా పెరుగుతాయి.

1955 ఓక్లహోమా నగరములో జరిగిన బాంబు బ్లాస్టులో తన ఇరవై మూడు సం॥ల కుమార్తెను ఓడ్ కోల్పోయాడు. ప్రఖ్యాతిగాంచిన "సమాప్తము" అనే సూచనను గురించి ఈ విధముగా చెప్తాడు : "ఆ మాటను నేను సహించలేను దాన్ని విని విని అలసిపోయాను. మొదటిసారి ఎవరో నన్ను అడిగినప్పుడు సమాప్తమున్నది జూలి యొక్క భూస్థాపితమే అని అన్నాను. అప్పటికి ఒక్కరోజే గడిచింది నేను ఇంకా నరకంలో వున్నట్టుగానే వున్నది. ఏదో ఒకలాగ నేను జీవిస్తున్నాను. ఇంకా సమాప్తమున్నది ఎలాగుంటుంది ? నా హృదయములో ఒక భాగము వెళ్ళిపోయింది.

అలెక్సిన్ అనే స్త్రీ యొక్క సోదరుడు ఆత్మహత్య చేసుకొని వున్నాడు. అది జరిగిన 30 సం॥లకు కూడా ఆమె దాన్ని గురించి బాధపడుచున్నది. "ఆ బాధ ఇంకా వున్నది. దాన్ని ఏ విధముగా భరించానో ఆశ్చర్యమనిపిస్తుంది. అది ఏదో నేను చెప్పిందా లేక చేసిందా". కొన్ని సార్లు బాహ్య సంబంధమైన రూపకల్పనలు ఆదరణ వాక్యములు లేదా ప్రోత్సాహాలు సంతోషమిచ్చే జ్ఞాపకములు ఒకవ్యక్తి పొందుచున్న అపరాధభావాన్ని తీసివేయలేవు.

సూక్ష్మంగా చెప్పాలంటే దుఃఖము అనే పొడుపు కథకు "సమాధానం" లేదు. అయితే సమాజము మరియు దుఃఖము అయిన ఆశీర్వాదములు అనుభవించిన వారి అవగాహన దుఃఖమునకు సమాధానమియ్యవచ్చు. కాని ఒంటరియైన ఒకవ్యక్తి బలహీనుడిగా వుండవచ్చును. కాని భారమైన బాధ్యతలను మోయగలడు. లేదా దుఃఖమును పంచుకొన్నప్పుడు అది తేలిక అవుతుంది.

యథార్థముగా దుఃఖించేవారు ఆదరణను పొందుదురు. ఎటులనగా దేవుడు కష్టాలనుండి, బాధలనుండి మనలను కాపాడి ఆశ్రయమిస్తాడు. అది తెలుసుకున్నప్పుడు దుఃఖించే వారికి ఆయన సమీపముగా వున్నానని వాగ్దానము పొందిన వారికి ఆదరణ లభిస్తుంది. కీర్తన 4:34 లో ఈ విధముగా వ్రాయబడివున్నది. "విరిగి నలిగిన హృదయము కలిగిన వారికి యెహోవా ఆసన్నుడు. నలిగిన మనస్సు గలిగిన వారిని ఆయన రక్షించును."



# 19. పునరుత్థానము

జొహన్నెసు బ్రాహము యొక్క విలాపగీతము 1867 లో మొదటిసారిగా పాడినారు. ప్రజలంతా ఆశ్చర్యపోయారు. సంగీతములో మరణించిన వారి కోసము మామూలు ప్రార్థనలు వుంచడానికి బదులు వ్రాసిన వ్యక్తి లేఖనాలలో నుండి ఆదరణను నిరీక్షణను వ్రాశాడు.

ఇప్పుడు మీకు విచారమున్నది; అయినా నేను నిన్ను చూస్తాను.

మీ హృదయము ఆనందిస్తున్నది. మరియు మీ ఆనందము మీ నుండి
ఏ వ్యక్తి కూడ తీసుకొని పోలేదు.

ఒకని తల్లి అతనిని ఆదరించునట్లు నేను నిన్ను ఆదరిస్తాను.

నేను ప్రయాసపడ్డాను. శ్రమపడ్డాను కాని విశ్రాంతి దొరికింది.

అలాగే నీవు కూడా విశ్రాంతి పొందుతావు.

కళాత్మకంగా చెప్పాలంటే ఇలాంటి పాటలు పాత జీవితాలకు క్రొత్త వూపిరిపోసే బ్రాహ్మము యొక్క తలాంతు తెలుస్తుంది. అయితే దానిలో గుర్తించదగిన మరియొక కోణము వుంది. 2 సం॥ల క్రితము అతని తల్లి మరణించినది. ఆయనకు కలిగిన దుఃఖమును నివారించడానికి క్రొత్త సృజనాత్మకమైన విధానాన్ని కనుగొన్నాడు. అది దుఃఖానికి ఉపశమనం కలిగించే కొలబద్దంగా వున్నది.

రెండు దశాబ్దాల క్రితము నా తల్లి దండ్రులిద్దరనూ కోల్పోయాను. అయినా

ఇప్పటికి ఆ బాధను భరిస్తూనే వున్నాను. నా కనిపిస్తుంది బ్రాహము తన తలాంతుల వలన తన తల్లిని కోల్పోయిన బాధను "జయించాడేమో" చాలావరకు అతడు ఏండ్ల తరబడి దుఃఖించాడు. అయినప్పటికి అతని విలాప (కీర్తన) గీతము మరించలేని వాస్తవాన్ని తెలుపుతుంది సంపూర్ణముగా సమాప్తము అనేది లేదు. దుఃఖము అనునది కఠినమైన దీర్ఘకాలము వుండే వాస్తవము. చివరకు విచారము తొలగిపోయి నిరీక్షణ రావాలి. అదే గొప్ప వాస్తవము.

అన్ని సంస్కృతులలో పురుషులు, స్త్రీలు ఆదరణ ధైర్యము మరణమే అంతిమము కాదు అనే విశ్వాసములో పొందుతారు. అది మంచి జీవితం ముందుంది. అనే దానితో వస్తుంది. తరువాతి జీవితం ఏ విధముగా వస్తుంది ? అది ఏ ఆకారములో వుంటుంది అనే ప్రశ్నలు శతాబ్దాల నుండి మానవులలో అలుముకున్నాయి : వీటి సమాధానములతో సులభముగా మరియొక పుస్తకమును వ్రాయవచ్చును.

సామాన్యముగా మాట్లాడితే ప్రపంచములోని గొప్ప మతాలన్ని మన శరీరాలన్ని క్రుళ్ళిపోయి భూమిలోనికి పోతాయని మన ఆత్మలు వేరొక ప్రాంతానికి విడుదల పొందుతాయి లేదా వాటి మూలము దగ్గరకే తిరిగి వెళ్ళుతాయని లేదా వేరొక ఆకారమును పొందడానికి వెళ్తాయని – ఒప్పుకుంటాయి. రచయిత క్లారెన్స్ బౌమానే ఈ విధంగా వ్రాస్తారు : పదార్థము కాని మన మనస్సు కృషించిపోదు. కాని అనంతమైన ఆత్మీయ అప్పగింతలకు లోనౌతుంది. క్రుళ్ళి పోయే మన శరీరము భూగ్రహములో కలిసిపోయినట్లుగా మన మానసిక, ఆధ్యాత్మిక భావాలు మూలమైన అన్ని తెలిసిన ఎల్లప్పుడు ఉనికి కలిగి వున్న దానిలోనికి రూపాంతరము చెందుతాయి.

ఇదే విషయమును వేరే పదజాలముతో మా తాతగారు రచయిత ఎవర్ హార్డు ఆర్నాల్డ్ ఇలా చెప్తాడు. మన శరీరము, రక్తము, ఎముకలు, నిజమైన, తీవ్రమైన, వాస్తవమైన, జ్ఞానములో లేవు. అవి క్షయమైనవి గనుక మరణించును. అదే సమయములో మన ఉనికికి వాస్తవ పీఠమైన ఆత్మ క్షయత నుంచి అక్షయతలోనికి వెళ్ళుచున్నది. పరిమితమైన సమయము నుండి అపరిమితమైన సమయములోనికి వెల్తుంది. అది దేహములో నుండి తిరిగి శ్వాసించిన లేదా ఊపిరి పూదిన నిర్మాణకుడైన దేవుని యొద్దకు వెళ్ళుచున్నది. అందువలననే మానవుని ఆత్మ దేవుని కొరకు నిత్యము ఆశిస్తున్నది.





మనము మరణించడానికి బదులు "నిత్యత్వములోనికి పిలువబడుతాము" ఆయనతో ఐక్యము చేయబడుతాము.

క్రైస్తవులు అని పిలువబడే మనకు అటువంటి భవిష్యత్తు యేసు యొక్క పునరుత్థానము లేకుండా సాధ్యపడదు. "మనుష్య కుమారుడు" మరియు రాజుగా దాని వెల చెల్లించాడు – అదే బహిరంగంగా క్రూరంగా రోమీయుల క్రూరమైన సిలువకు అప్పగించబడడం ఆయన మరణం ఏకాంతంగా చారిత్రాత్మక సంఘటన కాదు కాని (తనకు తానే సూచనగా చెప్పిన మాట "నన్ను వెంబడించుడి"). మనమాయనతో కూడ నిత్యజీవితములో పాలుపొందాలంటే తప్పించుకోలేని ఈ ద్వారము గుండానే ప్రవేశించాలి. "తన ప్రాణమును రక్షించుకొనకోరువాడు. దానిని పోగొట్టుకొనును. కాని నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని దక్కించుకొనును."

మన మార్గములు క్రీస్తును కనుగొనాలంటే మరణభయము అవగాహన అవడమే గాక అది సామాన్యము అని తెలియాలి. ఆయన తానే బాధతో "నా తండ్రి ! నన్నెందుకు చెయ్యి విడిచితివని" కేక వేశాడు మరియు "నా నుండి ఈ గిన్నెను తొలగించుము" అని ప్రాధేయ పడ్డాడు. నేను నా తండ్రి ద్వారా సిలువ కథనము వినినప్పుడు ఆ క్రూరత్వాన్ని నేను భరించలేకపోయాను. నాలోని ప్రతి అణువు తిరుగుబాటు చేసింది. శుభ శుక్రవారం క్రూరత్వము లేకుండా పునరుత్థాన పండుగ ఎందుకు సంభవించదు? చాలా సంవత్సరములకు నేను అంగీకరించగల సమాధానమును కనుగొన్నాను : చలికాలం లేకుండా వసంతకాలము లేనట్లు – సూర్యోదయ మహిమ చీకటిని పారద్రోలకపోతే దానికి గుర్తింపు లేనట్లు – క్రొత్త జీవితానికి ముందు బాధకరమైన శ్రమ జీవితం వుండాలి. ఈ సత్యాన్ని తెలుసుకొనుట ద్వారా క్రమక్రమముగా నాలోని మరణ భయాన్ని జయించాను.

సమాధి తరువాత జీవితాన్ని నమ్మనివారు ఆ విషయమును అప్రస్తుతముగా భావించి భవిష్యత్తును వర్ణించలేదు. నమ్మలేని నిరీక్షణలతో, వూహలతో వుంటారని అర్థము అగుచున్నది. అయితే పునరుత్థానములో నమ్మకమున్న మరణిస్తున్న ఒక వ్యక్తికి ఇది ఒక ఆటంకము కాదు. ఇది ధైర్యానికి, బలమునకు మూలము. ఎంత వాస్తవమంటే ఇది అతనికి శారీరకంగా సరిచేస్తుంది కూడా. కొన్నిసార్లు ఇది చిరునవ్వు నవ్వినంత

సులభమైనది. కొన్ని సార్లు ఊహించని శక్తి యొక్క విస్ఫోటనము లేదా చలనము. మాటలు హఠాత్తుగా రప్పించేసే శక్తి. మరణించపోతున్న వ్యక్తి నిత్యత్వం యొక్క ప్రారంభ ప్రాంతములో వున్నాడు. ఇలాంటి క్షణములు ఆత్మ యొక్క శాశ్వతత్వమును సూచిస్తాయి – కృషించిపోయిన, క్రుళ్ళిపోయిన శరీరము కూడా అందంగా వుంటుంది. విలియం బ్లాక్ అనే కవి పరలోకము, నరకము, సమయము, నిత్యత్వము అనే అంశాల చేత జీవితమంతా చెరపట్టబడినాడు. అతనికి మరణించడమన్నది "ఒక గది నుండి మరియొక గదిలోనికి ప్రవేశించుట కంటే గొప్పది కాదని చెప్తాడు. ఈ నిశ్చయత ఆయన చివరి గంటల వరకు నిలిచివుందని ఆయన భార్య చెప్పుచున్నది. ఆ చివరి సమయమును ఆయన మంచములో పరుండి బలహీనంగా వున్నా సంతోషంగా వుండి ఒక పాట తరువాత మరియొక పాటను పాడుచూ గడిపాడు.

సోరెన్ కిర్కే గార్డు అనే దేవశాస్త్రజ్ఞుడు ఇదే రకమైన ఆనందముతో తన 43 వ సం॥ మరణించాడు – అది అంతము కాదు. ఆరంభం అనే నిశ్చయతతో మరణించాడు. దానిని గురించి అతని బంధువు ఇలా వ్రాశాడు.

> ఆత్మ తన భూ సంబంధమైన పరిధిలో నుండి మహిమలోకి ప్రవేశించుట నేను చూడలేదు... అతడు నా చేతిని తన రెండు చేతులలోనికి తీసుకున్నాడు – ఆయన చేతులు ఎంత చిన్నగా, ఎంత మెత్తగా, తెల్లగా వున్నాయి :– "వచ్చినందుకు వందనములు, ఇక నీకు వీడ్కోలు అన్నాడు" అయితే ఈ మాటలకు తగిన చూపులు కలిశాయి. నేను అదివరకెన్నడు ఆ విధముగా చూడలేదు అవి లోపలి నుండి ఆశీర్వాదకరమైన వెలుగులోనికి ప్రకాశించినవి. గది అంతా కూడా వెలుగుతో నిండినట్లుగా అనిపించింది. ఆ కళ్ళలో వెలుగుకు మూలము హృదయ పూర్వక ప్రేమ విచారమును తొలగించే ఆనందము, మనస్సును దోచే యధార్థమైన మనస్సు. సంతోషం కలిగించే చిరునవ్వు. అన్ని ఆ చూపులో నిండివున్నవి.

92 సం॥ల వయస్సు గల జాబెజ్ రెండవ ప్రపంచ యుద్ధమునందు ఇంగ్లండులో మా తల్లిదండ్రులకు తెలిసిన వ్యక్తి అదే రకమైన ఆనందముతో మరణమును ఎదుర్కొన్నాడు. అయినా దానికి మరొక కోణము వున్నది. ఈ తెల్లని గడ్డము గల వృద్ధునికి తన మీద





తనకు ఏ మాత్రము శ్రద్ధ లేదని మా నాన్న చెప్తాడు. కుర్చీలో కూర్చుని పండిన చేలను చూస్తూ రానైయున్న దేవుని కోత కాలమును భూమి మీదకు రానై వున్న నిత్య మహిమను గూర్చి చెప్పేవాడు. ఈయన ప్రతిదినము దేవుని రాకడ కోసము ఎదురుచూసిన వ్యక్తి.

అటువంటి దృశ్యమును అరుదుగా చూస్తాము. ఇటువంటి ఆలోచన, దుఃఖము, వ్యాధిని, మరణ భయమును దూరపరచుచున్నది. మన ఆలోచన పరిమితమైనదైన మన చివరి దినములను ఆందోళనలో భయముతో గడపరాదు. అతని తల్లి యొక్క చివరి పదిరోజులను జ్ఞాపకము చేసుకుంటూ రచయిత డోరతి డే మనము ఆవగింజంత విశ్వాసము అనే ఉపమానమును జ్ఞాపకము చేసుకున్నంత కాలము మనము సందేహములో, నిస్పృహలో వుంటాము. ఆ సమయములో అతడు తన తల్లి ప్రక్కనే వుండినాడు. మరణిస్తున్న వ్యక్తి ప్రక్కలో కూర్చుని ఏమి జరుగబోతోందో అని ఆసక్తితో చూడటం... అది ఒక పోరాటం భయంకరమైన మగ్గిపోయిన శారీరకంగా శ్వాసించడానికి మ్రింగడానికి జీవించడానికి ఒక శారీరక పోరాటం.

మరణిస్తున్న వారిని గురించి మాట్లాడటం చాలా కష్టం. అయినా అప్పుడప్పుడు మనం మాట్లాడుతునే వుంటాం. ఒక గ్రుడ్డివాడు రంగులను గురించి వూహించినట్లుగా మనము మరణానంతరజీవితము వూహించలేమని ఆమెకు చెప్పాను. అంతుగాకుండ విశ్వాసము గురించి ఆమెతో మాట్లాడినాను. అంతిమ స్థితికి మన జ్ఞానము అవగాహన ఒక వంతెనలా ఎలా పనిచేస్తాయో చెప్పాను. అయితే అవతలి ఒడ్డుకు మాత్రం జ్ఞానము అవగాహన అవతలి యొడ్డుకు చేరవు. "ఓ దేవా ! నీ యందు విశ్వాసము వుంచుచున్నాను అపనమ్మకము లేకుండునట్లు నాకు సహాయము చేయుము". అని మనము ప్రార్థించాలి. అది ఒక అద్భుతమైన ప్రార్థన.

విశ్వాసులైన వారికి మరణము జీవితాన్ని తీసుకొనిపోయే శక్తి కాదని మనము గుర్తించుకోవాలి. అయితే మరణము మార్పును తెస్తుంది. మనమెక్కడ నివసించే ఈ ప్రాణము తీసికొనిపోయిన తరువాత నిత్యమైన ఒక నివాసము మన కోసము పరలోకంలో ఇంకా వేచి వుంటుంది. రూపాంతరము చెందే దినమును గూర్చి మాట్లాడుటకు విశ్వాసములో కొలతలు అవసరము లేదు. మన చుట్టూ జరుగుచున్నదే ప్రకృతిలో వున్నదే ఒక అద్భుతంగా మారవచ్చు – ఒక గొంగలి పురుగు సీతాకోకచిలుకగా మార్పు

చెందడం, గట్టిగా నున్న విత్తనములో నుండి మొలక రావడం అద్భుతాలే. ఇప్పుడు జరుగుచున్న అద్భుతములు మనకు బాగా తెలిసినవి కావు. మరణిస్తున్న వ్యక్తుల అంతిమ దశ చూసి కూడా మరియొక స్థితిని నేను వూహించాను – దానిని నిత్యత్వము లేదా పరలోకము లేదా దేవుని రాజ్యము అనవచ్చు – ఫైనల్ గిఫ్ట్స్ అనే పుస్తకములో ఆస్పత్రిలో పరిచర్య చేసేవారు చెప్పిన మాటలు ఇది జీవితకాల శ్రద్ధను అంతము చేసుకునే వారి సామాన్య అనుభవము.

> మరణిస్తున్న వ్యక్తులు గొప్ప కాంతిని లేదా మరియొక ప్రాంతాన్ని చూస్తారు. కొంతమంది వారి జీవితాన్ని పునశ్చరణ చేసుకొని జీవితము యొక్క అర్థమును సంపూర్ణముగా అవగాహణ చేసుకుంటారు... వారు తరచుగా వేరొక లోకములో వుండి అందులో వేచి వున్న వారిని చూస్తూంటారు. వారు కొన్ని వివరణలు మాత్రమే తెలిపినా వేరొక ప్రపంచాన్ని గురించి అద్భుతముగా వుందని, ఆశ్చర్యకరముగా వుందని, నెమ్మదిగా వుందని, అందంగా వుందని చెప్పుతారు. మనకు కనిపించని వారిని గురించి మాట్లాడుతారు... వారు వారిచే ప్రేమించబడిన వారుగాని, వారికి బాగుగా తెలిసినవారుగాని, అయివుంటారు. వారు వారి మరణము ఎప్పుడు సంభవిస్తుందో కూడ చెప్పగలరు.

ఇంతకు ముందు అధ్యాయములో నేను ప్రస్తావించిన నిక్ అతని సోదరుని చివరి నిట్టూర్పులను గురించి ఆయన ఆ గదిలో ఎవరో వున్నట్టుగా మరొక ప్రదేశం వున్నట్టుగా తెలిసికొన్నట్లు కనబడింది.

> మ్యాథ్యూ మరణించిన వెంటనే అతని భార్య సంగీతము లాంటి ఒక శబ్దము వినబడిందని చెప్పుచున్నది. అది ఒక గానకచేరిలా పెద్ద గుంపు పాడినట్లు వినబడింది. అది తమాషాగా కనబడవచ్చు. కాని శబ్దము వినబడడం మాత్రం నిశ్చయం. నేను కూడా విన్నాను. ఏదో ఒక శబ్దం వినబడింది. అది నన్ను నా ఆలోచనను భిన్నంగా వుండేటట్లు చేసింది. వేరొక లోకముతో మనకు ఆంతర్యములో సంబంధమున్నది. కాని కొన్ని సార్లు అది యొక వూహ అని అనుకుంటాము. మన యొక్క ప్రణాళికలు





> అల్పమైనవి. మన జీవితాలు అల్పమైనవి. అయితే అటువంటిది కానిదా వేరొకటి వుంది. అనేదే ఆంతర్య సంబంధము.

మనము సమయానికి, స్థలానికి పరిమితమయ్యాము కాబట్టి అటువంటి విషయములను మనము వూహలో మాత్రమే అర్థము చేసుకోగలము. అపోస్తలుడైన పౌలు చెప్పినట్లు మనము "అద్దములో చూచినట్లు" సూచనగా చూస్తాము. నిత్యత్వములో నున్న అన్ని విషయములు అదే రకముగా చూస్తాము – నిక్ కనుగొనినట్లుగా – మన లోకాన్ని మార్చివేస్తుంది. పరలోకమన్నది "ఆకాశములో అందని ద్రాక్ష" అని గుర్తు చేస్తుంది. అది మర్మముతో కొండినదైన ఇప్పుడు ఇక్కడ వాస్తవము. ఈ పుస్తకమును నేను సహోదరి మరిమన్నె కథతో ప్రారంభించాను. ఆమె చనిపోయినప్పుడు నాకు నా వయస్సు 6 సం॥ అది మా కుటుంబములో మొదటి మరణము కాదు. 8 సం॥ల క్రితమే మా తల్లి దండ్రులు ఎమ్మి అని తమ జ్యేష్ఠ కుమార్తెను కోల్పోయినారు. అప్పటికి ఆమె వయస్సు 3 నెలలు ఆమె దుఃఖము యొక్క లోతులను మా అమ్మగారి దినచర్య పుస్తకములో చూడవచ్చు. అయినప్పటికిని ఆ మాటలు దేవని వాగ్దానమైన పునరుత్థానాన్ని ప్రతిబింబిస్తాయి. ఆ మాటలతో నేను ఈ పుస్తకమును ముగించవలయు ననుకున్నాను. ప్రేమ భయము కంటే గొప్పదని గుర్తు చేస్తూ జీవము మరణము కంటే శక్తివంతమైనదని ఆ మాటలు గుర్తు చేస్తాయి. ఆ మాటలు ఎల్లప్పుడు నాకు నిరీక్షణను కలుగజేస్తాయి.

> మా బిడ్డ యొక్క చివరి దినములు మేము భరించడానికి చాలా కష్టపడ్డాము. అయినప్పటికిని దేవుని యొక్క సమీపత్వాన్ని ఆయన వాగ్దానపు గొప్పదనమును, శక్తిని, నెరవేర్పును అనుభవించాము. మేము మా చిన్న బిడ్డ కొరకు విజ్ఞాపన చేసినప్పుడు అంతా మా ఆంతర్యములో మరణపు శక్తి పారిపోయి అమ్మాయి ఉజ్జీవింపబడేది. అంతుకుముందు ఆమె అచేతనముగా, స్పందన లేకుండా సగము తెరచిన కన్నులతో, పై ఊపిరితో బలహీనమైన నాడితో వుండేది. ఇప్పుడైతే ఆమె కన్నులు తెరచి మా వైపు చూసి ఏడుస్తున్నది. తన చేతులు కదలిస్తున్నది. మా స్పర్శకు స్పందిస్తున్నది.
>
> ఆమె గదిలో నున్న ప్రేమ పూర్వక వాతావరణం ఇల్లంతటిని నింపింది.

మా ఇద్దరినీ ఐక్యపరిచింది. మేము వంతుల వారిగా ఆమె దగ్గర వేచి వుంటున్నాము. అది చాలా కష్టతరమైన పోరాటం. ఆమె చాలా తీవ్రముగా పోరాడినది. ఆమె చిన్న బిడ్డ కాబట్టి జయించలేదనిపించింది.

ఆమె మరణించడానికి ముందు ఆమె కన్నులను పెద్దగా అంతకుముందు ఎన్నడు లేనంతగా తెరచింది. ఆ తరువాత వేరొక రాజ్యమును తదేకంగా చూస్తూ స్పష్టముగా మా ఇద్దరివైపు చాలాసేపు చూసింది. ఆ కన్నులలో ఏ మాత్రము దుఃఖము గాని, కష్టము కాని కనబడలేదు, కాని వేరొక ప్రపంచము నుండి సందేశం వుంది - సంతోషము అనే సందేశం. ఆమె కన్నులు మబ్బుగా, మిగతగా లేవు. కాని ప్రకాశవంతముగా మెరిస్తూ వున్నవి. ఆమె మాటల్లో ఏమీ చెప్పలేదు. కాని ఆమె కన్నులు క్రీస్తులో వున్న చెప్పశక్యము కాని ఆనందము పరలోకపు వైభవానికి సాక్ష్యముగా వున్నవి. ఈ విధముగా తదేకంగా చూస్తూ మా ప్రియమైన కుమార్తె మా నుండి వీడ్కోలు తీసుకున్నది. నేను ఆమె యొక్క ప్రకాశవంతమైన కన్నులను ఎన్నటెన్నటికి మరచిపోలేను.



# తుది పలుకులు

ఒక వ్యక్తి మరణిస్తున్నాడంటే నిత్యత్వం అతని తలుపులు తట్టుచున్నదని స్పష్టమైనది. అయినా మనందరి తలుపులు కూడా ఎల్లప్పుడు తట్టబడటం లేదా ? మనము వృద్ధులమైనా లేదా అనారోగ్యముతో వున్నా దీనిని వూహించడం కష్టము కాదు. మంచి ఆరోగ్యంతో వున్నవారికి లేదా జీవితము యొక్క ప్రారంభదశలో వున్నవారికి దీనిని వూహించడం చాలా కష్టము. అలాంటప్పుడు మరణము మనలను వెనుకకు లాగేదిగా వుంటుంది. మరణము అయిష్టమైన ఒక సూచనగా లాగి పడవేయవలసిన పరిస్థితి అది. సుదీర్ఘమైన సంతోష జీవితము యొక్క ప్రతి స్వప్నము వాస్తవము కానేరదు. ఒకవేళ దానిని మనము వెనుకకు లాగినా మనము ఉదయమున ఎప్పుడు లేస్తామో మనకు తెలియదు. ఒకవేళ మనముందు దశాబ్దాలు వుండవచ్చు. లేదా కొన్ని దినములే వుండవచ్చు కాని నిద్రించిన తరువాత లేవడము అన్నది ఎవరూ చెప్పలేరు. కొన్ని వారముల ముందు 32 సం॥ల బంధువురాలు కార్‌మన్ అనే ఒక సెకండరీ గ్రేడు ఉపాధ్యాయిని నలుగురు పిల్లల తల్లి ఒక తల్లిగా, ఒక ఉద్యోగిగా తన జీవితమును సమతౌల్యము చేస్తూ అవిశ్రాంతముగా వుండేది. అదే సమయంలో కపాలము యొక్క అనేక జబ్బులు వున్నట్లుగా నిర్ధారింపబడి నల్లబల్ల దగ్గర నిలబడలేక తన బిడ్డకు స్నానము చేయించలేక సతమతమగుచు వుండేది. కొన్ని వారముల క్రితము ఆమె మా చిన్న కుమార్తె యొక్క వివాహములో వయోలిన్ వాయించింది. ఇప్పుడయితే తన తలకూడ ఎత్తలేనంత బలహీనతతో వుంది. క్యార్మన్ వ్యాధి యొక్క స్వభావమును బట్టి త్వరలోనే ఆమె కోలుకుంటుందని తెలిసింది. అయితే ఆమె తన శేషజీవితమంతా చక్రాలబండికి అంకితం కావలసిందే.

బెన్ అనే 68 సం॥ మా బంధువుకు ఈ మధ్య కాలంలో క్యాన్సర్ వ్యాధి సోకింది. ఆయన జబ్బు నిర్ధారణ అయ్యే సమయమునకు ఆ వ్యాధి శస్త్ర చికిత్సకు కాని కీయో చికిత్సకు గాని స్పందించడము అవన్నీ ఏమి సహాయము చేయలేవని తెలిసింది. ఒక్కొక్క సమయములో నిలకడగా నుండి నొప్పి నివారణ మందులతో హార్మోన్లకు సంబంధించిన మందులతో ఏ సమయము లోనైన కొండ చరియలలో ప్రయాణించేవారు - ప్రాముఖ్యముగా వ్యాధి ఎక్కువైన రోజులలో చాలా బాధను అనుభవించేవారు అదే

సమయములో రహస్యంగా ఏమి చేసేవాడో వూహించనంతగా మసలుకొనేవాడు; నస, జ్వరములు, విశ్రాంతి లేని రాత్రులు జ్ఞాపకమునకు వచ్చి కన్నీరు కారుస్తాడు. అతని 40 సం॥ల వయస్సుగల భార్య అతనిని వదలిపెట్టి వెళ్ళినది.

ఆయనకొన్న వైద్యపరమైన పరిస్థితుల వలన ప్రతిదినము ఆయన మరణమును గురించి ఆలోచించేవాడు. భయము అనే దయ్యము అతనిని ఆవరించివున్నది. ఎవరైనా ఒకరు అతనికి ఇష్టపడిన మనకంటే ఎక్కువగా ఆయన తన అల్పజీవితమును గూర్చిన స్పృహ కలిగి వుంటాడు. మనమందరము కూడా దేవుని దృష్టిలో సమానము కాదా ! జీవితము యొక్క అశాశ్వతత్వము తెలిసి ఒక వారము లేదా రెండు వారములు చివరివిగా వున్నప్పుడు ప్రతి వ్యాధి. ప్రతి మరణము మన యొక్క ఉనికిని సవాలుచెయ్యదా ! జోసఫ్ కాన్ రాడ్ అనే రచయిత లాడ్జిమే అనే పుస్తకములో మనం ఇష్టపడినను, ఇష్టపడకపోయినను మన దినములన్ని లెక్కించబడియున్నవని చెప్తాడు. "మన చివరి మాటలు చెప్పడానికి కూడా సమయముండదు – అది ప్రేమతో కూడిన చివరిమాట కావచ్చు. లేదా కోరికతో కూడిన చివరిమాట కావచ్చు. లేదా విశ్వాసమును గూర్చిన తుదిమాట కావచ్చు. లేదా తిరస్కారమును గూర్చిన తుదిమాట కావచ్చు" అని హెచ్చరిస్తాడు.

మరణించే వారి దగ్గర వేచివుండడం వణకు పుట్టించే అనుభవం. అయితే మరణమునకు చివరిమాట అవసరము లేదు. ఒకవేళ కావాలంటే చాలాసేపు దానిని గురించి ఆలోచిస్తుంటాను కాబట్టి అలా అడగాల్సివస్తుంది. జంతువులు వాహనము యొక్క వెలుగులకు భయపడినట్లు మరణమునకు భయపడతాము. ఆ తరువాత వచ్చే నిత్యజీవము యొక్క వాగ్దానమును మరచిపోతాము. బాన్‌హో ఎఫర్ అనేవాడు సరియైన రీతిగా ఇలా అంటాడు :

> మరణించే విధానముపై మనము ఎక్కువ శ్రద్ధ కలిగివుంటాము. కాని మరణమును గురించి ఆలోచించము మరణమును జయించడం కంటే మరణించే విధానముపై ఎక్కువ శ్రద్ధ కలిగి వుంటాము. సోక్రటీస్ మరణించే విధానముపై నైపుణ్యమును సంపాదించాడు. క్రీస్తు చివరి శత్రువుగా మరణమును జయించాడు. ఈ రెండింటి మధ్య రెండు వాస్తవమైన భేదాలు వున్నాయి : మొదటిది పరిమితమైన మానవుల అవకాశాలు. రెండవది పునరుత్థానము. ఆర్స్ మోరియన్ ది – మరణించే కళ – అది ఒక వరము కాదు. మనలను శుద్ధీకరించే క్రొత్త గాలి మన ఈ లోకములో వీస్తున్నది. క్రీస్తు పునరుత్థానము మాత్రమే ఆ విధముగా చేయగలదు. ఆర్కుమెడిస్ చేసిన సవాలుకు ఇదిగో ఇక్కడ సమాధానమున్నది : "నాకు నిలబడుటకు కొంచెము స్థలమివ్వండి. నేను భూమినే కదలిస్తాను." వారి అనుదిన జీవితంలో చాలా కొద్ది మంది మాత్రమే ఆ విధముగా నమ్మి జీవించారు. కాని చాలామంది జీవితములు మారిపోయినవి... పునరుత్థాన వెలుగులో జీవించడం అనుటకు అదియే అర్థము.

బాన్ హోయఫర్ ఒక ఆధునిక హతసాక్షి, అతను హిట్లరు యొక్క మూడవ సామ్రాజ్యము నాజీ పరిపాలనను తృణీకరించి భయము లేకుండ స్వారీ చేసినందుకు చంపబడ్డాడు. ఈ మాటలు ఆయన ధైర్య సాహసములకు తాళపు చెవులు వాటిలో చాలా జ్ఞానమున్నది. అది ఒక శ్రేష్టమైన ఒక ఆలోచన – అదియే అనుసరించవలసిన మార్గము. మరణ భయమును జయించవలెనంటె జీవితమును మరణ భయము లేకుండా అర్థవంతముగా జీవించడమే.

ఇది ఆర్భాటముగా కనిపిస్తున్నది. కాని ఇది వాస్తవముగా సరళమైనది. ఇతరుల కోసం పోరాడకుండ మనం జీవించడానికి మన జీవితాలతో పోరాడడమే దాని అర్థము. దాతృత్వాన్ని ఎన్నుకోవడం దానికి మించినది. దాని అర్థము పేరు ప్రఖ్యాతులు కలిగి శక్తియుక్తులు కలిగి జీవించడము కన్నా సాత్వికముతో జీవించడము. చివరిగా మరల మరల మరణించుటకు సిద్ధముగా వుండడం – మనంతటికి మనము ప్రతి స్వార్థపూరిత ఆలోచనకు లేదు స్వార్థపూరిత పథకాలకు మరణించడం.

డికెన్స్ వ్రాసిన క్రిస్మస్ క్యారల్‌లో చేదు అనుభవములకు గురియైన వృద్ధుడైన అకౌంటెంటు స్క్రూజ్ అనే వ్యక్తి గుర్తించుకొనవలసిన ఒక సాదృశ్యమును ఇచ్చాడు. ఆయాసము, చేతులు బిగుసుకు పోవడము అనునవి గొలుసుతో కట్టివేయబడిన జీవితమును తను అనుభవించిన అవినీతి, లోభము అనే వాటితో సంధానము

చేయబడిన పెట్టెలను లాగడాన్ని సూచిస్తుంది. మానవ దయ లేకుండా ఎంతో లెక్కలు వేసుకుంటు ప్రపంచములో జీవించడము తప్పించుకో లేని చలిని భరించడము అనుమానములతో కూడిన జీవితముతో నిండివున్నది. కొద్ది కాలము క్రితమే తన్ను తాను తగ్గించుకోవడం, ఆ బాధనుండి బయటపడుటకు ప్రారంభిస్తాడు. అయితే అతనిని విడిపించడానికి ఒక్కరు కూడా వుండరు. అతడు పట్టుపడ్డాడు – తన స్వంత చెరసాలలో బంధింపబడ్డాడు. హీనమైన దశకు చేరాడు. రాత్రులలో మరణమును గూర్చి స్వప్నములచే వెంటాడబడుచున్నాడు. మరణము సమీపిస్తున్నప్పుడు దాని బాధలు భయపెట్టుచున్నవి.

ఆ తర్వాత అతడు మారిపోతాడు అవే స్వప్నాలు ఆయన నుండి వెడలిపోయి కళ్ళలోని పొరలు రాలిపోయి కొన్ని "సర్దుబాటులు చేసుకొనడానికి ఇది సమయము". అని బయటి ప్రపంచమును చూస్తాడు. అతని స్వంత అవసరాలను నేడు చూడటం లేదు. ప్రేమించడానికి స్వేచ్ఛ కలిగి వున్నాడు. మునుపటి సంబంధాలు ఒక దాని నుండి మరియొక దానిని జ్ఞాపకము చేసుకుంటూ ఈ ప్రపంచము స్వార్థరహితమైనదిగా సంతోషముగా నున్న పిల్లలు లాంటిదని గుర్తిస్తాడు.

మనము ప్రేమకోసం జీవించినట్లయితే ఇటువంటి సంతోషం మనది కూడా "ప్రేమ" అంటే ఏదో ఒక భావోద్రేకము అని కాదు. లేదా ఏదో ఒక గొప్ప కనబడని విషయము కాదు. కాని యేసు చెప్పిన జీవితాలను మార్చే శక్తి. ఆయన ఈ విధముగా చెప్తాడు :

> నేను ఆకలి గొంటిని. మీరు నాకు భోజనము పెట్టతిరి. దప్పి గొంటిని దాహమిచ్చితిరి. పరదేశినై వుంటిని. నన్ను చేర్చుకొంటిరి. దిగంబరినై వుంటిని నాకు బట్టలిచ్చితిరి. రోగినై వుంటిని నన్ను చూడ వచ్చితిరి. చెరసాలలో వుంటిని. నా యొద్దకు వచ్చితిరి. ప్రేమ స్పర్శతో తెలిపే వాస్తవము. కొన్ని సార్లు శ్రమలో నుండి గాని ధ్యానములో నుండి గాని అది పుట్టుచున్నది. అది కొన్నిసార్లు కష్టానికి తగిన ఫలము, శ్రమ, త్యాగము దానికి అవసరము. దాని మూలము అప్రధానము, మనము ప్రేమ కోసం జీవించకపోతే మరణమును మనము నిశ్చయతతో ఎదుర్కొనలేము. ఈ విధముగా ఎందుకు చెప్పుచున్నానంటే మనము



చివరి శ్వాస విడిచినప్పుడు మన ఆత్మ దేవునిని కలుసుకుంటుంది. ఇది నిశ్చయము. మనలను ఎంతమట్టుకు పూర్తి చేశామని అడగరు. మనము చూప వలసినంత ప్రేమ చేపామా లేదా ? అని అడుగుదురు. సిలువ సంబంధి అయిన జాన్ "జీవితపు సాయంకాలములో ప్రేమను గూర్చి తీర్పు తీర్చబడుచున్నది." అంటారు.

మా పెద్ద ఆంటి ఎల్సి క్షయవ్యాధి నుండి మరణిస్తున్నప్పుడు ఆమెకు ఏదైనా చివరి కోరిక వుందా ? అని ఒక స్నేహితురాలు అడిగింది. అందుకామె "ఇంకా ఎక్కువగా ప్రేమించాలి. అని సమాధానమిచ్చింది. మనము ప్రేమతో, ప్రేమలో జీవిస్తే మనము మరణమీప్పుడు శాంతిని పొందుతాము మనమేమి భయపడము.